'రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కళకళలాడాలి. పాడిపంటలతో పులకించిపోవాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 337

శుక్రవారం 27-2-2026

భారత్ ఘన విజయం

- 72 పరుగులతో జింబాబ్వే చిత్తు
- పాండ్యా, అభిషేక్ అర్ధ సెంచరీలు
- రాణించిన తిలక్, ఇషాన్, సూర్య
- ఆదివారం వెస్టిండీస్‌తో పోరు
- గెలిస్తే సెమీస్‌లో చోటు

14 లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'లడ్డూ'పై జంప్.. 'లిఫ్ట్'పై సైలెంట్

చర్చ..రచ్చ!

శాసన మండలిలో కూటమి సర్కారు పలాయనం

- చంద్రబాబు చీకటి ఒప్పందాలు, సీమకు అన్యాయం, క్లోజ్డ్ రూమ్ మీటింగ్‌లపై మౌనం
- తిరుమల లడ్డూపై స్వల్పకాలిక చర్చకు అధికార పక్షం మోకాలడ్డు
- నిబంధనలకు విరుద్ధంగా ముందుగా మంత్రి మాట్లాడతారంటూ పయ్యావుల పట్టు
- విపక్షం నిలదీస్తుందనే భయంతో జవాబు చెప్పలేక పారిపోయిన ప్రభుత్వం

మండలిలో చర్చను అడ్డుకుంటున్న అధికారపక్ష సభ్యులు

సాక్షి, అమరావతి: అటు రాయలసీమ లిఫ్ట్.. ఇటు తిరుమల లడ్డూ ప్రసాదం.. టీడీపీ పెద్దలను ఇరుకున పెట్టిన రెండు అంశాలపైనా శాసన మండలిలో చర్చ జరగకుండా చంద్రబాబు సర్కారు పలాయనం చిత్తగించింది. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూ చంద్రబాబు కుమ్మక్కు రాజకీయాలు.. క్లోజ్డ్ రూమ్ మీటింగ్‌లతో చీకటి ఒప్పందాలు.. ఇందాపూర్ – హెరిటేజ్ అనుబంధంపై విపక్ష వైఎస్సార్‌సీపీ మండలిలో గట్టిగా నిలదీయడంతో చర్చకు అధికార పక్షం ముఖం చాటేసింది. విచిత్రంగా స్వల్పకాలిక చర్చలో ముందుగా ప్రభుత్వం తరఫున మంత్రి ప్రకటన చేశాకే విపక్షం మాట్లాడాలంటూ మెలికపెట్టి పారిపోయింది! హెరిటేజ్ పేరు సభ సాక్షిగా బయటకు వస్తుందనే భయంతో అధికార పక్షం రభస సృష్టించింది. సీఎం చంద్రబాబుతో క్లోజ్డ్ రూమ్ మీటింగ్‌లో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పనులను తాను నిలుపుదల చేయించినట్లు తెలంగాణ అసెంబ్లీలో

మిగతా 2వ పేజీలో ▶

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Energy Dept. – Commencement of scheduling/off-take of 300 MW under the SECI PSA pursuant to operationalisation of connectivity, and to authorize APPCC/APDISCOMs/APRAPL/APSLDC to take consequential action for scheduling, coordinating with SECI/CTUIL/RLDC as applicable, and commercial settlement as per PSA provisions - Permission accorded - Orders - Issued.

ENERGY (POWER-II) DEPARTMENT

G.O.MS.No. 8 Dated: 26-02-2026

3. The off-take of power is strictly as per object of procurement under existing agreements with SECI without liability of ISTS Charges and losses up to delivery point at AP periphery.

సెకీ విద్యుత్‌కు అంతర్రాష్ట్ర సరఫరా చార్జీలు, నష్టాలు వర్తించవని స్పష్టం చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన తాజా ఆదేశాలు

- వీగిపోయిన విష ప్రచారం

'సెకీ'కి సెల్యూట్!

2 లో

- ఎట్టకేలకు నాటి 'సెకీ' ఒప్పందానికి సర్కారు గ్రీన్ సిగ్నల్
- తొలుత 300 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం అనుమతి.. అంతర్రాష్ట్ర సరఫరా చార్జీలు, నష్టాలు వర్తించవని ఆదేశాల్లో స్పష్టం
- వైఎస్ జగన్ ప్రభుత్వ ముందుచూపునకు ఫలితమిది
- యూనిట్ రూ.2.49 చొప్పున 7 వేల మెగావాట్ల విద్యుత్ సరఫరాకు 2021లో ఒప్పందం
- 25 ఏళ్లపాటు వ్యవసాయ ఉచిత విద్యుత్‌కు భరోసా
- సర్కార్ తాజా నిర్ణయంతో ఇన్నాళ్లూ తాము చేసిందంతా తప్పుడు ప్రచారమేనని బాబు అండ్ కో ఒప్పుకున్నట్లే

ప్రాతి 'పది'కకు పాతర

టెన్త్ పరీక్షల్లో సీఎస్, డీఓలుగా జూనియర్ల నియామకం

■ అత్యంత పకడ్బందీగా జరగాల్సిన పదో తరగతి పరీక్షలపై ఆదిలోనే వివాదాలు రేగుతున్నాయి. ఎస్‌ఎస్‌సీ–2026 విధుల్లో సీనియర్ అధికారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులను మాత్రమే నియమించాల్సి ఉండగా.. ఈసారి చంద్రబాబు సర్కారు నిబంధనలను తుంగలో తొక్కింది. పరీక్షల విధుల్లో జూనియర్లు, ప్రైవేటు ఉపాధ్యాయులకు స్థానం కల్పించింది. కనీసం మూడేళ్ల సర్వీసూ లేని వారిని చీఫ్ సూపరింటెండెంట్(సీఎస్), డిపార్ట్‌మెంటల్ అధికారులు(డీవో)గా నియమించడంపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

16 లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹72	ఫారం దగ్గర లైవ్ బర్డ్	137 కిలో	డ్రస్డ్ స్కిన్‌తో	238 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	164 కిలో	స్కిన్ లెస్	271 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయబడినది

బంధం బలోపేతం

6 లో

భారత్, ఇజ్రాయెల్ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం

■ భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని.. ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయానికొచ్చాయి. కీలక రంగాల్లో కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానించాయి. జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహుతో సమావేశమైన ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గాజా శాంతి ప్రణాళికను స్వాగతించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరాటం సాగిస్తామని వెల్లడించారు. ఈ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

మరింత పెద్ద & వెడల్పు అలాయ్ వీల్స్ | ప్రీమియం క్రోమ్ యాక్సెంట్స్ | మరింత పొడవైన ప్లష్ సీట్ 785mm | బెస్ట్-ఇన్ క్లాస్ మైలేజ్## | సెగ్మెంట్ లో మొదటి సారి ఆటో క్యాన్సిల్ వింకర్స్##

ఎక్స్ఛేంజ్ ఆఫర్ ₹2 500* | గవర్నమెంట్/ కార్పొరేట్ ఆఫర్స్ ₹3 200* | ఎక్స్-షోరూం ధర ₹78 141*

INDIA'S FIRST 5 YEAR WARRANTY *Conditions apply

Hero GoodLife 24 క్యారెట్ గోల్డ్ కాయిన్ గెలిచే అవకాశం మరియు ఎన్నో గ్యారంటీ బెనిఫిట్స్ పొందండి#

Hero MotoCorp Ltd. Regd. Office: The Grand Plaza, Plot No.2, Nelson Mandela Road, Vasant Kunj Phase - II, New Delhi - 110070, India. | CIN: L35911DL1984PLC017354 | For further information, contact your nearest Hero MotoCorp authorised outlet or visit us on www.HeroMotoCorp.com. Accessories and features shown may not be a part of standard fitment. Always wear a helmet while riding a two-wheeler. $As per internal benchmarking of 125 cc scooters in India under standard conditions and may vary as per road & riding conditions. World's largest Two-wheeler manufacturer with the highest Two-wheeler unit sales by a single corporate entity globally, for the past 25 years. Data Source: SIAM Certificate. ##As per internal benchmarking of 125cc scooters in India under standard conditions. Actual mileage may vary based on road and riding conditions. #Benefits include Gold Coin/Silver Coin/ OTT Membership. Limited period offer. *Ex-showroom prices are applicable in AP. *T&C apply.

TOLL FREE 1800 266 0018

Authorised Dealers: Guntur: Associated Hero, Ph: 9289922516, Annapurna Motors, Ph: 9289233814, Narasaraopet: Lotus Motor World, Ph: 9289233907, Associate Dealer: Tenali: Ph: 07949293344, Bapatla: Ph: 7273836666, Ponnur: Ph: 07949294496, Sattenapalli: Ph: 07949294498, Cherukupalli: Ph: 07949293345, Also Available At: Vinukonda: Ph: 07949294509, Mangalagiri: Ph: 07949294513, Piduguralla: Ph: 9885988625, Repalle: Ph: 9515320031, Dachepalli: Ph: 9666406417, Santhamaguluru: Ph: 9573115012, Karempudi: Ph: 9440103681, Phirangipuram: Ph: 9705070555, Krosur: Ph: 8985621002, Thullur: Ph: 9666245777, Epuru: Ph: 9133834060.

RS/Hero/02/26

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

క్లుప్తంగా...

రేపు రాష్ట్రానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ రాక

రెండ్రోజుల పాటు పర్యటన

సాక్షి, అమరావతి: భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్రంలో రెండు రోజులు పర్యటించనున్నారు. ఆయన శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. ఆదివారం ఉదయం తిరుపతిలో 16 కోర్టు భవనాల కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం అక్కడి న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆదివారం మధ్యాహ్నం జస్టిస్ సూర్యకాంత్ విజయవాడ చేరుకుంటారు. అక్కడి నుండి రాజధాని అమరావతికి వెళ్తారు. ఏపీ జ్యుడీషియల్ అకాడమీ భవనానికి, హైకోర్టు గెస్ట్ హౌస్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాన్ని ప్రారంభిస్తారు. అదేరోజు సాయంత్రం విజయవాడ, పటమటలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో 'మధ్యవర్తిత్వం'పై జరిగే సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం రాత్రికి ఢిల్లీకి తిరిగి వెళ్తారు.

10 మంది మున్సిపల్ కమిషనర్లకు పదోన్నతి

సాక్షి, అమరావతి: 10 మందిమున్సిపల్ కమిషనర్లకు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. 2025–26 ప్యానల్ సంవత్సరానికి గాను 10 మంది గ్రేడ్–1 కమిషనర్లకు స్పెషల్ గ్రేడ్ కమిషనర్లుగా పదోన్నతులిచ్చి వారికి స్కేల్ పెంచింది. అలాగే, ప్రస్తుతం వారు పనిచేస్తున్న స్థానాల్లోనే కొనసాగాలని ఆదేశించింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ గురువారం ఉత్తర్వులిచ్చారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నంద్యాల జిల్లా మాధవరంలో ఘటన

దర్శినేని నాగకృష్ణ (ఫైల్)

ప్యాపిలి: అప్పుల బాధ తాళలేక నంద్యాల జిల్లాకు చెందిన ఓ రైతు గురువారం బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు.. ప్యాపిలి మండలం మాధవరానికి చెందిన రైతు దర్శినేని నాగకృష్ణ(36) తనకున్న 2 ఎకరాల పొలంలో ఈ ఏడాది మొక్కజొన్న సాగు చేశాడు. అరకొరగా వచ్చిన పంటకు సరైన గిట్టుబాటు ధర కూడా లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. అలాగే అంతకుముందు పంట పెట్టుబడులతో పాటు కుటుంబ ఖర్చుల కోసం దాదాపు రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడు. ఈ నేపథ్యంలో రుణదాతల నుంచి ఒత్తిడి తీవ్రం కావడంతో నాగకృష్ణ తీవ్ర మనస్తాపం చెందాడు. గురువారం పొలానికి వెళ్లిన నాగకృష్ణ అక్కడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగకృష్ణకు భార్య దర్శినేని కళావతి, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జలదుర్గం ఎస్‌ఐ అనిల్ కుమార్ తెలిపారు.

లైంగిక దాడుల నివారణకు 'ఆపరేషన్ చిన్నారి తల్లి'

డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా

సాక్షి, అమరావతి: చిన్నారులపై లైంగిక దాడుల నివారణే లక్ష్యంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా చెప్పారు. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. లైంగిక నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. బాలికల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. లైంగిక నేరాలకు పాల్పడేవారిపై 'సెక్సువల్ అఫెండర్స్ షీట్స్' తెరుస్తామని హెచ్చరించారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

నూతన వధూవరులకు వైఎస్ జగన్ ఆశీస్సులు

వైఎస్సార్ కడప జిల్లా రాజంపేట మాజీ శాసన సభ్యురాలు ప్రభావతమ్మ మనవడు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి కుమారుడు ప్రత్యూష్‌రెడ్డి, సుష్మ దంపతులను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించారు. వీరి వివాహం గురువారం నెల్లూరు కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు విచ్చేసిన వైఎస్ జగన్‌కు ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఘన స్వాగతం పలికారు. వేదిక వద్దకు చేరుకునే వరకు దారి పొడవునా జగన్‌ను చూడటానికి మహిళలు, యువతీ యువకులు, అవ్వాతాతలు తరలి వచ్చారు. – సాక్షి ప్రతినిధి, నెల్లూరు

'లడ్డూ'పై జంప్.. 'లిఫ్ట్'పై సైలెంట్

చర్చ.. రచ్చ!

▶ మొదటి పేజీ తరువాయి

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై సూటిగా సమాధానం చెప్పాలంటూ మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ నిలదీయడంతో కూటమి సర్కారు దిక్కుతోచక పారిపోయింది. ఇక టీటీడీ లడ్డూ ప్రసాదం అంశంపై ప్రస్తుత సమావేశాల్లోనే చర్చకు పట్టుబట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఐదురోజుల పాటు శాసనమండలిని స్తంభింపచేశారు. 'మండలి' బీఏసీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం గురువారం చర్చకు అంగీకరించిన కూటమి సర్కారు తీరా సభ ప్రారంభం కాగానే మెలిక పెట్టింది. స్వల్పకాలిక చర్చ నిబంధనలకు విరుద్ధంగా ముందుగా ప్రభుత్వం తరపున ప్రకటన చేస్తామంటూ మంత్రులే చర్చను అడ్డుకున్నారు. నిబంధనల ప్రకారం స్వల్పకాలిక చర్చ జరిగితే.. లడ్డూ ప్రసాదంలో జంతుకొవ్వు కలిసిందంటూ చంద్రబాబు చేసిన దుష్ప్రచారంలో నిజం లేదని సీబీఐ చార్జిషీట్ సాక్షిగా వెల్లడి కావడం.. అధిక ధరలకు హెరిటేజ్ అనుబంధ సంస్థ ద్వారా టీటీడీ నెయ్యి కాంట్రాక్టులను దక్కించుకోవడం.. ఇందాపూర్‌తో చంద్రబాబు కుటుంబ సంస్థ హెరిటేజ్ అనుబంధం .. లాంటి అంశాలన్నీ చట్టసభ సాక్షిగా విపక్షం ఎండగడుతుందనే భయంతో ప్రభుత్వం చర్చ జరగకుండా అడ్డుకుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. లడ్డూ ప్రసాదంపై చర్చ గురువారం వాయిదా పడినప్పటికీ మరుసటి రోజు శుక్రవారం సభలో ఆ అంశాన్ని చేపట్టే అవకాశం ఉన్నా.. మంత్రి పయ్యావుల కేశవ్ బయట మీడియాతో మాట్లాడుతూ మార్చి 4న ఆ అంశంపై చర్చ చేపడతామని ప్రకటించడం ప్రభుత్వ కుతంత్రాన్ని

తెలియచేస్తోందని స్పష్టం చేస్తున్నారు.

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై టీడీపీ చంద్రబాబు సర్కారు ఆడుతున్న కపట నాటకం శాసన మండలి వేదికగా మరోసారి బట్టబయలైంది! టీటీడీ లడ్డూ ప్రసాదంపై జరగాల్సిన స్వల్పకాలిక చర్చను గురువారం సభ ప్రారంభం కాగానే అధికార పక్షం అడ్డుకొని గందరగోళం సృష్టించింది. దీంతో మండలి వాయిదా పడింది. సభా నిబంధనల ప్రకారం స్వల్పకాలిక చర్చలో ముందుగా మంత్రి ప్రకటనకు అవకాశం లేదని మండలి చైర్మన్ మోషేన్‌రాజు స్పష్టం చేసినప్పటికీ.. శాసన సభావ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ముందుగా ప్రభుత్వం తరపున ప్రకటన చేసిన తర్వాతే చర్చ చేపట్టాలని, సభను ఎలా జరపాలో ప్రభుత్వానికి చెబుతారా..? అంటూ రభస సృష్టించడంతో గందరగోళ పరిస్థితుల నడుమ సభ రేపటికి వాయిదా పడింది. అంతకుముందు ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఏదో ఒక వంకతో ప్రభుత్వం చర్చకు రాకుండా పారిపోతోందని విమర్శించారు. ప్రభుత్వం చెప్పేవన్నీ సత్యదూరం, అబద్ధాలని ధ్వజమెత్తారు. తొలుత చైర్మన్ అనుమతితో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి లడ్డూ ప్రసాదంపై స్వల్పకాలిక చర్చను ప్రారంభిస్తూ రెండు సార్లు మాట్లాడేందుకు ప్రయత్నించినా టీడీపీ సభ్యులు గందరగోళ పరిస్థితులు సృష్టించడంతో ప్రసంగం ముందుకు సాగలేదు. ప్రశ్నోత్తరాల అనంతరం వాయిదా పడిన శాసన మండలి మధ్యాహ్నం 1.07 గంటల సమయంలో తిరిగి ప్రారంభమైంది. చైర్మన్ మోషేన్‌రాజు సభలోకి రాగానే టీడీపీ ఎమ్మెల్సీలు పోడియం వద్దకు చేరుకుని ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని కొనసాగించాలని పట్టుబట్టారు. దీనిపై చైర్మన్ మోషేన్‌రాజు స్పందిస్తూ.. నేను ఏం మొదలుపెడుతున్నానో తెలియకుండానే ప్రశ్నోత్తరాలు అంటున్నారంటే.. మీరు ముందుగానే నిర్ణయించుకుని వచ్చినట్లుగా అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. టీడీపీ ఎమ్మెల్సీలను వారి స్థానాల్లో కూర్చోవాలని సూచించారు. ఈ సమయంలో మంత్రి పయ్యావుల కేశవ్ జోక్యం చేసుకోవడంతో.. చైర్మన్ మోషేన్‌రాజు స్పందిస్తూ.. 'మీరు శాసనసభా వ్యవహారాల మంత్రి. మీకు అన్నీ తెలుసు. ఒకసారి ప్రశ్నోత్తరాల కార్యక్రమం 'డీమ్డ్ టూ బీ ఆన్సర్..' అన్న తర్వాత మీరు ఎలా ఎంకరేజ్ చేస్తున్నారు..?' అని వ్యాఖ్యానించారు. అనంతరం చైర్మన్ ఓ ప్రకటన చేశారు. లడ్డూ ప్రసాదం అంశంలో స్వల్పకాలిక చర్చ చేపడుతున్నామని, చంద్రశేఖర్ రెడ్డిని చర్చ ప్రారంభించాలని సూచించారు.

మాటకు మాట...!

మంత్రి కేశవ్: ప్రభుత్వం ఈ రోజు ఈ అంశంపై సమాధానం చెప్పడానికి ఎంతసేపైనా సిద్ధంగా ఉంది. వినడానికి ఓపికగా ఉండండి. సంప్రదాయం ప్రకారం మంత్రి మాట్లాడతారు. మీరు ఎంతసేపు మాట్లాడతారో మాట్లాడండి.

చైర్మన్ మోషేన్‌రాజు: ఆర్థిక మంత్రి గారూ.. మీరు చెప్పేది కరెక్టు కాదు. ఎందుకంటే.. స్వల్పకాలిక చర్చలో మంత్రి ప్రకటన చేయడమనే నిబంధన లేదు. ప్రకటనే చేయాలనుకుంటే ప్రభుత్వానికి హక్కు ఉంది. వేరే ఫార్మాట్‌లో వస్తే నేను ఖచ్చితంగా అవకాశం ఇస్తా. అంతేగానీ స్వల్పకాలిక చర్చలో మంత్రి ప్రకటనకు అవకాశం లేదు. ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఉంది కాబట్టే నేను అవకాశం ఇచ్చా.

మంత్రి కేశవ్: ఒక నిమిషం సార్..

చైర్మన్ మోషేన్‌రాజు: దీనిపై చర్చ వద్దండీ..!

కేశవ్: స్వల్పకాలిక చర్చకు 150 కాపీల నోట్‌లు ఏర్పాటు చేయమని రాశారు. ఎవరు రాశారు? మీరే కదా?

చైర్మన్: దటీజ్ రాంగ్ డాక్యుమెంట్. నా అనుమతితో చేసిన కమ్యూనికేషన్ కాదు.

ఎలా జరపాలో ప్రభుత్వానికి చెబుతారా సార్..?

చైర్మన్ అనుమతితో విపక్ష ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి లడ్డూ ప్రసాదం అంశంపై చర్చను ప్రారంభించి మాట్లాడడం మొదలుపెట్టగానే మంత్రి పయ్యావుల కేశవ్ అడ్డుపడ్డారు. ముందుగా ప్రభుత్వం తరపున సంబంధిత శాఖ మంత్రి ప్రకటన చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ చైర్మన్‌కు సూచించారు. సభా నిబంధనలు అందుకు అనుమతించవని చైర్మన్ స్పష్టం చేయడంతో... 'సభను ఎలా జరపాలో ప్రభుత్వానికి చెబుతారా సార్..? ఎలా జరపాలి? ఏం జరపాలన్నది ప్రభుత్వానికి సూచన చేస్తారా..?' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, మంత్రి మధ్య కొద్దిసేపు సంభాషణ కొనసాగింది.

విపక్షం మైక్ కట్.. పోడియం వద్దకు సభ్యులు

సభలో గందరగోళం మధ్యే లడ్డూపై చర్చను ప్రారంభించి మాట్లాడుతున్న విపక్ష ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మైక్ కట్ కావడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిరసన తెలుపుతూ చైర్మన్ పోడియం వద్దకు చేరుకున్నారు. తమ సభ్యుడు మాట్లాడేందుకు మైక్ ఇవ్వాలని, చర్చను కొనసాగించాలని డిమాండ్ చేశారు. మరోవైపు మంత్రులు, టీడీపీ ఎమ్మెల్సీలు ముందుగా ప్రభుత్వం తరపున ప్రకటనకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. దీనిపై బొత్స సత్యనారాయణ స్పందిస్తూ ప్రభుత్వం చర్చను పక్కదారి పట్టించాలని చూస్తోందని, బీఏసీలో అనుకున్న ప్రకారం చర్చకు రావాలని కోరారు. ఈ సమయంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని మాట్లాడేందుకు చైర్మన్ మరోదఫా అనుమతించగా.. మంత్రులతోపాటు టీడీపీ సభ్యులంతా ముందుగా ప్రభుత్వం తరపున ప్రకటన చేసేందుకు అనుమతించాలంటూ తిరిగి గందరగోళం సృష్టించారు. ఇరుపక్షాల సభ్యులు పోటాపోటీగా నినాదాలు చేయడంతో సభను శుక్రవారం ఉదయానికి వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

● విష ప్రచారం వీగిపోయింది..

'సెకీ'కి సెల్యూట్!

ఎట్టకేలకు నాటి 'సెకీ' ఒప్పందానికి సర్కారు గ్రీన్ సిగ్నల్

సెకీపై అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తూ ఈనాడు ప్రచురించిన కథనం

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా రాష్ట్రానికి 300 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు (విద్యుత్ షెడ్యూలింగ్, ఆఫ్ టేక్ ప్రారంభం) ఎట్టకేలకు చంద్రబాబు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఇది చాలా ఉపయోగకర ఒప్పందమని ఏపీ పవర్ కోఆర్డినేషన్ కమిటీ (ఏపీపీసీసీ) చేసిన సూచనపై సానుకూలంగా స్పందించింది. తద్వారా ఇన్నాళ్లూ చంద్రబాబు అండ్ కో 'సెకీ' ఒప్పందంపై చేసిందంతా విష ప్రచారమేనని తేటతెల్లమైంది. 2021 డిసెంబర్ 1న కుదిరిన పవర్ సేల్ అగ్రిమెంట్ (పీఎస్‌ఏ) ప్రకారం ఈ విద్యుత్ సరఫరా జరుగుతుందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేయడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ (కనెక్టివిటీ ఆపరేషనలైజేషన్) పూర్తయిన అనంతరం విద్యుత్ తీసుకునే ప్రక్రియ (షెడ్యూలింగ్) ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రక్రియలో ఏపీపీసీసీతోపాటు విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు, ఏపీఆర్‌ఏపీఎల్, ఏపీఎస్‌ఎల్‌డీసీ సంస్థలు ఎస్‌ఈసీఐ, సీటీయూఐఎల్, ఆర్‌ఎల్‌డీసీలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. పీఎస్‌ఏ నిబంధనలకు అనుగుణంగా వాణిజ్య లావాదేవీలు (కమర్షియల్ సెటిల్‌మెంట్) నిర్వహించాలని సూచించింది. దీర్ఘకాలిక విద్యుత్ వినియోగం కోసం జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ ఫర్ రెన్యూవబుల్ ఎనర్జీ(జీఎన్‌ఏ–ఆర్‌ఈ) వెసులుబాటును పొందాలని కూడా స్పష్టం చేసింది. అలాగే, ఇప్పటికే ఉన్న ఒప్పందాల ప్రకారం విద్యుత్ స్వీకరణ జరుగుతుందని, ఏపీ సరిహద్దు వరకు ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ (ఐఎస్‌టీఎస్–అంతర్రాష్ట్ర ప్రసారం) చార్జీలు, నష్టాలపై రాష్ట్రానికి ఎలాంటి బాధ్యతా ఉండదని తెలిపింది.



सोलर एनर्जी कॉर्पोरेशन ऑफ इंडिया लिमिटेड
(भारत सरकार का उद्यम)
Solar Energy Corporation of India Ltd.
(A Government of India Enterprise)
स्वच्छ भारत – स्वच्छ ऊर्जा
September 15, 2021

No. SECI/PT/Manufacturing/Solar/2021/

Dr. Srikant Nagulapalli, IAS
Principal Secretary, Energy
Amravati, Andhra Pradesh

Sub: Procurement of Solar Power under SECI's Manufacturing linked Solar Scheme
Ref.: SECI/PT/Manufacturing/Solar/2020/ dated 24 July, 2020

Sir,

We have been very appreciative of Andhra Pradesh's commitment in adoption of new and renewable sources of energy. It has used innovative methods to integrate renewable energy in its power mix to ensure sustainability and utilisation of competitive means available to integrate low cost solutions.

The innovative model promoted by GoAP to utilize renewable energy, with a view to achieve sustainable agriculture growth while lowering cost of cultivation by providing day-time power supply to farmers at competitive prices, is noteworthy. This indeed will go a long way in uplifting the living standards of farmers, without increasing financial burden on the State DISCOMs. We have taken note of the recent tender floated by GoAP for 6400 MW of Solar Power with 50% Capacity Green Shoe Option. As per the available information in public domain, few of the bidders have offered a tariff of Rs. 2.49/kWh in the tender of GoAP

4. The Manufacturing linked PSAs would have following features

- Similar Tariff: SECI offers this power at Rs. 2.49/kWh (inclusive applicable SECI's Trading Margin) in line with the suo-moto offer of the developers who have been issued Letter of Award (LoA) under this scheme
- Agricultural Subsidy Savings: With this Tariff, the procurement may save substantial amount in terms of reduction in agriculture subsidy over the PSA tenure of 25 years
- ISTS Waiver: As a special incentive, Government of India has granted ISTS charges waiver to solar projects set up under Solar Manufacturing tender for entire 25 years of PPA life, irrespective of their commissioning date, thus no such charges would be applicable on GoAP
- Park Infrastructure Available for Alternative Use: As the land shall be procured by the Solar Project developer, it frees up around 9,000 MW solar park infrastructure being set up by AP Govt, which can be used gainfully for future developments / projects

ఐఎస్‌టీఎస్ చార్జీల మినహాయింపుతో యూనిట్ రూ.2.49కి సౌర విద్యుత్ సరఫరా చేస్తామంటూ గత ప్రభుత్వానికి సెకీ రాసిన లేఖ

అదీ విజన్ అంటే..

→ రైతులు పడుతున్న అవస్థలను చూసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వారికి ఉచిత విద్యుత్‌ను హక్కుగా అందించాలని సంకల్పించారు. అది కూడా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 30 ఏళ్లపాటు రోజుకు 9 గంటల చొప్పున పగటిపూటే ఇవ్వాలని దృఢంగా భావించారు. దానికి తగ్గట్టుగానే ముందుచూపుతో ఆలోచించి సౌర విద్యుత్‌ను అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి, వ్యవసాయానికి సరఫరా చేసేందుకు శ్రీకారం చుట్టారు.

→ అదే సమయంలో అంతర్రాష్ట్ర విద్యుత్ సరఫరా చార్జీలు (ఐఎస్‌టీఎస్) మినహాయించి, యూనిట్ రూ.2.49 చొప్పున విద్యుత్‌ను సరఫరా చేస్తామంటూ కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ పర్యవేక్షణలో ఏర్పాటైన ప్రభుత్వ రంగ సంస్థ సెకీ తనకు తానుగా 2021 సెప్టెంబర్ 15 రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శికి లేఖ ద్వారా ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలోనే యూనిట్ రూ.2.49 చొప్పున 7 వేల మెగావాట్ల విద్యుత్‌ను 25 ఏళ్లపాటు సరఫరా చేసేలా సెకీతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది.

→ ఈ ఒప్పందాన్ని 2021 నవంబర్ 11న ఏపీఈఆర్‌సీ ఆమోదించింది. సెకీ నుంచి విద్యుత్ తీసుకోవడం వల్ల పాతికేళ్లపాటు అంతర్రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ చార్జీల నుంచి కేంద్రం మినహాయింపు ఇస్తుందని ఒప్పందంలో స్పష్టంగా ఉంది. అయినా ఈ ఒప్పందం వల్ల ఐఎస్‌టీఎస్ చార్జీల మినహాయింపు ఉండదని అప్పట్లో చంద్రబాబు అదే పనిగా దుష్ప్రచారం చేశారు. ఎల్లో మీడియా ఆయనకు వంత పాడుతూ పుంఖానుపుంఖాలుగా తప్పుడు కథనాలు ప్రచురించింది.

→ కానీ అవన్నీ అవాస్తవాలని ఒప్పుకుంటూ.. ఇప్పుడు అదే చంద్రబాబు కూటమి ప్రభుత్వం అంతర్రాష్ట్ర ప్రసార చార్జీలు, నష్టాలు సెకీ విద్యుత్‌కు వర్తించవని అధికారికంగా స్పష్టం చేసింది. దీంతో ఇన్నాళ్లూ వారు చేసిందంతా అసత్య ప్రచారమని వారే అంగీకరించినట్లయింది.

మీడియా పాయింట్

టీడీపీ అంటేనే టెంపుల్ డిమాలిషన్ పార్టీ..

హిందూ మతాన్ని పరిరక్షిస్తామంటూనే తమ చర్యలతో కూటమి నాయకులు అడుగడుగునా హిందూ సంప్రదాయాలను కించపరిచేలా వ్యవహరిస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కడపలోని వేంపల్లెలో నందీశ్వర ఆలయాన్ని ప్రారంభిస్తే దానిపైనే ఫేక్ వీడియాలతో టీడీపీ సోషల్ మీడియా విషం కక్కింది. టీడీపీ అంటేనే టెంపుల్ డిమాలిషన్ పార్టీ అని అర్థం. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా విజయవాడలో పుష్కరాల పేరుతో 40కి పైగా ఆలయాలను కూల్చేస్తే, జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వాటిని నిర్మించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే తిరుమలలో వెయ్యి కాళ్ల మండపాన్ని కూల్చివేశారు. తిరుమల ప్రతిష్టను, స్వామివారి వైభవాన్ని పెంచిన ఘనత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్‌లకే దక్కుతుంది. గతంలో చంద్రబాబు హయాంలో ధూపదీప నైవేద్యాల పథకం కేవలం 1,100 ఆలయాలకు మాత్రమే ఉండగా.. జగన్ హయాంలో 5,338 ఆలయాల్లో అమలు చేశారు.

– వరుదు కళ్యాణి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ

ఉద్యోగులంటే ఎందుకంత నిర్లక్ష్యం?



ఎన్నికల ముందు ప్రభుత్వోద్యోగులకు ఎన్నో ఆశలు కల్పించారు. నమ్మి ఓట్లేస్తే ఇప్పుడు వారిని రోడ్డెక్కేలా చేశారు. పీఆర్‌సీకి, ఐఆర్‌కి, సరెండర్ లీవ్స్‌కి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు ఎందుకు చేయలేదు? రూ.35 వేల కోట్ల బకాయిలు చెల్లించరా? కూటమి అధికారంలోకి వచ్చిన 20 నెలలకే ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది, ఇలా అన్ని శాఖల ప్రభుత్వోద్యోగులు రోడ్డెక్కారు. అసలు ఇంతవరకూ పీఆర్‌సీ చైర్మన్‌ను నియమించలేదు. చంద్రబాబు తన మేనిఫెస్టోని కూడా పక్కన పడేశారు.

– కల్పలతారెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ

కార్మికులకే జీతాలివ్వలేని వారు రాజధాని ఎలా కడతారని అనుకుంటున్నార్సార్!

క్లుప్తంగా...

కోర్టుకు హాజరైన అంబటి

గుంటూరు లీగల్: సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో బెయిల్ పొందిన మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు న్యాయస్థానం ఉత్తర్వుల ప్రకారం గురువారం గుంటూరులోని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాయిదాకు హాజరయ్యారు. విచారణ నిమిత్తం నోటీసులు అందిన అనంతరం అంబటి రాంబాబు కోర్టుకు రావాలని మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

పానుగంటి చైతన్యకు బెయిల్

అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు వచ్చినప్పుడు సెక్షన్ 30 అమల్లో ఉండగా ర్యాలీ నిర్వహించారని అభియోగం మోపుతూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనను పోలీసులు గురువారం మొబైల్ కోర్టులో హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ విచారణ అనంతరం చైతన్యకు బెయిల్ మంజూరు చేశారు.

పోలీసులను న్యాయస్థానంలో నిలబెడతాం

- సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు కార్యాలయం, ఇంటి వద్ద దమనకాండ కేసులను చాలెంజ్‌గా తీసుకుంటామని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. దాడిలో భాగమైన పోలీసుల జాబితా, వీడియోలు సేకరిస్తున్నామని చెప్పారు. పోలీసులు సహా తప్పు చేసిన వారిని కోర్టులో నిలబెడతామని పేర్కొన్నారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లో గురువారం పార్టీ లీగల్‌సెల్ సమావేశం జరిగింది. అంబటి కూడా పాల్గొన్న సమావేశం అనంతరం పొన్నవోలు మీడియాతో మాట్లాడుతూ ''ఈ దమనకాండ సమయంలో పోలీసులు రాజ్యాంగం, చట్టాలను ఉల్లంఘించారు. నోటీసులిచ్చి పంపించాల్సిన కేసుల్లో చట్ట విరుద్ధంగా వ్యవహరించారు. న్యాయవాదుల అందరి సహాయ, సహకారాలతో పద్దెనిమిది రోజుల్లో అంబటి జైలు నుంచి విడుదలయ్యారు. గృహ దహనం కేసులో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణం. వైఎస్సార్‌సీపీ నేతలు మేకతోటి సుచరిత, మోదుగుల వేణుగోపాలరెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసేందుకు వెళ్తే ఆయన అందుబాటులో లేరు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డీజీపీ, ఎస్పీలకు ఫోన్ కాల్ చేసినా స్పందన లేదు. ఈ అరాచకం వెనుక చంద్రబాబు, లోకేశ్ ఉన్నారన్న విషయం అర్థమవుతోంది. ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రమేయం గురించే వేరే చెప్పనక్కర్లేదు'' అని విమర్శించారు. చట్టం ఎల్లప్పుడూ చుట్టంగా ఉండదని హితవు పలికారు. సీనియర్ న్యాయవాది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని అన్నారు.

ఈవీఎంలపై అనుమానాలు నివృత్తి చేయాలి

వాటిని హ్యాక్ చేయొచ్చని చంద్రబాబు చెప్పారు

- అపర కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం స్పష్టం చేశారు
- ఎన్నికల సంఘం మౌనం వీడాలి
- ఎన్నికల పారదర్శకతపై విశాఖలో వివిధ సంఘాల సదస్సులో వక్తలు

మాట్లాడుతున్న ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణంరాజు, చిత్రంలో పలు పార్టీల నాయకులు

మహారాణిపేట: ఎన్నికల కమిషన్ చొరవ తీసుకొని ఈవీఎంల విషయంలో రాజకీయ పార్టీలు, ప్రజలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు డిమాండ్ చేశారు. 'ఈవీఎంలు–ఎన్నికల ఫలితాలు' అనే అంశంపై గురువారం విశాఖలోని ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో బెటర్ ఏపీ, ఏపీ ప్రజా సంఘాల జేఏసీ సంయుక్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. వివిధ రాజకీయ పార్టీలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గతంలో ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చని స్వయంగా చంద్రబాబు చెప్పారని అన్నారు. చంద్రబాబు దగ్గర ఐటీ సలహాదారుగా పని చేసిన వేమూరి కృష్ణప్రసాద్ బహిరంగంగా ఈవీఎంలను హ్యాక్ చేయడమే కాకుండా వాటిని ఎలా హ్యాక్ చేయవచ్చనే అంశంపై ఒక పుస్తకాన్ని కూడా ప్రచురించారని గుర్తు చేశారు. వీటిని సునాయాసంగా హ్యాక్ చేయవచ్చని అపర కుబేరుడు, అమెరికాకు చెందిన టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కూడా స్పష్టం చేశారన్నారు. ఈవీఎంలపై ప్రపంచ వ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, భారత్‌లో కూడా ఇటువంటి అనుమానాలు బలపడుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం మౌనం వీడి, సందేహాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీవీఆర్ కృష్ణంరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల్, బెటర్ ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్ర కన్వీనర్ జి.త్యాగరాజన్, ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జేటీ రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లా దుర్గారావు, మార్కండేయులు, కమ్యూనిస్టు నేత సూర్యనారాయణ, కాంగ్రెస్ నేత కస్తూరి వెంకటరావు, రైల్వే యూనియన్ నాయకుడు కె.రామచంద్రమూర్తి, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమకు చంద్రబాబు మరణశాసనం

- కేసుల కోసం రాయలసీమను తాకట్టు పెట్టిన బాబు
- పగలు మోదీతో కాపురం.. రాత్రి రాహుల్‌తో ప్రేమాయణం
- నిస్సిగ్గుగా చంద్రబాబు హాట్ లైన్ రాజకీయాలు
- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం

సాక్షి,అమరావతి: అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాజెక్టులకు ఉరి బిగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తనపై ఉన్న కేసులను కొట్టేయించుకోవడం కోసమే చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అటకెక్కించారని ధ్వజమెత్తారు. పగలు ప్రజల ముందు బీజేపీ, మోదీతో కాపురం చేస్తూ, రాత్రికి కాంగ్రెస్, రాహుల్‌తో నిస్సిగ్గుగా 'హాట్ లైన్' చర్చలు జరపడం బాబు నైజమని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఓటుకు నోటు కేసు పత్రాలు తగలబడ్డాయన్న వార్తల వెనుక ఉన్న మర్మమేమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు 'క్యాట్ వాక్'లు చేస్తూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఘనతేనని, రాయలసీమలో ఏ ప్రాజెక్టు చూసినా వైఎస్సార్, వైఎస్ జగన్ కృషి కనిపిస్తోందని చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర చరిత్రలో శాసనసభ వ్యవహారాలకు ఇవాళ ఒక దుర్దినమని, మండలి చైర్మన్ సంతకాన్నే ఫోర్జరీ చేసే స్థాయికి కూటమి ప్రభుత్వం దిగజారిందని విమర్శించారు.

సముద్ర ముఖద్వారం ధ్వంసం చేసిన వారిపై చర్యలు

సీఎం చంద్రబాబుకు సీపీఐ లేఖ

సాక్షి, అమరావతి: బాపట్ల జిల్లాలో సముద్ర సహజ ముఖ ద్వారం, ఇసుక దిబ్బలు(సాండ్ డ్యూన్స్)ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. గురువారం ఈ విషయమై సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. పూర్తిగా ధ్వంసం చేసిన 'ఔ' ఆకారపు సముద్ర ముఖద్వారాన్ని యధాతథంగా పునరుద్ధరించాలని కోరారు. పర్యాటక రంగాభివృద్ధి పేరుతో శ్రీ భ్రమరా ఇన్‌ఫ్రా సంస్థ యజమాని గల్లా రామచంద్రరావు, బుర్ల వెంకట్రావు, పద్మావతి సముద్రం ముఖద్వారం ధ్వంసానికి పాల్పడ్డారని లేఖలో పేర్కొన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, బాపట్ల జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీలు దీనిపై తగు చర్యలు చేపట్టాలని ఆదేశించినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ముఖద్వారాన్ని ధ్వంసం చేయడం వల్ల 10 మత్స్యకార గ్రామాల్లో 2000 మత్స్యకార కుటుంబాల జీవనం అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన వారితో పాటు తప్పుడు రికార్డులు సృష్టించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు.

- మహారాష్ట్ర–తెలంగాణ సరిహద్దు మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో బుధవారం రాత్రి 11.49గంటలకు భూమి స్వల్పంగా కంపించింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకారం మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం సంపుటం శివారు ప్రాణహిత నదీ తీరం కేంద్రంగా రిక్టర్ స్కేల్‌పై 3.9గా నమోదైంది.

సకాలంలో స్థానిక ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలివ్వండి

- హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశం

సాక్షి,అమరావతి: రాష్ట్రంలో స్థానిక సంస్థల కాలపరిమితి త్వరలో ముగియనుండగా వాటికి సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం గురువారం ఉత్తర్వులిచ్చింది. అంతకుముందు యోగేష్ వాదనలు వినిపిస్తూ..రాష్ట్రంలోని 13,325 గ్రామ పంచాయతీల కాల పరిమితి ఏప్రిల్ 2న, 123 పట్టణ స్థానిక సంస్థల కాల పరిమితి మార్చి 17న ముగియనుందని చెప్పారు. వీటికి ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భాల్లో తప్ప, మిగిలిన ఏ సందర్భాల్లోనూ ఎన్నికలను వాయిదా వేయడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రంలో బీసీ జనగణన పూర్తి చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలివ్వాలంటూ ఇదే కోర్టులో పిల్ దాఖలైందని, దానిపై విచారణ పెండింగ్‌లో ఉందని చెప్పారు. బీసీ జనగణన నిమిత్తం గతంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, అయితే ఆ కమిషన్ ఎలాంటి నివేదిక ఇవ్వలేదన్నారు. దీంతో ఆ కమిషన్‌ను పునర్వ్యవస్థీకరించామని చెప్పారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పగా ఇందుకు ధర్మాసనం అంగీకరిస్తూ విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

గోదావరి పుష్కరాలకు పది కోట్ల మంది భక్తులు!

అంచనా వేసిన మంత్రివర్గ ఉపసంఘం

సాక్షి, అమరావతి: వచ్చే ఏడాది జూన్, జూలై నెలల్లో జరిగే గోదావరి పుష్కరాలకు 10 కోట్లకు మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై చర్చించేందుకు గురువారం దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం భేటీ అయింది. మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలను ఆరు జిల్లాల్లో ఘనంగా నిర్వహించేందుకు 373 స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు దైవదర్శనాలు చేసుకునేందుకు 391 ఆలయాల్లో మైనర్ రిపేర్లతోపాటు 43 ఆలయాలను రెనోవేషన్ చేయనున్నామని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి తెలిపారు. గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లకు బడ్జెట్‌లో రూ.60 కోట్లు కేటాయించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనగా, పుష్కరాలు జరిగే ఆరు జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు స్టైఫండ్ ఇస్తున్నారా?

వివరాలు అందజేయాలని తెలంగాణ సర్కార్‌కు హైకోర్టు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో హౌస్ సర్జన్ (ఇంటర్న్)లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు స్టైఫండ్ చెల్లిస్తున్నారా? లేదా? అనేది వివరణ ఇవ్వాలని కాళోజీ నారాయణరావు యూనివర్సిటీని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో హౌస్ సర్జన్(ఇంటర్న్)లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు స్టైఫండ్‌ను చెల్లించడం లేదని, కొన్ని కళాశాలల్లో స్వల్ప మొత్తమే ఇస్తున్నారంటూ హైదరాబాద్‌కు చెందిన ప్రవీతారెడ్డి పంపిన మెయిల్‌ను పరిగణనలోకి తీసుకున్న సీజే సుమోటోగా విచారణ చేపట్టేందుకు అంగీకరించారు. 'ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య విద్యా కళాశాలల్లోని ఇంటర్న్‌లకు సకాలంలో స్టైఫండ్ చెల్లింపును తప్పనిసరి చేస్తూ ఎన్ఎంసీ జారీ చేసింది. స్పష్టమైన మార్గదర్శకాలున్నా రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ వైద్య కళాశాలలు దీనిని పాటించడం లేదు. కాలేజీలో చేరే సమయంలోనే ఫలానా బ్యాంక్‌లోనే ఖాతాలు తెరవాలని, ఖాళీ చెక్కులపై సంతకం పెట్టాలని విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఖాళీ చెక్కులతో యాజమాన్యాలు స్టైఫండ్‌ను విత్‌డ్రా చేసుకుంటున్నారు.ఈ చెల్లింపులకు నెలా నెలా రసీదులు, డాక్యుమెంట్లు అంటూ ఏమీ లేకపోవడం గమనార్హం. కొందరు విద్యార్థులు ముందుకొచ్చి ఫిర్యాదు చేసినా యాజమాన్యాలుగానీ, ఎన్ఎంసీగాని పట్టించుకోవడం లేదు'అని లేఖలో పేర్కొన్నారు. దీనిపై తక్షణ విచారణకు ఆదేశించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ వైద్య కళాశాలల్లో స్టైఫండ్ చెల్లింపు విధానాలపై నివేదికను సమర్పించేలా, పారదర్శకత, జవాబుదారీతనం కోసం మార్గదర్శకాలను జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఎన్ఎంసీ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ తెలంగాణలో 22 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయన్నారు. వాటిని కూడా పిల్‌లో ప్రతివాదులుగా చేర్చడం సముచితమని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం దీనిపై పూర్తి వివరాలు అందజేయాలని వర్సిటీని ఆదేశిస్తూ విచారణ వాయిదా వేసింది.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

V.S.ST. JOHN'S HR. SEC. SCHOOL
Gannavaram – 521 101
Permanently Affiliated to CBSE Delhi
Website: stjohnsgvm.org, 08676-252379, 252259
WANTED EXPERIENCED AND TRAINED TEACHERS PGTS, TGTS, P.E.TS., COMPUTER FACULTY, DRAWING, ART & CRAFT, DANCE, MUSIC, NURSERY AND KG TEACHERS, HOSTEL WARDENS AND MATRONS — FLUENT IN ENGLISH.,
TGTs TO TEACH ENGLISH & SOCIAL, MATHS, SCIENCE, TELUGU, HINDI, AND COMPUTER SCIENCE OF CBSE SYLLABUS.
PGTs TO TEACH, MATHS, PHYSICS, CHEMISTRY, BIOLOGY, ACCOUNTANCY, BUSINESS STUDIES, PHYSICAL EDUCATION, AND TEACHERS TO GIVE BEST COACHING FOR NEET, AND JEE (MAINS & ADVANCE).
INTERESTED CANDIDATES CAN SEND THEIR HAND-WRITTEN APPLICATION WITH A PP-SIZE PHOTO AND MOBILE NUMBER WITH ALL XEROX COPIES OF CERTIFICATES TO THE PRINCIPAL BEFORE 15-03-2026. A WRITTEN TEST AND AN INTERVIEW FOLLOWED BY A DEMO CLASS WILL BE HELD FOR THE SELECTED CANDIDATES ON 22-03-2026.

ADITYA JUNIOR COLLEGES
ANDHRA PRADESH
WALK-IN-INTERVIEW
Wanted Sr. LECTURERS for JEE-ADVANCED, JEE-MAIN & NEET in the following subjects...
MATHEMATICS, PHYSICS, CHEMISTRY, BOTANY, ZOOLOGY, ENGLISH, SANSKRIT
DATE OF WALK-IN-INTERVIEW
1st March, 2026 (Sunday) @ 9.30 AM to 4 PM
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Interested candidates may attend the Written Test, Demo and Interview along with Original Certificates and Passport size photo.
Attend WALK-IN-INTERVIEW at your nearest branch.
Srinagar KAKINADA 97040 76663 | Danavaipeta RAJAHMUNDRY 99633 76664 | College Road AMALAPURAM 90003 76663 | Alamuru Road MANDAPETA 99633 76660
Brodipet Bypass Road PALAKOL 94930 09637 | Komarada Road BHIMAVARAM 96186 76669 | Peechupalem Road NARASAPURAM 97015 76661 | Subbarao peta TADEPALLIGUDEM 99632 76668
Marikavalasa VISAKHAPATNAM 91339 76667 | Thotapalem VIZIANAGARAM 966528 06661 | Illispuram SRIKAKULAM 79971 76664
ADITYA DEGREE COLLEGE, VIJAYAWADA BENZ CIRCLE - 99894 76663
Candidates who cannot attend interview, may send their resume immediately to jr.coordinator@aditya.ac.in

మా వినియోగదారుల నుండి మా సర్వీస్ గురించి ఏవైనా సందేహాలు మరియు ఫిర్యాదులు ఉన్నట్లయితే వాటి గురించి మేము తెలుసుకోవాలనుకుంటున్నాము. సాధారణ సందేహాలు, ప్రశ్నల కొరకు 121కి మరియు ఏవైనా సర్వీస్ విజ్ఞప్తులు లేదా ఫిర్యాదులు ఉంటే వాటి కొరకు మా వినియోగదారులు 198కి కాల్ చేయాల్సిందిగా కోరుతున్నాము.

ఫిర్యాదుల క్షేత్రంలో అందచేసిన రిజల్యూషన్‌తో ఏ వినియోగదారులకైన సంతృప్తికరంగా లేకపోతే, వారు అప్పిలేట్ అథారిటీ వద్ద తమ అపీల్‌ని నమోదు చేసుకోవచ్చును. దానికై ఈ దిగువ ఇవ్వబడిన టేబుల్‌లోని విధానాలను ఉపయోగించుకుని లేదా కేవలం 198కి కాల్ చేసి ఫిర్యాదుల వివరాలు (సర్వీస్ రిక్వెస్ట్ నంబర్) సహితంగా నమోదు చేసుకోవాలి.

		మొబైల్ కస్టమర్ల కోసం	ఫిక్స్‌డ్ లైన్ మరియు బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్ల కోసం
కస్టమర్ కేర్ (24x7)	సాధారణ సమాచారం సంఖ్య	121 లేదా 9849012345 (పోస్ట్ పెయిడ్) 121 లేదా 9849098490 (ప్రీ పెయిడ్)	121 లేదా 040-44444121
	కస్టమర్ కేర్ సంఖ్య	198 లేదా 9849012345 (పోస్ట్ పెయిడ్) 198 లేదా 9849098490 (ప్రీ పెయిడ్)	198 లేదా 040-44444198
	ఇ-మెయిల్	121@in.airtel.com	
	వెబ్‌సైట్	www.airtel.in	
అపిలేట్ అథారిటీ (ఉదయం 9:30 నుంచి సాయంత్రం 6:30 వరకు సోమవారం నుంచి శుక్రవారం వరకు)	పేరు	[illegible]	
	కాంటాక్ట్ నంబర్	9959444865	040-40000222
	ఇ-మెయిల్	appellate.andhra@airtel.com	appellate.southablr@airtel.com
	చిరునామా	[illegible] హైదరాబాద్-500016	

ఫిర్యాదు నమోదు చేయడానికి, సందర్శించండి https://www.airtel.in/contact-us
మీ ఫిర్యాదు ఏ స్థితిలో ఉందో చెక్ చేసుకోవడానికి, సందర్శించండి https://www.airtel.in/track-request

సాక్షి
శుక్రవారం, 27 ఫిబ్రవరి 2026

పాఠం - గుణపాఠం

పాఠ్యపుస్తకాల్లో కొన్నిటిని తొలగించటం, మార్చటం... అవి వివాదాస్పదం కావటం గత కొన్నేళ్లుగా కనబడుతోంది. కానీ ఈసారి జాతీయ విద్యాపరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) సీబీఎస్‌ఈ ఎనిమిదో తరగతి పిల్లల కోసం కొత్తగా విడుదల చేసిన సోషల్ సైన్స్ పాఠ్యపుస్తకం ఏకంగా న్యాయవ్యవస్థపై బాధ్యతా రహితమైన వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకుంది. ఈ వైనంపై మీడియాలో కథనం రావటం, వెనువెంటనే సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహించి నోటీసులు జారీచేయటం వంటి పరిణామాలతో ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు సంస్థ హడావిడిగా ప్రకటించింది. అసలు దీన్ని వెలువరించటంలోనే బోలెడంత బాధ్యతా రాహిత్యం కనబడుతుంది. ఈ పుస్తకం తాలూకు తొలి భాగం గత జూలైలో విడుదలైంది. వివాదాస్పదమైన ఈ రెండో భాగం విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటుండగా తీరిగ్గా సోమవారం విడుదలైంది. ఉపాధ్యాయులు సిలబస్ పూర్తిచేయటమైనా, స్వల్ప వ్యవధిలో అవగాహన చేసుకుని పిల్లలు పరీక్ష రాయటమైనా ఎలా సాధ్యమన్న ఇంగిత జ్ఞానం లేదు. ఇప్పుడున్న పాఠ్య పుస్తకాలు జాతీయ పాఠ్య ప్రణాళిక అమరిక(ఎన్‌సీఎఫ్) మార్గదర్శకాల పరిధిలో రూపొందగా, కొత్త పాఠ్య పుస్తకాలకు 2020లో కేంద్రం విడుదల చేసిన జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ) ఆధారం.

పాఠ్య పుస్తకాల రచన తాడుపై నడక వంటిది. ఆ విన్యాసం తొట్రు పడకుండా, తొందర లేకుండా, అడుగడుగూ అంచనా వేసుకుంటూ లక్ష్యం దిశగా సాగాలి. సమతౌల్యత దెబ్బతినకుండా చూసుకోవాలి. సమాచారాన్ని పోగేయటం పాఠ్యరచన అనిపించుకోదు. తాము ఏ తరగతి పిల్లల కోసం రచిస్తున్నామో, వారి వయసెంతో, మానసిక స్థాయి ఏమిటో అవగాహన ఉండాలి. నిష్పాక్షికత దాని ప్రాణం కావాలి. వాస్తవాన్ని ప్రతిబింబించే గణాంకాలను ఆధారంగా చేసుకోవాలి. మతం, కులం, జెండర్ వగైరా అంశాల్లో సున్నితంగా ఆలోచించాలి. సందర్భ శుద్ధి లేని ఉటంకింపులు తప్పుడు అభిప్రాయం కలిగిస్తాయన్న ఎరుక ఉండాలి. కానీ ఈ పాఠ్యాంశ రచనలో అపరిమితమైన స్వేచ్ఛ తీసుకున్నట్టు కనబడుతోంది. అది చదివితే వస్తునిష్ఠ కన్నా స్వీయ ఆలోచనలకూ, అభిప్రాయాలకే ప్రాధాన్యమిచ్చారన్న సంశయం కలుగుతుంది.

అన్ని వ్యవస్థల్లోనూ లోపాలున్నాయి. అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటి జాడ్యాలున్నాయి. అదే సమయంలో వాటిని ప్రక్షాళన చేసేందుకు అంతర్గత దిద్దుబాటు యంత్రాంగాలు పనిచేస్తున్నాయి. తమ ప్రతిష్ఠ మసకబారకుండా చర్యలు తీసుకోవటం కనబడుతుంది. అవి చాలినంతగా లేకపోవచ్చు. వాటిని నిష్పాక్షిక దృష్టితో చర్చిస్తే వేరుగా ఉండేది. కానీ కార్యనిర్వాహక, శాసన వ్యవస్థల మాటెత్తకుండా న్యాయ వ్యవస్థ మాత్రమే ఇలాంటి క్లేశాలతో నిండివున్నదని చెప్పడం విద్యార్థుల్లో ఎలాంటి అభిప్రాయం కలగజేస్తుందన్న ఆలోచన పాఠ్య రచయితలకు లేకుండా పోయింది. రాజ్యం ఏ విధంగా పనిచేస్తుంటుందో, భిన్న వ్యవస్థలు ఏ పరమార్థం కోసం ఏర్పడ్డాయో పన్నెండేళ్ల పిల్లలకు చెప్పవలసి ఉండగా న్యాయవ్యవస్థ ఒక్కదాని గురించే చర్చిస్తూ అది అవినీతిమయం అయిందనీ, దిద్దుబాటు చర్యలు లేనేలేవన్న అభిప్రాయం కలగజేస్తే పిల్లల్లో ఒక విధమైన నిరాశకు దారితీయదా? ఆ పుస్తకాన్ని పిల్లలు మాత్రమే కాదు... వారి కుటుంబ సభ్యులు సైతం చదువుతారు. ఇష్టానుసారం రచించిన ఇలాంటి పాఠ్యాంశాలు అంతిమంగా ప్రజల్లో న్యాయవ్యవస్థపై అపనమ్మకాన్నీ, అవిశ్వాసాన్నీ కలిగిస్తాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించటం ఇందువల్లనే!

ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థ పనితీరైనా పరిశీలనకూ లేదా విమర్శకూ అతీతం కాదు. కానీ ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం కించపరచాలని చూడటం క్షమార్హం కాదు. నిజానికి న్యాయవ్యవస్థకు సంబంధించి ఇంతవరకూ ఉన్న పాఠ్యాంశం అది పనిచేసే తీరునూ, ప్రాథమిక హక్కుల్ని కాపాడటానికి అది చేస్తున్న కృషినీ అందుకు సంబంధించిన కేసుల ప్రస్తావనతో అవగాహన కలిగించే ప్రయత్నం చేసింది. ఆ వ్యవస్థకెదురవుతున్న సవాళ్లను వివరించింది. దాన్ని అపభ్రంశం చేయటం తప్ప కొత్త పాఠ్యాంశం సాధించిందేమిటి? జవాబుదారీతనం లేకుండా, చిత్తశుద్ధి కలికానికైనా కనబడకుండా చేసే రచనలు అనర్థదాయకమని ఇప్పటికైనా ఎన్‌సీఈఆర్‌టీ తెలుసుకోవటం మంచిది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు ఫాల్గుణ మాసం, **తిథి:** శు.ఏకాదశి రా.10.31 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** ఆరుద్ర ప.11.06 వరకు, తదుపరి పునర్వసు, **వర్జ్యం:** రా.10.26 నుండి 11.57 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.51 నుండి 9.34 వరకు, తదుపరి ప.12.35 నుండి 1.20 వరకు, **అమృత ఘడియలు:** లేవు, **సర్వ ఏకాదశి.**

సూర్యోదయం : 6.25
సూర్యాస్తమయం : 6.01
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

చేయాల్సింది చాలా ఉంది!

సందర్భం

దినేశ్ సి. శర్మ

ప్రపంచ ఏఐ యవనికపై శక్తిమంతమైన పాత్ర వహించగల దేశంగా భారతదేశాన్ని రూపు కట్టించడంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్, దానికి సంబంధించి న్యూఢిల్లీలో ఏర్పాటైన ఎగ్జిబిషన్ సఫలమై ఉండాల్సింది. కానీ, దేశంలో పరిశోధన–అభివృద్ధి (ఆర్–డి), నవీకరణలో వైఫల్యాలకు అది అద్దం పట్టింది. గల్గోటియాస్ అనే ప్రైవేటు విశ్వవిద్యాలయం చైనా నుంచి రోబో డాగ్‌ను దిగుమతి చేసుకుని, ఏఐ నవీకరణ కేంద్రంగా తనను తాను చాటుకోవాలని ఉబలాటపడటం ఒక ప్రహసనంగా మారింది. దేశ విదేశాల్లో పత్రికలకెక్కి అపఖ్యాతిని తెచ్చిపెట్టింది. ఈ ఉదంతం గత కొన్నేళ్లుగా పరిశోధన రంగాల్లో క్షీణిస్తున్న ప్రమాణాలకు పరాకాష్ఠగా నిలిచింది.

నిధుల లేమి

'ఆర్–డి'పై భారతదేశ స్థూల వ్యయం, స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో కనాకష్టంగా 0.64 శాతంగా ఉంది. అమెరికా (3.48), చైనా(2.43)లతో పోల్చితే ఇది చాలా తక్కువ. పరిశోధనకు ప్రస్తుతం తరలిస్తున్న నిధులలో చాలా భాగం జాతీయ లాబొరేటరీలు, ఐఐటీల వంటి అగ్రశ్రేణి సంస్థలకు వెళుతున్నాయి. ఈ విషయంలో విశ్వవిద్యాలయాలు చాలా వెనుకబడిపోయాయి. 'అనుసంధాన్ నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్', 'రిసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఫండ్' వంటి నూతన పథకాల ప్రభావం ఇంకా కనపడవలసి ఉంది.

ఏఐ, దాని అనుబంధ రంగాలకు చెందిన పేటెంట్లకు దరఖాస్తు చేయడంలో, పరిశోధన పత్రాల సమర్పణలో చైనా చాలా ముందుంది. బోధనా ప్రమాణాలు, పరిశోధనల ఫలితాలపై భారత్ దృష్టి పెట్టడం లేదు. యూనివర్సిటీలు, పరిశ్రమల మధ్య పొత్తును కూడా సరిగ్గా ఏర్పరచలేకపోతున్నాం. ఫలితంగా, విషయ చౌర్యం, నకిలీ పరిశోధనలు, కుహనా సైన్స్‌ను ప్రోత్సహించడం, సమర్పించిన పత్రాలను వెనక్కి తీసుకోవడం తదితర సమస్యలు తలెత్తుతున్నాయి. ఆహా ఓహో అంటూ ఆకాశానికెత్తేయడం, స్టార్టప్‌లకు మితిమీరిన ప్రాధాన్యం ఇవ్వడం వల్ల మన సంస్థలు గొప్ప వాగ్దానాలు చేస్తున్నాయి; లేదా గల్గోటియాస్‌లాగా నకిలీ గొప్పలకు పోతున్నాయి.

సోషలిస్టు ఏఐ పంథా

శాన్‌ఫ్రాన్సిస్కో కేంద్రంగా ఉన్న ఆంత్రోపిక్ సంస్థ ఏఐ టూల్స్‌కు సంబంధించి ఇటీవల క్లాడ్ ఓపస్ సిరీస్ విడుదల చేయడం ద్వారా టెక్నాలజీ మార్కెట్లలో కలకలం సృష్టించింది. దాని ప్రకంపనలు స్టాక్ మార్కెట్లలోనూ నమోదయ్యాయి. ఆ టూల్స్ జటిలమైన ఆర్థిక విశ్లేషణకు, లాంగ్–ఫారమ్ కోడింగ్‌కు ఉపయోగపడతాయి. ఈ ఆటోమేషన్ టూల్స్ ఆవిష్కరణకు భయపడి సంప్రదాయ సిద్ధమైన సాఫ్ట్‌వేర్, లీగల్–టెక్ కంపెనీల షేర్లను ఇన్వెస్టర్లు అయినకాడికి అమ్మేశారు. అనేక మందికి ఉపాధి కల్పిస్తున్న ఐటీ సేవల రంగాన్ని కూడా ఏఐ ఏజెంట్లు అతలాకుతలం చేస్తాయే మోనని ఆందోళన వ్యక్తమవుతోంది. మన దేశంలోని అతి పెద్ద ఔట్ సోర్సింగ్ సంస్థలకు కూడా ఆంత్రోపిక్ ఏఐ ఏజెంట్లను విక్రయిస్తోంది. అవి పెద్ద సంఖ్యలో సిబ్బందికి ఉద్వాసన చెప్పేందుకు దారితీయవచ్చు.

కొన్ని భౌగోళిక ప్రాంతాలు, కొద్ది సంస్థల చేతుల్లోనే ఏఐ కేంద్రీకృతమవుతోందని పసిగట్టిన భారత్ 'ఏఐ ప్రజాస్వామికీకరణ'కు శ్రీకారం చుట్టింది. ఈ రంగంలో సాగుతున్న అంతర్జాతీయ పోటీలో తన స్థానాన్ని చాటుకునేందుకు ఢిల్లీ సదస్సు ద్వారా భారత్ ఒక ప్రయత్నం చేసింది. విద్య, ఆరోగ్యం, పరిపాలన, వస్తూత్పత్తి, వ్యవసాయం వంటి భిన్నమైన రంగాలలో కూడా ఏఐ సేవలను వినియోగించుకునేటట్లు చేయాలన్నది ఈ సమ్మిట్ వెనుక ఉన్న భావన. పాశ్చాత్య దేశాల్లో ఏఐలో ప్రైవేటు పెట్టుబడులు ముందున్నాయి. కానీ, భారత్ సోషలిస్టు పంథాను ఎంచుకుంది. మన దేశంలో ఏఐ అభివృద్ధికి ఏఐ మిషన్ ద్వారా ప్రభుత్వమే నిధులు సమకూరుస్తోంది. భారత్ జెన్ వంటి వాటిలోనూ ప్రభుత్వ పెట్టుబడులున్నాయి. చాట్ జీపీటీ వంటి కమర్షియల్ మోడళ్లను కాకుండా 'సావరిన్' ఏఐ మోడళ్ళను భారత్ అభివృద్ధి చేస్తోంది. బహుళ భాషా, బహుళ సాంస్కృతిక పర్యావరణాలకు అనువైన కొత్త మోడళ్ళను అభివృద్ధి చేస్తోంది. వాటిని ప్రజా శ్రేయస్సుకు వినియోగించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

ఎన్నో రకాల సవాళ్లు

అయితే, దార్శనికతను వాస్తవికతగా మార్చడం పైకి కనిపిస్తున్న దానికన్నా ఎక్కువ సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. అవసరమైన నిపుణులైన సిబ్బంది కొరత అన్నింటి కన్నా పెద్ద సవాల్. దేశంలో ఐటీ సేవల రంగంలో సుమారు 60 లక్షల మంది పనిచేస్తున్నారు. క్లాడ్ వంటి ఏఐ టూల్స్‌తో చాలా మంది ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడింది. మిగిలినవారికి మళ్ళీ తర్ఫీదు నివ్వడం, కొత్త నైపుణ్యాలను నేర్పించడం చేయాలి. అయితే, లార్జ్ లాంగ్వేజ్ మోడళ్ళు, అప్లికేషన్లు, భద్రత, నియంత్రణ పార్శ్వాలకు సంబంధించి చాలా మంది ఉద్యోగులు కూడా అవసరమవుతారు. వాస్తవిక పరిస్థితులు ఇలా ఉంటే, గ్లోబల్ టెక్నాలజీ సంస్థలకు ఏఐ ఇంజినీర్లను సరఫరా చేసే దేశంగా భారత్ అవతరిస్తుందని విధాన నిర్ణేతలు అత్యుత్సాహం ప్రదర్శించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఐటీ సేవల విషయంలో కూడా 1990లలో మనం ఇదే రకమైన తప్పు చేశాం. ఫలితంగా, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో భారత్ వెనుకబడింది. ఏఐ విషయంలో మనం

ఐటీ సేవల విషయంలో కూడా 1990లలో మనం ఇదే రకమైన తప్పు చేశాం. ఫలితంగా, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో భారత్ వెనుకబడింది. ఏఐ విషయంలో మనం అదే బాట పట్టకూడదు.

అదే బాట పట్టకూడదు.

లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లను డెవలప్ చేసి, తర్ఫీదు నిచ్చేందుకు అత్యుత్తమ శ్రేణి హార్డ్‌వేర్ అవసరం. ఆ కొరత మరో సవాల్. సావరిన్ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసేందుకు ఏఐ మిషన్ జీపీయు క్లస్టర్ ఏర్పాటుపై అహరహం శ్రమిస్తోంది. కానీ, హార్డ్‌వేర్ వెల అధికంగా ఉండటం, గ్లోబల్ సప్లై చైన్‌లో జాప్యాలు గణనీయమైన ప్రతిబంధకాలుగా ఉన్నాయి. వాటిపై చైనా దాదాపు 98 బిలియన్ డాలర్లను వెచ్చిస్తోంది. అలాంటిది మనం 2029 వరకు ఐదేళ్ళ కాలంలో 1.25 బిలియన్ డాలర్లను మాత్రమే వెచ్చించాలని నిర్ణయించుకున్నాం.

బలమైన, సుస్థిరమైన ఏఐ మౌలిక వసతులను సృష్టించుకోవడంపై దృష్టి పెట్టాలి. కొత్త విధులకు తగ్గట్లుగా ఇపుడున్న సిబ్బందికి కొత్త నైపుణ్యాలను నేర్పించాలి. భారత విధాన నిర్ణేతలు దానికి బదులు, ప్రైవేట్ క్లౌడ్ల రూపంలో క్యాప్టివ్ జీపీయు మౌలిక వసతులను ప్రోత్సహిస్తున్నారు. ఆ ప్రైవేటు క్లౌడ్లు మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్ వంటి గ్లోబల్ దిగ్గజాల చేతుల్లో ఉన్నాయి. ఇది మరో రకమైన ఔట్ సోర్సింగ్ కిందకు వస్తుంది. ఇది మరింత హానికరమైనది. భారీ డేటా సంస్థలు విద్యుత్తును, నీటిని పెద్ద మొత్తాలలో మింగేస్తాయి. పర్యావరణాన్ని కూడా పణంగా పెట్టి ట్యాక్స్ హాలిడేల రూపంలో వాటిని ప్రోత్సహించడం ఎంతవరకు సబబో ఆలోచించాలి.

పరిశోధన, నవీకరణను ప్రోత్సహించడంపై ప్రభుత్వానికి నిజంగా ఆసక్తి ఉంటే, అది ప్రాథమికాంశాలను విస్మరించకూడదు. మౌలిక, అనువర్తిత ఆర్–డి రెండింటికీ మద్దతు ఇవ్వాలి. విద్యా, నాణ్యతా పరామితులను అమలుపరచాలి. మన విధాన నిర్ణేతలు, మంత్రులు డంబాలకు స్వస్తి చెప్పాలి. ఏఐ వంటి నూతన రంగాలు సామాజికంగా కూడా తీవ్ర పర్యవసానాలకు దారితీసేవిగా ఉన్నాయి కనుక కూలంకషమైన చర్చ అవసరం. పరిశోధన, నవీకరణపై గొప్పలు చెప్పుకోవడం ఆపాలని గాల్‌గోటియాస్ ఉదంతం గుర్తు చేస్తోంది.

వ్యాసకర్త సైన్స్ అంశాల వ్యాఖ్యాత

సదస్సుతో ఏం సాధించామంటే...

20 దేశాల అధినేతలు, 59 మంది మంత్రులు, అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు, దాదాపు 2.5 లక్షల మంది అతిథులతో ఢిల్లీలో ఐదు రోజులపాటు నిర్వహించిన ఏఐ సదస్సు కీలకమైన ముందడుగుగా చెప్పాలి. ఫ్యాక్టరీలు, హెల్త్ కేర్ రంగంలో ఉన్న రోబోలు, వ్యాపార రంగంలో ఉన్న డ్రోన్లు, ప్రజలకు ఉపయోగించుకోవటానికి వీలుగా ఉండే వేరబుల్ డివైసెస్‌ను ఇక్కడ ప్రదర్శించారు. 300కు పైగా ఎంపిక చేసిన పెవిలియన్లు, 600 స్టార్టప్‌లు ఇందులో భాగస్వామ్యం వహించాయి.

బెంగళూరు ఆధారిత స్టార్టప్ 'సర్వం' ఏఐ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విదేశీ టెక్ కంపెనీలకు సవాలు విసిరేలా తన ప్రత్యే కతను చాటుకుంది. విప్రో సంస్థ ఏఐ ఆధారిత మెడికల్ రోబోను ప్రదర్శించింది. క్వాల్కం ఓపెన్ ఏఐ రోబో పారిశ్రామిక రక్షణ సామర్థ్యాన్ని చాటింది.

ఏఐ ఎకో సిస్టంలో చిప్పులు, డేటా సెంటర్లు, సర్వర్లు, ఎనర్జీ మోడళ్ళు, అప్లికేషన్లు అత్యంత ప్రధానమైనవి. ఈ రంగంలో స్వయం సమృద్ధిని సాధించాలంటే మనం వాటిని సొంతంగా నిర్వహించుకునే శక్తిని సంపాదించుకోవలసి ఉంటుంది. ఇందుకు చాలా దూరం ప్రయాణించాలి.

ఇప్పుడు అమెరికా నేతృత్వంలోని పార్క్ సిలికా టెక్ కూటమిలో భారత్ చేరింది. దీనివల్ల సెమీ కండక్టర్లు, ఏఐ టెక్నాలజీ, కీలక ఖనిజాల సప్లై చైన్లు, భారత్‌కు రక్షణ ప్రాధాన్యం లభిస్తాయి.

ఏఐలో స్వయంసమృద్ధిని సాధించే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఏఐ సహకారం కోసం వివిధ దేశాలు భారత్‌తో సంబంధాలను మెరుగు పరచుకోవడానికి ముందుకు రావడం శుభ పరిణామం.

వివిధ దేశాలతో జట్టు కట్టి...

ఆఫ్రికాలో ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి భారత్, ఇటలీ, కెన్యా మధ్య త్రైపాక్షిక కూటమి ఏర్పడింది. ఐరోపా, ఇండో– పసిఫిక్ దేశాల మధ్య భారత్‌ను ఒక సాంకేతిక వారధిగా నిలపటం ఇటలీ లక్ష్యం. అలాగే ఏఐ భద్రత, ఆన్‌లైన్ సేఫ్టీ అంశాల పైన భారత్, బ్రిటన్ దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరగనున్న సైన్స్ అండ్ ఇన్నొవేషన్ కౌన్సిల్ సమావేశం ద్వారా ఈ సహకారం మరింత బలపడుతుంది. పాలన, రక్షణ రంగాల్లో ఏఐ వినియోగంపై భారత్‌తో కలిసి ఫ్రాన్స్ పనిచేస్తోంది. ఈ ఏడాది సదస్సులో ఫ్రాన్స్ క్రియాశీలక పాత్ర పోషించింది. ప్రభుత్వ సేవలో ఏఐ వినియోగం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణపై భారత్‌తో బ్రెజిల్ తన అనుభవాలను పంచుకుంది. ఇలా వివిధ దేశాలు భారత్‌తో తమ సంబంధాలను మెరుగు పరచుకోవడానికి ముందుకు రావడం శుభ పరిణామం. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక సదుపాయాలు, క్లౌడ్ కంప్యూటింగ్, స్కిల్లింగ్ కోసం ఇండియాలో 17.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి ప్రకటించింది. ఇది ఆసియాలోనే ఆ సంస్థకు అతి పెద్ద పెట్టుబడి.

ఏఐ రంగంలో స్వయంసమృద్ధిని సాధించే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. 'భారత్ జెన్' పేరుతో మల్టీ మోడల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టును ప్రారంభించింది. భారతీయ భాషలు, సంస్కృతికి అనుగుణంగా కృత్రిమ మేధను అభివృద్ధి చేయటం ప్రధాన ఉద్దేశం. దేశంలోని 22 అధికార భాషల్లో ఏఐ మోడల్స్ రూపొందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నారు.

భారత్... గ్లోబల్ సౌత్‌లో మొట్టమొదటి సారిగా, అంతర్జాతీయంగా 4వ సదస్సు నిర్వహణ ద్వారా కొంత ప్రగతిని సాధించింది. రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లు సాధిస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు.

– డా॥ పార్థసారథి చిరువోలు । సీనియర్ జర్నలిస్ట్

సోషల్ టాక్

ప్రాధాన్యం

సాంకేతిక ప్రపంచం వేగంగా మారుతోంది. రాబోయే రోజుల్లో 'నేర్చుకునే సామర్థ్యం' ఒక్కటే మీ ఉద్యోగాన్ని నిలబెడుతుంది. కంపెనీలు ఇప్పటికే నిరంతరం నేర్చుకునే ఉత్సాహం, త్వరగా కొత్త నైపుణ్యాలను పొందే సామర్థ్యం ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.

– రాజేష్ నంబియార్, నాస్కామ్ అధ్యక్షుడు

స్ఫూర్తి

వాళ్ల సమస్యలను వాళ్లు పరిష్కరించుకునేవారు, వారి సమాజంలోని అపసవ్యతలను చక్కదిద్దేందుకు ప్రయత్నించేవారు, వారి దేశంలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు కొత్త ఆలోచనలు చేసేవారు... వీళ్లంతా నాకు స్ఫూర్తినిచ్చేవారే!

– చెల్సియా క్లింటన్, న్యాయవాది-రచయిత్రి

సందేశం

ఒక చిన్న గ్రామం నుండి, ఒక చిన్న పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రయాణం ఒక ఉన్నత దశకు చేరుకుందంటే, కష్టపడి పని చేయటమే అందుకు కారణం. ఎవరికైనా నా సందేశం ఒక్కటే. ప్రజల కోసం చేసే మీ పోరాటంలో మీరెప్పటికీ ఆశను కోల్పోకండి.

– యడియూరప్ప, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి

నీ కథ!

నీ లోపల మండుతున్న కథనే నువ్వు చెప్పు. ప్రపంచం వినాలనుకుంటోందని నువ్వు అనుకుంటున్న కథను కాదు. చిరకాలం ఉండిపోయేదాన్ని సృష్టించాలనుకుంటే, అది నీ కోసం నువ్వు తీర్చిదిద్దుకున్నదై ఉండాలి.

– ప్రకాష్ ఝా, సినీ దర్శకుడు

నిరంతరం

జీవితం అంటే కేవలం పనులు చేస్తూ ఉండటం కాదు. ప్రతి చిన్న విషయంలోనూ ఆనందం వెతుక్కోండి. ఏ మూల నుంచీ నిరుత్సాహాన్ని దరి చేరనీయకండి. మన చుట్టూ ఉండే వస్తువులు, మనుషులు మనకు ఆహ్లాదాన్ని, ఉల్లాసాన్ని పంచేలా ఉండాలి.

– జాగృతి చడ్డా, ఇండో–అమెరికన్ డిజైనర్

ఇష్టం-కష్టం

సమాజం కోసం డబ్బు సంపాదించటానికి ఇష్టపడే వ్యక్తులు, తమ కోసం డబ్బు సంపాదించటానికి కష్టపడే వ్యక్తుల కంటే ఎక్కువ డబ్బు సంపాదిస్తారు. ఇతరులకు లాభం చేకూర్చేవారు, తమ లాభం చూసుకునేవారి కంటే ఎక్కువ విజయం సాధిస్తారు.

– కునాల్ షా, ఇన్వెస్టర్

వైద్యమే నేరమా?

ఇన్ బాక్స్

ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఆసుపత్రుల్లో చేర్చడం సర్వసాధారణం. ఈ పరిస్థితుల్లో తగిన విద్యార్హతలు గల వైద్యుడు ఒక గంటలోపు రోగికి అందించే చికిత్సను 'గోల్డెన్ అవర్ ట్రీట్మెంట్' అంటారు. ఇది చిన్న పట్టణాలలో ఉండే ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఎక్కువగా చూస్తుంటాం. ఎందుకంటే రోగ తీవ్రత పెద్ద పట్టణాల్లో ఉండే హాస్పిటల్స్‌కు తీసుకువెళ్లే సమయమివ్వదు కాబట్టి. ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో సదరు ఆసుపత్రి వైద్యులు రోగి బంధువుల అభ్యర్థనతో కేసును రిఫర్ చేయకుండా చికిత్స చేస్తారు. ఊహించని పరిస్థితుల్లో కొంతమంది రోగులు మరణించవచ్చు. డాక్టర్ తన శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ కేస్ ఫెయిల్ అవ్వొచ్చు. ఇది ఎంతమాత్రం డాక్టర్ అసమర్థతా కాదు, నిర్లక్ష్యమూ కాదు. ఇలా కేస్ ఫెయిల్ అవ్వడాన్ని ఆసరాగా తీసుకొని రోగి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆసుపత్రి మీద పడి డాక్టర్‌ని నిలదీయడం , భౌతిక దాడిచేయడం, నష్ట పరిహారం కోరడం ఎంతవరకు సమంజసం?

ఇటీవల ఇలాంటి పరిస్థితి విజయనగరం జిల్లా, రాజాం పట్టణంలోని ఓ ఆసుపత్రిలో జరిగింది. గోల్డెన్ అవర్‌లో వైద్యం అందించిన డాక్టర్, స్టాఫ్‌పై సదరు రోగి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు దాడి చేసి, చివరకు లక్షల్లో నష్ట పరిహారాన్ని తీసుకున్నారు. సాధారణంగా డాక్టర్లు తమ గుడ్‌విల్, ఆసుపత్రి రెప్యుటేషన్ దెబ్బ తింటుందనే ఉద్దేశంతో గుట్టుచప్పుడు కాకుండా రోగి సంబంధీకులతో సెటిల్మెంట్స్ చేసుకుంటారు. ఇది చిన్న పట్టణాల్లో తరచూ జరిగే ప్రక్రియ. ఊళ్ళో ఉన్న డాక్టర్లందరూ సంఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఏకతాటిపై నిలిచి 3 రోజులు ఓపీ సేవలను బంద్ చేశారు. దీనివల్ల చాలామంది రోగులు ఇబ్బందులు పడ్డారు.

అసలు లోకం తీరును ఏ విధంగా చూడాలో అర్థం కావడం లేదు. బహుశా పేదరికంతో ఉన్న చనిపోయిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారం కొంత ఆసరాగా నిలుస్తుందని ఈ విధమైన చర్యలకు పూనుకుంటున్నారా? కానీ ఇది సహేతుకం కాదు కదా! ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో పేమెంట్ సీట్లు కొని, వైద్యవిద్య చదువుతారు. ఇక్కడ మెడిసిన్ చదివిన వారికి ఎంతమేర ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉంటుంది? ఇటువంటి వారు సరైన వైద్య సేవలు అందించలేని పరిస్థితుల్లో భారతీయ వైద్య మండలి చట్టం–1950, ఔషధాలు–సౌందర్య సాధనాల చట్టం–1945, క్లినికల్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్–2010, వినియోగదారుల రక్షణ చట్టం–1986, వీటికి అనుబంధంగా ఉన్న వైద్య చట్టాలకు అనుగుణంగా న్యాయపోరాటం చేయవచ్చు. అంతే తప్ప చట్టాన్ని అతిక్రమించి వైద్యులపై దాడి చేయడం సరికాదు. అది సభ్య సమాజంలో పెడధోరణి.

– పిల్లా తిరుపతి రావు । తెలుగు ఉపాధ్యాయుడు

భద్రత లేని నగరం

డేటా పాయింట్

కనబడకుండా పోతున్న పిల్లలు అధికంగా ఉంటున్న రాష్ట్రంగా ఢిల్లీ అపఖ్యాతి మూటగట్టుకుంటోంది. 2017–23 మధ్యకాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఇక్కడి సంఖ్య అధికంగా ఉందని 'నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో' గణాంకాలు తెలియజేస్తున్నాయి. పైగా వారికి వెతికి పట్టుకోవడంలోనూ బాగా వెనకబడి ఉండటం గమనార్హం.

ఢిల్లీలో ఏటా కనబడకుండా పోయినవారి సంఖ్య..

సంవత్సరాల వారీగా కనబడకుండా పోయిన పిల్లలు

2017	8,445
2018	5,884
2019	6,359
2020	5,366
2021	5,730
2022	6,040
2023	5,352

ఆత్మశుద్ధికి అవకాశం



రమజాన్ మాసం కేవలం ఉపవాసాల కాలం కాదు; అది మనసును, మన జీవన విధానాన్ని పునఃపరిశీలించుకునే పవిత్ర అవకాశం. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆహారాన్ని వదిలివేయడమంటే, శారీరక నియంత్రణ మాత్రమే కాదు, ఆలోచనలను శుద్ధి చేసుకోవడం, మాటలను కట్టడి చేయడం, ప్రవర్తనను మెరుగుపరచడం అనే అంతరంగ సాధన. ఈ నెలలో ప్రతి ప్రార్థన, ప్రతి సద్భావన, సహనం మన వ్యక్తిత్వాన్ని మలచే శక్తిగా మారాలి. ఆకలిని అనుభవించడం ద్వారా ఇతరుల బాధను అర్థం చేసుకోవడం, సహాయం చేయాలనే భావనను పెంపొందించుకోవడం రమజాన్ ప్రధాన సందేశం.

ఇది ఖురాన్ అవతరించిన నెలగా కూడా విశిష్ట స్థానం పొందింది. అందువల్ల రమజాన్‌లో ఖురాన్ పఠనం మాత్రమే కాకుండా, దాని బోధనలను ఆచరణలోకి తీసుకురావడం అత్యంత అవసరం. నిజాయతీ, కరుణ, న్యాయం, సహనం వంటి విలువలు మన దైనందిన జీవితంలో ప్రతిబింబించినప్పుడే రమజాన్ సార్థకమవుతుంది. ఈ పవిత్ర కాలం ముగిసేసరికి మనలో ఒక చిన్న మార్పయినా కలిగితే, అది గొప్ప విజయమనే చెప్పుకోవాలి.

ఈ మార్పు కేవలం ఒక నెలకే పరిమితం కాకూడదు. ఉపవాసం ద్వారా సాధించిన ఆత్మ నియంత్రణ, ప్రార్థన ద్వారా పొందిన ఆధ్యాత్మిక ప్రశాంతత, దానధర్మాల ద్వారా పెరిగిన సామాజిక బాధ్యత – ఇవన్నీ సంవత్సరం పొడవునా కొనసాగాలి. రమజాన్ అనంతరం కూడా అదే నిజాయతీ, అదే కరుణ, అదే నియమబద్ధత జీవితంలో కొనసాగినప్పుడే ఈ పవిత్ర మాసం మనకు బోధించిన పాఠం సార్థకమవుతుంది.

– యండి. ఉస్మాన్ ఖాన్

स्वास्थ्य एवं परिवार कल्याण मंत्रालय
MINISTRY OF HEALTH AND FAMILY WELFARE

Tele MANAS 14416

" మానసిక ఆరోగ్యం మన సమగ్ర సంక్షేమంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. మానసిక ఆరోగ్యంపై సంభాషణలు సాధారణంగా మరియు మరింత సహజంగాఉండే వాతావరణాన్ని మనం కలిపి నిర్మిద్దాం. "

గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ
ప్రధాన మంత్రి

టెలీ మానస్

భారతదేశ జాతీయ టెలీ మానసిక ఆరోగ్య కార్యక్రమం

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ కార్యాచరణ

మీరు ఏదైనా మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారా ?

టెలీ మానస్ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడినుండైనా సహాయం పొందండి.
భారతదేశమంతటా 20+ భాషలలో 24/7 అందుబాటులో ఉంటుంది.

ఈ ఇబ్బందులు ఉంటే కాల్ చేయండి

- ఉదాసీనత, వ్యాకులత లేదా ఒత్తిడి
- నిద్ర సమస్యలు
- పరీక్షల ఒత్తిడి
- కుటుంబ సమస్యలు
- ఆత్మహత్య ఆలోచనలు
- మత్తు సంబంధిత సమస్యలు
- సంబంధ సమస్యలు
- జ్ఞాపకశక్తి సమస్యలు
- ఆర్థిక ఒత్తిడి లేదా ఏవైనా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు/ ఇబ్బందులు

" గత 3 సంవత్సరాలుగా **30 లక్షలకుపైగా కాల్స్‌కు** మేము సహాయమందించాము. "

టెలీ మానస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి.
స్వయం సహాయక మెటీరియల్స్, వెల్నెస్ ఆచరణ మాడ్యూల్స్ చూడండి.

CBC 17193/13/0006/2526

కాల్ చేయండి టెలీ మానస్

24/7

14416

టోల్ ఫ్రీ నంబరు

- 10 ప్రాంతీయ భాషలు + ఇంగ్లీషు మరియు హిందీలో లభించును.
- దివ్యాంగుల కోసం యాక్సెసబిలిటీ ఫీచర్స్
- విచారణలు, సమాచారం మరియు సహాయం కోసం అస్మీ - మీ చాట్‌బోట్‌తో కలవండి.

ఇక్కడ స్కాన్ చేయండి

టెలీ మానస్ గురించి తెలుసుకోవడానికి మరియు యాప్ డౌన్‌లోడ్ చేయడానికి

బంధం బలోపేతం

- రెండు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం
- త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో భారత ప్రధాని మోదీ భేటీ
- కీలక రంగాల్లో కలిసికట్టుగా పని చేయాలని తీర్మానం
- భారత్, ఇజ్రాయెల్ మధ్య 17 ఒప్పందాలపై సంతకాలు

జెరూసలేంలో గురువారం మీడియా సమావేశంలో ప్రధాని మోదీ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ

జెరూసలేం: భారత్, ఇజ్రాయెల్ దేశాలు కాల పరీక్షకు నిలిచిన తమ అనుబంధాన్ని ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకున్నాయి. త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని, ఇందుకోసం చర్చలు వేగవంతం చేయాలని నిర్ణయానికొచ్చాయి. గాజా శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఘర్షణల వల్ల మానవత్వం బలి కావొద్దని అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ గురువారం జెరూసలేంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో సమావేశమయ్యారు. ఇరుదేశాల సంబంధాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై వారిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. భారతదేశ రక్షణ ప్రయోజనాలు మధ్య ఆసియాలో శాంతి, స్థిరత్వంతో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నాయని మోదీ ఉద్ఘాటించారు. కల్లోలిత గాజాలో సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. మోదీ, నెతన్యాహూ భేటీ సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ మధ్య మొత్తం 17 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. కృత్రిమ మేధ(ఏఐ), వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, తయారీ, సంస్కృతి, సముద్ర సంబంధిత వారసత్వ బంధం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే ధ్యేయంగా ఇరుదేశాలు ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అంతేకాకుండా రక్షణ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం బదిలీ చేసుకోవడం ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ అభివృద్ధి, ఉత్పత్తి విషయంలో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించాయి.

ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం

మోదీ, నెతన్యాహు సమావేశంలో అమెరికా–ఇరాన్ ఘర్షణ అంశంతోపాటు మధ్య ఆసియా పరిణామాలు ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చాయి. సమస్యలు, సంక్షోభాలను సంప్రదింపులు, దౌత్య మార్గాలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారడానికి శాంతియుత పరిష్కారం కోసం తమవంతు సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్, ఇజ్రాయెల్ దేశాలు తమ సంబంధాన్ని 2017లో వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాయి. తాజాగా ఆ బంధం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారింది.

ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదు

ఆర్థిక సహకారమే రెండు దేశాలకు గ్రోత్ ఇంజన్ అని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. పరస్పరం పెట్టుబడులను ప్రోత్సహించుకోవడానికి గత ఏడాది ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందంపై సంతకాలు చేశామని వెల్లడించారు. అతి త్వరలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) కుదుర్చుకోబోతున్నామని ప్రకటించారు. ఇరుదేశాలకూ లబ్ధి చేకూర్చేలా ఈ ఒప్పందం ఉంటుందన్నారు. ఉగ్రవాదంపై ఉమ్మడిగా పోరాటం సాగించాలని తాము నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. అత్యాధునిక సాంకేతికతల విషయంలో ఇజ్రాయెల్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకుంటామన్నారు. ఏఐ, క్వాంటమ్, క్రిటికల్ మినరల్స్ విషయంలో సహకారాన్ని వేగవంతం చేస్తామని వివరించారు. భారత యూపీఐ సేవలను ఇజ్రాయెల్‌లో ప్రవేశపెట్టడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రక్షణ రంగంతోపాటు పౌర అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లో సహకారాన్ని మరింత పటిష్టం చేసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదనకు సాంకేతిక సాయం అందించడానికి ఇజ్రాయెల్‌తో కలిసి 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' సంఖ్యను పెంచుతామన్నారు. నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టిన దేశాలకే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ స్పష్టంచేశారు. భారత్, ఇజ్రాయెల్ ఈ రంగంలో కలిసి పని చేస్తాయన్నారు.

ఎఫ్‌టీఏపై మూడు నెలల్లో చర్చలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చలు మే నెలలో జరుగుతాయని కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. నాలుగు రోజులపాటు జరిగిన మొదటి దశ చర్చలు ఇటీవలే ముగిశాయి. వస్తువులు, సేవల్లో వాణిజ్యం, మేధో సంపత్తి హక్కులు, డిజిటల్ ట్రేడ్ వంటి అంశాలపై ఇరుపక్షాలు సంప్రదింపులు జరిపాయి. భారత్, ఇజ్రాయెల్ మధ్య వాణిజ్యం 3.62 బిలియన్ డాలర్లకు చేరింది. ఆసియాలో ఇజ్రాయెల్‌కు రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి భారత్ కావడం విశేషం.

టెక్ కంపెనీలకు ఆహ్వానం

భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని ఇజ్రాయెల్ టెక్నాలజీ కంపెనీలను మోదీ ఆహ్వానించారు. భారత యువతతో కలిసి పనిచేయాలని కోరారు. జెరూసలేంలో ఏఐ, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయానికి సంబంధించిన ప్రదర్శనను బెంజమిన్ నెతన్యాహూతో కలిసి మోదీ తిలకించారు. దీనిపై 'ఎక్స్'లో పోస్టుచేశారు.

'భారతీయ' యూదులతో మోదీ భేటీ

భారతీయ మూలాలున్న యూదులతో ప్రధాని మోదీ గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితో ఆత్మీయంగా సంభాషించారు. ఇజ్రాయెల్‌లో 85 వేల మందికిపైగా భారతీయ మూలాలున్న యూదులు ఉన్నారు. వీరిలో చాలా మంది భారత్ నుంచి వలసవచ్చినవారే. ప్రధాని మోదీ మాటల మనిషి కాదు.. చేతల మనిషి అని యూదు ప్రముఖుడు, అష్కెలాన్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ రికీ షాహ్ అన్నారు. మోదీతో భేటీ కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో రెండు రోజుల పర్యటన పూర్తిచేసుకొని గురువారం సాయంత్రం స్వదేశానికి బయలుదేరారు.

ఇజ్రాయెల్ అధ్యక్షుడితో మాటామంతి

ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇరుదేశాల స్నేహానికి గుర్తుగా హెర్జోగ్ అధికారిక నివాసం వారిద్దరూ కలిసి తొలుత 'ఓక్' మొక్క నాటారు. అనంతరం భేటీలో కీలక అంశాలపై చర్చించుకున్నారు. విద్య, స్టార్టప్‌లు, నవీన ఆవిష్కరణలు, టెక్నాలజీ, అనుసంధానం తదితర అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్‌లో పర్యటించాలంటే హెర్జోగ్‌ను మోదీ ఆహ్వానించారు.

యాద్ వశేమ్ స్మారకం వద్ద నివాళులు



జెరూసలేంలో యాద్ వశేమ్ స్మారకాన్ని ప్రధాని మోదీ సందర్శించారు. మారణహోమంలో బలైపోయిన యూదులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదీ వెంట బెంజమిన్ నెతన్యాహూ కూడా ఉన్నారు. 'హాల్ ఆఫ్ నేమ్స్'ను వారు సందర్శించారు. మారణహోమంలో ప్రాణాలు కోల్పోయిన తమ బంధువుల పేర్లను మోదీకి నెతన్యాహూ చూపించారు.

నేటి నుంచి కెనడా ప్రధాని పర్యటన

ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్న మార్క్ కార్నీ

న్యూఢిల్లీ: కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ నాలుగు రోజుల భారత పర్యటన శుక్రవారం మొదలుకానుంది. భారత ప్రధాని మోదీ, కెనడా ప్రధాని కార్నీల మధ్య చర్చలు ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంలో విజయం సాధించనున్నాయని భారత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. కార్నీ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. 2023లో కెనడాలో ఖలిస్తానీ వేర్పాటువాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య తర్వాత ఇరుదేశాల నడుమ సంబంధాలు పూర్తిగా క్షీణించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో సత్సంబంధాల బలోపేతం కోసం కార్నీ భారత్‌లో పర్యటిస్తున్నారు. జూన్‌లో కననాస్కిస్, నవంబర్‌లో జొహన్నెస్‌బర్గ్‌లో ఇరుదేశాల అగ్రనేతల భేటీల తర్వాత రెండుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా పలు రంగాల్లో సహకారంపై మోదీ, కార్నీలు చర్చించనున్నారు. ఇరునేతలు సోమవారం ఇండియా–కెనడా సీఈవో ఫోరమ్‌లో పాల్గొంటారు. తర్వాత వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, భూఅయస్కాంతాలు, వ్యవసాయం, విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, ఇరుదేశాల ప్రజల మధ్య సత్సంబంధాల వంటి అంశాల్లో సహకారంపై చర్చలు జరపున్నారు.

కేంద్రానికి తలనొప్పి.. కోర్టుకు పెనుభారం

- ట్రిబ్యునళ్లపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- తీర్పులను ఔట్‌సోర్సింగ్‌కు ఇస్తున్నారా? అంత ధైర్యమా?
- సీజేఐ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో ట్రిబ్యునళ్ల వ్యవస్థ పనితీరుపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ సంస్థలు ఎవరికీ జవాబుదారీగా ఉండటం లేదని, అవి ప్రస్తుతం 'నో మ్యాన్స్ ల్యాండ్'(ఎవరికీ సంబంధం లేని ప్రాంతం)గా తయారయ్యాయని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ట్రిబ్యునల్ సంస్కరణ చట్టం–2021ను కొట్టివేస్తూ గతేడాది సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వివిధ ట్రిబ్యునళ్ల చైర్మన్లు, సభ్యుల పదవీకాలాన్ని పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై గురువారం సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కేంద్ర ప్రభుత్వానికి చురకలు అంటించింది.

మీరు తెచ్చిందే.. మీకే తలనొప్పి

కోర్టు విచారణలో అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిని ఉద్దేశించి సీజేఐ మాట్లాడుతూ.. 'ట్రిబ్యునళ్లను సృష్టించింది కేంద్ర ప్రభుత్వమే. కాబట్టి అవి ఇప్పుడు మీకు తలనొప్పిగా, మాకు పెద్ద భారం (లయబిలిటీ)గా పరిణమించాయి. రెండు మూడు ట్రిబ్యునళ్లు మినహా మిగతావి వెలువరిస్తున్న ఉత్తర్వులను చూస్తుంటే.. అవి ఏమాత్రం జవాబుదారీతనంతో పని చేయడం లేదని స్పష్టమవుతోందని'వ్యాఖ్యానించారు.

ఎంతటి చెత్త వ్యవస్థను సృష్టించాం..?

ఓ కీలక ట్రిబ్యునల్‌లో పనిచేస్తున్న సభ్యుడి తీరుపై సీజేఐ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక 'టెక్నికల్ మెంబర్'ఏకంగా తాను ఇవ్వాల్సిన తీర్పులను జ్యుడీషియల్ సభ్యులతో రాయించడం లేదా బయటి వ్యక్తులకు 'ఔట్‌సోర్సింగ్'ఇవ్వడం చేస్తున్నారని సీజేఐ తప్పుబట్టారు.'అతడికి ఎంతటి ధైర్యం? సరైన సమయం చూసి అతడిని కచ్చితంగా సాగనంపుతాం. కోర్టులపై భారాన్ని తగ్గించుకోవాలన్న ఆత్రుతలో మనం ఎంతటి అస్తవ్యస్తమైన వ్యవస్థను సృష్టించుకున్నామో కదా'అని సీజేఐ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే, టెలికాం వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ (టీడీశాట్)లో చైర్‌పర్సన్ లేనప్పుడు టెక్నికల్ మెంబర్ ఆ స్థానాన్ని భర్తీ చేయడంపై ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. సంస్థాగత సంక్షోభం తలెత్తకుండా చూడాలని, టెక్నికల్ మెంబర్ ఒక్కరే ఉత్తర్వులు జారీ చేయడం కుదరదని జస్టిస్ బాగ్చి కేంద్రానికి తేల్చి చెప్పారు. ట్రిబ్యునల్ సభ్యులకు ఉండాల్సిన కనీస అర్హతలపైనా ధర్మాసనం పెదవి విరిచింది. పర్యావరణ చట్టాలు, వాణిజ్య చట్టాలపై ఏమాత్రం అవగాహన లేని వ్యక్తులు.. నాలుగేళ్లలో ఆయా అంశాల్లో నిపుణులు ఎలా అయిపోతారని సీజేఐ ప్రశ్నించారు. ఈ వ్యవస్థలో జవాబుదారీతనం లోపించడం జాతీయ ప్రయోజనాలకే విరుద్ధమని, చక్కదిద్దేందుకు కొత్త యంత్రాంగం అవసరమని కోర్టు అభిప్రాయపడింది.

జస్టిస్ వర్మ తొలగింపు కేసు.. విచారణ కమిటీ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ: కాలిన నోట్ల కట్టల కేసులో హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ తొలగింపునకు దారితీసిన కారణాలపై దర్యాప్తు జరుపుతున్న కమిటీని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా గురువారం పునర్వ్యవస్థీకరించారు. గతేడాది మార్చిలో జస్టిస్ వర్మ నివాసంలో అగ్ని ప్రమాదం సమయంలో భారీగా నోట్ల కట్టలు బయటపడినట్లు ఆరోపణలు రావడం తెల్సిందే. అలహాబాద్ హైకోర్టు జడ్జిగా ఉన్న ఆయన్ను తొలగించాలంటూ పలు పార్టీలు నోటీసులివ్వడంతో స్పీకర్ బిర్లా గతేడాది ఆగస్ట్‌లో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. అయితే, ఈ కమిటీ సభ్యుడైన మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ రిటైరవ్వడంతో ఆయన స్థానంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర శేఖర్‌ను నియమించారు. కమిటీలో మరో ఇద్దరు సభ్యులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్య. అదేవిధంగా, ఈ కమిటీ పదవీ కాలాన్ని మరో మూడు నెలలు పొడిగిస్తూ స్పీకర్ ఓం బిర్లా గురువారం ఆదేశాలిచ్చారు.

అదనపు రుసుము లేకుండానే టికెట్ల రద్దు

- 48 గంటల్లోగా రద్దు చేసుకొనే వెసులుబాటు
- పేరులో తప్పు దొర్లితే 12 గంటల్లోగా మార్పు
- 14 పని దినాల్లోగా టికెట్ల సొమ్ము రీఫండ్
- విమానయాన సంస్థలకు డీజీసీఏ ఆదేశం

న్యూఢిల్లీ: విమాన ప్రయాణికులకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) శుభవార్త అందించింది. విమాన టికెట్ల బుకింగ్, రీఫండ్ నిబంధనల్లో పలు మార్పులు చేసింది. ఇకపై టికెట్ బుకింగ్ చేసిన తర్వాత 48 గంటల్లోగా ఆ టికెట్‌ను రద్దు చేసుకున్నా లేక మార్పు చేసుకున్నా అదనంగా ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు. కానీ, కొన్ని షరతులు వర్తిస్తాయి. ఒకవేళ దేశీయ(డొమెస్టిక్) విమాన టికెట్ల బుకింగ్ విషయంలో ప్రయాణ తేదీ ఏడు రోజుల్లోపు ఉంటే ఈ వెసులుబాటు వర్తించదు. అంతర్జాతీయ విమాన టికెట్ల బుకింగ్‌కు ప్రయాణ తేదీ 15 రోజుల కంటే తక్కువ ఉండరాదు. విమాన ప్రయాణాన్ని మరింత సులభతరంగా మార్చడానికే నిబంధనల్లో సవరణలు చేసినట్లు డీజీసీఏ వెల్లడించింది. ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్ ద్వారా టికెట్ బుకింగ్ చేసిన తర్వాత ప్రయాణికుడు తన పేరులో తప్పు దొర్లినట్లు గుర్తిస్తే 24 గంటల్లోగా ఉచితంగా మార్చు చేసుకోవచ్చు. ఇందుకు విమానయాన సంస్థలు అదనపు రుసుము వసూలు చేయకూడదని డీజీసీఏ ఆదేశించింది. టికెట్‌ను రద్దు చేసుకున్న ప్రయాణికులకు రుసుము తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. విమానయాన సంస్థలు 14 పని దినాల్లో ఈ ప్రక్రియను పూర్తిచేయాలని డీజీసీఏ తేల్చిచెప్పింది. టికెట్ల రీఫండ్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎయిర్‌లైన్స్ సంస్థలు సరిగ్గా స్పందించడంలేదని ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. అందుకే 14 పనిదినాల నిబంధనను డీజీసీఏ నిర్దేశించింది. టికెట్ల బుకింగ్ విషయంలో ప్రయాణికులకు 48 గంటల 'లుక్–ఇన్ ఆప్షన్'ఇవ్వాలని స్పష్టంచేసింది. రెండు రోజుల వ్యవధిలో అదనపు రుసుము చెల్లించకుండానే టికెట్‌ను రద్దు చేసుకోవచ్చని, మార్పు చేసుకోవచ్చని పేర్కొంది. 48 గంటలు దాటితే అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలియజేసింది. విమానంలో ఉన్నప్రయాణికుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాల్సిన అత్యవసర పరిస్థితి తలెత్తితే టికెట్ సొమ్మును రీఫండ్ చేయాలని డీజీసీఏ వెల్లడించింది.

ఇక గ్రేడ్ ఆధారిత డ్రైవింగ్ లైసెన్స్!

- ప్రతి వాహనదారుడికి గ్రేడ్ పాయింట్లు
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే పాయింట్లలో కోత
- పాయింట్లు సున్నాకు చేరితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

న్యూఢిల్లీ: దేశంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడానికి, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడానికి కఠిన నిబంధనలతో కూడిన గ్రేడ్ పాయింట్ల ఆధారిత డ్రైవింగ్ లైసెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కొన్నిరకాల ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేసే అంశాన్ని ఇందులో చేర్చబోతున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల కారణంగా దేశంలో ప్రతిఏటా 5 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయి. 1.8 లక్షల మంది మరణిస్తున్నారు. ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం, ఓవర్ స్పీడ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం తదితర కారణాలతో రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని కేంద్ర రహదారి, రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. ప్రజల ప్రాణాల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రహదారి భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రోడ్ సేఫ్టీపై సీఐఐ నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు జరిమానాలు ఇప్పటికే పెంచామని గుర్తుచేశారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడమే అసలు సమస్య అని వ్యాఖ్యానించారు. చట్టం అంటే ప్రజల్లో భయం గానీ, గౌరవం గానీ ఉండడం లేదని ఆక్షేపించారు.

పదేపదే ఉల్లంఘిస్తే శాశ్వతంగా రద్దు

డ్రైవింగ్ లెసెన్స్‌ల జారీలో గ్రేడ్ పాయింట్ వ్యవస్థను తీసుకురాబోతున్నామని నితిన్ గడ్కరీ స్పష్టంచేశారు. ఇందులో ప్రతి వాహనదారుడికి కొన్ని గ్రేడ్ పాయింట్లు ముందే కేటాయిస్తారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడల్లా కొన్ని పాయింట్లు తగ్గిస్తారు. అలా మొత్తం పాయింట్లు సున్నాకు చేరినప్పుడు అతడి లైసెన్స్‌ను ఆరు నెలలపాటు రద్దు చేస్తారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తే శాశ్వతంగా రద్దు చేసే అవకాశం కూడా ఉంటుంది. ఈ వ్యవస్థను త్వరలో తీసుకొచ్చే దిశగా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

మణిపూర్ హింసపై జస్టిస్ చౌహాన్ కమిటీ

న్యూఢిల్లీ: మణిపూర్‌లో జాతుల మధ్య జరుగుతున్న హింసపై దర్యాప్తునకు ఏర్పాటైన కమిటీ చైర్‌పర్సన్‌గా కేంద్రం కొత్తగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బల్బీర్ సింగ్ చౌహాన్‌ను నియమించింది. 2023 జూన్ 4వ తేదీ నుంచి ఈ బాధ్యతల్లో కొనసాగుతున్న జస్టిస్ అజయ్ లాంబా రాజీనామా చేయడంతో ఈ నియామకం చేపట్టింది.

ఈ నెల 28న అజ్మీర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

న్యూఢిల్లీ: హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 28న రాజస్తాన్‌లోని అజ్మీర్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో భాగంగా గర్భాశయ ముఖద్వార నివారణకు 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందజేస్తారు.

దేశీయ ఎల్‌సీహెచ్ ప్రచండ్‌లో నేడు విహరించనున్న రాష్ట్రపతి

జైసల్మీర్: దేశీయంగా అభివృద్ధి చేసిన లైట్ కంబాట్ హెలికాప్టర్(ఎల్‌సీహెచ్)ప్రచండ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విహరించనున్నారు. ఇందుకోసం ఆమె గురువారం సాయంత్రం రాజస్తాన్‌లోని జైసల్మీర్‌కు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం భారత్–పాకిస్తాన్ సరిహద్దులకు సమీపంలోని పొఖ్రాన్ రేంజ్‌లో వాయుశక్తి పేరుతో వైమానిక దళం నిర్వహించే విన్యాసాలను ఆమె తిలకించనున్నారు. అంతకుముందు, దేశ సర్వసైన్యాధ్యక్షురాలు కూడా అయిన రాష్ట్రపతి ముర్ము ప్రచండ్‌లో గగనవిహారం చేయనున్నట్లు రాష్ట్రపతి భవన్ వర్గాలు తెలిపాయి.

వివాదాస్పద పాఠ్య పుస్తకంపై నిషేధం

- 'న్యాయవ్యవస్థలో అవినీతి'చాప్టర్‌తో ముద్రితమైన 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంపై సుప్రీం నిర్ణయం
- న్యాయవ్యవస్థ ప్రతిష్టను మంటగలిపేలా వ్యాఖ్యానాలు ఉన్నాయని కోర్టు మండిపాటు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థలో అవినీతి రాజ్యమేలుతోందంటూ వివాదాస్పద వ్యాఖ్యానాలతో రూపొందించిన ఒక చాప్టర్‌తో ముద్రితమైన 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం నిషేధం విధించింది. భవిష్యత్తులో దేశవిదేశాల్లో ఈ పుస్తకాన్ని పునర్ముద్రించడంగానీ ఆన్‌లైన్‌లో డిజిటల్ రూపంలో అందుబాటులోకి తేవడం లాంటివి చేయకూడదని జాతీయ విద్యా పరిశోధన శిక్షణమండలి(ఎన్‌సీఈఆర్‌టీ), కేంద్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. 'కరప్షన్ ఇన్ ది జ్యుడీషియరీ', 'ది రోల్ ఆఫ్ ది జ్యుడీషియరీ ఇన్ అవర్ సొసైటీ'అంశాలతో ముద్రితమైన 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్(వాల్యూమ్2)'8వ తరగతి సాంఘికశాస్త్ర పాఠ్య పుస్తకాన్ని ఏ పాఠశాలకు పంపిణీచేయొద్దని, ఇప్పటికే పంపిణీ అయిన పుస్తక ప్రతులన్నింటినీ వెంటనే సీజ్ చేసి, వెనక్కి తెప్పించాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీల ధర్మాసనం ఎన్‌సీఈఆర్‌టీని ఆదేశించింది. పుస్తకం తుది ఆమోదం, ముద్రణకు బాధ్యులుగా పేర్కొంటూ ఎన్‌సీఈఆర్‌టీకి కోర్టు షోకాజ్ నోటీసులు జారీచేసింది. అత్యంత వివాదాస్పద, అభ్యంతరకర చాప్టర్‌ను పుస్తకంలోకి జొప్పించి బాధ్యతారహితంగా ప్రవర్తించినందుకు మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలంటూ ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, అందులోని పాఠశాల విద్యావిభాగ కార్యదర్శికి కోర్టు షోకాజ్ నోటీసులు జారీచేసింది.

బుల్లెట్ దించి రక్తం చిందించారు

ఈ అంశాన్ని సూమోటోగా స్వీకరించాక విచారిస్తూ సీజేఐ సూర్యకాంత్ పలు వ్యాఖ్యలుచేశారు. ''న్యాయవ్యవస్థకు అవినీతి మరకలు అంటిస్తూ న్యాయవ్యవస్థ మీదకు వాళ్లు బుల్లెట్ ప్రయోగించారు. బుల్లెట్ గాయంతో ఈరోజు న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. న్యాయవ్యవస్థకు అత్యున్నత సారథిగా ఇందుకు కారకులెవరో కనిపెట్టాల్సిన బాధ్యత నాపై ఉంది. కారకులను న్యాయవ్యవస్థ ముందు నిలబెట్టాల్సిందే. కఠిన శిక్ష పడాల్సిందే. ఈ అంశంలో లోతైన దర్యాప్తు జరగాలి. అసలు ఇలాంటి పాఠ్యపుస్తకం ఒకటి ప్రచురితమైందని వార్తపత్రికల్లో ఆర్టికల్ చదవగానే షాక్‌కు గురయ్యా. ఇలాంటి ప్రచురణ నిజంగానే వచ్చిందా అని సుప్రీంకోర్టు ప్రధాన కార్యదర్శి ద్వారా వాకబు చేయించా. ఇది నిజమని తెలిసి హుతాశులమయ్యాం. తప్పుపై పశ్చాత్తాపం చెందాల్సిందిపోయి ఎన్‌సీఈఆర్‌టీ తన చర్యను సమర్థించుకునే ప్రయత్నంచేశారు. ఇది నిజంగా అత్యంత నిర్లక్ష్యపూరిత, బాధ్యతారహిత, ఉల్లంఘనీయ చర్య. పుస్తకంలోని అంశాలను మేం పరిశీలించాక పక్కా ప్రణాళికతో న్యాయవ్యవస్థ పరువును మంటగలపాలని కంకణం కట్టుకున్నట్లు కన్పిస్తోంది. ఈ చాప్టర్‌ను పొరపాటున ప్రచురించినట్లుగా ఏ కోశాన కన్పించట్లేదు. న్యాయవ్యవస్థను కుంభకోణాలమయంగా చిత్రించే దుస్సాహసం చేశారు''అని సీజేఐ అన్నారు.

అందరి పేర్లూ ఇవ్వండి..

''ఈ చాప్టర్‌ను ఎవరు లిఖించారు? ఆమోదించింది ఎవరు? చాప్టర్‌పై విస్తృత చర్చలో ఎవరెవరు పాల్గొన్నారు? ఆ సమావేశం తాలూకు మినిట్స్‌ను, సంబంధిత ఒరిజినల్ రికార్డులను మాకు సమర్పించండి. ఈ పాఠ్యపుస్తకాన్ని రచించిన రచయితల పేర్లు, ముసాయిదా అధ్యాయం రూపకల్పనకు బాధ్యులైన అధికారుల వివరాలు ఇవ్వండి''అని ధర్మాసనం ఎన్‌సీఈఆర్‌టీ చైర్మన్ అయిన ప్రొఫెసర్ దినేశ్ ప్రకాశ్ సక్లానీని ఆదేశించింది. దీంతో పాఠశాల విద్యా శాఖ తరఫున కోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కల్పించుకుని విద్యాశాఖ తరఫున బేషరతుగా క్షమాపణలు చెప్పారు.

ప్రధాని మోదీ అసంతృప్తి..

పాఠ్యపుస్తంలోని అంశాలు వివాదాస్పదమవడంతో ప్రధాని మోదీ సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం ఢిల్లీలో కేంద్రప్రభుత్వ నిర్ణయాలపై తుది ఆమోదం కోసం జరిగిన కేబినెట్ భేటీలో పాఠ్యపుస్తకం అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మోదీ స్పందించారు. ''న్యాయవ్యవస్థలో అవినీతి అంటూ 8వ తరగతి పిల్లలకు పాఠాలు బోధించాల్సిన అవసరం ఏమొచ్చింది?. మాధ్యమిక స్థాయి విద్యార్థులకు ఇలాంటి విషయాలు ఏ రకంగా ఉపయోగపడతాయి? అసలు ఇలాంటి చాప్టర్‌ను పెట్టాలని ఎవరు నిర్ణయించారు? ఇలాంటి అంశాలు పాఠశాల స్థాయి దాకా చేరాలని నిర్ణయించిందెవరు? పాఠ్యాంశాలను రూపొందించి ఆమోదించిందెవరు?''అని మోదీ ఆరాతీసినట్లు సమాచారం.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: ఎన్‌సీఈఆర్‌టీ

''పాఠ్యాంశంపై తుది నిర్ణయం తీసుకోవడంలో తప్పు ఎక్కడ దొర్లింది? విషయంపై అంతర్గత సమీక్ష జరుపుతాం. ఇందుకు బాధ్యులైన వ్యక్తులను గుర్తిస్తాం. భవిష్యత్తులో ఇలాంటి అనుచితాలు పునరావృతంకాకుండా అడ్డుకుంటాం''అని ఎన్‌సీఈఆర్‌టీ తెలిపింది.

కించపరిచే ఉద్దేశం మాకు లేదు: ధర్మేంద్ర ప్రధాన్

''జరిగినదానికి నేనెంతో బాధపడుతున్నా. న్యాయవ్యవస్థను కించపరిచే ఉద్దేశం మాకు లేదు. ఈ అంశంలో దర్యాప్తు జరిపించి చాప్టర్ రూపకల్పన, ఆమోదానికి సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. విషయం తెలియగానే పాఠ్యపుస్తకాన్ని ఎవరికీ అందుబాటులోలేకుండా నిలువరించాం''అని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జంషెడ్‌పూర్‌లో మీడియాతో అన్నారు.

మోదీ ఫాలోవర్స్ 10 కోట్ల మంది

ఇన్‌స్టాగామ్‌లో ప్రధాని సరికొత్త రికార్డు

న్యూఢిల్లీ: ఇన్‌స్ట్రాగామ్‌లో ఫాలోవర్స్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. 10 కోట్ల మంది పాలోవర్స్ మార్కును దాటేశారు. ప్రభుత్వ అధికార వర్గాలు గురువారం ఈ విషయం వెల్లడించాయి. 10 కోట్ల మంది పాలోవర్స్‌ను కలిగి ఉండడం ప్రపంచ దేశాల అధినేతలకు, రాజకీయ నాయకులెవరికీ ఇప్పటి దాకా సాధ్యం కాలేదు. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి నాయకుడిగా నరేంద్ర మోదీ రికార్డుకెక్కారు. సోషల్ మీడియాలో మోదీకి విపరీతమైన ఆదరణ ఉంది. నెటిజన్లు ఆయనను అనుసరిస్తుంటారు. మోదీకి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. మోదీ 2014లో ఇన్‌స్ట్రాగామ్‌లో చేరారు. గత పదేళ్ల కాలంలో మోదీ ఖాతాకు విశేషంగా ప్రజాదరణ లభించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా బలమైన దేశాల అధినేతలెవరూ ఈ స్థాయిలో ఆదరణ పొందలేదు. ఇన్‌స్ట్రాగామ్‌లో ట్రంప్ ఫాలోవర్స్ కంటే మోదీ ఫాలోవర్స్ రెండు రెట్లు ఎక్కువ కావడం గమనార్హం. ఐదు ముఖ్యమైన దేశాల అధినేతల మొత్తం ఫాలోవర్స్ కంటే కూడా మోదీ ఫాలోవర్స్ ఎక్కువ. అగ్రరాజ్యాధినేత ట్రంప్‌ను ఇన్‌స్ట్రాగామ్‌లో 4.32 కోట్ల మంది అనుసరిస్తున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోకు 1.5 కోట్ల మంది, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వాకు 1.44 కోట్ల మంది, తుర్కియే అధ్యక్షుడు తయిప్ ఎర్డొగాన్‌కు 1.16 కోట్ల మంది, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీకి 60.4 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు.

సాక్షి
గుంటూరు
శుక్రవారం । 27 । ఫిబ్రవరి । 2026

వైభవంగా తిరునామాల ప్రతిష్ఠ

ఫిరంగిపురం: రేపూడిలోని వెంకటేశ్వర స్వామి తిరునామాలు, పాదాల ప్రతిష్ఠా కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.6500, గరిష్ట ధర రూ.8200, మోడల్ ధర రూ.7000 వరకు పలికింది.

సాగర్ నీటిమట్టం

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 538.20 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 38,887 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (శుక్ర)	సహరి (శని)
గుంటూరు	6.20	5.10
నరసరావుపేట	6.22	5.12
బాపట్ల	6.20	5.10

టీ కొట్టేశారు!

దర్గాగా అంజుమన్ ఈద్గా స్థలం కబ్జా

- శాశ్వత నిర్మాణంతో టీ స్టాల్ ఏర్పాటు
- చోద్యం చూస్తున్న వక్ఫ్‌బోర్డు అధికారి
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ముస్లిం సంఘాలు
- ఎమ్మెల్యే ప్రమేయంతోనే కబ్జా పర్వం సాగుతోందని మండిపాటు

చంద్రబాబు సర్కారు వచ్చాక పచ్చ పార్టీ ప్రజాప్రతినిధులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు. ఈద్గా స్థలంలో యథేచ్ఛగా టీ కొట్టు శాశ్వత నిర్మాణం చేపట్టారు. అదేమని అడిగితే అనుమతి ఉందంటూ మాట దాటేస్తున్నారు.

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): అధికార పార్టీ అండతో కొందరు రెచ్చిపోతున్నారు. కబ్జాలకు పాల్పడుతున్నారు. నగరంలోని అంజుమన్ ఆస్తులు ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారు. గుంటూరు నగరంలోని నగరంపాలెం వద్ద ఈద్గా స్థలం ఉంది. ప్రతి ఏటా రంజాన్, బక్రీద్ పర్వదినం రోజున నగరవాసులు భారీ సంఖ్యలో చేరుకుని ఇక్కడ నమాజ్ చేయడం ఆనవాయితీ. పండుగ సమయాలు మినహా రోజుల్లో కొందరు చిరు వ్యాపారాలు చేసుకుంటూ అంజుమన్‌కు నెలవారీ అద్దె చెల్లిస్తున్నారు. పండుగ రోజుల్లో ఈద్గా స్థలం పూర్తిగా ఖాళీ చేసి నమాజ్ చేయడం ఆనవాయితీ. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈద్గా స్థలంపై తూర్పు ఎమ్మెల్యే కన్నుపడింది. చిరు వ్యాపారులను అక్కడి నుంచి ఖాళీ చేయించారు. ఆ ప్రదేశంలో ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రి పక్కనే ఓ టీ బంక్ ఉండేది. దానిని ఖాళీ చేయించారు. ఇటీవల నూతనంగా శాశ్వతంగా టీ స్టాల్ నిర్మాణం చేయడంపై ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి.

కొత్తగా షెడ్ నిర్మాణం..

సుమారు ఏడాది క్రితం ఈద్గా స్థలంలో పెద్ద షెడ్ నిర్మించి దానిలో ఏపీ కార్స్ పేరుతో సెకండ్ హ్యాండ్ వాహనాల క్రయవిక్రయాలు జరిపే వారికి అద్దెకు ఇచ్చారు. ఈ విషయంపై ముస్లిం సంఘాలు వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. గత ఏడాది రంజాన్, బక్రీద్ పండుగులకు షెడ్‌ను తొలిగించకుండానే నగర ముస్లింలు పవిత్ర పండుగ నమాజ్‌ను పూర్తి చేసుకున్నారు. సంబంధిత వక్ఫ్, అంజుమన్ కమిటీలపై అప్పుడే ఆగ్రహం వ్యక్తం చేశారు. టీ కొట్టు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ముస్లిం సంఘాలు అడ్డు పడ్డాయి. నిర్మాణ పనులు నిలిపి వేశారు. గత కొన్ని రోజులుగా ఆ పనులు పునఃప్రారంభం అయ్యాయి. ఈ సారి టీ కొట్టును శాశ్వతంగా నిర్మించారు. టీ కొట్టులో టైల్స్, లైటింగ్‌లతోపాటు ఈద్గా స్థలంలో సుమారు 50 గజాల విస్తీర్ణంలో సిమెంట్ ఫ్లోరింగ్ చేశారు. దీన్ని గమనించిన నగర వాసులు పవిత్ర రంజాన్ మాసంలో ఇంతటి ఆక్రమణకు పాల్పడితే ఉపవాస దీక్షలు పూర్తి అయిన తరువాత నమాజ్ ఏవిధంగా చేయాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

టీ కొట్టు నిర్మాణం చేసిన దృశ్యం

పట్టించుకోని ఇన్‌స్పెక్టర్

ఇంత జరుగుతుంటే కనీస బాధ్యతగా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ వ్యవహరించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నూతనంగా ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లాలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణపై కనీస దృష్టి సారించిన దాఖలాలు లేవు. ప్రతి శుక్రవారం మాత్రం గుంటూరు కాకానిలోని హజ్రత్ బాజీ బాబా దర్గాలో విధులు నిర్వహిస్తున్నారు. దర్గా హుండీ కానుకలపై ఉన్న శ్రద్ధ ఈద్గా స్థలం పరిరక్షణకు లేకపోవడంపై ముస్లిం సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

సమాచారం తెలుసుకోండి

ఈద్గా స్థలంలో నూతన షాపు నిర్మాణానికి వక్ఫ్ బోర్డు అనుమతి ఇచ్చింది. దానికి సంబంధించిన వివరాలు ఇవ్వడం కుదరదు. ఎప్పుడుబడితే అప్పుడు ఫోన్ చేస్తే వీలుకాదు. అంతగా సమాచారం కావాలంటే వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్‌కు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకుని వివరాలు తీసుకోవచ్చు.

– ఖాజా, గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్

న్యూస్‌రీల్

యార్డులో రైతులకు ఉచిత భోజనం ప్రారంభం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డులో రైతులకు ఉచిత భోజన కార్యక్రమాన్ని యార్డు చైర్మన్ కుర్రా అప్పారావు, ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం.చంద్రికలు గురువారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని రైతులకు అందించనున్నట్లు వెల్లడించారు. ఉచిత భోజనంతోపాటు ఉదయం అల్పాహారం కూడా రైతులకు అందిస్తామని తెలిపారు. ప్రతి రోజూ మెనూ ప్రకారం సోనా మసూరి రైస్, పప్పు, స్వీటు, గుడ్డు, వేపుడు, సాంబారు, ఇగురు కూర, గడ్డ పెరుగు, అప్పడాలతో కూడిన భోజనాన్ని రైతులకు పెట్టడం జరుగుతుందన్నారు. ఉదయం అల్పాహారంలో ఇడ్లీ రెండు, చెట్నీ, కారంపొడితోపాటు సోమ, బుధ, శుక్రవారాల్లో సాంబారుతో కట్టె పొంగలి, మంగళ, గురువారాల్లో టమాటా బాత్, ప్రతి రోజూ ఒక టీ కప్పు అందిస్తారని తెలిపారు. ప్రతి రోజూ నాణ్యతను పర్యవేక్షించనున్నట్లు వారు వివరించారు. యార్డు వైస్ చైర్మన్ బిట్రగుంట మల్లిక, పాలకవర్గ సభ్యులు, యార్డు ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

చీరాల టౌన్: జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను అవాంతరాలు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని ప్రతి గదినీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించడంతో పాటుగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించామని తెలిపారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడాలన్నారు.

శ్రీశైలం ద్వితీయ పీఠాధిపతిగా చల్లా రామారావు

వేటపాలెం: శ్రీశైలం ద్వితీయ పీఠానికి పీఠాధిపతిగా వేటపాలేనికి చెందిన చల్లా రామారావుకు పట్టాభిషేకం చేశారు. శుక్రవారం శ్రీశైలంలో ఉమా రామలింగేశ్వర దేవాంగ నిత్య అన్నదాన సత్రంలో పడవీడు గాయత్రీ పీఠం పీఠాధిపతులు చెన్న కోటిలింగమూర్తి ద్వితీయ పీఠాధిపతికి పట్టాభిషేకం చేయించి కిరీటం, నంది ధ్వజం ఏర్పాటు చేశారు. ద్వితీయ పీఠాధిపతులుగా పట్టాభిషేకం చేసిన చల్లా రామారావుకు దేవాలయ పరబ్రహ్మ స్వామిగా నామకరణం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి దేవాంగ ప్రతినిధులు, కుల సేనాధిపతులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



వేమూరు: అమర్తలూరు గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు అంబటి వెంకట సుబ్బమ్మ (108) గురువారం మృతిచెందారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆమె కష్టపడి కుటుంబాన్ని అభివృద్ధిలోకి తెచ్చారు. ఆమెకు కుమారుడు అంబటి రామమోహన్‌రావు, కోడలు, మనవరాళ్లు ఉన్నారు. అంబటి రామమోహన్‌రావు వైఎస్సార్‌సీపీలో ఉన్నారు. వెంకటసుబ్బమ్మ భౌతికాయాన్ని పలువురు రాజకీయ ప్రముఖులు, గ్రామస్తులు, పెద్దలు సందర్శించి నివాళులు అర్పించారు.

యాలి వాహనంపై నృసింహుడు

మంగళగిరి టౌన్ : మంగళాద్రిలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామివారు యాలివాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. వ్యాళి వాహనాన్నే యాలి వాహనం అంటారు. హింసించే స్వభావం ఉన్న క్రూరులను శిక్షించి సాధువులను రక్షించేందుకు తానున్నానని తెలియజేసేందుకు లక్ష్మీనరసింహస్వామికి యాలివాహన ఉత్సవం నిర్వహిస్తారు. యాలివాహన రూఢుడైన స్వామిని దర్శిస్తే దుర్మార్గుల వల్ల కలిగే భయం నశిస్తుందని భక్తుల నమ్మకం. ఆలయ కార్యనిర్వహణాధికారి కోగంటి సునీల్‌కుమార్ ఉత్సవాలను పర్యవేక్షించగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కైంకర్యపరులుగా మంగళగిరి పట్టణానికి చెందిన మురికిపూడి పుష్పవేణి, కుమారులు వ్యవహరించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

నేడు చిన్నశేష, సింహ వాహన సేవలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నరసింహస్వామి శుక్రవారం ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి ఏడు గంటలకు సింహ వాహనంపై గ్రామోత్సంలో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారని ఆలయ అధికారులు తెలిపారు.

ముత్యాల పల్లకి వాహనంపై....

స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ముత్యాల పల్లకి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవానికి కైంకర్యపరులుగా విజయవాడకు చెందిన అంగా ఉపేంద్రవర్మ, తేజస్విని దంపతులు వ్యవహరించారు.

అవయవదానంతో పునర్జన్మ

మంగళగిరి టౌన్: విజయవాడ ప్రసాదంపాడుకు చెందిన అజయ్‌కుమార్ (48) ఈనెల 23వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం 24వ తేదీన తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం అజయ్‌కుమార్‌కు 25వ తేదీన వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించారు. కుటుంబ సభ్యులు అజయ్‌కుమార్ అవయవాలు దానం చేసేందుకు గురువారం ముందుకు వచ్చారు. జీవన్ దాన్ చైర్మన్ కె. రాంబాబు, హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో కాలేయం, కిడ్నీ మణిపాల్ హాస్పిటల్‌కు, మరొక కిడ్నీని విజయవాడ కామినేని హాస్పిటల్‌కు, కార్నియాను విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారు. అజయ్ కుమార్ కుటుంబసభ్యులను అభినందించారు.

ముగిసిన ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు

స్వామివారికి హారతి ఇస్తున్న త్రిదండి చిన్నజీయర్‌స్వామి

మంగళగిరి టౌన్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై ఈనెల21వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి స్వీయ పర్యవేక్షణలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి, శ్రీ భూనీళా సమేత వైకుంఠనాథ్ పెరుమాళ్, శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామివారు, శ్రీ యోగాంజేయ స్వామివార్ల ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయని పేర్కొన్నారు. గురువారం ఉదయం మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, ప్రథమారాధన, మంగళాశాసనం, ఋత్విక్ సమ్మానం, ఆశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి మంగళాశాసనాలు అందుకున్నారని పేర్కొన్నారు.

కల్యాణం.. వైభోగం...

రేపల్లె: ఉప్పూడి రోడ్డులో వేంచేసియున్న శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ అర్చకులు శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి, దేవేర్లుకు మంగళస్నానాలు చేయించి పట్టువస్త్రాలు, పువ్వులతో వధువరులుగా అలంకరించారు. వేదమంత్రాలు, మేళతాళాల నడుమ స్వామివారి కల్యాణం చేశారు. స్వామివారి పరిణయ ఘట్టాలను భక్తులకు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

కల్యాణ వేడుకల్లో శ్రీలక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు

అనంతరం అన్న సంతర్పణ చేశారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

బోయ సహస్ర (ఫైల్)

చీరాల: రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన గురువారం 167ఏ వాడరేవు– పిడుగురాళ్ళ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. హైదరాబాద్ సమీపంలోని అనంతపూర్‌కు చెందిన బోయ సహస్ర (21) గుంటూరులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. గురువారం బోయ సహస్ర మరో యువకుడు అఖిల్ ద్విచక్రవాహనంపై గుంటూరు నుంచి చీరాల వస్తున్నారు. నూతనంగా నిర్మించిన 167 ఏ జాతీయ రహదారిపై విజయనగర్‌కాలనీ సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనం బలంగా ఢీకొంది. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలం సమీపంలోని వారు చూసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి టూటౌన్ సీఐ నాగభూషణం, సిబ్బంది చేరుకుని తీవ్రగాయాలైన సహస్ర, అఖిల్‌ను చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో సహస్ర మరణించింది. తీవ్రగాయాలైన అఖిల్ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు తరలించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అయితే గుంటూరు నుంచి చీరాలకు రావడానికి కారణాలు, అసలు ప్రమాదానికి గల కారణాలను తెలియరావాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేర్వేరు కేసుల్లో ఇద్దరు చోరుల అరెస్టు

సుమారు రూ.38 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం (గుంటూరు వెస్ట్): చోరీ కేసుల్లో ఇద్దరు పాత నేరస్తులను దుగ్గిరాల పోలీసులు అరెస్ట్ చేసి, సుమారు రూ.38 లక్షల విలులైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం... దుగ్గిరాల గ్రామం బ్రాహ్మణబజార్‌కు చెందిన తిరుపతి అనే వ్యక్తి ఇంట్లో బంగారం చోరీ జరిగిందన్నారు. దీనిపై దుగ్గిరాల పీఎస్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ వెంకటరవి కేసు దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఉత్తర డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో మంగళగిరి రూరల్ పీఎస్ సీఐ ఏవీ బ్రహ్మం దర్యాప్తు ముమ్మరం చేశారని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్, వేలిముద్రలు, సాంకేతిక ఆధారంగా పశ్చిమ గోదావరి జిల్లా తణుకు వాసి పాత నేరస్తుడైన చిప్పాడ కేదారేశ్వరరావు(40)ని అదుపులోకి తీసుకుని విచారించారన్నారు. ఐదు కేసులకు సంబంధించి రూ.16.32 లక్షల ఖరీదు చేసే బంగారు ఆభరణాలు, రూ.వెయ్యి నగదు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. అతనిపై నలభైకిపైగా చోరీ కేసులు ఉన్నాయని అన్నారు.

మరో ఘటనలో...

చింతలపూడి గ్రామానికి చెందిన కుటుంబం బయటకు వెళ్లిన సమయంలో వారింట్లో సుమారు రూ.20 లక్షల ఖరీదైన బంగారు, వెండి వస్తువులు దొంగతనానికి గురయ్యాయని తెలిపారు. బాధితుడి ఫిర్యాదుతో నెహ్రూనగర్ వాసి ఇమడాబత్తిని గోపి (38)ని మంగళగిరి షరాఫ్‌బజార్‌లో అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. విచారణలో నేరం రుజువుకావడంతో రూ.20.40 లక్షల విలువైన బంగారం, రూ.1.11 లక్షల ఖరీదైన వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. గోపీ కార్పెంటర్ అని, అతనిపై కొత్తపేట పీఎస్‌లో ఒక కేసు ఉందని తెలిపారు. కేసులను త్వరగా ఛేదించిన మంగళగిరి రూరల్ పీఎస్ సీఐ బ్రహ్మం, దుగ్గిరాల పీఎస్ ఎస్ఐ వెంకటరవి, బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రశంసాపత్రాలు అందించారు.

జనసేన నాయకుల ఘర్షణ

వినుకొండ: పల్నాడు జిల్లా పరిశీలకులు, కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీ సమక్షంలోనే జనసేనలోని ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. జనసేన సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం వినుకొండకు వచ్చిన పంతం నానాజీ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు. సభలో నూజెండ్ల మండల కన్వీనర్ వేముల వెంకటేశ్వర్లను వేదికపైకి పిలవకుండా ఉపాధ్యక్షుడు రాజబాబును పిలవడంతో వివాదం మొదలైంది. వినుకొండలో జనసేన నాయకుడు నిశంకరరావు శ్రీనివాసరావు, నాగశ్రీను రాయల్ ఇరువురు ఎవరికి వారు కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ కార్యక్రమాలు విడివిడిగా నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వెల్లటూరు రోడ్డులో కొణిజేటి నాగశ్రీను రాయల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి నిశంకరరావు శ్రీనివాసరావు తన అభిమానులతో హాజరయ్యారు. ఇరువర్గాల వారు ఘర్షణకు దిగారు. పంతం నానాజీ సభ్యత్వ కార్యక్రమాన్ని అర్ధంతరంగా నిలిపివేశారు.

నీట్‌కు జిల్లాలో 20 కేంద్రాలు

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

గుంటూరు వెస్ట్: జిల్లాలో 20 కేంద్రాల్లో నీట్ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మే 3న నిర్వహించే నీట్‌కు జిల్లాలో గుంటూరు, తెనాలి, మంగళగిరి, అమరావతిలలో 20 కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. 1650 మంది వరకు పరీక్షకు హాజరు అవుతున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పరీక్ష నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో షేక్ ఖాజావలి, నీట్ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

తప్పులు లేని మ్యుటేషన్ లక్ష్యం

తప్పులు లేని మ్యుటేషన్ లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో శం గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ ఒకటికి రెండు సార్లు పరిశీలించి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ శాఖకు ప్రాథమిక విధి ఇదనే అంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఏ తప్పు దొర్లినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ 8 వేల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. పుస్తకాలు ముద్రణలో ఉన్నాయని, పంపిణీకి సిద్ధం చేయాలని ఆదేశించారు. 35 గ్రామాల్లో నాలుగవ దశ రీ సర్వే జరుగుతోందని తెలిపారు. సమావేశంలో డీఆర్వో షేక్ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

జనాభా లెక్కల సేకరణలో ముందంజలో ఉండాలి

జనాభా లెక్కల సేకరణలో ముందంజలో ఉండామని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జనాభా లెక్కల సేకరణ – 2027 – ఇళ్ల జాబితా తయారీ, కుటుంబ జనాభా గణన అంశంపై జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో గురువారం ముగిసింది. కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో అవగాహన పొందిన పరిజ్ఞానంతో మంచి డేటా సేకరణ చేయాలన్నారు. జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్ట మొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు.

పసుపు ధరలు
(గురువారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 17

కొమ్ములు : 17 బస్తాలు

(ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
10,500	12,091	12,091

కాయలు : 317 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
10,000	10,000	10,000

మొత్తం అమ్మకాలు : 10.20 క్వింటాళ్లు

–దుగ్గిరాల

మిర్చి యార్డు సమాచారం
(గురువారం ధరలు)

వచ్చిన బస్తాలు	76,561
అమ్మకాలు	74,409
నిల్వ	25,292

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–21,000
నంబరు–5	13,500–21,000
341	14,000–21,500

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,000–19,500
నంబరు–5	13,000–20,000
341	14,000–20,500

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000 – 18,300
బాడిగ–355	14,000 – 21,000
దేవనూరు డీలక్స్	15,500 – 21,500
ఆర్మూర్	13,000 – 16,500
తాలుకాయలు	8,000 – 12,000

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000–17,200
బాడిగ – 355	14,000–20,500
తాలు	8,500 – 10,000

–కొరిటెపాడు (గుంటూరు)

రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

అంబటిని పరామర్శించిన పలువురు ఎమ్మెల్సీలు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి. చిత్రంలో అంబటి రాంబాబు తదితరులు

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగానికి బదులు నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు పేర్కొన్నారు. గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబును గురువారం ఎమ్మెల్సీలు కల్పలతా రెడ్డి, టి.మాధవరావు, బొమ్మి ఇజ్రాయేల్, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, ఇస్మాయిల్ బాషా, వంకా రవీంద్రనాథ్, మాజీ ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్‌బాబు, కాసు మహేష్ రెడ్డి, తాడికొండ సమన్వయకర్త వనమా బాలవర్ధనరావు(డైమండ్ బాబు), వినుకొండ, పెదకూరపాడు పార్టీ పరిశీలకులు యెనుముల మురళీధర్‌రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. ఒక మాజీ మంత్రి రక్షణ లేకపోతే..సామాన్యుడి పరిస్థితి ఏంటని ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇస్మాయిల్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ బిహార్ రాష్ట్రం కంటే దిగజార్చి చంద్రబాబు పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ అంబటి ఇంటిపై దాడిని దేశం అంతా చూసిందన్నారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ అంబటిపై కావాలనే చంద్రబాబు ప్రభుత్వం దాడి చేయించిందన్నారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పోస్టర్లు విడుదల చేసిన కలెక్టర్

పోస్టర్లు విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తదితరులు

గుంటూరు వెస్ట్: ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. 5వ తరగతిలో ప్రవేశానికి, 6,7,8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశానికి, ఇంటర్మీడియెట్, డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని జిల్లా కలెక్టర్ చెప్పారు. మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయవచ్చని, ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రవేశ పరీక్షల కన్వీనర్, గుంటూరు ఏపీ ఆర్.జె.సి (ఉర్దూ బాలురు) కళాశాల ప్రిన్సిపాల్ పి.సాంబశివరావు మాట్లాడుతూ ఏపీ గురుకుల విద్యాలయ సంస్థ సొసైటీ ఆధ్వర్యంలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రామాణిక విద్య, వసతి సౌకర్యాలు కలిగిన ఈ విద్యాసంస్థల్లో మైనారిటీ విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ-బీ, బీసీ-సీ విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్మీడియెట్, డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ సెట్, డీసీ సెట్ 2026 పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 31 వరకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: వీధి కుక్కలపై ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్నాయని వాటిని స్వీకరించి పరిష్కరించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో వీధి కుక్కల దాడులపై అందిన ఫిర్యాదులపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, బ్లూ క్రాస్, ఎన్‌జీఓ, వెటర్నరీ డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కల వలన చిన్న పిల్లలు ఆడుకోవాలన్నా భయపడుతున్నారని, పగలు, రాత్రి తేడా లేకుండా శునకాలు ప్రజలపై దాడి చేస్తున్నాయని వాటి నుంచి రక్షణ కల్పించాలన్నారు. క్రూరంగా వున్న కుక్కలను గుర్తించి వాటికి వ్యాక్సినేషన్ వేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చికెన్, మటన్ షాపుల వద్ద, మార్కెట్ల వద్ద వచ్చే వ్యర్థాలను ఒక చోట వేసినపుడు వాటి కోసం కుక్కలు పోటీ పడే విధానంలో కుక్కలు క్రూరంగా ప్రవర్తిస్తాయని, అటువంటి సమయంలో ప్రజలపై దాడి చేస్తాయన్నారు. కాబట్టి వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను సరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వీధి కుక్కలకు బహిరంగ ప్రదేశాల్లో ఆహారం పెట్టకూడదని , ఇందుకోసం ప్రత్యేకమైన ఫీడింగ్ జోన్లను కేటాయించాలన్నారు. కుక్కలను పట్టుకోవడం, వ్యాక్సినేషన్ వేయడం, ఆశ్రయాలకు తరలించడం వంటి బాధ్యతలను స్థానిక సంస్థలు చేపట్టాలన్నారు. తీవ్రమైన దాడులకు పాల్పడే లేదా రేబిస్ ఉన్న కుక్కలను మాత్రమే ఆశ్రయాలకు తరలించాలని, మిగిలిన వాటిని స్టెరిలైజేషన్ తర్వాత వదలవచ్చన్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.బాబు ప్రసాద్
- కొనసాగుతున్న రిలే దీక్షలు

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు

లక్ష్మీపురం: ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి, అంగన్‌వాడీల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం రెండో రోజు కొనసాగాయి. దీక్ష శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె బాబు ప్రసాద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ వ్యవస్థ ప్రారంభమై 50 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటికీ అంగన్‌వాడీలను కార్మికులుగా గుర్తించలేదన్నారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రత చట్టాలు అమలు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఐసీడీఎస్‌కి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోతే పేద పిల్లలు, గర్భిణుల ఆరోగ్యం పై దుష్ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు జి రవిబాబు మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే మార్చి 2న విజయవాడలో మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్ వలి, సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, లాయర్స్ యూనియన్ నాయకులు శేషగిరిరావు, డీవీఆర్సీ నాయకులు సురేష్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జయ శ్రీలక్ష్మి, సుభాషిణి, స్వర్ణలత, రోజమ్మ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ రాకతో చిత్ర పరిశ్రమకు కష్టాలు

చిత్ర దర్శకుడు దిలీప్ రాజా

మాట్లాడుతున్న చిత్ర దర్శకుడు దిలీప్ రాజా

నగరంపాలెం: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ) రాకతో చిత్ర పరిశ్రమకు కష్టాలు తప్పవని మా–ఏపీ వ్యవస్థాపకులు, చిత్ర దర్శకుడు దిలీప్‌రాజా అన్నారు. గురువారం అరండల్‌పేటలోని ఓ హోటల్‌లో మా–ఏపీ 24 విభాగాల యూనియన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి దర్శకుడు అచ్చన శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షత వహించారు. దిలీప్‌రాజా మాట్లాడుతూ సాంకేతిక వర్గం అవసరం లేకుండా ఏఐతో చిత్రాలను రూపొందించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే సంగీత దర్శకులు లేకుండానే కృత్రిమ మేధ పాటలకు ట్యూన్లు వస్తున్నాయని అన్నారు. సన్నివేశాలు చెబితే సంగీతం వస్తుందని చెప్పారు. భవిష్యత్‌లో సాంకేతిక వర్గం అవసరం లేకుండానే చిత్రాలు విడుదలవుతాయన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో మహేష్‌బాబు, దర్శకుడు రాజమౌళి ఫైటింగ్ దృశ్యాలు హల్‌చల్ చేస్తున్నాయని చెప్పారు. దీన్ని ఏఐ రూపొందించిందని తెలిసి సంబరపడాలా? లేదా ఎవరి ప్రమేయం లేకుండా వచ్చిన వీడియోతో భవిష్యత్ ప్రమాదకరమో ముందస్తుగా ఆలోచించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని హెచ్చరించారు. ఏ చిత్రంలో అయినా ఏఐ దృశ్యాలుంటే సెన్సార్ చేయకుండా నిర్దిష్టమైన నియమాలను ఆచరణలోకి తేవాలన్నారు. సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, 24 విభాగాల సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

ఫిమేల్ ట్రైనింగ్ సెంటర్ ఏఓగా రామకృష్ణ

రామకృష్ణకు అభినందనలు తెలుపుతున్న ఉద్యోగులు

గుంటూరు మెడికల్: గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ వెనుక ఉన్న ప్రాంతీయ శిక్షణ కేంద్రం (ఫిమేల్) పరిపాలనా అధికారిగా సూరె రామకృష్ణ గురువారం విధుల్లో చేరారు. నూతనంగా ఏఓగా విధుల్లో చేరిన రామకృష్ణను గుంటూరు జీజీహెచ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు, సభ్యులు టి.శ్రీనివాసరావు, తిరుపతిరావు, సీనియర్ అసిస్టెంట్ సురేష్, మనోజ్, రఫిక్, తదితరులు బొకే అందజేసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు (ఆర్డీ) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రామకృష్ణకు ఈనెల 13న పరిపాలనా అధికారిగా పదోన్నతి లభించింది. ఫిమేల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మిని కలిసి రామకృష్ణ జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. నూతనంగా ఏఓగా విధుల్లో చేరిన రామకృష్ణకు శిక్షణా కేంద్రం సిబ్బంది అభినందనలు తెలిపారు.

బ్యాంకు ఖాతాదారుడి కుటుంబానికి రూ. కోటి బీమా అందజేత

రూ. కోటి చెక్కును అందజేస్తున్న బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్, తదితరులు

కొరిటెపాడు: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ యడ్లపల్లి బ్రాంచ్‌కు చెందిన ఖాతాదారుడు పి. కామేశ్వరరావు డిసెంబర్ 2022లో ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్స్యూరెన్స్ పాలసీ తీసుకున్నాడు. కామేశ్వరరావు అకస్మాత్తుగా మృతిచెందాడు. మృతుని భార్య పి.శివ కు ఖాతాదారుడి పాలసీకి సంబంధించిన రూ. కోటి బీమా పరిహారాన్ని గురువారం బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్ అందజేశారు. ప్రమోద్ మాట్లాడుతూ ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్స్యూరెన్స్ సంస్థ తక్కువ ప్రీమియంతో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే బీమా పథకాలను అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు రాజశేఖర్, జనార్ధన్ రావు, రఘునాథ్ రెడ్డి, ఇండియా ఫస్ట్ లైఫ్ ఆర్బిహెచ్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయేషామీరా అవశేషాలకు అంత్యక్రియలు

- తెనాలి చెంచుపేట ఖబరిస్తాన్‌లో ఏర్పాట్లు
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

ఆయేషా మీరా (ఫైల్)

తెనాలిరూరల్: సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్యకేసును సీబీఐ కోర్టు ఇటీవల మూసివేయడంతో ఆమె అవశేషాలకు శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆయేషా మీరా మృతదేహానికి 2019లో రెండోసారి పోస్టుమార్టం నిర్వహించారు. వైద్యుల అభిప్రాయం తీసుకున్న అనంతరం ఆమె అవశేషాలను సీబీఐ కోర్టు ముందు ఉంచారు. ఈ నెల 20న కేసు మూసివేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. కాగా తమ కుమార్తె అవశేషాలను అప్పగించాలని ఆయేషా తల్లిదండ్రులు షంషద్‌బేగం, ఇక్బాల్‌బాషా కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 27న ఉదయం తల్లిదండ్రులు, సీబీఐ దర్యాప్తు అధికారి కోర్టు ముందు హాజరు కావాలని న్యాయమూర్తి ఆదేశించారు. భద్రత నడుమ గౌరవప్రదంగా అంత్యక్రియలు జరిగేలా చూడాలని సూచించారు. ఆమేరకు శుక్రవారం కోర్టులో పంచనామా జరిపిన అనంతరం అవశేషాలను స్వస్థలమైన తెనాలికి తరలించనున్నారు. చెంచుపేటలోని ఖబరిస్తాన్‌లో అవశేషాలకు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఇందుకోసం పోలీసులు భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.

ట్రాఫిక్ పోలీసులకు రక్షణ కళ్లద్దాలు పంపిణీ

ట్రాఫిక్ సీఐకి కళ్లద్దాలను అందిస్తున్న జిల్లా ఎస్పీ

నగరంపాలెం: సమాజ సేవాభావనతో ముందుకు రావడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గుంటూరు ట్రాఫిక్ పోలీసుల సౌకర్యార్థం డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ అందించిన 150 రక్షణ కళ్లద్దాలను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని సమావేశ మందిరంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బందికి అందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎండలో, అధిక వేడి, ధూళిలో బహిరంగ ప్రదేశాల్లో విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి రక్షణకు గ్లాసులను అందించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఉపాధ్యక్షుడు (ఆపరేషన్స్) శ్రీకాంత్ మాట్లాడుతూ సాంకేతిక సదుపాయాలతో సమగ్ర నేత్ర వైద్య సేవలన్నీ ఒకేచోట అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఓసారి పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకై ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. రెటినా వైద్య నిపుణురాలు కల్పనారెడ్డి, వైద్యులు సులోచన, శివాని, ప్రసన్న, బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ జయకుమార్ పాల్గొన్నారు.

ఐజీ సునీల్ నాయక్ అరెస్ట్ పై తీర్పు నేటికి వాయిదా

గుంటూరు లీగల్: ఐజీ సునీల్ నాయక్ అరెస్టుకు అనుమతుల కోసం స్పెషల్ మొబైల్ కోర్టులో ఏపీ పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. ఈ క్రమంలో ఐజీ సునీల్ నాయక్ తరపు న్యాయవాదులు మొబైల్ కోర్టులో స్టే పెండింగ్‌లో ఉన్నట్లు న్యాయమూర్తికి ఆధారాలు చూపించిన క్రమంలో ఐజీ సునీల్ నాయక్ అరెస్టుపై తీర్పును న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేసినట్లు సమాచారం.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, అగ్రి ఏరియా ఆఫీస్, డి.నెం. 5/25/92 (3/7), బ్రాడీపేట, సాయిబాబా గుడిదగ్గర, గుంటూరు-522 002

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబయి – 400708. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్ – 380006.

స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) & 9(1)కి నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ– వేలం అమ్మకం ప్రకటన.

లోన్ నం. 5385లో మరియు 1154లో M/s. శ్రీ వీరాంజనేయ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొప్రయిటర్ శ్రీ బి. సురేష్ మరియు శ్రీమతి బి. కోటేశ్వరమ్మ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి **24-12-2025** నాటికి మొత్తం **రూ.21,35,627/-** (ఇరవై ఒక్క లక్షల ముప్పై ఐదువేల ఆరువందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) (ఈ మొత్తంలో 24-12-2025 వరకు లెక్కించిన వడ్డీ ఉన్నది)తో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్నటువంటి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **17-03-2026**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అవసరమైన వివరాల కొరకు జతపరిచిన వేలం షెడ్యూలును చూడగలరు.

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 18,14,400/- (పద్దెనిమిది లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 1,81,440/- (ఒక లక్ష ఎనభై ఒక్క వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున ఆంధ్రప్రదేశ్ వద్ద చెల్లించబడేలా తీసిన DD/PO ద్వారా మాత్రమే.
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బయానాతో పాటు బిడ్లు/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	16-03-2026న సా. 05:00 గం. వరకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, అగ్రి ఏరియా ఆఫీస్, డి.నెం. 5/25/92 (3/7), బ్రాడీపేట, సాయిబాబా గుడిదగ్గర, గుంటూరు–522 002 వద్ద శ్రీ పి. మద్దిలేటి రెడ్డి గారికి అడ్రస్ చేయవలెను.
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం	17-03-2026న ఉ.11.00 గం. మరియు మ.12.00 గం. మధ్య, ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో, ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ॥వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభ్యమగును.

స్థిరాస్తి షెడ్యూల్ :

'A' షెడ్యూల్ : గుంటూరుజిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్‌జిల్లా, గురజాల మండలం, గురజాల గ్రామ పంచాయితీ ఏరియా, గురజాల గ్రామం, బ్లాక్ నెం. 14, డి.నెం. 782/4-1, 782/4-2, 782/5 & 789/3 వద్ద గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : తూర్పు : గురజాల నుండి కారంపూడి R & B రోడ్డు, దక్షిణం : జె.ఎ. వెంకటేశ్వరరావుకు చెందిన ఇల్లు మొ॥నవి, పశ్చిమం : టి.జి. రవీంద్రరెడ్డికి చెందిన స్థలం, ఉత్తరం : ఎల్.ఎ.ఎల్. కామేశ్వరికి చెందిన ఆస్తి. ఈ సరిహద్దులలో 1619.46 చ.గజాల మొత్తం విస్తీర్ణంలో 35 చ.గజాల విస్తీర్ణం అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా దీనిలో **'B' షెడ్యూల్ :** డాక్యుమెంట్ నెం. 1071/2013, తేది : 22-03-2013, SRO గురజాల ప్రకారం శ్రీమతి బి. కోటేశ్వరమ్మ పేరున ఉన్న ఆస్తి, అనుభోగహక్కులు, అనుబంధాలు మొ॥ వాటితో సహా కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు అన్ని సౌకర్యాలతో పాటు మరియు 900 చ. అడుగుల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు మిడ్ సైజ్ కార్ పార్కింగ్ ఏరియా మినహా) తో 'సాయి నివాస్'లో గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ఫ్లాట్ నెం. 106 సరిహద్దులు : తూర్పు : ఖాళీ మరియు లిఫ్ట్, దక్షిణం : ఫ్లాట్‌నెం. 105 మరియు 106 మధ్య కామన్ కారిడార్, పశ్చిమం : ఫ్లాట్ నెం. 106 మరియు 108 మధ్య ఖాళీ, ఉత్తరం : సాయినివాస్ యొక్క ఖాళీ ప్రాంతం.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retailలో మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Private Limited వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.comలో ఏర్పాటుచేసిన లింకును చూడండి.

బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Private Limited వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

ఏదేని ఇతర సహాయం కోసం కాగోరు బిడ్డర్లు శ్రీ పి. మద్దిలేటి రెడ్డి, మొబైల్ నం.:9491923422 & శ్రీ కార్తీక్, మొబైల్ నం. 9080589635 బ్యాంక్ అధీకృత అధికారి వారిని కార్యాలయ వేళలలో ఉ.9:30 గం. నుండి సా.4:00 గం. మధ్య సంప్రదించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) మరియు 9 (1) క్రింద రుణగ్రహీతలకు ఈ నోటీసు 15 రోజుల నోటీసుగా పరిగణించబడును.

తేదీ: 27-02-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా : జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 (సదరు చట్టం) యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్)**, గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్)గా పిలువబడేది. యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించనందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని ఈ క్రింది తేదీన స్వాధీన పరచుకున్నారు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి	స్వాధీనత తేదీ
1.పూజల కిషోర్ కుమార్, తండ్రి: చలపతి రావు, డినెం.9-23/ఏ, యాదవులపాలెం, యెర్రబాలెం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా-522503. **2.బందారు రాజేశ్వరి**, భర్త: సుబ్బారావు, డినెం.9-23/ఏ, యాదవులపాలెం, యెర్రబాలెం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా-522503, **3.పూజల నాగరాజు**, తండ్రి: రమేష్, డినెం.9-23, పడమట బజార్, యెర్రబాలెం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా-522503.	ఋణ ఖాతా నెం. **RPLL1TF2103240004** యొక్క రిఫరెన్సు క్రింద రూ. **25,62,232/-** (అక్షరాల ఇరవై అయిదు లక్షల అరవై రెండు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించవలసి యున్నది. **డిమాండ్ నోటీసు తేది : 25-10-2025**	**25 ఫిబ్రవరి, 2026**

ఆస్తి వివరములు : బందారు రాజేశ్వరి గారికి చెందిన ఆస్తి : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ డిస్ట్రిక్ట్, యెర్రబాలెం గ్రామ పంచాయితీ ఏరియా, యెర్రబాలెం గ్రామం, డి.నెం.507, బ్లాకు నెం.9లోని 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల ఇంటి స్థలం అందు డోర్ నెం.9-202 మరియు అసెస్‌మెంట్ నెం.842తో నిర్మితమైన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం. **హద్దులు : తూర్పు :** సర్క్యులర్ రోడ్డు, **దక్షిణం:** బత్తినేని హనుమంతరావు గారి ఇల్లు, **పడమర:** కంద శివయ్య గారి స్థలం, ఇల్లు, **ఉత్తరం :** కంద అంకమ్మ గారి స్థలం, ఇల్లు. పైన తెలిపిన 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల ఇంటి స్థలం అందు డోర్ నెం.9-202 మరియు అసెస్‌మెంట్ నెం.842తో నిర్మితమైన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం మాత్రమే **(ఈ ఆస్తి మంగళగిరి ఎస్.ఆర్.ఓ. పరిధిలోని డాక్యుమెంట్ నెం.2431/2004నకు సంబంధించినది)**

సాధారణ ప్రజానీకమంతటికి కూడా ఈ నోటీసు ద్వారా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి చట్టపరమైన స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగా బదిలీ చేయరాదు లావాదేవి జరుపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : గుంటూరు, తేదీ : 25-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, అగ్రి ఏరియా ఆఫీస్, డి.నెం. 5/25/92 (3/7), బ్రాడీపేట, సాయిబాబా గుడిదగ్గర, గుంటూరు-522 002

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబయి – 400708. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్ – 380006.

స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) & 9(1)కి నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ– వేలం అమ్మకం ప్రకటన.

లోన్ నం. 1690 లో M/s. లక్ష్మీ వెంకట శ్రీనివాస కాటన్ ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొప్రయిటర్ శ్రీ EGA కోటేశ్వరరావు మరియు 2) శ్రీ EGA సుబ్బారావు మరియు 3) శ్రీ EGA నరసింహారావుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి **07-06-2023** నాటికి మొత్తం **రూ. 61,17,531/-** (అరవై ఒక్క లక్షల పదిహేడు వేల ఐదువందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) (ఈ మొత్తంలో 07-06-2023 వరకు లెక్కించిన వడ్డీ ఉన్నది)తో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్నటువంటి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **17-03-2026**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అవసరమైన వివరాల కొరకు జతపరిచిన వేలం షెడ్యూలును చూడగలరు.

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 56,31,315/- (యాభై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ. 5,63,132/- (ఐదు లక్షల అరవై మూడు వేల నూట ముప్పై రెండు రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున ఆంధ్రప్రదేశ్ వద్ద చెల్లించబడేలా తీసిన DD/PO ద్వారా మాత్రమే.
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బయానాతో పాటు బిడ్లు/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	16-03-2026న సా. 05:00 గం. వరకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, అగ్రి ఏరియా ఆఫీస్, డి.నెం. 5/25/92 (3/7), బ్రాడీపేట, సాయిబాబా గుడిదగ్గర, గుంటూరు–522 002 వద్ద శ్రీ పి. మద్దిలేటి రెడ్డి గారికి అడ్రస్ చేయవలెను.
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం	17-03-2026న ఉ.11.00 గం. మరియు మ.12.00 గం. మధ్య, ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో, ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ॥వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభ్యమగును.

స్థిరాస్తుల షెడ్యూల్ :

డాక్యుమెంట్ నెం. 2832/1992, తేది : 21-10-1992, SRO, పిడుగురాళ్ళ ప్రకారం శ్రీ EGA సుబ్బారావు మరియు శ్రీ EGA నరసింహారావు పేరున ఉండి గుంటూరుజిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ గ్రామ పంచాయితీ, పిడుగురాళ్ళ గ్రామం, డి.నెం. 196, ఎ. 5.84 సెంట్లలో 157. 1/2 చ.గజాల విస్తీర్ణం, దానిపై నిర్మించిన RCC రూఫ్ నివాస భవనం గల నివాస ఆస్తి యావత్తు. సరిహద్దులు : తూర్పు : మోటమర్రి పుల్లారావుకు చెందిన ఇల్లు, 140 లింకులు, దక్షిణం : 20 లింకుల బజారు, 23 లింకులు, పశ్చిమం : వల్లంబొట్ల సీతారామయ్య పంతులుకు చెందిన ఆస్తి 142. 1/3 లింకులు, ఉత్తరం : ఎన్. నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి, 23 లింకులు.

ఈ సరిహద్దులలో 152. 1/2 చ.గజాల విస్తీర్ణం, గ్రౌండ్‌ఫ్లోర్ RCC రూఫ్ నివాస భవనం దానిపై ప్రస్తుతం గల అన్ని నిర్మాణాలు మరియు 654 చ.అడుగుల బిల్డప్ ఏరియాతో సహా.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retailలో మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Private Limited వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.comలో ఏర్పాటుచేసిన లింకును చూడండి.

బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Private Limited వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

ఏదేని ఇతర సహాయం కోసం కాగోరు బిడ్డర్లు శ్రీ పి. మద్దిలేటి రెడ్డి, మొబైల్ నం.:9491923422 & శ్రీ కార్తీక్, మొబైల్ నం. 9080589635 బ్యాంక్ అధీకృత అధికారి వారిని కార్యాలయ వేళలలో ఉ.9:30 గం. నుండి సా.4:00 గం. మధ్య సంప్రదించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) మరియు 9 (1) క్రింద రుణగ్రహీతలకు ఈ నోటీసు 15 రోజుల నోటీసుగా పరిగణించబడును.

తేదీ: 27-02-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ప్రదేశం: అనంతపురం యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారా కోడూరు వెళ్లే రోడ్డుకి దగ్గర్లో, 30అ.రోడ్లు, ఫెన్సింగ్, ఎంట్రన్స్ గేట్లు. చ. గజం రూ. 13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192

SERVICES

GOLD FINANCE

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు లో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం ✆ 83338 33368

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ మార్టూరు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. ఫ్రీ రూం + సబ్సిడీ క్యాంటీన్ కలదు. సంప్ర॥ 70139 99435, 8897169133

■ మంగళగిరి ఏరియాలలో ప్రముఖ పురుగు మందుల కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 15,000+3000 సంప్ర॥ 9121469383

■ జయభారత్ సోలార్ కంపెనీ గుంటూరు కొరకు టెక్నీషియన్ కమ్ హెల్పర్, వాన్‌డ్రైవర్ కావలెను. వసతి కలదు. సంప్ర॥ 8499896093, 9392227337

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 30సం॥ వయస్సు వారు కావలెను. 9177988077

■ Wanted Lady Telecallers,Age:25+, Salary: 10k,Timing 10:00 a.m - 6:00 p.m. and recovery executives part time or full time Guntur Locals only Cont: 9480419685, 8121502699

■ మందాడి, మాచర్ల, నాగార్జునసాగర్ ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 14000/- సంప్ర: ✆ 7569673994

■ స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పని చేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలి (వసతి కలదు) ఆయమ్మలు కావలెను. ✆ 81214 00100

■ బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 9398991579

■ LTD కంపెనీల్లో రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, అకౌంటెంట్స్, సూ॥వైజర్స్, ఆఫీస్ అడ్మిన్, HR అసిస్టెంట్స్, ఆఫీస్‌బాయ్స్, హెల్పర్స్, జీ: 10-30వేలు. Ph: 79939 76590

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91546 93478

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ్ నందు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429

■ ఏ.పీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారిగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా, ఫోన్: 9246363624. ఇమెయిల్ : jobsimfl@gmail.com

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్-2లో గల విద్యా స్కూల్ – IIT అకాడమిలో పనిచేయుటకు లేడీ టీచింగ్(ప్రైమరీ) 2 లేడీ నాన్ టీచింగ్ స్టాఫ్ కావలెను. 8897885686(W) 6300875733

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజ్ నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33329

■ Lady Staff Wanted B.Tech/ MBA, Study Abroad Consultancy Salary upto 15k, Good Communication Skills Exp./ Freshers. 93819 85468

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036761665

■ మంగళగిరి DGP office సమీపంలో పని చేయుటకు సెక్యూరిటీ guards కావలెను. జీ: 16000/- , pf & esi కటింగ్ పోను.Qul : 10th ,age 45 below ✆ 88014 87437

■ సెక్యూరిటీ గార్డ్స్ రాజధాని ఏరియాలలో అర్జెంటుగా కావలెను డ్యూ 12 గం Q. టెన్త్ పాస్ వ: 50 లోపు భోజనం+ రూమ్ సౌకర్యం. 94902 48039, 9490 380213

■ St. Ann's School, Ponnur needs Qualified Teachers for Various Subjects and Non Teaching Staff. Submit Resume at School Office.

గుంటూరు
7075167663
7075167541

గమనిక

క్లుప్తంగా

హోమ్ కంపోస్ట్ కిట్లు అందజేత

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ పరిధిలోని ఆర్పీలకు గురువారం ఎంటీఎంసీ కార్యాలయంలో కమిషనర్ అలీమ్‌బాషా హోమ్ కంపోస్ట్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీమ్‌బాషా మాట్లాడుతూ.. హోమ్ కంపోస్ట్ ద్వారా ఎరువును మొక్కలకు వేసుకోవడం వల్ల వచ్చే ఫలితాలను వివరించారు. ప్రతి ఒక్కరూ తడిచెత్త, పొడిచెత్తను వేరుచేయాలని సూచించారు. తడిచెత్తను హోమ్ కంపోస్ట్ చేసి ఆదర్శంగా నిలవాలని కోరారు. హోమ్ కంపోస్ట్ ద్వారా వచ్చిన ఎరువును పంట పొలాలు, మొక్కలకు ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని ఆత్మకూరులో తడిచెత్త ద్వారా ఎరువు తయారీ జరుగుతోందని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఆర్పీలు, సీఎంఎంలు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు

మంగళగిరి టౌన్: తల్లిదండ్రులు వారి మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వడం చట్టప్రకారం నేరమని కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.విజయ్ పేర్కొన్నారు. రేవేంద్రపాడు గ్రామంలో గురువారం వర్సిటీ సీఎస్ఈ–3 విభాగం విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రోడ్డు భద్రతా అంశాలపై వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల తల్లిదండ్రులను బాధ్యులను చేసి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ప్రభుత్వం విధిస్తుందని పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు భారీగా పెరిగాయని.. సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకునేందుకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని వివరించారు. పరిమితికి మించి ప్రయాణికులు అధిక లోడ్‌తో వాహనాల్లో ప్రయాణించరాదని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ సురేష్, విభాగాధిపతి డాక్టర్ సెంథిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడ్ల బలప్రదర్శన పోటీలకు సన్నాహాలు

తెనాలిరూరల్: తెనాలిలో మాజీమంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో వారం రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు సన్నాహాలు ఆరంభించారు. ఈ పోటీల ఏర్పాట్లలో భాగంగా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గురువారం శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజైన మార్చి 29వ తేదీ నుంచి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవమైన ఏప్రిల్ నాలుగో తేదీ వరకు తెనాలిలో జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన, పశుపాల ప్రదర్శన, వ్యవసాయ వైజ్ఞానిక ప్రదర్శన జరగనున్నట్టు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వెల్లడించారు. స్థానిక మార్కెట్‌యార్డులో జరగనున్న ఈ పోటీలకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. వారం రోజులు జరిగే ఈ పోటీలను తెనాలి ప్రాంత ప్రజలు, రైతులు, రైతు కుటుంబాల వారు తిలకించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ తెనాలి అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, పార్టీ నాయకులు పాలడుగు సురేంద్ర, రావి కృష్ణమోహన్, కోగంటి రోహిత్, సుంకర హరికృష్ణ, అమిరినేని రాజా, పరుచూరి రమ్య పాల్గొన్నారు.

ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలి

తెనాలి రూరల్: మార్చి 14వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) ఏకా పవన్‌కుమార్ సూచించారు. బ్యాంకు అధికారులు, బ్యాంకుల స్టాండింగ్ లాయర్లతో గురువారం సాయంత్రం ఆయన సమావేశమయ్యారు. కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ చక్కటి వేదిక అని, తద్వారా కక్షిదారుల సమయం, ధనం ఆదా అవుతుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలకు మేలు జరుగుతుందన్నారు. వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చొరవ చూపాలని కోరారు.

సూర్యప్రభ వాహనంపై వేంకటేశ్వరుడు

తెనాలి: పట్టణంలోని బాలాజీరావుపేటలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివార్లను సూర్యప్రభ వాహనంపై ఊరేగించారు. ఈనెల 19వ తేదీన ఉదయం ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయటంతో బ్రహ్మోత్సవాలు ఆరంభమైన విషయం తెలిసిందే. స్వామివార్లను ఒక్కోరోజు ఒక్కో వాహనంలో ఊరేగిస్తున్నారు. మార్చి 2వ తేదీ ఉదయం కల్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక కల్యాణం జరుగుతుందని నిర్వాహకుడు హరిబాబుశాస్త్రి తెలియజేశారు.

అంబటి రాంబాబును కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరిస్తున్న తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రబాబు, నాయకులు

పుష్పగుచ్ఛం, శాలువాతో వనమాను సత్కరిస్తున్న ఫిరంగిపురం మండల నాయకులు

వైఎస్సార్ సీపీ నేతల ఆత్మీయ కలయిక

అంబటి రాంబాబును కలిసిన తాడికొండ నియోజకవర్గ నాయకులు

తాడికొండ: గుంటూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబును గురువారం తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా సత్కరించారు. అంబటి రాంబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తుండటంతో ఓర్వలేక పార్టీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా అంబటి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వెంట తాడికొండ, ఫిరంగిపురం, తుళ్లూరు మండలాల పార్టీ అధ్యక్షులు వంగా పోలారెడ్డి, మార్పుల శివరామిరెడ్డి, మైనేని నాగ మల్లేశ్వరరావు, ఫిరంగిపురం జడ్పీటీసీ దాసరి కత్తిరేణమ్మ, 4 మండలాల వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి..

తాడికొండ: వైఎస్సార్ సీపీకి నాయకులు, కార్యకర్తలే పట్టుగొమ్మలని.. కష్టపడి పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించాలని పార్టీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు(డైమండ్) సూచించారు. ఫిరంగిపురం మండల కార్యదర్శిగా సయ్యద్ మీరా ఎంపికైన సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు వనమాను కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారందరికి పదవులు ఇచ్చామని, గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలలో ఎంపికైన వారు అందరినీ కలుపుకొని పార్టీని పటిష్టం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫిరంగిపురం మండల పార్టీ అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, జడ్పీటీసీ దాసరి కత్తిరేణమ్మ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చేవూరి రామ్మోహనరెడ్డి, బూత్ కన్వీనర్‌ల మండల అధ్యక్షుడు కొమ్మారెడ్డి ప్రవీణ్ రెడ్డి, యువజన, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు సయ్యద్ సైదు, బోయనపల్లి సాల్మన్, వివిధ విభాగాల అధ్యక్షులు షేక్ కరిముల్లా, అమానుల్లా, వెంకట్, మోరంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బిక్షాలు, బాలస్వామి, జుబేర్, కె.శ్రీనివాసరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత భగవద్గీత శిక్షణ తరగతులు

మంగళగిరి టౌన్: మంగళగిరి మండలం పెదవడ్లపూడిలో భగవాన్ శ్రీ సత్యషిరిడి సాయిబాబా మందిరంలో ఉచిత భగవద్గీత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు పాతూరి సుధారాణి గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత భగవద్గీత శిక్షణ తరగతులు మందిరంలో ప్రతి గురు, శనివారాల్లో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు కొనసాగుతున్నాయని తెలియజేశారు. ఈ తరగతులల్లో భగవద్గీత కంఠస్తంలో గోల్డ్ మెడల్ సాధించిన అన్నె ధనలక్ష్మి శిక్షణ ఇస్తున్నారని అన్నారు. శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు తరగతులకు హాజరు కావాలని సూచించారు. భగవద్గీతతో పాటు శివానందలహరి, సౌందర్యలహరి, సంక్షిప్త రామాయణాల్లో కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మంగళగిరి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భగవద్గీత శిక్షణ పొందుతున్న భక్తులు

రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన

ఫిరంగిపురం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ పాలన నడుపుతోందని జెడ్పీటీసీ సభ్యురాలు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండల కేంద్రంలోని శాంతిపేటలో గల తన నివాసంలో గురువారం ఆమె మాట్లాడారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబును అక్రమంగా అరెస్ట్ చేయడం కూటమి ప్రభుత్వం చేసిన పెద్ద తప్పు అని చెప్పారు. న్యాయం గెలుస్తుందని చెప్పేందుకు ఉదాహరణ అంబటి రాంబాబు విడుదల కావడమేనని పేర్కొన్నారు. ప్రజల నైతిక హక్కులను కాలరాసేందుకు ప్రభుత్వం రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నట్లు వివరించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ హక్కులు కల్పించిందని.. దానికి అనుగుణంగానే ప్రభుత్వాలు నడవాలని అన్నారు. తమ వ్యక్తిగత అజెండాల కోసం కూటమి నాయకులు రెడ్‌బుక్ పాలన అమలు చేస్తామంటే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. అంబటి రాంబాబు అరెస్ట్ పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని.. దీనిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. దీనిపై ప్రజలు సరైన సమాధానం చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.

ఘనంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడి వార్షికోత్సవాలు

దుగ్గిరాల: దుగ్గిరాల పసుపు యార్డు సమీపంలోని రైలుపేట నందు వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో తృతీయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ భాషభాష్య నరసింహ సాకేత్, వేందాత రామచంద్ర ఉదయం సుప్రభాత సేవ, నవనీత హారతి, నిత్యకైంకర్యారాధన జరిపించారు. సాయంత్రం విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన సేవలు నిర్వహించారు. సాయంత్రం భూవరాహస్వామి హోమము, ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవలను వైభవంగా జరిపారు. హోమ కృతువు కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

భూ వరాహస్వామి హోమం నిర్వహిస్తున్న దంపతులు

ప్రధాన హెడ్ పోస్టాఫీసుల్లో పార్శిల్ ప్యాకింగ్ యూనిట్లు

తెనాలి: ప్రజల పార్శిల్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని పోస్టల్ శాఖ తగిన సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెనాలి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.విద్యావతి తెలిపారు. తెనాలి, బాపట్ల హెడ్ పోస్టాఫీసుల్లో పార్శిల్ ప్యాకింగ్ యూనిట్లను ఏర్పాటుచేసినట్టు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటివరకు ప్రజలు తమ పార్శిల్ ప్యాకింగ్ కోసం ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడాల్సి వచ్చేదని గుర్తు శారు. ఇకపై ఆ అవసరం లేకుండా ప్రస్తుతం తెనాలి, బాపట్ల హెడ్ పోస్టాఫీసుల్లోనే ప్యాకింగ్, పార్శిల్ బుకింగ్ సదుపాయం కల్పించామని తెలిపారు. పార్శిల్ ప్యాకింగ్ సేవలకు కనీస రుసుము మాత్రమే వసూలుచేస్తున్నామని తెలిపారు. పోస్టల్ శాఖ అందిస్తున్న నాణ్యమైన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మ్యానిఫెస్టో హామీలను తక్షణమే అమలు చేయాలి

మంగళగిరి టౌన్: ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ మహానాడు, సుందరయ్య నగర్‌లకు చెందిన పేదలు గురువారం స్థానిక సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం అధికారం చేపట్టి 2 ఏళ్లు పూర్తికావస్తున్నా నేటికీ పేదల ఇంటి స్థలాల హామీ అమలు చేయడంలేదని విమర్శించారు. పెట్టుబడిదారులకు ఎకరం రూ.1 ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం పేదలు నీడ ఏర్పరచుకోవడానికి స్థలాలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి పట్టణంలోని సీతానగరంలోని శిలాఫలకం సాక్షిగా మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చలేదని మండిపడ్డారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం సచివాలయ అధికారికి మహిళలతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు దొంతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, గిరిజ, రామారావు, ఉషారాణి, రామకృష్ణ, కొండబాబు, జ్యోతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

రేపటి నుంచి ఉచిత పౌరాణిక పద్య నాటక ప్రదర్శనలు

నగరంపాలెం: నగరంలోని వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శని, ఆదివారాలలో ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పౌరాణిక కళాకారుల సాంస్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లక శ్రీనివాస్ అన్నారు. శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో బ్రోచర్ ఆవిష్కరించారు. సమావేశంలో సనిశెట్టి సాంబశివరావు, చెన్నుపాటి కృష్ణారావు, ఏ.వీ.ఎస్.ప్రసాద్, డాక్టర్ రమణ, ఏలూరి సుబ్బారావు, కందిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్.సాంబశివరావు, మీరావాలి, డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బరువు తక్కువ చిన్నారికి ఎస్ఎన్‌సీయూలో చికిత్స

- 13 రోజులకు కోలుకున్న చిన్నారి
- వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

తెనాలిఅర్బన్: బరువు తక్కువతో జన్మించిన ఆడ శిశువుకు తెనాలి తల్లీపిల్లల వైద్యశాలలోని ఎస్ఎన్‌సీయూ విభాగంలో బరువును పెంచేలా వైద్యులు చికిత్స అందించారు. దీంతో ఆమె చిన్నారి తల్లిదండ్రులు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వివరాలోకి వెళితే బాపట్ల జిల్లా కొల్లూరుకు చెందిన బి.శిరీష జనవరిలో గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవించింది. ఆమెకు ఆడ శిశువు జన్మించింది. హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చిన కొద్ది రోజులకు చిన్నారి బరువు తగ్గడాన్ని తల్లి గమనించింది. వెంటనే ఆమె తెనాలి జిల్లా వైద్యశాల ఆవరణలోని తల్లీపిల్లల వైద్యశాలకు పాపతో వచ్చింది. పాపను పరీక్షించిన వైద్యులు కేవలం కేజీ బరువు మాత్రమే ఉండటాన్ని గమనించి ఎస్ఎన్‌సీయూ విభాగంలో అడ్మిట్ చేశారు. 13 రోజుల చికిత్స అనంతరం పాప బరువు ఒకటిన్నర కేజీకి చేరడంతో డిశ్చార్జ్ చేసి వారం తరువాత మరలా వచ్చి చూపించాలని సూచించారు. గురువారం చిన్నారిని పరీక్షించిన వైద్యులు బరువు కేజీ 800 గ్రాములు ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేసి పంపించారు. చిన్నారి ప్రాణాలను నిలబెట్టిన ఎస్ఎన్‌సీయూ వైద్యులు, సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చిన్నారితో తల్లి శిరీష

హిజ్రాలకు సీఐ వార్నింగ్

తెనాలిరూరల్: వ్యాపార దుకాణాల ప్రారంభోత్సవాలకు వెళ్లినపుడు ఇచ్చినంత తీసుకోవటం మినహా భారీమొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని త్రీటౌన్ సీఐ ఎస్.సాంబశివరావు హిజ్రాలను హెచ్చరించారు. త్రీటౌన్ పరిధిలో ఒక వ్యాపార దుకాణానికి వెళ్లిన హిజ్రాలు రూ.50 వేలు డిమాండ్ చేసి వేధించారు. దీనిపై అందిన ఫిర్యాదు పర్యవసానంగా త్రీటౌన్ సీఐ సాంబశివరావు గురువారం సంబంధిత హిజ్రాలను స్టేషనుకు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. గతంలో హిజ్రాలతో ప్రత్యేకంగా సమావేశమైన సీఐ, వ్యాపార దుకాణాలకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేసి వ్యాపారులను వేధించవద్దని హెచ్చరికలు చేశారు. అయినా కొందరు తమ వైఖరి మార్చుకోకుండా ఒక వ్యాపార దుకాణ యజమానిని రూ.50 వేలు డిమాండ్ చేశారన్న ఫిర్యాదుపై మరోసారి సంబంధిత హిజ్రాలను పిలిపించి విచారించారు. కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హిజ్రాలను హెచ్చరిస్తున్న సీఐ సాంబశివరావు

ఆదివాసీ ఎరుకుల ఆత్మీయ సమావేశం

దుగ్గిరాల: గిరిజన జాతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని ఎరుకుల సంఘం నేతలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రలోని దుగ్గిరాలలో ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. శివాలయం సెంటర్ నుంచి రైలుపేటలోని ఏకలవ్య విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పారిశుద్ధ్య మెరుగుకు సహకరించాలి

తెనాలిఅర్బన్: పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు అన్నారు. గంగానమ్మపేటలో గురువారం జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుకాణాల్లో ఉత్పత్తి అయిన చెత్తను కాల్వల్లో వేయవద్దని వ్యాపారులకు సూచించారు. అలా వేసిన వారికి అపరాధ రుసుము విధిస్తామని హెచ్చరించారు. మురుగు కాల్వల్లో తీసిన వ్యర్థాలను బయటకు తరలించాలన్నారు. కాల్వలపై ఎటువంటి నాపరాళ్లు, ఇతర వస్తువులు పెట్టవద్దన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ టీవీఎస్ఎన్ ప్రసాద్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పూడికతీత పనులను పరిశీలిస్తున్న డాక్టర్ యేసుబాబు

లేగదూడల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి సుధాకర్

తాడికొండ: లేగదూడల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణాధికారి వై.సుధాకర్ అన్నారు. గురువారం తుళ్లూరు మండలం వెలగపూడి గ్రామంలో మందడం పశువైద్యాధికారి డాక్టర్ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాడి రైతులు ఎంతో ఉత్సాహంగా తమ లేగదూడలను ప్రదర్శనకు తీసుకుని రాగా మంచి పుట్టుక కలిగిన దూడలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. లేగ దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తుళ్లూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఆలపాటి మురళి కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సేవలు వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం పదర్శనకు తీసుకువచ్చిన దూడలలో నాణ్యమైన దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రతి దూడకు మినరల్ మిక్చర్, లివర్ టోనిక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉప సంచాలకులు టి.శ్రీనివాసరావు, సిరిపురం పశువైద్యాధికారి డాక్టర్ సాల్మన్, పెద్దపరిమి పశువైద్యాధికారి డాక్టర్ రేణుకా దేవి, పశువైద్య సిబ్బంది మంత్రునాయక్, కిషోర్, క్రాంతి కుమార్, కాశి, ధనరాజ్, పాడి రైతులు కారుమంచి అప్పయ్య, జొన్నలగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి

మంగళగిరి టౌన్: చిన్నప్పటి నుంచి ఎప్పటికప్పుడు తమ పిల్లలను తల్లిదండ్రులు నిశితంగా గమనిస్తూ ఉండాలని గుడ్ షెపర్డ్ కాన్వెంట్ కరుణాలయం ఇన్‌చార్జి సిస్టర్ నీరజ సూచించారు. తాడేపల్లి 5వ సచివాలయంలో గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటక్షన్ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ నీరజ మాట్లాడుతూ.. తాడేపల్లి మండల పరిధిలోని 10 గ్రామాల్లో ప్రత్యేకంగా పిల్లల రక్షణ కోసం పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కంప్యూటర్‌తో పోటీ పడుతున్న పిల్లలు చాలా సున్నిత స్వభావం కలిగి ఉన్నారన్నారు. వారితో స్నేహపూర్వకంగా ఉంటే సమాజంలో వారికి ఎదురయ్యే మంచిచెడుల విషయాలను పంచుకుంటారని వెల్లడించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్‌ఫోన్‌ను సాధ్యమైనంత దూరంగా ఉంచాలని సూచించారు. తాడేపల్లి మండల పరిధిలో పిల్లలు ఇబ్బందులు పడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారికి కరుణాలయం షెల్టర్ హోమ్ ద్వారా రక్షణ కల్పించగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుడ్ షెపర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు, అనిల్ కుమార్, నాగమణి, సచివాలయ మహిళా పోలీస్‌లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిస్టర్ నీరజ

జాబ్ మేళాలో యువతకు ఉద్యోగావకాశాలు

తాడికొండ: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి–శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సీఆర్డీఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకున్నారు. సాండ్‌స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్ కాఫ్ టెక్నాలజీస్, ఎకోమాక్ కన్‌స్ట్రక్షన్ కెమికల్ మాన్యుఫ్యాక్చరర్, ఎస్‌బీఐ కార్డ్స్–ఇన్వోసోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ఎంఎస్–టాటా ఎలక్ట్రానిక్స్, ఈనాడు, క్వెస్ కార్ప్ లిమిటెడ్ కంపెనీలలో 500కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు 318 మంది అభ్యర్థులు హాజరు కాగా 104 మందికి ఉద్యోగాలు లభించాయి. మరొక 31 మంది తదుపరి రౌండ్‌లకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు సీఆర్డీఏ అధికారులు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్డీఏ సోషల్ డెవలప్మెంట్ విభాగ డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, వరాహ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేస్తున్న సీఆర్డీఏ అధికారులు

మదర్సన్ కంపెనీకి ఎన్నారై విద్యార్థుల ఎంపిక

మేడికొండూరు: మేడికొండూరు సమీప ఎన్నారై కళాశాలల పాలిటెక్నిక్ విభాగానికి చెందిన విద్యార్థులు ప్రముఖ మదర్సన్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మొత్తం 38 మంది విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థులు సుమారు రూ.3 లక్షల వార్షిక ప్యాకేజీతో ప్రతిష్టాత్మక సంస్థలో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని అన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, యాజమాన్యం అందిస్తున్న నాణ్యమైన శిక్షణ వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.తిలక్‌బాబు మాట్లాడుతూ.. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రముఖ కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ మనోహర్, కళాశాల ఏవో సీతారామయ్య, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో అధ్యాపక సిబ్బంది

భవన నిర్మాణ కార్మికులకు సంఘం ఆసరా

తెనాలి: భవన నిర్మాణ కార్మికులకు తెనాలి డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. కార్మికులకు భరోసానిచ్చారు. రూరల్ మండల గ్రామం కఠెవరానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఆకాశపు శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించాడు. ఆ కార్మికుడి కుటుంబానికి తెనాలి డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున రూ.10 వేల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. అంతేకాకుండా తాపీ పని చేస్తూ ప్రమాదవశాత్తు పరంజాపై పడి గాయాలపాలైన సర్దార్, గోపి అనే ఇద్దరు కార్మికులకు చెరొక రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని సంఘం అందజేసింది. కార్యక్రమంలో తెనాలి డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ ఫకీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు పఠాన్ బాషా, కార్యదర్శి రెడ్డిరౌతు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి తొండ్రెడి రాంబాబు, కోశాధికారి ఆదిన కృష్ణ, కమిటీ పెద్దలు రాజపుత్ర చక్రధర్, కోడూరు శివయ్య, మల్లె లక్ష్మణరావు, జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న సంఘ నాయకులు

తృప్తి క్యాంటీన్ ప్రారంభం

తెనాలిఅర్బన్: మెప్మా విభాగం సహకారంతో పాత రత్నాటాకీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను గురువారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తృప్తి క్యాంటీన్‌ను జాగృతి డ్వాక్రా గ్రూపు సభ్యురాలు నాగలక్ష్మి ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా నాగలక్ష్మికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎంఎం జి.విజయకుమారి, మున్సిపల్ ఇంజినీర్ శ్రీకాంత్, ఆరోగ్య అధికారి డాక్టర్ ఏసుబాబు, నిర్వాహకులు నాగమోతు మణికంఠ, మట్టుపల్లి సాంబశివరావు, తోటకూర వెంకటరమణారావు, కోపల్లె నాగేశ్వరరావు, కొల్లూరు శ్రీధర్, వల్లెం మురళి, శిల్పాల శ్రీను, సాంబశివరావు, నాయకులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా పాయింట్

రాష్ట్ర చరిత్రలో చీకటి రోజు..

ఏపీ శాసనమండలిలో ఈరోజు జరిగిన సంఘటన రాష్ట్ర చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుంది. వైఎస్సార్‌సీపీ పోరాటం ఫలితంగా కల్తీ నెయ్యిపై చర్చకు అంగీకరించిన ప్రభుత్వం చివరికి చర్చించకుండానే పారిపోయింది. లఘు చర్చలో మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత సభ్యులు మాట్లాడటం ఎప్పుడూ జరగలేదు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో హెరిటేజ్ ఫుడ్స్ ఏనాడూ పాల్గొనలేదని చంద్రబాబు పచ్చి అబద్ధం చెప్పారు. 1998 నుంచే హెరిటేజ్ పాల్గొన్నట్లు ఆధారాలు చూపిస్తున్నాం. వీటన్నింటిపై చర్చ జరిగితే ఆయన కుటుంబ సంస్థ హెరిటేజ్ అవినీతి బాగోతం బయటకొస్తుందనే భయంతో నారా లోకేశ్ టీడీపీ సభ్యులను ఉసిగొల్పి ఆటంకాలు సృష్టించారు. హెరిటేజ్–ఇందాపూర్ డెయిరీల బంధంపై చర్చించే దమ్ము ప్రభుత్వానికి లేదు.

– లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ

హెరిటేజ్ ఓ పెద్ద డెయిరీ మాఫియాను తయారుచేసింది

లడ్డూపై చర్చ జరగడం ఇష్టంలేకే టీడీపీ సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభలో ఆటంకాలు సృష్టించారు. దేవుడి ముసుగులో చంద్రబాబు, ఆయన కుటుంబ సంస్థ హెరిటేజ్ చేసిన దారుణాలను ఆధారాలతో సహా ప్రజల ముందుంచుతామని భయపడిపోయి చర్చను జరగనీయకుండా మంత్రి పయ్యావుల కేశవ్ దుర్మార్గంగా వ్యవహరించారు. సొంత మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌కి రెట్టింపు ధరకు నెయ్యి సప్లై కాంట్రాక్టు ఇచ్చుకునేందుకు శ్రీవారి లడ్డూ ప్రసాదంపైనే చంద్రబాబు నిందలేశారు. వైష్ణవి డెయిరీ, ఇందాపూర్, భోలేబాబా, సంగం, ఏఆర్ డెయిరీలతో హెరిటేజ్ ఒక పెద్ద డెయిరీ మాఫియాను తయారుచేసింది.

– పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ

పయ్యావుల అరాచకం గురించి రాయగలరా?

సోము వీర్రాజు మీద నేను దాడి చేయడానికి పూనుకున్నానని ఈనాడులో అసత్య కథనం అచ్చేసి నా వ్యక్తిత్వ హననానికి పూనుకున్నారు. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌పై చర్చ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చేసుకున్న చీకటి ఒప్పందం బయటకు రావాలని చైర్మన్ పోడియం వద్ద నిరసన తెలిపాం. కానీ, నేను దూషణలు చేశానని, దాడి చేశానని చెప్పడం సిగ్గుచేటు. వాస్తవాలు రాయాలంటే ఈరోజు సభలో మంత్రి పయ్యావుల కేశవ్ తీరు గురించి ఈనాడు రాయాలి.

– పాలవలస విక్రాంత్, ఎమ్మెల్సీ

భక్తులకు చంద్రబాబు సమాధానం చెప్పాలి..

మండలిలో ఈరోజు టీడీపీ సభ్యులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యంలోనే చీకటి రోజు. తిరుమల లడ్డూ ప్రసాదంపై చర్చకు అంగీకరించిన ప్రభుత్వం, చివరికి సమాధానం చెప్పుకోలేక పారిపోయింది. అనుక్షణం సభలో సమయం వృథాచేసే ప్రయత్నమే జరిగింది. కల్తీనెయ్యి పేరుతో తీవ్ర ఆరోపణలుచేసి భక్తుల మనోభావాలతో ఆడుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేశ్ ప్రజలకు సమాధానం చెప్పాలి.

– కుంభా రవిబాబు, ఎమ్మెల్సీ

తప్పు ఒప్పుకోకుండా ఉపన్యాసాలా?

చంద్రబాబు సర్కారుపై మండలిలో విపక్ష నేత బొత్స మండిపాటు

- తాను చెబితేనే రాయలసీమ లిఫ్ట్‌ను చంద్రబాబు ఆపారని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు
- రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అంశంపై జవాబు చెప్పకుండా రాజకీయాలెందుకు బాబూ?
- వైఎస్ జగన్ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతలను పూర్తి చేస్తారా? లేదా?
- చంద్రబాబు రాయలసీమ ద్రోహి అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలు
- పోడియం వద్ద నిరసనకు దిగిన విపక్షం

సాక్షి, అమరావతి: ''ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.. అది వాస్తవమా? కాదా?.. రేవంత్ వ్యాఖ్యలను చంద్రబాబు ఎందుకు ఖండించలేదు? రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడతారా?.. అది చూస్తూ మేం ఊరుకోవాలా? ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం సభలో మేం ప్రశ్నిస్తే సమాధానం చెప్పరా? మీరు ఏం చెప్పినా మేం తలూపాలా..?'' అంటూ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నిప్పులు చెరిగారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతలను ఈ ప్రభుత్వం పూర్తి చేస్తుందో లేదో సూటిగా జవాబు చెప్పాలి అని నిలదీశారు. అధికారపక్షం జవాబు చెప్పకుండా దాటవేయటాన్ని బట్టి రేవంత్‌రెడ్డి చెప్పిందే నిజమేనని ఒప్పుకున్నట్టైందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మేం అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పలేక దాటవేత ధోరణి ఎందుకు అని ప్రశ్నించారు. 'సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి.. లేదంటే సమాధానం చెప్పలేం.. తర్వాత చెబుతామని ఒప్పుకోండి. ఇది రాజకీయ అంశం కాదు.. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన విషయం' అని తేల్చి చెప్పారు. చంద్రబాబుతో తనకున్న సన్నిహిత సంబంధాలతో రాయలసీమ లిఫ్ట్ పనులను నిలిపివేయించానని రేవంత్‌రెడ్డి పేర్కొనటంపై అధికారపక్షం సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఈ ప్రాజెక్టు రాయలసీమకు ఎంత అవసరమో గుర్తించి ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎన్ని గొడవలు వచ్చినా పనులు చేపట్టామని గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా 'పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్'పై గురువారం శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఇషాక్‌బాషా, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడారు. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ 2014లో పూర్తయిందని, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జీటీ) ఆదేశాల మేరకు నిలిపివేశారని, ఆ పథకంలో 22.82 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు.

> రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తాను చెబితేనే చంద్రబాబు ఆపారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ సాక్షిగా వెల్లడించారు. అది నిజమా.. కాదా? ఈ పథకాన్ని ఎప్పటిలోగా ప్రారంభించి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో సమాధానం చెప్పాలి. రేవంత్‌రెడ్డి బాధ్యత కలిగిన సీఎం పదవిలో ఉంటూ ఏపీ ముఖ్యమంత్రి పేరు చెప్పినప్పుడు ఇక్కడున్న ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు జవాబు చెప్పాలి. అలా కాకుండా రాజకీయ ఉపన్యాసాలు ఏమిటి? మీకు రాయలసీమకు నీరు రావడం ఇష్టం లేదు.. అందుకే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పింది వాస్తవం కాదని చెప్పడం లేదు..
>
> – శాసన మండలిలో ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత బొత్స ధ్వజం

స్వప్రయోజనాల కోసం బాబు లాలూచీ..!

రాయలసీమకు ఎంతో అవసరమైన ఆ ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా డిమాండ్ చేశారు. రాయలసీమ నీటి కష్టాలను తీర్చేందుకు వైఎస్ జగన్ ఆ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఆ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమకు తీవ్ర నష్టం జరుగుతోందని, రాయలసీమ వాసిగా దీనికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారని ఇషాక్ బాషా ప్రశ్నించారు. స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడి రాయలసీమకు హక్కుగా రావాల్సిన నీటిని ఆపడం న్యాయమా? దాన్ని పూర్తి చేస్తారా? లేక రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారా? అని ఇషాక్ బాషా ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అవసరంలేదని చంద్రబాబు చెప్పడం దుర్మార్గమని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు నుంచి గత 20 ఏళ్లుగా నీటిని పూర్తిగా వాడుకోలేకపోయామన్నారు. రేవంత్‌రెడ్డి ప్రకటనను సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి ఖండించకపోవడం దారుణమన్నారు. ఎత్తిపోతల ప్రాజెక్టును కచ్చితంగా చేపట్టి రాయలసీమ ఎడారి కాకుండా కాపాడాలని కోరారు. రాజకీయ దృక్పథంతోనే ఆ ప్రాజెక్టును ఆపేశారని ప్రజలు నమ్ముతున్నారని, దానిపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని ఎమ్మెల్సీ సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.

సమాధానం చెప్పకుండా అధికారపక్షం సుదీర్ఘ ప్రసంగాలు

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు మాట్లాడుతున్న సమయంలో మంత్రులు అచ్చెన్నాయుడు, రామానాయుడు, పయ్యావుల కేశవ్ ఎదురుదాడికి దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో 10.31 గంటలకు చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు సభను వాయిదా వేశారు. అనంతరం 10.43 గంటలకు సభ పునఃప్రారంభమైన వెంటనే ప్రభుత్వం రెండో ప్రశ్నకు జవాబు చెప్పాలని సూచించడంపై ప్రతిపక్ష నేత బొత్స అభ్యంతరం తెలిపారు. మొదటి ప్రశ్నకు సరైన సమాధానం చెప్పకుండా రెండో ప్రశ్నకు ఎలా అనుమతిస్తారని అభ్యంతరం వ్యక్తం చేశారు. మొదటి ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇవ్వాలంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు వెల్‌లో నిల్చుని నిరసన తెలిపారు. తమ సభ్యులు అడిగిన ప్రశ్నకు నేరుగా సమాధానం చెప్పకుండా మంత్రులు సుదీర్ఘ ప్రసంగం చేస్తున్నారని బొత్స అభ్యంతరం తెలిపారు. దీంతో టీడీపీ ఎమ్మెల్సీలు వెల్‌లోకి చేరుకుని నినాదాలు చేయడంతో గందరగోళం నెలకొంది. దీంతో మళ్లీ 10.48గంటలకు సభను రెండోసారి వాయిదా వేసిన చైర్మన్ మళ్లీ 11.03 గంటలకు తిరిగి ప్రారంభించారు. లైన్‌మెన్‌ల నియామకంపై టీడీపీ సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు ప్రశ్నకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి బదులిచ్చిన అనంతరం గాలేరు–నగరి సుజల స్రవంతి, రాయలసీమ ప్రాజెక్టులపై ఎంవీ రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు బదులిచ్చారు. మంత్రి తాము అడిగిన దానికి కాకుండా ఏదో చెబుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. పోడియం వద్దకు చేరుకుని నిరసనకు దిగారు. చంద్రబాబు రాయలసీమ ద్రోహి అంటూ నినాదాలు చేశారు. దీంతో టీడీపీ ఎమ్మెల్సీలు వెల్‌లో నిల్చుని బిగ్గరగా కేకలు వేశారు. ఇలాంటి వ్యూహాలతో వస్తే సభను నడపలేమని చైర్మన్ మోషేన్‌రాజు అసహనం వ్యక్తం చేశారు. సభలో ఆందోళన నెలకొనడంతో కేవలం మూడు ప్రశ్నలకే సమాధానం రాగా మిగిలిన వాటిని డీమ్డ్‌గా ప్రకటించిన చైర్మన్ మండలిని వాయిదా వేశారు.

కల్తీనెయ్యిపై చర్చించకుండా.. ప్రభుత్వం పారిపోయింది

సభలో అడుగడుగునా ఆటంకాలు కల్పించారు

- లఘు చర్చలో స్టేట్‌మెంట్ అంటూ కొత్త సంప్రదాయం తెచ్చారు
- కౌన్సిల్‌ను టీడీపీ ఆఫీసుగా మార్చేశారు
- బీఏసీలో చర్చకు అంగీకరించి సభలో అడ్డుకోవడం దారుణం
- కూటమి ప్రభుత్వ తీరుపై మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం

సాక్షి, అమరావతి : శాసనమండలిని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలా మార్చేశారని మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్, కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చకు అంగీకరించిన ప్రభుత్వం.. సభలో మాత్రం సమాధానం చెప్పలేక ఉద్దేశపూర్వకంగా వాయిదా వేసి పారిపోయిందని ఆయన విమర్శించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభను కనుసైగలతో శాసించారని, అనుచితంగా వ్యవహరించారని విరుచుకుపడ్డారు. చర్చ జరగకుండా కూటమి సభ్యులు మండలి చైర్మన్ పోడియం చుట్టుముట్టారని తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద గురువారం బొత్స విలేకరులతో మాట్లాడుతూ.. బీఏసీలో చర్చకు అంగీకరించి సభలో చైర్మన్‌తో అమర్యాదగా వ్యవహరించారని చెప్పారు. ఇందాపూర్ ముసుగులో చంద్రబాబు కుటుంబ సంస్థ హెరిటేజ్ చేసిన అవినీతి గురించి చర్చ జరగడం ఇష్టంలేకే సభా నియమాలను ఉల్లంఘించారని బొత్స ఆక్షేపించారు. బొత్స ఇంకా ఏమన్నారంటే..

సభా గౌరవాన్ని కించపరచడం సరికాదు..

మీడియా పబ్లిసిటీ కోసం సభా మర్యాదలు, వ్యక్తుల గౌరవాన్ని కించపరచడం తగదు. తిరుమల శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని ఆరోపిస్తూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, జగన్‌పై బురదజల్లి, చివరకు దేవ దేవుణ్ణి కూడా రాజకీయాల్లోకి లాగిన చంద్రబాబు అవినీతి బండారం సీబీఐ సిట్ ఛార్జ్‌షీట్‌తో బట్టబయలైంది. చివరకు హెరిటేజ్–ఇందాపూర్ డెయిరీ బంధం కూడా గుట్టురట్టయింది. అయినా నిస్సిగ్గుగా ఎదురుదాడి చేస్తూనే ఉన్నారు. సమావేశాల చివరి రోజు వరకు కల్తీ నెయ్యి, ఇందాపూర్–హెరిటేజ్ సంబంధాలపై చర్చకు పట్టుబడుతూనే ఉంటాం. నెయ్యి కల్తీపై చర్చకు బీఏసీ సమావేశంలో అంగీకరించి తీరా మా సభ్యులు మాట్లాడటానికి చైర్మన్ అవకాశం ఇస్తే, క్వశ్చన్ అవర్ ముందు పెట్టాలని కొత్త సంప్రదాయం తీసుకొచ్చారు. ఆ తర్వాత స్టేట్‌మెంట్ ఇస్తామని చర్చ ప్రారంభం కాకుండానే ముగించారు.

సభను హైజాక్ చేసే ప్రయత్నం చేశారు..

అసలు లఘు చర్చలో స్టేట్‌మెంట్ ఇవ్వడం ఏంటి? చైర్మన్‌కు కూడా తెలీకుండా సభను హైజాక్ చేసే ప్రయత్నం చేశారు. అధికార పార్టీ సభ్యులు చైర్మన్ పోడియం వద్దకి వచ్చి గొడవ పెట్టి సభను వాయిదా వేయించడం ఎప్పుడూ జరగలేదు. చర్చకు భయపడి చైర్మన్ గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటమే కాక వైఎస్సార్‌సీపీ వాకౌట్ చేసిందని అధికార పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు.

తిరస్కరించిన నెయ్యి 'వైష్ణవి' పేరుతో మళ్లీ టీటీడీకి..

ఇందాపూర్ డెయిరీ బహిరంగ మార్కెట్‌లో కేజీ నెయ్యి రూ.560కు విక్రయిస్తూ టీటీడీకి మాత్రం రూ.658లకు సరఫరా చేయడం అవినీతి కాదా? వైష్ణవి డెయిరీ, సంగం డెయిరీలు వేర్వేరు కాదని తేలిపోయింది. ఏఆర్ డెయిరీ పంపిన నెయ్యి ట్యాంకర్లను కల్తీ అని టీటీడీ తిరస్కరించి పంపితే, అవే ట్యాంకర్లు వైష్ణవి డెయిరీ పేరుతో మళ్లీ టీటీడీలోకి ఎలా ప్రవేశించాయి? ఆ నెయ్యిని లడ్డూ తయారీలో ఎందుకు వాడారు? ఇదంతా కూటమి ప్రభుత్వంలోనే కదా జరిగింది? వాటన్నింటిపై చర్చకు డిమాండ్ చేస్తే ప్రభుత్వం పారిపోయింది. 2014–19 మధ్య చంద్రబాబు సీఎంగా ఉండగా హెరిటేజ్ డెయిరీకి మజ్జిగ సరఫరా కాంట్రాక్టు ఇచ్చి దోచుకున్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగి చంద్రబాబు అధికారం ఉందని ఈరోజు తప్పించుకోవచ్చు.. కానీ, వారి అపచారాలకు భవిష్యత్తులో ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదు.

అసైన్డ్ భూములు సేకరిస్తే నష్టపోయేది ఎస్సీ, ఎస్టీలే..

- బడా బాబుల చేతుల్లోనే లక్షలాది ఎకరాల అసైన్డ్ ల్యాండ్స్
- సేకరించినా, లీజుకు తీసుకున్నా లబ్ధి వారికే...
- నిజమైన అసైనీదారులకు లబ్ధి చేకూర్చాలి
- అసైన్డ్ భూములు పొందిన ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించేలా చట్టం చేయాలి

సాక్షి, అమరావతి : క్లీన్ ఎనర్జీ పాలసీ కోసం అసైన్డ్ భూములు తీసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని.. అయితే, ఈ భూసేకరణ వలన ఎక్కువగా నష్టపోయేది ఎస్సీ, ఎస్టీలేనని పలువురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. గురువారం శాసన సభలో ఏపీ అసైన్డ్ ల్యాండ్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) సవరణ బిల్లు–2026పై చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు శ్రావణ్‌కుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్థసారథి, కొండ్రు మురళి తదితరులు మాట్లాడుతూ.. అసైన్డ్ భూములు సేకరిస్తే ఎలాంటి పరిహారం ఇస్తారో, భూములు కోల్పోయే వారికి ఎలాంటి రక్షణ కల్పిస్తారో సమగ్రమైన పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో 35.50 లక్షల ఎకరాల అసైన్డ్ భూములున్నాయని, గత ప్రభుత్వ హయాంలో 20 ఏళ్ల పాటు అనుభవంలో ఉన్న వారికి హక్కులు కల్పించడం వల్ల 7.50 లక్షల ఎకరాలను రెగ్యులరైజ్ చేశారని చెప్పారు. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను నిజమైన అసైనీదారులకు అప్పగించేందుకు కృషి చేయాలన్నారు. రాజధాని ప్రాంతంలో కల్పించిన హక్కుల మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములు పొందిన ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించేలా చట్టం తీసుకురావాలన్నారు. పవర్ ఇండస్ట్రీస్ కోసం సేకరించే భూముల వలన నష్టపోయే రైతులకు ఆ కంపెనీల్లో వాటా ఇవ్వాలన్నారు. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ బదులిస్తూ లీజుకు తీసుకునే భూములకు కనీసం రూ.31 వేలు వచ్చేలా చట్టసవరణ చేశామన్నారు. ఏటా కనీసం 5 శాతం లీజు పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. భూమి కోల్పోయిన వారికి ఉపాధి కల్పించనున్నట్టు చెప్పారు.

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులుగా మార్పు

గ్రామ, వార్డు సచివాలయాల పేరును స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డులుగా మార్పు చేస్తూ సవరించిన ఏపీ గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల సవరణ బిల్లు–2026కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

రీ సర్వేను కొనసాగిస్తాం

రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన భూముల రీ సర్వేను కొనసాగిస్తామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు 6,688 గ్రామాల్లో 86.44 లక్షల ఎకరాల్లో రీ సర్వే పూర్తయిందన్నారు. 4,236 గ్రామాల్లో పురోగతిలో ఉందన్నారు. క్యూఆర్ కోడ్, రాజముద్రలతో ఇప్పటివరకు 19.93 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేశామని, మరో 14.43 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాల్సి ఉందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు మేం అడ్డు చెప్పలేదు

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు.. సాగునీటి శాఖ పద్దుల బిల్లుకు ఆమోదం

సాక్షి, అమరావతి : గోదావరిపై తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా తాము అభ్యంతరం చెప్పలేదని సీఎం చంద్రబాబు చెప్పారు. సాగు నీటి రంగంపై బుధవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. పోలవరం–నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టువల్ల ఎవరికీ నష్టంలేదని, గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్లే వరద జలాలను తరలిస్తామన్నారు. నీటి భద్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని.. రాజకీయం కోసమే కొందరు నీటి సమస్యల్ని తీసుకొస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు ఓ బ్లూ ప్రింట్‌ను కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న సాగు నీటి ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాంలో వచ్చినవేనని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రి నీవా లాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చింది తామేనన్నారు. 2014–19లో రూ.68 వేల కోట్లు సాగునీటిపై ఖర్చుచేశామని, గడచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చుచేశామని తెలిపారు. పట్టిసీమ ద్వారా రాయలసీమకు నీటిని తరలించామని అందువల్లే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు ఇంకా రూ.2,500 కోట్ల మేర ఖర్చుచేయాల్సి ఉందని.. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. క్రెడిట్ చోరీ వైఎస్సార్‌సీపీదేనని, వెలిగొండకు నీళ్లు రాకుండా రిబ్బన్ కట్ చేశారని విమర్శించారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తిచేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని, పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు తెలిపారు. మే 15న నారుమళ్లకు నీరిస్తామని చెప్పారు. అనంతరం.. భారీ, మధ్యతరహా సాగు నీటి ప్రాజెక్టులకు రూ.17,373 కోట్లు, చిన్న నీటి పారుదలకు రూ.870 కోట్లతో పెట్టిన పద్దుల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

ఉగ్రవాదులకు నిధులు సమకూర్చావ్!

సాక్షి, హైదరాబాద్: రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్‌ను భయభ్రాంతులకు గురి చేసి, అందినకాడికి దోచుకున్నారు సైబర్ నేరస్తులు. ముంబై యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులుగా పేర్కొంటూ 76 ఏళ్ల వృద్ధుడిని నట్టేట ముంచేశారు. ఈమేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళితే.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధికి చెందిన రిటైర్డ్ కెనరా బ్యాంక్ మేనేజర్‌కు జనవరి 17న గుర్తు తెలియని నంబరు నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాను ముంబై ఏటీఎస్ నుంచి పరిచయం చేసుకున్న సైబర్ నేరస్తుడు.. ఉగ్రవాదులకు నిధులు సమకూర్చినందుకు అతనిపై ఎఫ్ఐఆర్ నమోదైందని భయభ్రాంతులకు గురిచేశాడు. ఆ తర్వాత కొద్ది నిమిషాల్లోనే ఆ ఫోన్ కాల్ ఏటీఎస్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లుగా పరిచయం చేసుకున్న సులేక్ కుమార్, ముఖేష్ వర్మ, అజయ్ కుమార్ బన్సాలీలకు బదిలీ అయింది. అంతర్జాతీయ ఉగ్రవాద కార్యకర్తలతో ముడిపడి ఉన్న బహుళ బ్యాంకు ఖాతాలను తెరవడానికి నా ఆధార్ కార్డ్ వివరాలను వినియోగించారని తెలిపారు. తన నిర్దోషిత్వాన్ని నిరూపించడానికి, ఎఫ్ఐఆర్‌లో తన పేరును తొలగించాలంటే బ్యాంక్ ఖాతా వివరాలను ధ్రువీకరించాలని సూచించారు. దీంతో నిందితుల సలహా మేరకు బాధితుడు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 19 మధ్యకాలంలో నేరస్తులు అందించిన వివిధ బ్యాంకు ఖాతాలకు 13 లావాదేవీల్లో రూ.1.44 కోట్లను బదిలీ చేశాడు. ఆ తర్వాత నుంచి నిందితులతో ఫోన్ సంభాషణలు, మెసేజ్‌లు లేకపోయేసరికి మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించాడు.

ఎస్సీ, ఎస్టీలను ఆలయాల్లోకే రానివ్వటం లేదు

- రెండురోజుల కిందట గ్రూప్–1 అధికారినే అడ్డుకున్నారు
- ఇక వ్యాపారాలు ఏం చేస్తారు? ముందుకు ఎలా వస్తారు?
- ఎస్సీ, ఎస్టీలకిచ్చే సబ్సిడీలను స్థానిక నేతలు ఆపేస్తున్నారు
- శాసనసభలో పలువురు సభ్యుల ఆవేదన

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలను ఆలయాల్లోకే రానివ్వని పరిస్థితులు ఉంటే ఇక సమాజంలో వ్యాపారాలు ఏం చేస్తారని టీడీపీ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు పారిశ్రామికవేత్తలుగా కల్పించే అవకాశాలపై గురువారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలశాఖ మంత్రి టి.జి.భరత్ ఇచ్చిన సమాధానంపై ఆయన స్పందించారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం నుంచి సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఎందుకు విడుదల కావటంలేదని నిలదీశారు. మరోవైపు స్థానిక రాజకీయ నాయకులు అడ్డుపడి ఎస్సీ, ఎస్టీలకు రావాల్సిన సబ్సిడీలను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. 'ఎస్సీ, ఎస్టీలు ఇప్పుడిప్పుడే పారిశ్రామికవేత్తలుగా వస్తున్నారు. వారిని ప్రోత్సహించాలి. కానీ ఇంకా సమాజంలో అంతరాలు కనిపిస్తున్నాయి. రెండురోజుల కిందట గ్రూప్–1 అధికారిని అంటరానితనం పేరిట ఆలయం లోనికి రాకుండా ఆపేశారు. అలాంటిది వ్యాపారాలు ఏం చేస్తారు? ట్రాన్స్‌పోర్టులో బస్సులు కొనుక్కున్న వారికి ఇప్పటికీ సబ్సిడీలు ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలు రోడ్డున పడే పరిస్థితి వస్తుంది' అని మురళీమోహన్ చెప్పారు. అంతకుముందు మంత్రి భరత్ మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధికి 20కిపైగా పాలసీలు తీసుకొచ్చామని, వాటిలో ఎస్సీ, ఎస్టీలకు భారీగా ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

బ్యాంకులు లోన్లు కూడా ఇవ్వటంలేదు

ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు రుణాలు కూడా ఇవ్వటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయస్థాయి కంపెనీలతో ఎంఎస్ఎంఈల్లోని ఎస్టీ, ఎస్సీలు పోటీపడటం అసాధ్యమని, అందుకే వారి కోసం విడివిడిగా టెండర్లు పిలవాలని కోరారు. సీజీటీఎంఎస్ఈలో భాగంగా సెక్యూరిటీ లేకుండా రూ.5 కోట్లు రుణం ఇవ్వాలన్న నిబంధనను ఏ బ్యాంకూ అమలు చేయటంలేదని చెప్పారు.

సోము వీర్రాజుపై దాడి పేరుతో దుష్ప్రచారం

దాడి అవాస్తవమని ఖండించిన మండలిలో విపక్ష నేత బొత్స

సాక్షి, అమరావతి: రాయలసీమ ఎత్తిపోతల పథకంపై శాసన మండలిలో గురువారం వాడీవేడిగా చర్చ జరుగుతున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై వైఎస్సార్‌సీపీ సభ్యులు దాడి చేశారంటూ ఎల్లో మీడియా చానళ్లు స్క్రోలింగ్‌లతో హడావుడి చేశాయి. గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం పూర్తి చేస్తుందా? లేదా? అనేది సమాధానం చెప్పాలని ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు పట్టుబట్టారు. పలుమార్లు పోడియం వద్ద వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. అదే సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు పలుమార్లు చైర్మన్ మోషేన్‌రాజుకు ఎదురుగా వెళ్లి నమస్కరిస్తూ ప్రశ్నోత్తరాలు కొనసాగించాలని కోరారు. 'రాయలసీమ ఎత్తిపోతల పథకం వంటి ముఖ్యమైన ప్రశ్నపై సమాధానం కోసం అడుగుతుంటే మీరు ఇలా అడ్డుతగలడం ఏమిటి?' అని వీర్రాజును వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ ప్రశ్నించారు. దీంతో వీర్రాజుకు మద్దతుగా టీడీపీ సభ్యులు ఒక్కసారిగా వైఎస్సార్‌సీపీ సభ్యులవైపు దూసుకొచ్చారు. తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో చైర్మన్ సభను వాయిదా వేశారు. వాస్తవంగా జరిగింది ఇది అయితే.. వీర్రాజుపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీల దాడి.. అంటూ ఎల్లో మీడియా హడావుడి చేసింది. అనంతరం టీడీపీ ఎమ్మెల్సీలతో కలిసి వచ్చిన వీర్రాజు మీడియాకు క్లారిటీ ఇవ్వడంతో 'దాడికి యత్నం..' అంటూ టీడీపీ అనుకూల మీడియా సన్నాయి నొక్కులు నొక్కింది. సభ వాయిదా పడిన అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... వీర్రాజుపై వైఎస్సార్‌సీపీ సభ్యులు దాడి చేశారనే ప్రచారం అవాస్తవమని స్పష్టంచేశారు. మండలిలో అలాంటి ఘటన జరగలేదని కొట్టిపారేశారు. తప్పుడు ప్రచారం చేసి సభా సంప్రదాయాలను అగౌరవపరచవద్దని సూచించారు.

గ్రంథాలయాలకు నిధులు ఇవ్వకపోవడం చట్టవిరుద్ధం

ఏపీ గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ కోన దేవదాస్

సాక్షి, అమరావతి : రాష్ట్ర ప్రజల నుంచి ముక్కుపిండి వసూలుచేస్తున్న ఇంటి పన్నులోని ప్రతీ రూపాయి నుంచి ఎనిమిది పైసలు చొప్పున గ్రంథాలయ పన్ను నిమిత్తం స్థానిక సంస్థలు వసూలుచేసుకుని గ్రంథాలయ నిధులకు జమచేయకుండా వాడుకోవడం చట్ట విరుద్ధమని ఏపీ గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ కోన దేవదాస్ గురువారం ఓ ప్రకటనలో ఖండించారు. ఇలా వసూలుచేసిన బకాయిలు దాదాపు రూ.500 కోట్లు స్థానిక సంస్థల వద్ద ఉన్నాయని, వాటిని గ్రంథాలయ సంస్థకు ఇవ్వకపోవడంతో గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గ్రంథాలయ పన్నుతో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, పుస్తకాల కొనుగోలు చేయాలని.. కానీ ప్రభుత్వం డబ్బు ఇచ్చేందుకు అంగీకరించడంలేదన్నారు. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు ఇవ్వకుండా, ప్రభుత్వం గ్రాంట్‌ను నిలిపివేసిందన్నారు. పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలైన సెస్సును జీతాలకు మళ్లించడం చట్టవిరుద్ధమని దేవదాస్ ఆక్షేపించారు. ఫలితంగా.. ఉద్యోగుల వేతనాలు, పెన్షన్, పుస్తకాల కొనుగోలు బిల్లులు, కరెంటు చార్జీలు, స్వీపర్ జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, కార్యదర్శులు గ్రంథాలయ వ్యవస్థకు పూర్వ వైభవం తేవాలని దేవదాస్ డిమాండ్ చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
నోటిఫికేషన్
BIRRD (T) హాస్పిటల్, TTD, తిరుపతిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికపై డాక్టర్ల నియామకం
Roc.No.TTD-104021(31)/122/2021-BIRRD తేది: 25-02-2026
BIRRD(T) హాస్పిటల్, TTD, TPTలో దిగువ తెలిపిన కేటగిరీల కోసం రెండు సంవత్సరాల కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికపై డాక్టర్ల నియామకం కోసం దరఖాస్తులు కోరబడుచున్నవి. క్ర.సం., ఉద్యోగం వివరాలు, ఖాళీల సంఖ్య వరుసగా: 1) ప్రొఫెసర్స్ (ఆర్థోపెడిక్స్) - 01, 2) ప్రొఫెసర్స్ (అనస్థీషియా) - 01, 3) అసోసియేట్ ప్రొఫెసర్స్ (ఆర్థోపెడిక్స్) - 03, 4) అసోసియేట్ ప్రొఫెసర్స్ (అనస్థీషియా) - 01, 5) అసిస్టెంట్ ప్రొఫెసర్స్ (ఆర్థోపెడిక్స్) - 09, 6) అసిస్టెంట్ ప్రొఫెసర్స్ (అనస్థీషియా) - 07, 7) మెడికల్ ఆఫీసర్ - 01, 8) సీనియర్ రెసిడెంట్ (ఆర్థో/అనస్థీషియా) - 03, 9) జూనియర్ రెసిడెంట్ (ఆర్థో/అనస్థీషియా) - 04. పూర్తిచేసిన దరఖాస్తులు డైరెక్టర్ కార్యాలయం, BIRRD (T) హాస్పిటల్, TTD, తిరుపతి వారికి 16-03-2026న సా.5.00 గంటలకు లేదా ఆలోగా చేరేలా పంపవలెను. తదుపరి వివరాల కోసం www.tirumala.org కు లాగిన్ కావలెను.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.416) Dt: 26-02-2026 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
నం. GNT/C.EAUCTION CATALOGUE/2025-26
తేది: 25-02-2026
PUB/2030
'ఇ' –ఆక్షన్ లీజింగ్ ద్వారా కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టులు ఇచ్చేందుకు గుంటూరు డివిజన్‌లో కంబైన్డ్ మంత్లీ కేటలాగ్
భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు వారు IREPS వెబ్ పోర్టల్‌లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ-బిడ్లు కోరుతున్నారు. ప్రచురించబడిన కేటలాగ్స్ వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.
పే అండ్ యూజ్ టాయిలెట్ ఆపరేషన్ మరియు నిర్వహణ

క్ర. సం.	కాంట్రాక్ట్ రకం	స్టేషన్	కాంట్రాక్ట్ కాలవ్యవధి	బయానా విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	పే అండ్ యూజ్ టాయిలెట్	నరసరావుపేట (NRT)	3 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	11.03.2026న 11.00 గం.లు

ఇ-టెండర్లలో పాల్గొనుటకు ireps ఇ-వేలం లీజింగ్‌లో డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందుటకు మరియు తమంతటతాము నమోదు చేసుకొనుట టెండరుదారుదే బాధ్యతగా ఉంటుంది. ireps పోర్టల్ ద్వారా ఇ-వేలం లీజింగ్‌లో నమోదు చేసుకొనుటకు మరియు పాల్గొనుటకు ముందస్తు ఆవశ్యకతలు www.ireps.gov.in పోర్టల్‌లోని మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద లభిస్తాయి. దిగువ సంతకందారు కోరినపుడు టెండరుదారు అవసరమైన డాక్యుమెంట్లను కార్యాలయంలో దాఖలు చేయాలి. టెండరుకు సంబంధించి చెల్లింపు సమయంలో లేదా డాక్యుమెంట్ల అప్‌లోడింగ్ సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఏదేని అవాంతరానికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండరు ఫారంలో నిర్దేశించిన నిబంధనలన్నింటినీ నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు కచ్చితంగా తిరస్కరించబడును. పైన తెలిపిన టెండరు యొక్క పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్‌లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి.
A2577 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

The surface area of a sphere is 616 sq.cm. Find its radius

SURFACE AREAS AND VOLUMES

S. No.	Name of the Solid	Figure	Lateral/curved surface area	Total surface area	volume	Nomenclature
1.	cuboid		2h(l+b)	2 (lb+bh+hl)	lbh	l = length b = breadth h = height
2.	cube		$4a^2$	$6a^2$	a^3	a = side of the cube
3.	Regular circular cylinder		2πrh	2πr(r+h)	$\pi r^2 h$	r = radius of the base h = height
4.	right circle cone		πrl	πr(l+r)	$\frac{1}{3}\pi r^2 h$	r = radius of the base h = height *l* = slant height
5.	sphere		$4\pi r^2$	$4\pi r^2$	$4/3\ \pi r^3$	r = radius
6.	hemisphere		$2\pi r^2$	$3\pi r^2$	$2/3\ \pi r^3$	r = radius

1 MARK QUESTIONS

1. **Total surface Area of right circular cone is –(C)**

   A) πrl B) $\frac{1}{3}\pi r^2 h$

   C) $\pi r(l + r)$ D) None

2. **Identify the correct relation** **(D)**

   i) *Volume of cylinder* a) $\frac{1}{3}\pi r^2 h$

   ii) *Volume of a Cone* b) $\frac{2}{3}\pi r^3$

   iii) *Volume of hemisphere* c) $\pi r^2 h$

   A) i-a, ii-b, iii-c B) i-c, ii-b, iii-a

   C) i-b, ii-c, iii-a D) i-c, ii-a, iii-b

2 MARKS QUESTIONS

1. **The surface area of a sphere is 616 sq.cm. Find its radius**

Sol. Surface area of a sphere = $4\pi r^2 = 616$

$4 \times \frac{22}{7} \times r^2 = 616$

$r^2 = 616 \times \frac{7}{22} \times \frac{1}{4}$

$r^2 = 49$

$r = \sqrt{49} = 7$cm

∴ Radius of sphere r = 7 cm

2. **A conical tent is 12 m high and the radius of its base is 5m. Find the cost of cloth used to make the tent at Rs. 70 per m²**

Sol: Given that height of the cone h = 12 m

radius of the cone r = 5m

Slant height of the cone

$l = \sqrt{r^2 + h^2}$

$= \sqrt{5^2 + 12^2}$

$= \sqrt{25 + 144}$

$= \sqrt{169} \quad l = 13$

curved surface area

$= \pi rl = \frac{22}{7} \times 5 \times 13 m^2$

cost of cloth used to make tent per m^2 = Rs. 70

Cost of cloth used to make tent

$= 70 \times \frac{22}{7} \times 5 \times 13 = Rs.14300$

3. **Write the formula of total surface area of regular circular cylinder. Explain the symbols in words**

Sol: Surface of a regular circular cylinder

= 2πr (r + h)

Here r = radius of cylinder

h = height of the cylinder

π = 3.14

4. **A cylinder, cone have bases of equal radii, equal heights. Show that their volumes are in the ratio of 3 : 1.**

Sol: A cylinder, cone have equal radii r, equal height h.

Volume of cylinder = $\pi r^2 h$

Volume of cone = $\frac{1}{3}\pi r^2 h$

Ratio of their volumes

$= \frac{\pi r^2 h}{\frac{1}{3}\pi r^2 h} = \frac{3}{1} = 3:1$

5. **Find the volume of the largest right circular cone that can be cut out of a cube whose edge is 7 cm.**

Sol: Radius of the cone with the largest volume that can be cut out from a cube of edge 7 cm $= \frac{7}{2}$cm

Height of the cone = edge of the cube = 7 cm

∴ Volume of the cone $V = \frac{1}{3}\pi r^2 h$

$= \frac{1}{3} \times \frac{22}{7} \times \frac{7}{2} \times \frac{7}{2} \times 7 = 89.83\ cm^3$

6. **The radius of a conical tent is 7 m. and its height is 10 meters. Find the slant height.**

Sol: radius of cone = r = 7 m

height of cone h = 10m

slant height

$l = \sqrt{r^2 + h^2} = \sqrt{7^2 + 10^2}$

$= \sqrt{49 + 100} = \sqrt{149}$

4 MARKS QUESTIONS

1. **A solid is in the shape of a cone standing on a hemisphere with both their radii being equal to 1cm and the height of the cone is equal to its radius. Find the volume of the solid in terms of π**

Sol: radius of hemisphere

= height of the cone = r = 1 cm

Volume of solid

= volume of hemisphere

+ volume of a cone

$= \frac{2}{3}\pi r^3 + \frac{1}{3}\pi r^2 h$

$= \frac{2}{3}\pi(1)^3 + \frac{1}{3}\pi(1)^2(1)$

$= \frac{2}{3}\pi + \frac{1}{3}\pi = \frac{2+1}{3}\pi = \pi cm^3$



2. **Two cubes each of volume 8 cm^3 are joined end to end, then find the surface area of the resulting cuboid.**

Sol: Volume of a cube

$= a^3 = 8 \Rightarrow a = 2$ cm

Side of cube a = 2 cm

Length of resulting cuboid = *l*

= 2+2 = 4 cm

breadth b = 2 cm

height h = 2 cm

Surface area of the cuboid

= 2(*l*b + bh + h*l*)

= 2 (4×2 + 2 × 2 + 2× 4) = 40 cm^2

3. **A joker's cap is in the form of right circular cone whose base radius is 7 cm, height is 24 cm. Find the area of the sheet required to make 10 such caps.**

Sol: Radius of the cap (r) = 7cm

Continued on next page..

Height of the cap (h) = 24 cm

∴ Slant Height of the cap (l)

$= \sqrt{r^2+h^2} = \sqrt{7^2+24^2} = 25$

Lateral surface area of the cap = cone = πrl

$= \frac{22}{7} \times 7 \times 25 = 550\text{cm}^2$

Area of the sheet required for 10 caps = 10 × 550 = 5500 cm^2

4. A conical vessel whose internal radius is 5 cm, height 24 cm is full of water. The water is emptied into a cylindrical vessel with internal radius 10 cm. Find the height to which the water rises.

Sol: Volume of water in conical vessel = volume of water in cylindrical vessel

$\frac{1}{3}\pi r^2 H = \pi r^2 h \Rightarrow \frac{1}{3} \times \pi \times 5^2 \times 24$

$= \pi \times (10)^2 h$

$h = \frac{5 \times 5 \times 24}{3 \times 10 \times 10} = 2\text{cm}$

∴Hence, the required height is 2 cm

5. A sports company was ordered to prepare 100 paper cylinders for packing shuttle cocks. The required dimensions of the cylinder are 35 cm length and its radius is 7 cm. Find the required area of thick paper sheet needed to make 100 cylinders?

Sol:



length of the cylinder h = 35 cm

radius of the cylinder r = 7 cm

Total surface area of the cylinder with lids at both ends = $2\pi r(r + h)$

$= 2 \times \frac{22}{7} \times 7(7+35) = 2 \times 22 \times 42 = 1848\, cm^2$

6. A self help group wants to manufacture Joker's caps of 3cm radius and 4 cm height. If the available paper sheet is 1000 cm², then how many caps can be manufactured from that paper sheet.



Sol: radius of the Joker's cap (cone) = r = 3cm

height h = 4 cm

slant height

$l = \sqrt{r^2+h^2} = \sqrt{3^2+4^2} = \sqrt{9+16} = \sqrt{25}$

$l = 5$ cm

curved surface area of cone = πrl

$= \frac{22}{7} \times 3 \times 5 = \frac{330}{7} cm^2$

Number of caps that can be made out of

$1000\, cm^2 = \frac{1000}{\frac{330}{7}} = \frac{1000 \times 7}{330} = 21.21$

∴ Number of caps manufactured = 21

7. A cubical block of side 7cm is surmounted by a hemisphere. What is the greatest diameter the hemisphere can have? find the surface area of the solid.

Sol: Side of the cube = a = 7cm

diameter of the hemisphere d = 7 cm

radius of the hemisphere r = $\frac{7}{2} cm = 3.5\, cm$

Surface area of the Solid

=TSA of cube + CSA of hemisphere

– Area of the top of the hemispherical part

$= 6a^2 + 2\pi^2 - \pi r^2$

$= 6a^2 + \pi r^2$

$= 6 \times 7 \times 7 + \frac{22}{7} \times 3.5 \times 3.5$

$= 294 + 38.5 = 332.5\, cm^2$



8. A pen stand made of wood is in the shape of a cuboid with four conical depressions to hold pens. the dimensions of the cuboid are 15 cm. by 10cm by 3.5 cm. The radius of each of the depressions is 0.5 cm and the depth is 1.4 cm. Find the volume of wood in the entire stand.

Sol: Given dimension of cuboid are

15 × 10 × 3.5

Volume of cuboid =

15 × 10 × 3.5 = 525 cm³

radius of the cone = r = 0.5 cm

depth of the cone = h =1.4 cm

Volume of each depression

$= \frac{1}{3}\pi r^2 h = \frac{1}{3} \times \frac{22}{7} \times (0.5)^2 \times 1.4$

Volume of 4 depressions

$= 4 \times \frac{1}{3} \times \frac{22}{7} \times (0.5)^2 \times 1.4$

= 1.47 cm³(Approximately)

Volume of wood in the entire stand =

volume of cuboid – volume of 4 depressions

= 525–1.47 = 523.53 cm³

9. A toy is in the form of a cone mounted on a hemisphere of the same diameter. The diameter of the base and the height of the cone are 6 cm and 4 cm respectively. Determine the surface area of the toy. (use π = 3.14)

Sol:



radius of the cone = radius of the hemisphere

$= \frac{6}{2} = 3cm$

height of the cone h = 4 cm

slant height of the cone

$l = \sqrt{r^2+h^2} = \sqrt{3^2+4^2} = \sqrt{9+16} = \sqrt{25} = 5cm$

surface area of the toy = CSA of the cone + CSA of the hemisphere

$= \pi rl + 2\pi r^2$

= 3.14 × 3 × 5 + 2 × 3.14 × 3 × 3

= 47.1 + 56.52

= 103. 62 cm²

10. A medicine capsule is in the shape of a cylinder with two hemispheres stuck to each of its ends. The length of the entire capsule is 14mm and the thickness is 5mm. Find its surface area. (use π = 3.14)

Sol:



Thickness of capsule = 5mm

radius of cylinder

= radius of hemisphere = $\frac{5}{2} = 2.5mm$

height/length of the cylinder = 14– 2× 2.5

= 14 – 5 = 9mm

surface area of the capsule = CSA of the cylinder + 2× CSA of the hemisphere

$= 2\pi rh + 2 \times 2\pi r^2$

= 2×3.14 × 2.5 × 9 + 2 × 2× 3.14 × 2.5 × 2.5

= 141.43+78.57

= 220 cm²

Y. Vanamraj
Subject Expert
Kurnool

Daily Quiz

1. Seats reserved for women :

A. One-fourth B. One-third

C. Half D. One-fifth

2. State List:

A. Trade B. Commerce

C. Agriculture D. All the above

3. Not included in the Union list:

A. Defence B. Foreign affair

C. Police

D. Banking

4. No. of countries have federal governments:

A. 25 B. 100

C. 145 D. 70

5. India has ___ major languages.

A. 22 B. 131 C. 121 D. 161

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కొత్త చూపు

'గాసిప్' నాటకంలో అంజలీ కృష్ణదాస్ (మధ్యలో)...

గాసిప్ మా బలం

స్త్రీలు గాసిప్ మాట్లాడుకుంటూ ఉంటారనే ఒక ప్రచారం ఉంటుంది. ఆడవాళ్ల కబుర్ల కింద వీటిని కొట్టేస్తూ ఉంటారు. కాని 'గాసిప్' స్త్రీల స్నేహానికి ఒక వారధి అని, స్త్రీలు ఒకరితో మరొకరు చెప్పుకునే ఈ కబుర్లే పురుషుడి పెత్తనం నుంచి బయట పడేసే ఓదార్పు అని అంటున్నారు అంజలీ కృష్ణదాస్. కేరళకు చెందిన ఈ రంగస్థల నటి మరో ఇద్దరు నటీమణులతో కలిసి ప్రచారం చేస్తున్న 'గాసిప్' నాటకం స్త్రీల స్నేహాలపై కొత్త దృష్టిని కలిగిస్తోంది.

అర్థవంతమైన మాటలు, దేశాన్ని ఉద్ధరించే మాటలు మగవాళ్లు మాట్లాడుకుంటారట... ఆడవాళ్లు ఉత్త పోచికోలు కబుర్లు చెప్పుకుంటారట. అలా అని ఎవరన్నారు? మగాళ్లే. ఆడవాళ్ల మాటలకు అర్థాలు ఉంటాయని, ఆడవాళ్ల మాటల్లో ఆలోచనలు ఉంటాయని వారికి తెలుసునా?

'తెలియ చేయాలి' అంటారు అంజలి కృష్ణదాస్.

ఈమె 'కొచ్చి'కి చెందిన క్లాసికల్ డాన్సర్. మరో క్లాసికల్ డాన్సర్ పొన్ను సజీవ్‌తో కలిసి అక్కడ 'తుడిప్పు డాన్స్ ఫౌండేషన్' అనే సంస్థను నడుపుతున్నారు. తన సంస్థ ద్వారా అందరూ స్త్రీలే భాగస్వామ్యం వహించేలా ఒక నాటకం వేయాలని అనుకున్నప్పుడు ఆమె దృష్టికి వచ్చిన వస్తువు 'గాసిప్'. దీనికి సరైన తెలుగు మాట లేదు. గుసగుసలు, కబుర్లు, చాడీలు, పుకార్లు... అన్నీ కలిపితే గాసిప్. ఆడవాళ్లు 'గాసిప్' ఎందుకు మాట్లాడతారు? వాళ్లు మాట్లాడేదంతా గాసిప్పేనా? ఆ సంగతి చర్చించడానికే 45 నిమిషాల 'గాసిప్' అనే డాన్స్ డ్రామా సృష్టించారు అంజలి కృష్ణదాస్, పొన్ను సజీవ్.


కిటికీల్లో మాటలే స్నేహానికి దారులు...

అపాయంలో ఉపాయం

స్త్రీలు గాసిప్ మాట్లాడని చోటు ఉండదు. వంటిగది, బ్యూటీ సెలూన్, రేషన్ షాప్, వీధి మలుపు, ఇంటి పిట్టగోడ... ఈ పిట్టగోడ మీద అనేక కార్టూన్లు కూడా ఉన్నాయి. 'కాని స్త్రీల కబుర్లన్నీ వారు తమ నిత్య జీవితంలో ఎదుర్కొనే వొత్తిడిని, పురుషుల పెత్తనాన్ని దూరం చేసేవే. వారు సాటి స్త్రీలతో మాట్లాడి సలహాలు తీసుకుంటారు, సూచనలు అందుకుంటారు, అపాయాల్లో ఉంటే ఉపాయాలు తెలుసుకుంటారు... పురుషుణ్ణి ఎదుర్కొనడమే వీటన్నింటి లక్ష్యం. తరతరాలుగా గాసిప్ మాట్లాడుతూ స్త్రీలు తమ నిత్య జీవితంలోని ఘర్షణలను దాటుతున్నారు' అంటారు 'గాసిప్' రూపకర్తలు.

గాసిప్‌కు మూలం ఏమిటి?

'గాసిప్' ఇంగ్లిష్ మాటకు మూలం గాడ్‌సిబ్. పూర్వం నెలలు నిండిన స్త్రీలు ఇంటి బయటకు వచ్చేవారు కాదు. ప్రసవం అయ్యాక కూడా కొన్నాళ్లు వాళ్లు బయటకు రావడానికి వీలుండదు. మరి ఇంట్లో అలాగే మగ్గితే విసుగెత్తి పోతారు. అందుకే ఆ సమయంలో నమ్మకంగా ఇంటికొచ్చి ఇరుగూ పొరుగున ఏం జరుగుతుందో చెప్పే స్నేహితురాళ్లను గాడ్‌సిబ్ అనేవారు. నెమ్మదిగా ఆ మాట నుంచి గాసిప్ పుట్టింది. 'గాసిప్‌ను కాలక్రమంలో చెడ్డ మాటను చేశారు. కాని అది స్త్రీల మధ్య స్నేహానికి సంబంధించిన పదం. ఆ పూర్వపు మర్యాద ఆ పదానికి తీసుకురావడమే మా ప్రయత్నం' అన్నారు అంజలీ కృష్ణదాస్.

బూట్లూ- హైహీల్సూ

'గాసిప్' నాటకంలో చాలాచోట్ల మగవాళ్ల బూట్లు ప్రదర్శిస్తారు నటీమణులు. 'హీరో బూట్ల మీదే షాట్ ఓపెన్ చేస్తారు ఎందుకు? బూట్లు అధికారానికి, పురుష స్వామ్యానికి, పీడనకి గుర్తు. ఈ సినిమాలో బూట్ల బరువును ఆడవాళ్లు తోటి ఆడవాళ్ల సాయం, మాట సాయం వల్లే మోస్తారు. ఆఖరున వారు బూట్ల రాసి మధ్యన తమ హైహీల్స్ బయటకు తీయడంతో నాటకం ముగుస్తుంది' అంటారు అంజలి.

'గాసిప్' నాటకానికి విశేష ఆదరణ లభిస్తున్నదంటే విచిత్రం ఏముంది. స్త్రీలు చేసే కొత్త ఆలోచనలకు ఎప్పుడూ ప్రశంసలే కదా.

● కాస్త సరదాగా...

ఆర్టిస్ట్ మీరే... క్యారికేచర్ మీదే!

సోషల్ మీడియాలో సరికొత్త ట్రెండ్... క్యారికేచర్ ట్రెండ్.

పర్సనల్ ఫొటోలను చాట్‌జీపీటీలో క్యారికేచర్లలోకి మార్చడమే ఈ ట్రెండ్ సారాంశం.

వ్యక్తిత్వం నుంచి అభిరుచుల వరకు వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా క్యారికేచర్లను రూపొందిస్తున్నారు.

ఈ కార్టూన్-స్టైల్ ఇమేజ్‌లు నెటిజనులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ట్రెండ్‌లో భాగం కావడానికి డ్రాయింగ్ స్కిల్స్, డిజైన్ సాఫ్ట్‌వేర్, ఎడిటింగ్ ఎక్స్‌పీరియెన్స్‌లాంటివేమీ అవసరం లేదు. జస్ట్... ఆసక్తి ఉంటే చాలు!

మీరు కూడా ఈ ట్రెండ్‌లో భాగం కావాలనుకుంటే... ఇలా చేయండి:

- చాట్‌జీపీటీ ఒపెన్ చేసి లేటెస్ట్ వెర్షన్ (జీపీటి-4 వో) ఎంపిక చేసుకోవాలి.
- స్పష్టమైన, ఫ్రంట్-పేసింగ్ సెల్ఫీ లేదా ఫొటోను అప్‌లోడ్ చేయాలి.
- 'క్రియేట్ ఏ క్యారికేచర్ ఆఫ్ మై మీ'... ఇలా ఇన్‌పుట్ ఇవ్వాలి.
- మీ వృత్తి, అభిరుచులకు సంబంధించిన వివరాలను యాడ్ చేయాలి.
- ఇమేజ్ జనరేట్ అయిన తరువాత డౌన్‌లోడ్ చేసుకోవాలి.

● సమ్‌థింగ్ స్పెషల్

ఇదిగో... బ్లింకిబాండ్

'గుర్రాలు సినిమాలలో మాత్రమే కనిపిస్తాయి' అనుకునే వరకు వచ్చింది పరిస్థితి.

అయితే నిత్యజీవితంలో ఎక్కడో ఒకచోట అవి మనుషులకు ఉపయోగపడుతూనే ఉన్నాయి.

తాజా విషయానికి వస్తే... రాజస్థాన్‌లోని ఒక హైవేపై బ్లింకిట్ డెలివరీ బ్యాగ్‌ను గుర్రంపై మోసుకెళ్తున్న వృద్ధుడి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కంటెంట్ క్రియేటర్ కపిల్ బిష్ణోయ్ ఈ వీడియో క్లిప్‌ను 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు.

'ఇది రాజస్థాన్! యువకులకు గుర్రాన్ని స్వారీ చేసే అవకాశం ఇవ్వకుండా వృద్ధులు ఆన్‌లైన్ డెలివరీ చేస్తున్నారు' అని సరదాగా తన క్యాప్షన్‌లో రాశాడు కపిల్.

'ఆధునిక రహదారిపై గుర్రపు డెక్కల లయబద్ధమైన సంగీతం మాత్రమే వినిపిస్తుంది. ఎలాంటి గందరగోళం, హడావిడీ కనిపించదు' అనుకునేలా చేసిన ఈ తొమ్మిది సెకన్ల వీడియోను చూసి నెటిజనులు 'వావ్' అనడమే కాదు... 'కార్లు, బైక్‌ల వల్ల ట్రాఫిక్ జామ్ సమస్యతోపాటు పర్యావరణానికి కూడా హాని కలుగుతుంది.

ఈ నేపథ్యంలో గుర్రాలు పర్యావరణానికి హాని కలిగించని అద్భుతమైన రవాణా సాధనాలు' అంటున్నారు కొందరు. 'బ్లింకిట్'ను 'జేమ్స్‌బాండ్'ను కలిపి 'బ్లింకిబాండ్' అని నామకరణం చేశారు.

● డిజిటల్ బ్లాక్‌మెయిలింగ్



ఒక వ్యక్తి ప్రైవేటు ఫొటోలను, వీడియోలను అడ్డం పెట్టుకుని వారిని మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్న కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీనినే సెక్స్‌టార్షన్‌గా పిలుస్తుంటారు. ఈ డిజిటల్ యుగంలో అత్యంత ప్రమాదకరమైన బ్లాక్ మెయిల్ పద్ధతి ఈ సెక్స్ టార్షన్. తమ వద్దకు వస్తున్న కేసుల్లో 92 శాతం డిజిటల్ బ్లాక్‌మెయిలింగ్‌కు సంబంధించినవే అని షీ టీమ్స్ డీసీపీ లావణ్య. ఎన్.జె.పి స్వయంగా తెలపడం ఆందోళన కలిగించే అంశం.

ఆందోళనకర స్థాయిలో సెక్స్‌టార్షన్ కేసులు

2026 నాటికి అందుబాటులో ఉన్న నివేదికలు, గణాంకాల ప్రకారం..

- తెలంగాణలో నమోదవుతున్న సైబర్ నేరాల్లో సెక్స్‌టార్షన్స్ సుమారు 12% గా ఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో వందలాది కేసులు నమోదవుతున్నాయి.
- గత రెండేళ్లలో 2024-2026 సెక్స్‌టార్షన్ కేసులు 40% నుంచి 45% వరకు పెరిగాయి.
- బాధితుల్లో 25% మంది మహిళలు విడాకులు తీసుకున్నవారు, ఒంటరిగా ఉంటున్నవారు.
- 18 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువత సుమారుగా 60% శాతం మంది ఈ ఉచ్చులో పడుతున్నారు.
- సమాజంలో పరువు పోతుందనే భయంతో దాదాపు 85% మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు.

షీ టీమ్స్‌కు అందిన ఫిర్యాదులు, వేధింపులు గణాంకాల ప్రకారం..

నిందితులు

ప్రైవేట్ ఉద్యోగులు	కార్మికులు	వ్యాపారవేత్తలు	డ్రైవర్లు
303 మంది	86 మంది	74 మంది	63 మంది

వయసుల వారీగా బాధితుల వివరాలు		నిందితుల వయసు వారీగా నమోదైన కేసులు	
21-25 ఏళ్లు	890	16-20	173
26-30 ఏళ్లు	520	21-25	198

పిల్లలతో ఆటాపాటా.. వృద్ధులకు ఉల్లాసం

మనవళ్లు, మనవరాళ్లతో గడపడం అనేది వృద్ధుల బ్రెయిన్‌కు మంచి టానిక్‌లా పని చేస్తుందని డచ్ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక పరిశోధనలో తేలింది. పిల్లల సంరక్షణలో పాలు పంచుకునే వృద్ధుల జ్ఞాపకశక్తి మిగతా వారితో పోలిస్తే మెరుగ్గా ఉన్నట్లు తేలింది. అంతేకాదు, దానివల్ల వారికి వయసు పరంగా వచ్చే మానసిక సమస్యల నుంచి కూడా రక్షణ లభిస్తుందని పరిశోధకులు తెలిపారు. ఈ అధ్యయనం కోసం 67 ఏళ్ల సగటు వయసు కలిగిన 2887 మంది తాతాబామ్మలను ఎంపిక చేశారు. కొన్ని

ఏళ్లపాటు వీరిని పరిశీలనలో ఉంచి డేటాను సేకరించారు. పిల్లలతో ఎంత సమయం గడుపుతున్నారు, వారికి కథలు చెప్పడం, సందేహాలు తీర్చడం వంటి వాటిలో వారు ఎంత చురుగ్గా పాల్గొంటున్నారో వారి పరిశోధనలో విశ్లేషించగా... పిల్లల సంరక్షణలో పాల్గొనే వారిలో జ్ఞాపకశక్తి, పదాలను స్పష్టంగా ఉపయోగించే పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించినట్లు పరిశోధనలో తేలింది. పిల్లలతో అనుబంధం ఉండే వృద్ధులలో వారి శరీరంలో ఒత్తిడిని కలిగించే హార్మోన్లు తగ్గి, మానసిక ప్రశాంతత లభిస్తుంది. పిల్లలతో మాట్లాడటం, వారికి విషయాలు వివరించడం వల్ల మెదడు కణాలు చురుగ్గా ఉంటాయి. పిల్లల వెనుక పరుగెత్తడం, వారితో ఆడుకోవడం వల్ల తెలియకుండానే వ్యాయామం జరుగుతుంది. మెరుగైన రక్త ప్రసరణ వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది, ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే, పిల్లల ఆలనాపాలనా చూడటం అనేది కేవలం సరదా కోసం, బాధ్యత కోసం కాదు, వృద్ధాప్యంలో మెదడు చురుగ్గా ఉండటానికి కూడా ఎంతో మేలు చేస్తుందని పరిశోధకులు తెలియజేశారు.

ఫ్యాషన్

వెలుగు జిలుగుల్లో కొడగు కట్టు

నటి రష్మిక మందన్న పెళ్లి గురువారం ఉదయం తెలుగు సంప్రదాయంలో, సాయంకాలం కొడగు (కూర్గి) సంప్రదాయ పద్ధతిలో వైభవంగా జరిగింది. తన సంప్రదాయ మూలాలను మర్చిపోకుండా కొడగు స్టైల్ కట్టును వివిధ సందర్భాలలో ధరించడం మనం చూశాం. వివాహం, ఇతర వేడుకలలో కొడగు సంప్రదాయ చీరకట్టుదే ప్రత్యేక ఆకర్షణ. రష్మిక వివాహ వేడుక సందర్భంగా కొడగు చీరకట్టు ప్రాచుర్యంలోకి వచ్చింది. మన దేశ సంప్రదాయ డ్రేపింగ్ శైలిలో విలక్షణంగా కనిపించే కొడగు కట్టును రీ క్రియేషన్ చేసి, బాలీవుడ్ క్లాసిక్ సినిమాలలోనూ కనువిందు చేశారు తారలు. కొడగు స్టైల్ డ్రేప్ ట్రెండ్ గురించి..

కర్నాటకలోని కొడగు జిల్లాలో మగువల చీరకట్టులో ప్రత్యేకంగా కనిపిస్తుంది ఈ శారీ డ్రేపింగ్. కొండ ప్రాంతంలో పుట్టిన సంప్రదాయ శైలి ఇది. కొడగు లేదా కొడవ లేదా కూర్గి అని పిలిచే కమ్యూనిటీలోని వివాహ సమయంలో అక్కడి వధువు జరీ అంచుతో ఉన్న పట్టు చీరను వారి సంప్రదాయ శైలిలో ధరిస్తుంది. ఇది కేవలం ఒక శైలి కాదు ఒక తరం నుండి మరొక తరానికి అంది వస్తున్న వారసత్వం. ఈ చీరకట్టు కొడవ మహిళల బలం, అందం, స్వాతంత్ర్యాన్ని ప్రతిబింబింపజేస్తుంది. వేడుకలలో సాధారణంగా ఎరుపు, ఆకుపచ్చ, బంగారు రంగులలో , జరీ అంచుతో ఉండే కాంతిమంతమైన పట్టు చీరలను ఎంచుకుంటారు. ఇవి శుభాన్ని, శ్రేయస్సును తీసుకువస్తాయని వారి నమ్మకం.

డ్రేపింగ్ విధానం

- నడుము వద్ద చీరను పెట్టికోట్ లోపలికి టక్ చేస్తారు.
- సాధారణ చీరకట్టుకు భిన్నంగా ముందు వైపు కాకుండా కూర్గి శారీ డ్రేప్‌కు వెనక వైపు కుచ్చిళ్లు పెడతారు.
- చీరను రెండుసార్లు శరీరం చుట్టూ తిప్పుతూ, చీర పల్లూ ఛాతీ మీదుగా ఎడమ భుజం కింద నుంచి, కుడి భుజం పై నుంచి ముందుకు తీస్తారు.
- కుడి భుజం నుంచి తీసిన పల్లూని బ్లౌజ్‌తో కలిపి పిన్‌తో అటాచ్ చేస్తారు. పల్లూ అలంకరణ కొంత వరకు బెంగాలీ స్టైల్‌ను పోలి ఉంటుంది.
- కొడవ సంప్రదాయ ఆభరణాలలో చంద్రవంక, నాగాభరణం.. వంటి పొడవాటి హారాలతోపాటు ఇతర సంప్రదాయ నగలను అలంకరించుకుంటారు.
- కొడవ యువతులు షిఫాన్, జార్జెట్, ఆర్గంజా చీరలతో డ్రేపింగ్‌లో వివిధ రకాల ప్రయోగాలు చేస్తారు.
- యువతుల కోసం రెడీమేడ్ కొడవ కట్టు శారీస్ కూడా అందుబాటులోకి వచ్చాయి.
- ప్రత్యేక ఆకర్షణతో ఉండే బెల్టులు, బ్రోచ్‌లు ఈ కట్టుకు ఇప్పుడు ఫ్యూజన్ ట్విస్ట్‌ను తీసుకువస్తున్నాయి.

● బ్యూటిప్స్

బంగాళదుంపని మెత్తగా ఉడకబెట్టి పొట్టు తీయకుండా మెదుపుకోవాలి. దీంట్లో పాలు, కొబ్బరి నూనె జత చేసి పేస్ట్‌లా కలపాలి. మెడపై ఈ మిశ్రమాన్ని అప్లై చేసి, 20 నిమిషాల తరవాత కడిగేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తుంటే మెడ మీద నలుపు తగ్గి చర్మం కాంతివంతం అవుతుంది.

బులియన్ (బంగారం 10 గ్రా.: వెండి కిలో) ఫిబ్రవరి 26న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,58,420	1,64,260	1,61,020	1,64,280	1,57,300	1,62,760
బంగారం (22 క్యారెట్లు)	1,47,200	1,48,200	1,47,600	1,52,650	1,44,720	1,49,200
వెండి	2,71,000	2,77,800	2,95,000	2,77,800	2,72,000	2,95,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

అదరగొట్టారు



హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ

భారత బ్యాటర్ల దూకుడైన ప్రదర్శన

- 72 పరుగులతో జింబాబ్వేపై ఘన విజయం
- చెలరేగిన పాండ్యా, అభిషేక్, తిలక్
- ఆదివారం వెస్టిండీస్‌పై గెలిస్తే సెమీఫైనల్‌కు

భారత జట్టు తమ కసినంతా జింబాబ్వేపై చూపించింది. గత మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన టీమిండియా తర్వాతి పోరులో విధ్వంసకర రీతిలో నష్టనివారణ చేసింది. సామ్సన్ శుభారంభం అందిస్తే, అభిషేక్ శర్మ ఫామ్‌లోకి వచ్చి దూకుడుగా ఆడాడు. మధ్యలో ఇషాన్ కిషన్, సూర్యకుమార్ తమదైన శైలిలో ధాటిని ప్రదర్శిస్తే చివర్లో హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఇలా భారత బ్యాటర్లంతా ఒకరితో మరొకరు పోటీ పడి సిక్సర్లతో విరుచుకుపడటంతో జింబాబ్వే బెంబేలెత్తిపోయింది. ఆ జట్టు బౌలర్లంతా పూర్తిగా చేతులెత్తేశారు. ఫలితంగా రికార్డు స్కోరు సాధించిన టీమిండియా... ప్రత్యర్థికి ఛేదనలో ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా మ్యాచ్‌ను ముగించింది. ఇక నెట్‌రన్‌రేట్ వంటి గందరగోళపు లెక్కలు అవసరం లేకుండా నాకౌట్ పంచ్ మిగిలింది. ఆదివారం వెస్టిండీస్‌తో జరిగే చివరి పోరులో భారత్ గెలిస్తే సెమీఫైనల్‌కు చేరుతుంది. ఓడిపోతే నిష్క్రమిస్తుంది.

చెన్నై: టి20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఎట్టకేలకు తమ స్థాయికి తగ్గ ప్రదర్శనను కనబర్చింది. 'సూపర్ ఎయిట్స్'లో భాగంగా గురువారం జరిగిన 'గ్రూప్–1' మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. తాజా ఫలితంతో జింబాబ్వే సెమీస్ చేరే అవకాశాలు ముగిసిపోయాయి. ఎంఏ చిదంబరం స్టేడియంలో టాస్ గెలిచిన జింబాబ్వే ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55; 4 ఫోర్లు, 4 సిక్సలు), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 50 నాటౌట్; 2 ఫోర్లు, 4 సిక్సలు) అర్ధ సెంచరీలు సాధించగా... తిలక్ వర్మ (16 బంతుల్లో 44 నాటౌట్; 3 ఫోర్లు, 4 సిక్సలు), ఇషాన్ కిషన్ (24 బంతుల్లో 38; 4 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ (13 బంతుల్లో 33; 3 ఫోర్లు, 2 సిక్సలు) జట్టు భారీ స్కోరులో తలా ఓ చేయి వేశారు. పాండ్యా, తిలక్ ఐదో వికెట్‌కు 31 బంతుల్లోనే అభేద్యంగా 84 పరుగులు జోడించడం విశేషం. అనంతరం జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్లకు 184 పరుగులు చేసి ఓడిపోయింది. ఓపెనర్ బ్రయాన్ బెన్నెట్ (59 బంతుల్లో 97 నాటౌట్; 8 ఫోర్లు, 6 సిక్సలు) ఒంటరి పోరాటం మినహా అంతా విఫలమయ్యారు.

పోటీ పడి పరుగులు...

ఇన్నింగ్స్ రెండో బంతికే సంజు సామ్సన్ (15 బంతుల్లో 24; 1 ఫోర్, 2 సిక్సలు) కొట్టిన సిక్స్‌తో ఆరంభమైన భారత్ జోరు చివరి వరకు సాగింది. మపోసా వేసిన మూడో ఓవర్లోనే భారత్ 23 పరుగులు రాబట్టింది. ఈ ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ బాది అభిషేక్ కూడా ఫామ్‌లోకి వచ్చాడు. క్రీజ్‌లో ఉన్న కొద్దిసేపు సామ్సన్ ధాటిగా ఆడాడు. సామ్సన్ వెనుదిరిగిన తర్వాత ఇషాన్ అదే వేగాన్ని కొనసాగించాడు. పవర్‌ప్లే ముగిసేసరికి జట్టు 80 పరుగులు చేసింది. 26 పరుగుల వద్ద ఇషాన్‌కు లైఫ్ లభించగా, 26 బంతుల్లో అభిషేక్ అర్ధ సెంచరీ పూర్తయింది. రజా ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన కిషన్ తర్వాతి బంతికి అవుటయ్యాడు. కొద్దిసేపటికి అభిషేక్ కూడా పెవిలియన్‌కు చేరాడు. 8 పరుగుల వద్ద ముజరబాని క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన సూర్యకుమార్ ఆ అవకాశాన్ని సమర్థంగా వాడుకుంటూ మపోసా ఓవర్లో వరుసగా ఫోర్, సిక్స్ కొట్టాడు. తర్వాతి ఓవర్లోనూ వేగంగా ఆడే క్రమంలో సూర్య ఇన్నింగ్స్ ముగిసింది.

4 ఓవర్లలో 69 పరుగులు...

16 ఓవర్లు ముగిసేసరికి నిస్సహాయంగా మారిపోయిన జింబాబ్వే బౌలర్లపై చివర్లో పాండ్యా, తిలక్ మరింత విరుచుకు పడ్డారు. 17–20 ఓవర్లలో భారత్ వరుసగా 14, 19, 21, 15 పరుగులు రాబట్టింది. ఇందులో 3 ఫోర్లు, 7 సిక్సలు ఉన్నాయి. ఎన్‌గరవా వేసిన 19వ ఓవర్లో తిలక్ వరుసగా 2 సిక్సలు కొట్టగా, ఇవాన్స్ వేసిన ఆఖరి ఓవర్లో పాండ్యా వరుసగా రెండు భారీ సిక్సలతో ముగించాడు. ఈ క్రమంలో 23 బంతుల్లో పాండ్యా హాఫ్ సెంచరీని అందుకున్నాడు. బ్యాటింగ్‌కి దిగిన ఆరుగురు కనీసం ఒక సిక్స్ బాదగా భారత్ ఇన్నింగ్స్‌లో మొత్తం 17 సిక్సర్లు ఉండటం విశేషం. ఈ మ్యాచ్ కోసం భారత్ తమ తుది జట్టులో రెండు మార్పులు చేసింది. వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్ స్థానాల్లో అక్షర్ పటేల్, సంజు సామ్సన్ జట్టులోకి వచ్చారు.

బెన్నెట్ పోరాటం వృథా...

భారీ ఛేదనను జింబాబ్వే ఓపెనర్లు బెన్నెట్, మరుమని (20) జాగ్రత్తగా ప్రారంభించారు. తొలి వికెట్‌కు వీరిద్దరు 38 బంతుల్లో 44 పరుగులు జత చేశారు. మరుమని, మైయర్స్ (6) తక్కువ వ్యవధిలో వెనుదిరగ్గా... బెన్నెట్, సికందర్ రజా (21 బంతుల్లో 31; 2 ఫోర్లు, 2 సిక్సలు) భాగస్వామ్యంతో జట్టు ఇన్నింగ్స్ కాస్త సానుకూలంగా కదిలింది. అక్షర్ ఓవర్లో 2 సిక్సలు, ఫోర్ కొట్టిన బెన్నెట్ 34 బంతుల్లో హాఫ్ సెంచరీని చేరుకున్నాడు. ఆ తర్వాత దూబే ఓవర్లో కూడా బెన్నెట్ 2 సిక్సలు, 2 ఫోర్లు బాదడంతో మొత్తం 26 పరుగులు వచ్చాయి. అయితే మూడో వికెట్‌కు బెన్నెట్‌తో 42 బంతుల్లో 72 పరుగులు జత చేసిన అనంతరం రజా అవుట్ కావడంతో జింబాబ్వే ఆశలు పూర్తిగా కోల్పోయింది.

అభిషేక్

256/4 టి20 ప్రపంచకప్‌లో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. 2007లో ఇంగ్లండ్‌పై టీమిండియా చేసిన 217 పరుగుల రికార్డు కనుమరుగైంది. ఓవరాల్‌గా శ్రీలంక 260/6 (కెన్యాపై 2007లో) తర్వాత వరల్డ్ కప్‌లో ఇది రెండో అత్యధిక స్కోరు.

'సూపర్–8' గ్రూప్–1 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
దక్షిణాఫ్రికా	2	2	0	4	2.890
వెస్టిండీస్	2	1	1	2	1.791
భారత్	2	1	1	2	-0.100
జింబాబ్వే	2	0	2	0	-4.475

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

టి20 ప్రపంచకప్‌లో నేడు

ఇంగ్లండ్ X న్యూజిలాండ్
వేదిక: కొలంబో, రాత్రి 7 గంటల నుంచి
స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం



బెన్నెట్

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: సామ్సన్ (సి) బర్ల్ (బి) ముజరబాని 24; అభిషేక్ (సి) రజా (బి) మపోసా 55; ఇషాన్ కిషన్ (సి) ఎన్‌గరవా (బి) రజా 38; సూర్యకుమార్ (సి) ముసెకివా (బి) ఎన్‌గరవా 33; పాండ్యా (నాటౌట్) 50; తిలక్ (నాటౌట్) 44; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 256. వికెట్ల పతనం:** 1–48, 2–120, 3–150, 4–172. **బౌలింగ్:** ఎన్‌గరవా 4–0–62–1, ముజరబాని 4–0–43–1, మపోసా 2–0–40–1, ఇవాన్స్ 4–0–52–0, రజా 3–0–29–1, బెన్నెట్ 2–0–16–0, బర్ల్ 1–0–10–0.

జింబాబ్వే ఇన్నింగ్స్: బెన్నెట్ (నాటౌట్) 97; మరుమని (సి) ఇషాన్ కిషన్ (బి) అక్షర్ 20; మైయర్స్ (సి) తిలక్ (బి) వరుణ్ 6; రజా (సి) అభిషేక్ (బి) అర్ష్‌దీప్ 31; బర్ల్ (ఎల్బీ) (బి) అర్ష్‌దీప్ 0; మున్‌యోంగా (బి) అర్ష్‌దీప్ 11; ముసెకివా (సి) సామ్సన్ (బి) దూబే 7; ఇవాన్స్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 184. వికెట్ల పతనం:** 1–44, 2–72, 3–144, 4–144, 5–162, 6–173. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4–0–24–3, పాండ్యా 3–0–21–0, బుమ్రా 3–0–21–0, వరుణ్ 4–0–35–1, అక్షర్ 4–0–35–1, దూబే 2–0–46–1.

గెలిచే జట్టు సెమీస్‌కు...

జింబాబ్వేపై భారత్ విజయంతో 'గ్రూప్–1' నుంచి సెమీఫైనల్ చేరే జట్ల విషయంలో స్పష్టత వచ్చింది. రెండు విజయాలతో దక్షిణాఫ్రికా ఇప్పటికే తమ సెమీస్ స్థానం ఖాయం చేసుకోగా, జింబాబ్వేతో ఆ జట్టు ఆడే మ్యాచ్ నామమాత్రమే. మరోవైపు జింబాబ్వేపై నెగ్గి, దక్షిణాఫ్రికా చేతిలోనే ఓడిన భారత్, వెస్టిండీస్ ఒక్కో గెలుపుతో సమంగా ఉన్నాయి. కాబట్టి ఇరు జట్ల మధ్య ఆదివారం కోల్‌కతాలో జరిగే మ్యాచ్ క్వార్టర్ ఫైనల్‌లాంటిది. ఈ మ్యాచ్‌లో ఎవరు నెగ్గితే వారికి ఎలాంటి సమీకరణాలు, రన్‌రేట్‌లతో సంబంధం లేకుండా సెమీస్‌లో చోటు ఖాయమవుతుంది. స్ఫూర్తిదాయక ప్రదర్శనతో లీగ్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంకలను ఓడించి సంచలనం సృష్టించిన జింబాబ్వే 'సూపర్ ఎయిట్స్'లో వెస్టిండీస్, భారత్‌లకు 254, 256 పరుగులు ఇచ్చి ఓటములను ఆహ్వానించింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే నిష్క్రమించింది.

సెమీస్‌లో దక్షిణాఫ్రికా

'సూపర్ ఎయిట్స్'లో మరో విజయం

9 వికెట్లతో వెస్టిండీస్ చిత్తు ● మార్క్‌రమ్ మెరుపు ఇన్నింగ్స్

మార్క్‌రమ్

అహ్మదాబాద్: టి20 ప్రపంచకప్‌లో 2024 టోర్నీ రన్నరప్ దక్షిణాఫ్రికా దూసుకుపోతోంది. లీగ్ దశలో అజేయంగా నిలిచిన సఫారీ టీమ్ ఇప్పుడు 'సూపర్ ఎయిట్స్'లో రెండో విజయాన్ని నమోదు చేసింది. మరోవైపు చెన్నైలో జింబాబ్వేపై భారత జట్టు గెలుపొందడంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే దక్షిణాఫ్రికా జట్టుకు సెమీఫైనల్ బెర్త్ ఖరారైంది. గురువారం జరిగిన 'గ్రూప్–2' మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. 'సూపర్ ఎయిట్స్'లో రెండు విజయాలతో దక్షిణాఫ్రికా నాలుగు పాయింట్లతో గ్రూప్–1లో అగ్రస్థానంలో ఉంది. తమ చివరి 'సూపర్–8' మ్యాచ్‌ను ఢిల్లీలో ఆదివారం జింబాబ్వేతో ఆడుతుంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఓడిపోయినా ఆ జట్టుకు 4 పాయింట్లు ఉంటాయి. ఆదివారమే కోల్‌కతాలో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగే చివరి 'సూపర్–8' మ్యాచ్‌లో గెలిచిన జట్టు కూడా నాలుగు పాయింట్లతోనే ముగిస్తుంది.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా పేసర్లు ఎన్‌గిడి (3/30), రబాడ (2/22), కార్బిన్ బాష్ (2/31) చెలరేగడంతో విండీస్ 83 పరుగుల వద్దే 7 వికెట్లు కోల్పోయింది. షై హోప్ (16), హెట్‌మైర్ (2), బ్రెండన్ కింగ్ (21), ఛేజ్ (2), రూథర్‌ఫర్డ్ (12), రావ్‌మన్ పావెల్ (9) పూర్తిగా విఫలమయ్యారు. 83/7 నుంచి విండీస్ జట్టును రొమారియో షెఫర్డ్ (37 బంతుల్లో 52 నాటౌట్; 3 ఫోర్లు, 4 సిక్సలు), హోల్డర్ (31 బంతుల్లో 49; 4 ఫోర్లు, 3 సిక్సలు) కలిసి ఆదుకున్నారు. వీరిద్దరు ఎనిమిదో వికెట్‌కు 57 బంతుల్లో 89 పరుగులు జోడించారు. దాంతో విండీస్ మెరుగైన స్కోరును నమోదు చేసింది. అయితే బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై దక్షిణాఫ్రికా అలవోకగా లక్ష్యాన్ని ఛేదించింది. 16.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 177 పరుగులు చేసి జట్టు విజయాన్ని అందుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మార్క్‌రమ్ (46 బంతుల్లో 82 నాటౌట్; 7 ఫోర్లు, 4 సిక్సలు) చెలరేగి ఆడగా... డికాక్ (24 బంతుల్లో 47; 4 ఫోర్లు, 4 సిక్సలు), రికెల్టన్ (28 బంతుల్లో 45 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్సలు) సహకరించారు. డికాక్‌తో తొలి వికెట్‌కు 48 బంతుల్లో 95 పరుగులు జోడించిన కెప్టెన్ మార్క్‌రమ్... రెండో వికెట్‌కు రికెల్టన్‌తో 50 బంతుల్లో అభేద్యంగా 82 పరుగులు జత చేశాడు.

హోల్డర్, షెఫర్డ్

89 అంతర్జాతీయ టి20ల్లో ఎనిమిదో వికెట్‌కు షెఫర్డ్–హోల్డర్ కొత్త ప్రపంచ రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. గతంలో స్కాట్లాండ్ ప్లేయర్లు షరీఫ్–మోమ్‌సెన్ జోడించిన 80 పరుగుల రికార్డు (2015లో నెదర్లాండ్స్‌పై) కనుమరుగైంది.

ఆఖిబ్ నబీ

శాసించేస్థితిలో జమ్మూకశ్మీర్

నిప్పులు చెరిగిన ఆఖిబ్ నబీ ● ఫాలోఆన్ ప్రమాదంలో కర్ణాటక
తొలి ఇన్నింగ్స్‌లో 220/5 ● మరో 364 పరుగుల వెనుకంజ
మయాంక్ అజేయ సెంచరీ ● రంజీ ట్రోఫీ ఫైనల్

మయాంక్ అగర్వాల్

హుబ్లీ: దేశవాళీ రంజీ టోర్నీలో కర్ణాటకది ఘనమైన చరిత్ర. ఏకంగా 8 టైటిల్స్, 6 సార్లు రన్నరప్‌తో సత్తా చాటుకుంది. ఇలా 14 ఫైనల్స్ ఆడిన మేటి దేశవాళీ జట్టుపై తొలిసారి ఫైనల్‌కు వచ్చిన జమ్మూ కశ్మీర్ ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. తొలి రెండు రోజులు బ్యాటింగ్‌తో, మూడో రోజు బౌలింగ్‌తో, ఇలా ఈ మూడు రోజులు జమ్మూ కశ్మీర్ ఆల్‌రౌండ్ షోనే! ముఖ్యంగా మూడో రోజైతే ఆఖిబ్ నబీ (14–3–32–3) ఎంతో అనుభవమున్న కర్ణాటక బ్యాటర్లను హడలెత్తించాడు. నిప్పులు చెరిగే బౌలింగ్‌తో టీమిండియా స్టార్ కేఎల్ రాహుల్ (13)ను ఆరంభంలోనే అవుట్ చేశాడు. ఆ తర్వాత కరుణ్ నాయర్ (0), రవిచంద్రన్‌స్మరణ్ (0)లను ఖాతానే తెరువనీయలేదు. ఇలా తన పేస్ ప్రతాపంతో జమ్మూకశ్మీర్‌ను శాసించే స్థితిలో నిలిపాడు. ప్రత్యర్థి కర్ణాటకకు ఫాలోఆన్ ముప్పు తెచ్చిపెట్టాడు. మూడో రోజు ఆట ముగిసేసరికి కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లో 69 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (207 బంతుల్లో 130 బ్యాటింగ్; 17 ఫోర్లు) అజేయ శతకం సాధించాడు. ఇంకా రెండు రోజుల ఆట మిగిలుండగా కర్ణాటక 364 పరుగులు వెనుకబడి ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 527/6తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన జమ్మూ కశ్మీర్ 173.1 ఓవర్లలో 584 పరుగుల వద్ద ఆలౌటైంది. క్రితంరోజు అర్ధసెంచరీ సాధించిన సాహిల్ లోత్రా (72; 8 ఫోర్లు) అందుబాటులో ఉన్న ఆఖరి వరుస బ్యాటర్లతో కలిసి జట్టు స్కోరు పెంచాడు. అబిద్ ముస్తాక్ (28; 3 ఫోర్లు), యుధ్‌వీర్ సింగ్ (30; 3 ఫోర్లు, 2 సిక్సలు)లు కాసేపు పోరాడటంతో జమ్మూకశ్మీర్ మరో 57 పరుగులు చేయగలిగింది. ప్రసిధ్ కృష్ణకు 5 వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన కర్ణాటకను నబీ వణికించాడు. కేఎల్ రాహుల్‌ను అవుట్ చేసి మయాంక్‌తో ఓపెనింగ్ జోడీని విడగొట్టాడు. జట్టు స్కోరు 50 పరుగులు దాటగానే కెప్టెన్ దేవ్‌దత్ పడిక్కల్ (11)ను సునీల్ కుమార్ పెవిలియన్ చేర్చాడు. 56/2 స్కోరుతో ఉన్న కర్ణాటకను నబీ తర్వాతి ఓవర్ కష్టాల్లోకి నెట్టేసింది. 18వ ఓవర్ వేసిన నబీ వరుస బంతుల్లో కరుణ్, స్మరణ్‌లను డకౌట్ చేశాడు. పరుగు తేడాతో ఒక్కసారిగా 57/4 స్కోరు వద్ద కర్ణాటక కుదేలైంది. ఈ దశలో మయాంక్... శ్రేయస్ గోపాల్ (27; 1 ఫోర్) అండతో ఐదో వికెట్‌కు 105 పరుగులు జోడించి కర్ణాటకను ఆదుకున్నాడు. యుధ్‌వీర్ బౌలింగ్‌లో శ్రేయస్ అవుటయ్యాడు. ఆ తర్వాత కృతిక్ కృష్ణ (27 బ్యాటింగ్; 2 ఫోర్లు)తో కలిసి మయాంక్ జట్టు స్కోరును 200 పైచిలుకు చేర్చాడు. ఈ క్రమంలో శతకాన్ని పూర్తి చేసుకొని అజేయంగా నిలిచాడు.

శ్రీకాంత్ పరాజయం

ముల్హీమ్ అన్ డెర్ రుర్: జర్మన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నీ భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్, ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్ 14–21, 9–21తో లిన్ చున్ యి (చైనీస్ తైపీ) చేతిలో ఓడిపోయాడు. 32 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ తొలి గేమ్‌లో 9–2తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. రెండో గేమ్‌లో మాత్రం ఆరంభం నుంచే చైనీస్ తైపీ ప్లేయర్ ఆధిపత్యం చలాయించాడు. తొలి రౌండ్‌లో శ్రీకాంత్ 21–12, 21–11తో జిమానవ్‌స్కీ (పోలాండ్)పై గెలిచాడు. మహిళల సింగిల్స్‌లో భారత ప్లేయర్లు ఆకర్షి కశ్యప్, మాళవిక, తస్నిమ్ మీర్, రక్షిత శ్రీ, తన్వీ శర్మ, ఇషారాణి బారువా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగారు.

సాకేత్ జోడీ ఓటమి

పుణే: మహా ఓపెన్ ఏటీపీ చాలెంజర్–75 టెన్నిస్ టోర్నీలో భారత డేవిస్ కప్ జట్టు మాజీ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ సాకేత్ మైనేని పోరాటం ముగిసింది. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్ మైనేని–దిగ్విజయ్‌ప్రతాప్ సింగ్ (భారత్) ద్వయం 4–6, 4–6తో యుటా షిమిజు–సీటా వతనాబె (జపాన్) జోడీ చేతిలో ఓడిపోయింది. 80 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జంట ఏడు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వీస్‌లో 24 పాయింట్లు, రెండో సర్వీస్‌లో 14 పాయింట్లు సాధించింది. సింగిల్స్ రెండో రౌండ్‌లో భారత నంబర్‌వన్ సుమిత్ నగాల్ 6–7 (4/7), 6–0, 3–6తో ఫెలిక్స్ గిల్ (బ్రిటన్) చేతిలో ఓడిపోయాడు.

77 సెకన్లలోనే...

సుజీత్‌కు స్వర్ణ పతకం

టిరానా (అల్బేనియా): ముహమెత్ మాలో స్మారక వరల్డ్ ర్యాంకింగ్ సిరీస్ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో భారత రెజ్లర్ సుజీత్ కల్కాల్ పసిడి పతకం సాధించాడు. పురుషుల ఫ్రీస్టయిల్ 65 కేజీల విభాగంలో సుజీత్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో సుజీత్ 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో అజర్‌బైజాన్ రెజ్లర్ రషీద్ బాబాజాదెను చిత్తుగా ఓడించాడు. బౌట్ మొదలైన 77 సెకన్లకే సుజీత్ 10–0తో ఆధిక్యంలోకి వెళ్లి బంగారు పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. నిబంధనల ప్రకారం ప్రత్యర్థిపై 10 అంతకన్నా పాయింట్ల ఆధిక్యం సాధించిన వెంటనే రిఫరీ బౌట్‌ను నిలిపివేసి ఆ రెజ్లర్‌ను 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో విజేతగా ప్రకటిస్తారు. ఫైనల్ చేరే క్రమంలో సుజీత్ మూడు బౌట్‌లలోనూ 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలోనే గెలుపొందడం విశేషం. సెమీఫైనల్లో సుజీత్ 11–0తో (5 నిమిషాల 17 సెకన్లు) జోసెఫ్ క్రిస్టోఫర్ (అమెరికా)పై, క్వార్టర్ ఫైనల్లో 10–0తో (4 నిమిషాల 6 సెకన్లు) నికా జకాష్‌విలి (జార్జియా)పై, తొలి రౌండ్‌లో 16–4తో (3 నిమిషాల 33 సెకన్లు) ఎండ్రియో అవిదిలి (అల్బేనియా)పై విజయం సాధించాడు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) ర్యాంకింగ్ సిరీస్ టోర్నీల్లో సుజీత్‌కిది నాలుగో స్వర్ణం కావడం విశేషం. 2022లో జుహైర్ ఎస్గెయిర్ టోర్నీలో, 2025లో పాల్యాక్ ఇమ్రె–వర్గా యోనస్ స్మారక టోర్నీలో, 2026 జాగ్రెబ్ ఓపెన్ టోర్నీలో సుజీత్ పసిడి పతకాలు గెలిచాడు.

భారత్ X ఆస్ట్రేలియా

నేడు మహిళల జట్ల మధ్య రెండో వన్డే
వేదిక: హోబర్ట్; ఉదయం గం. 9:20 నుంచి
స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ △
27	14
82,249	25,497

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	22,743	▽	408
డోజోన్స్	49,276	▽	206
ఎఫ్‌టీఎస్ఈ 100	10,851	△	45
డాక్స్	25,313	△	137
షాంఘై	4,146	△	1
నికాయ్	58,753	△	170

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.11	92.13
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	120.52	124.92
€	యూరో	ఎస్‌బీఐ	104.96	108.93
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	47.00	60.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	62.16	66.10
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.58	73.33
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23. 36	24.86
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.87	25.13
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.36	14.19

ఐపీఓ రివర్స్ గేర్!



- ఇన్వెస్టర్లకు ఈ ఏడాది నిరాశే...
- కొత్తగా లిస్టయిన 32 షేర్లలో 60% నేల చూపులు..
- ఇష్యూ ధర కంటే దిగువకు...
- 11 కంపెనీలు డిస్కౌంట్ ధరలో అరంగేట్రం
- కళతప్పుతున్న ప్రైమరీ మార్కెట్...

గత రెండు మూడేళ్లుగా రికార్డుల హోరుతో దలాల్ స్ట్రీట్‌లో దుమ్మురేపిన ఐపీఓ మార్కెట్.. కొత్త ఏడాదిలో కళతప్పుతోంది. ఈ ఏడాది కొత్తగా లిస్టయిన కంపెనీల షేర్లలో చాలా వరకు ఇష్యూ ధర కంటే దిగువకు పడిపోయి ఇన్వెస్టర్లకు నష్టాలు మిగిల్చాయి. అంతేకాదు, అరంగేట్రంలో తుస్సు మనిపిస్తుండటంతో లిస్టింగ్ లాభాల కోసం ప్రైమరీ మార్కెట్ వెంటపడే మదుపరులకు నిరాశ తప్పడం లేదు.

- సాక్షి, బిజినెస్ డెస్క్

ఏదైనా కంపెనీ ఐపీఓకు వస్తోందంటే మార్కెట్లో ఎక్కడలేని ఉత్సాహం ఉరకలెత్తేది. బంపర్ లిస్టింగ్‌లతో ఇన్వెస్టర్లకు లాభాల పంటే. మరిప్పుడో.. లాభాల సంగతి అటుంచితే.. ఎరక్కపోయి ఇరుక్కుపోయాం అంటూ ఇన్వెస్టర్లు గగ్గోలు పెట్టే పరిస్థితి. 2026లో ఇప్పటిదాకా ప్రధాన ఎక్స్ఛేంజీలతో పాటు ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో 32 కంపెనీలు నిధుల సమీకరణ చేపట్టాయి. ఇందులో 11 కంపెనీలు నష్టాలతో అరంగేట్రం చేశాయి. 21 కంపెనీలు లాభాలతో లిస్టయినప్పటికీ.. చివరికి తొలిరోజున లాస్‌లోనే ముగిశాయి. అన్నింటికంటే ఆందోళనకరమైన అంశం ఏంటంటే.. 60% (19) కంపెనీల షేర్లు ఇప్పుడు ఇష్యూ ధర కంటే దిగువకు పడిపోవడం రివర్స్ ట్రెండ్‌కు అద్దం పడుతోంది.

గతేడాది ఘనం...

ఈ ఏడాది ఇప్పటిదాకా ప్రీమియంతో లిస్టయిన 21 కంపెనీల్లో కేవలం 8 కంపెనీల షేర్లు మాత్రమే రెండంకెల్లో లాభాలు అందించాయి. గతేడాది ఇదే కాలంలో 18 స్టాక్స్ రెండంకెల వృద్ధితో అరంగేట్రం చేశాయి. మార్కెట్లో ప్రతికూల సెంటిమెంట్‌ను ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026లో సగటు లిస్టింగ్ లాభం 8% కావడం దీనికి నిదర్శనం. కాగా, ఎస్ఎంఈ విభాగంలో లిస్టయిన అన్ని రంగాల్లోనూ ఈ ఏడాది ప్రతికూల పనితీరు కనబడుతోంది. అన్నింటి కంటే తీవ్రంగా యజూర్ ఫైబర్స్ షేరు ఐపీఓ ధరతో పోలిస్తే 70 శాతం దిగువన ట్రేడవుతోంది. అరిటాస్ వినైల్, నర్మదేష్ బ్రాస్ ఇండస్ట్రీస్, విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఆర్మర్ సెక్యూరిటీ, కనిష్క్ అల్యూమినియం షేర్లు ఇష్యూ ధరతో పోలిస్తే 42%–66% కిందికి జారడం ఎస్ఎంఈ కౌంటర్లో కరెక్షన్ తీవ్రతను సూచిస్తోంది.

ఈ ఏడాది ప్రధాన ఇష్యూల తీరిదీ..

కంపెనీ	ఇష్యూ ధర	లిస్టింగ్ ధర	ప్రస్తుత ధర
భారత్ కోకింగ్ కోల్	23	45	33.5
అమాగీ మీడియా ల్యాబ్స్	361	318	391
ఆయ్ ఫైనాన్స్	129	129	127
ఫ్రాక్టల్ ఎనలిటిక్స్	900	876	810
షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్	124	113	122

ప్రధాన ఇష్యూలు అంతంతే..

ఈ ఏడాది తొలి రెండు నెలల్లో ప్రధాన ఎక్స్ఛేంజీల్లో (మెయిన్ బోర్డ్) ఐపీఓల జోరు కూడా తగ్గింది. కేవలం 5 కంపెనీలు మాత్రమే లిస్టింగ్ బాట పట్టాయి. ఇందులో కేవలం రెండు కంపెనీలు.. భారత్ కోకింగ్ కోల్ (44.6% లాభం), అమాగీ మీడియా ల్యాబ్స్ (6.9%) మాత్రమే లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ఫ్రాక్టల్ ఎనలిటిక్స్ 10.1%, ఆయ్ ఫైనాన్స్ 1% షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్ 4.3% నష్టాల్లో ఉన్నాయి. కాగా, 2025 తొలి రెండు నెలల్లో 50 లిస్టింగ్‌లు నమోదు కాగా, ఈ ఏడాది 32 ఇష్యూలు మార్కెట్లను తాకాయి. పబ్లిక్ ఆఫర్ల పరంగా 2025లో రికార్డుల మోత మోగింది. ఏకంగా 373 ఐపీఓలు వరుసకట్టాయి. ఇందులో 270 ఎస్ఎంఈ ఇష్యూలు కాగా, 103 మెయిన్ బోర్డ్ లిస్టింగ్‌లు ఉన్నాయి. అయితే, 2024లో అత్యధికంగా సగటు లిస్టింగ్ లాభాలు 49% నమోదయ్యాయి. 2025లో ఇది 10.6 శాతంగా ఉంది.

మెరుపులు రెండే..

మొత్తం 32 లిస్టెడ్ కంపెనీల్లో 13 స్టాక్స్ మాత్రమే ఇష్యూ ధరపైన కదలాడుతున్నాయి. ఇందులో గ్రోవర్ జ్యుయెల్స్ ఐపీఓ ఇన్వెస్టర్లకు 95 శాతం లాభాలను పంచింది. కేఆర్ఎం ఆయుర్వేద, అక్రిషన్ న్యూట్రీవేద, భారత్ కోకింగ్ కోల్ వరుసగా 52%, 49%, 45% చొప్పున దూసుకెళ్లాయి. భారత్ కోకింగ్ కోల్ (97.5%), ఈ టూ ఈ ట్రాన్స్‌పోర్టేషన్ (90%).. లిస్టింగ్‌లో జిగేల్‌మన్నవి ఈ రెండే. గతేడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో లిస్టింగ్‌లను చూస్తే, ఆరు కంపెనీల షేర్లు 90% పైగా ప్రీమియంతో బంపర్ లాభాలందించడం విశేషం.

శాంసంగ్ గెలాక్సీ ఎస్26 సిరీస్

రూ. 87,999 నుంచి రూ. 1,89,999 వరకు ధర శ్రేణి

శాన్ ఫ్రాన్సిస్కో: దక్షిణ కొరియన్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ తమ ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్26 సిరీస్ స్మార్ట్‌ఫోన్లను ఆవిష్కరించింది. వీటిలో ఎస్26, ఎస్26 ప్లస్, ఎస్ 26 అల్ట్రా అని మూడు వేరియంట్స్ ఉంటాయి. శాంసంగ్ పోర్టల్ ప్రకారం వేరియంట్‌ని బట్టి ధర రూ. 87,999 నుంచి రూ. 1,89,999 (అల్ట్రా) వరకు ఉంటుంది. ప్రీ–ఆర్డర్ చేసే వారికి రూ. 20,000 వరకు విలువ చేసే ప్రయోజనాలు లభిస్తాయి. ఈ సిరీస్‌లోని అల్ట్రా వేరియంట్‌లో పరిశ్రమలోనే తొలిసారిగా ప్రైవసీ డిస్‌ప్లే ఫీచరు ఉంది. స్క్రీన్ మీద ఉన్న కంటెంట్ పక్క వారికి కనిపించకుండా కేవలం యూజరుకు మాత్రమే కనిపించేలా సెట్టింగ్స్‌ని మార్చుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. ప్రయాణాలు చేస్తున్నప్పుడు, ఇతరులతో ఉన్నప్పుడు ప్రైవసీని కాపాడుకునేందుకు సహాయకరంగా ఉంటుంది. శక్తివంతమైన స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ జెన్ 5 ప్రాసెసర్, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, అరగంటలోనే 75 శాతం చార్జ్ అయ్యేలా సూపర్ ఫాస్ట్ చార్జింగ్ 3.0, 50 ఎంపీ, అల్ట్రా వైడ్ కెమెరా, 200 ఎంపీ వైడ్ కెమెరా, 256 జీబీ నుంచి 1 టీబీ వరకు స్టోరేజ్ తదితర ఫీచర్లు ఉన్నాయి. దీనికి ముందు సిరీస్ తరహాలోనే ఈ ఫోన్లను కూడా భారత్‌లోని నోయిడా ప్లాంటులో ఉత్పత్తి చేయనున్నట్లు శాంసంగ్ తెలిపింది. దక్షిణ కొరియా వెలుపల, బెంగళూరులోని తమ ఆర్అండ్‌డీ సెంటర్ వీటిని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు వివరించింది. ఈ సిరీస్‌తో దేశీయంగా యాపిల్ నుంచి పోటీ నెలకొన్న 800 డాలర్ల ఎగువ ధర పలికే సూపర్ ప్రీమియం స్మార్ట్‌ఫోన్ సెగ్మెంట్లో శాంసంగ్ తన స్థానాన్ని పటిష్టం చేసుకునే అవకాశం లభించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

అదే షాక్..అక్కడక్కడే మార్కెట్

మిశ్రమంగా ముగిసిన సూచీలు

ముంబై: అమెరికా– ఇరాన్ మధ్య కొనసాగుతున్న న్యూక్లియర్ ఉద్రిక్తతలు, టారిఫ్ ఆందోళనలు, ఏఐ టూల్స్ భయాలతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దూరంగానే ఉన్నారు. డెరివేటివ్స్ ముగింపు కారణంగా ట్రేడింగ్‌లో తీవ్ర ఒడిదుడుకులకు లోనైన స్టాక్ సూచీలు గురువారం మిశ్రమంగా ముగిశాయి. సెన్సెక్స్ 27 పాయింట్లు నష్టపోయి 82,249 వద్ద నిలిచింది. నిఫ్టీ 14 పాయింట్లు పెరిగి 25,497 వద్ద స్థిరపడింది. అమెరికా ఇరాన్ అణు ఒప్పంద చర్చలు, కృత్రిమ మేధ పురోగతి, వాణిజ్య సుంకాల ఆందోళనల పరిణామాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత వహించారు. సెన్సెక్స్ 303 పాయింట్లు పెరిగి 82,579 వద్ద, నిఫ్టీ 90 పాయింట్లు బలపడి 25,573 వద్ద ఇంట్రాడే గరిష్టాలు నమోదు చేశాయి. అయితే మిడ్ సెషన్ తర్వాత ఫైనాన్సియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, రియల్టీ షేర్లలో లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. ఫలితంగా సూచీల లాభాలన్నీ హరించుకుపోయి మిశ్రమంగా ముగిశాయి.

- బీఎస్ఈలో రంగాల వారీ ఇండెక్సుల్లో హాస్పిటల్స్ 1.35%, పీఎస్‌యూ బ్యాంక్ 0.98%, ఫార్మా 0.96%, క్యాపిటల్ గూడ్స్ 0.88%, టెలీకమ్యూనికేషన్ 0.75%, ఇండస్ట్రియల్స్ 0.60% లాభపడ్డాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.57% పెరిగింది.

గోల్డ్, సిల్వర్ వెనకడుగు

- కేజీ వెండి ధర రూ. 7,400 పతనం
- 10 గ్రా. పసిడి ధర రూ. 1,300 డౌన్

న్యూఢిల్లీ: వరుసగా ఐదు రోజులపాటు బలపడుతూ వచ్చిన వెండి, బంగారం ధరలు తాజాగా వెనకడుగు వేశాయి. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వివరాల ప్రకారం దేశ రాజధాని ప్రాంతంలో ప్రధానంగా వెండి ధర 3 శాతం క్షీణించగా.. పసిడి 1 శాతం డీలా పడింది. వెరసి కేజీ వెండి ధర రూ. 7,400 పతనమై రూ. 2,70,500కు చేరింది. ఈ బాటలో పూర్తి స్వచ్ఛత (99.9 శాతం)గల బంగారం ధర సైతం 10 గ్రాములకు రూ. 1,300 నీరసించి రూ. 1,62,900ను తాకింది. ఈ వారం మొదట్లో ధరలు మూడు వారాల గరిష్టానికి చేరడం, వరుసగా ఐదు రోజులు బలపడటం వంటి అంశాల నేపథ్యంలో ట్రేడర్లు లాభాల స్వీకరణకు దిగినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. వీటికితోడు ప్రపంచ బలహీనతలు, డాలరు పుంజుకోవడం ప్రభావం చూపినట్లు తెలియజేశారు. ఇక అంతర్జాతీయ మార్కెట్లలోనూ స్పాట్ ధరలు బలహీనపడ్డాయి. న్యూయార్క్ కామెక్స్‌లో పసిడి ఏప్రిల్ కాంట్రాక్ట్ 46 డాలర్లు క్షీణించి 5180 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి మార్చి కాంట్రాక్ట్ 4.3 డాలర్లు పడిపోయి 86.65 డాలర్ల వద్ద కదులుతోంది.

బంధన్ బ్యాంక్‌లో ఎస్‌బీఐ ఎంఎఫ్‌కు వాటా

9.99% కొనుగోలుకి ఆర్‌బీఐ గ్రీన్‌సిగ్నల్

కోల్‌కతా: ప్రయివేట్ రంగ సంస్థ బంధన్ బ్యాంక్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్‌ను తాజాగా ఆర్‌బీఐ అనుమతించింది. దీంతో బ్యాంక్‌లో 9.99% వాటా కొనుగోలుకి దారి ఏర్పడింది. తమ సంస్థ చెల్లించిన వాటా మూలధనంలో 9.99% వరకూ వాటా లేదా వోటింగ్ హక్కులు కొనుగోలు చేసేందుకు ఎస్‌బీఐ ఫండ్‌హౌస్‌ను ఆర్‌బీఐ అనుమతించినట్లు బంధన్ బ్యాంక్ వెల్లడించింది. అయితే దరఖాస్తుదారు సంస్థ ఏడాదిలోగా వాటా కొనుగోలుని చేపట్టకుంటే

అనుమతి రద్దవుతుందని తెలియజేసింది. కాగా.. నిబంధనల ప్రకారం ఏ సమయంలోనైనా బ్యాంక్‌లో ఎస్‌బీఐ ఎంఎఫ్ వాటా 9.99 శాతాన్ని మించకూడదని పేర్కొంది. 5% లోపునకు వాటా తగ్గితే తిరిగి వాటా కొనుగోలుకి ఆర్‌బీఐ అనుమతి తీసుకోవలసి ఉంటుందని తెలిపింది. ఈ నేపథ్యంలో బంధన్ బ్యాంక్ షేరు బీఎస్ఈలో 2 శాతం బలపడి రూ. 186 వద్ద ముగిసింది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..

కొత్తగా లైఫ్ సైకిల్ ఫండ్స్	సెడెమాక్ మెకట్రానిక్స్ @రూ. 1,287-1,352

● విరోష్ పెళ్లి వేడుకల్లో ఓ దృశ్యం

వైభవంగా... ఆహ్లాదకరంగా విరోష్ వివాహం

'గీత గోవిందం' సినిమాలో హీరో హీరోయిన్లుగా పెళ్లి పీటల మీద కూర్చున్న విజయ్ దేవరకొండ – రష్మికా మందన్నా నిజ జీవితంలో ఏడడుగులు వేశారు. ముందు స్నేహితులై, ఆ తర్వాత ప్రేమికులుగా మారి, ఫిబ్రవరి 26న 'విరోష్' (ఫ్యాన్స్ ఈ ఇద్దర్నీ అలానే పిలుస్తారు. తమ వివాహ వేడుకకు ఆ పేరునే పెట్టారు విజయ్–రష్మిక) భార్యాభర్తలయ్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వీరి వివాహం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో గల మెమెంటోస్ ప్యాలెస్‌లో ఉదయం 10 గంటల 10 నిమిషాలకు వైభవంగా, ఆహ్లాదకరంగా జరిగింది. ఉదయం తెలుగు, సాయంత్రం కొడవ (కర్ణాటకకు చెందిన కొడగు జిల్లా రష్మిక సొంతూరు) సంప్రదాయం పరంగా పెళ్లి వేడుకలు జరిగాయి. దండలు మార్చుకున్నప్పుడు వధూవరులిద్దరూ ఆనందబాష్పాలతో ఉద్వేగానికి గురయ్యారు. భావోద్వేగాలు, చిరునవ్వులు మధ్య జరిగిన ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్నవారు నూతన వధూవరులిద్దర్నీ ఆశీర్వదించారు. పలువురు ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఇక సోషల్ మీడియా వేదికగా విజయ్ దేవరకొండ–రష్మికా మందన్నా తమ పెళ్లి ఫొటోలను షేర్ చేసి, ఒకరిపట్ల మరొకరికి ఉన్న మమకారాన్ని, నమ్మకాన్ని, ఇష్టాన్ని పంచుకున్నారు.

ప్రాణ స్నేహితురాల్ని భార్యను చేసుకున్నాను – విజయ్

''ఒక రోజు ఆమెను నేను మిస్ అయ్యాను... ఆమె పక్కన ఉండి ఉంటే ఈరోజు ఇంకా బాగుండేది కదా అన్నంతగా ఆమెని మిస్ అయ్యాను. ఒకవేళ ఆమె నా పక్కన కూర్చుని ఉంటే.. నా భోజనం ఇంకా పరిపూర్ణంగా అనిపించేది కదా అనిపించింది... అలాగే నాతో కలిసి ఆమె వర్కవుట్స్ చేస్తే అది పనిష్‌మెంట్‌లా కాకుండా ఫన్‌లా ఉండేది అనిపించింది. నా జీవితానికి ఆమె అవసరం అనిపించింది. నేను ఎక్కడ ఉన్నా ఇంట్లో ఉన్న అనుభూతిని, ప్రశాంతతను ఇచ్చే 'ఇల్లు' అంటే తనే అని నాకు అర్థమైంది. అందుకే నేను నా ప్రాణ స్నేహితురాల్ని నా భార్యను చేసుకున్నాను... 26.02.2026'' అని విజయ్ దేవరకొండ పేర్కొన్నారు.

విజ్జూ... మాటలు సరిపోవడం లేదు – రష్మిక

హాయ్ మై లవ్, ఇప్పుడు మీకు 'నా భర్త'ని పరిచయం చేస్తున్నాను! మిస్టర్ విజయ్ దేవరకొండ!! నిజమైన ప్రేమ ఎలా ఉంటుందో నాకు నేర్పించిన వ్యక్తి. ప్రశాంతంగా ఉంటే ఎలా ఉంటుందో నాకు చూపించిన వ్యక్తి. ప్రతి రోజూ పెద్ద కలలు కనడం మంచిదే అనీ, ఆ కలను సాకారం చేసుకునే సామర్థ్యం నీకు ఉందని చెప్పిన వ్యక్తి. ఎవరూ నన్ను చూడడంలేదనుకుంటూ నేను డ్యాన్స్ చేస్తుంటే నన్ను ఆపని వ్యక్తి. అలాగే స్నేహితులతో ప్రయాణం చేయడం ఎంత బాగుంటుందో చూపించిన వ్యక్తి. నన్ను నమ్మండి... ఈ వ్యక్తి గురించి ఓ పుస్తకం రాయొచ్చు. నేను ఎలాంటి స్త్రీగా ఉండాలని కలలు కన్నానో అలా ఉండేలా నువ్వు నన్ను మార్చావు. **విజ్జూ...** నీ గురించి ఎప్పుడు ఏం చెప్పాలన్నా నాకు మాటలు సరిపోవు. నా విజయాలు, కష్టాలు, ఆనందం, విచారం, జీవితం... ఇవన్నీ హఠాత్తుగా నాకు అర్థవంతంగా అనిపిస్తున్నాయి. ఎందుకంటే నువ్వు నాతో ఉన్నందుకు.... వీటన్నింటికీ సాక్ష్యంగా నువ్వు ఉన్నందుకు... నేను నీ భార్యను కావడం, నీ భార్యగా పిలవబడడం నాకు చాలా ఎగ్జయిటింగ్‌గా ఉంది. ఇది పూర్తిగా పార్టీ టైమ్. మనిద్దరం కలిసి ఒక అందమైన జీవితాన్ని గడుపుదాం. ఐ లవ్ యు.

● వెంకటేష్

మల్టీస్టారర్ షురూ

చిరంజీవి, వెంకటేశ్ వంటి అగ్ర హీరోలతో ఈ ఏడాది మల్టీస్టారర్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' తీసి, బ్లాక్‌బస్టర్ అందుకున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. చిరంజీవి, నయనతార జోడీగా నటించిన ఈ సినిమాలో హీరో వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రం జనవరి 12న విడుదలై, హిట్ అందుకుంది. తాజాగా వెంకటేశ్–కల్యాణ్ రామ్ హీరోలుగా ఓ మల్టీస్టారర్ మూవీని ప్రకటించారు అనిల్ రావిపూడి. ''దగ్గుబాటి, నందమూరి కుటుంబాల నుంచి వచ్చిన స్టార్స్‌ని కలిపి ఈ కొత్త చిత్రాన్ని ఒక క్లీన్, టిపికల్ ఎంటర్‌టైనర్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో రూపొందించనున్నారు అనిల్. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. అనిల్ ట్రేడ్ మార్క్ స్టయిల్ ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో రూపొందనున్న మా సినిమా 2027 సంక్రాంతికి ఫెస్టివ్ ట్రీట్‌గా నిలవనుంది. ప్రస్తుతం ప్రీ–ప్రొడక్షన్ దశలో ఉంది. ఇతర వివరాలు త్వరలో తెలియజేస్తాం'' అని యూనిట్ పేర్కొంది.

● కల్యాణ్ రామ్

హాయిగా నవ్వుకోవచ్చు

– శ్రీ విష్ణు

''విష్ణు విన్యాసం' చిత్రంలో నేను చేసిన విష్ణు పాత్ర ఎగ్జయిటింగ్‌గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ చేయడం నాకు కొత్త. విష్ణు చాలా నమ్మకాల్ని ఫాలో అవుతుంటాడు. ఈ పాత్ర చాలా ఆసక్తిగా ఉంటుంది. మా సినిమాని ఫ్యామిలీతో కలిసి హ్యాపీగా చూడొచ్చు. ప్రేక్షకులు రెండు గంటలపాటు హాయిగా నవ్వుకోవచ్చు. ఈ వీకెండ్‌కి థియేటర్‌కి వెళ్లి, హ్యాపీగా టైమ్‌పాస్ చేసి రావొచ్చు'' అని హీరో శ్రీ విష్ణు చెప్పారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటించిన సినిమా 'విష్ణు విన్యాసం'. హేమ, షాలిని సమర్పణలో సుమంత్ నాయుడు .జి నిర్మించిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో గురువారం శ్రీ విష్ణు విలేకరులతో పంచుకున్న విశేషాలు...

● యదునాథ్ మారుతి 'విష్ణు విన్యాసం' కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. డైరెక్టర్ కొత్తయినప్పటికీ సినిమాని చాలా బాగా హ్యాండిల్ చేశాడు. ఈ చిత్రంలో నేను లెక్చరర్‌గా కనిపిస్తాను. నా సహ లెక్చరర్‌గా సత్య కనిపిస్తాడు. మా మధ్య సన్నివేశాలు చాలా సరదాగా ఉంటాయి. ఇందులో వీరి వీరి గుమ్మడి పండు అనే ఒక సీక్వెన్స్ ఉంది. ఆ ఎపిసోడ్‌కి థియేటర్ మొత్తం నవ్వులతో బ్లాస్ట్ అవుతుంది. ఈ మూవీలో నేను చేసిన విష్ణు క్యారెక్టర్‌కి కొన్ని రూల్స్ ఉంటాయి. చాలా నమ్మకాలని ఫాలో అవుతుంటాడు. వ్యక్తిగతంగా నేను జాతకాలను, గ్రహాలను పూర్తి స్థాయిలో ఫాలో కాను. కానీ, చిన్నప్పటి నుంచి అందరితోపాటు అలవాటు చేసుకున్న కొన్నింటిని మాత్రం ఫాలో అవుతాను.

● నయన్ సారిక పాత్రని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. రెండు మూడు పేజీల సీన్‌ని తను సింగిల్ టేక్‌లో చేసింది. రథన్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. నేపథ్య సంగీతం సురేష్ బొబ్బిలిగారితో చేయించాం. అది కూడా అద్భుతంగా వచ్చింది. నా సినిమాలన్నీ ఓటీటీ డీల్స్ పూర్తవడం... నిర్మాతలు హ్యాపీగా ఉండడం చాలా ఆనందాన్నిస్తోంది. నిర్మాతలు పెట్టే డబ్బులు వెనక్కి వస్తే చాలనుకుంటాను. ఈ చిత్ర నిర్మాతలు సుబ్రమణ్యం, సుమంత్‌గార్లు ఔట్‌పుట్ విషయంలో హ్యాపీగా ఉన్నారు. మేం అనుకున్న బడ్జెట్లో ఓ పదిహేను శాతం తక్కువలోనే సినిమాని పూర్తి చేశాం. ● కామెడీ చేయడం, నవ్వించడం కష్టం. అయితే దాదాపు సిచ్యువేషనల్ కామెడీస్ చేస్తున్నాం కాబట్టి వర్కౌట్ అవుతున్నాయి. నేను చేసేవన్నీ దాదాపు మన చుట్టూ ఉండే కథలే... మనకు తెలిసిన పాత్రలే. మిడిల్ క్లాస్ స్టోరీ సెటప్. ఇలాంటి సినిమాలను 60, 70 రోజుల్లో చేసుకోవచ్చు. అందుకే నా సినిమాలు ఫాస్ట్‌గా అవుతున్నాయని భావిస్తున్నా. నేను నటించిన 'మృత్యుంజయ్' మార్చి 6న రిలీజ్ కానుంది. 'కామ్రేడ్ కళ్యాణ్' 80 శాతం పూర్తయింది. రామ్ అబ్బరాజుతో చేయనున్న సినిమా త్వరలో స్టార్ట్ కానుంది. సితార బ్యానర్‌లో సన్నీ అనే కొత్త దర్శకుడితో ఓ సినిమా ఉంది.

ఫ్యామిలీ అంతా చూసేలా సన్ ఆఫ్

● సాయి సింహాద్రి, మీరా రాజ్

సాయి సింహాద్రి హీరోగా నటించి, నిర్మించిన చిత్రం 'సన్ ఆఫ్'. బత్తుల సతీష్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీరా రాజ్ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా నేడు రిలీజ్ కానుంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి నిర్మాతలు అశోక్ కుమార్, రామ సత్యనారాయణ, వెంకట్, కన్నా రవి, రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై, 'సన్ ఆఫ్' సక్సెస్ అవ్వాలన్నారు. సాయి సింహాద్రి మాట్లాడుతూ– ''సతీష్‌గారు వాస్తవ ఘటనలతో ఈ మూవీని తెరకెక్కించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు డబ్బుని కాకుండా కష్టపడే తత్వాన్ని వారసత్వంగా ఇవ్వాలి. తండ్రీకొడుకులు, ఫ్యామిలీ అంతా కలిసి చూడాల్సిన చిత్రమిది'' అన్నారు. డిస్ట్రిబ్యూటర్ శోభారాణి మాట్లాడుతూ– ''సన్ ఆఫ్' మూవీని ఐదు థియేటర్స్‌లో రిలీజ్ చేస్తే చాలని సింహాద్రి అన్నాడు. కానీ, 300 థియేటర్లలో విడుదల చేస్తున్నాం'' అన్నారు. ''అందరూ మా సినిమాని సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాను'' అని మీరా చెప్పారు. చిత్ర సంగీత దర్శకుడు రిషి, నిర్మాత కరుణ లక్ష్మీ, దర్శకుడు చరణ్, నైజాం డిస్ట్రిబ్యూటర్ వేణు, ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడారు.

వసూళ్లు చూసి ధైర్యం వచ్చింది

– సుహాస్

● గోపీ అచ్చెర, శివానీ నాగారం, సుహాస్, వంశీ నందిపాటి, నరేంద్ర రెడ్డి

''అంబాజీ పేట మ్యారేజి బ్యాండు' సినిమా తర్వాత నా సినిమాల కలెక్షన్లు మినిమమ్ నంబర్లు కూడా కనబడకపోవడంతో భయం వేసింది. కానీ, 'హే బల్‌వంత్' మూవీ వసూళ్లు చూశాక ధైర్యం వచ్చింది. ఓవర్సీస్‌లో కూడా మంచి కలెక్షన్లు వచ్చాయి'' అని హీరో సుహాస్ పేర్కొన్నారు. గోపీ అచ్చెర దర్శకత్వంలో సుహాస్, శివానీ నాగారం జోడీగా నటించిన చిత్రం 'హే బల్‌వంత్'. బి. నరేంద్ర రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ నెల 20న విడుదల చేశారు. గురువారం నిర్వహించిన 'థాంక్యూ మీట్ ఫర్ బ్రేక్ ఈవెన్ డన్ ఈవెంట్'లో బి. నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ– ''మా బ్యానర్‌లో వచ్చిన తొలి సక్సెస్ ఇది. మంచి సినిమా తీశారంటూ ప్రేక్షకులు అభినందించడం సంతృప్తినిచ్చింది'' అని తెలిపారు. ''మా మూవీ చూసిన అందరూ యూనిట్‌పై ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది'' అన్నారు గోపీ అచ్చెర. వంశీ నందిపాటి మాట్లాడుతూ– ''హే బల్‌వంత్'కి బ్రేక్ ఈవెన్ కావడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ఈ సినిమాని దాదాపు 10 క్లోట బడ్జెట్‌తో నిర్మించాం. ఓటీటీ, శాటిలైట్ ఇతర హక్కులు, థియేటర్స్ కలెక్షన్స్ అన్నీ కలిపి పది కోట్లు పెట్టుబడి సాధించాం. ముఖ్యంగా యూఎస్‌లో మంచి వసూళ్లు వచ్చాయి. రానున్న రోజుల్లో లాభాల్లోకి వెళతాం. నంది అవార్డ్స్ లాంటి అవార్డు అందుకోవాలని ఆశగా ఉండేది. ఆ కలతోనే పరిశ్రమకు వచ్చాను. ఇలాంటి గొప్ప అవార్డ్స్ గురించి నేను ఈ మధ్య తప్పుగా మాట్లాడాను. నా వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే ఐయామ్ సారీ'' అని చెప్పారు. నటి, యాంకర్ స్రవంతి చొక్కారపు, లావణ్య రెడ్డి, మహీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ఏపీఆర్ సెట్‌లో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంక్ సాధించిన సర్పంచ్

ఆదినారాయణ యాదవ్

పెద్దారవీడు: మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ ఏపీఆర్ సెట్ (ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)లో రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించాడు. మహాత్మా జ్యోతిబా పూలే స్టడీస్ విభాగంలో 150 మార్కులకు గాను 109.6 మార్కులు సాధించాడు. ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందిస్తున్న ఆయన వైఎస్సార్‌సీపీ ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా అధ్యక్షులుగా కూడా వ్యవహరిస్తున్నారు.

ఓ కూతురు తండ్రికి రాసిన మరణశాసనం

- ప్రేమ పెళ్లి చేసుకుని తండ్రికి తెలియకుండా ఇంట్లోనే కాపురం పెట్టిన యువతి
- విషయం తెలిసి మందలించిన తండ్రిని చంపిన కుటుంబ సభ్యులు
- భార్య, కుమార్తెతో పాటు ఐదుగురు అరెస్ట్
- వేలూరులో వెలుగు చూసిన ఘటన

వేలూరు (తమిళనాడు): కుమార్తె ప్రేమ వివాహాన్ని ప్రశ్నించిన వ్యక్తిని కుటుంబ సభ్యులంతా కలిసి హత్య చేసిన ఘటన తమిళనాడులోని వేలూరు సమీపంలో వెలుగు చూసింది. వివరాలు.. అరసమరపేటకు చెందిన యోగనాథన్(63) సత్‌వచ్చారిలోని కో–ఆపరేటివ్ బ్యాంకులో పని చేసి పదవీ విరమణ చేశాడు. బుధవారం ఉదయం యోగనాథన్ తీవ్ర గాయాలతో మృతి చెందాడు. బంధువులకు విషయం తెలిసి వేలూరు సౌత్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి ఘటనపై విచారణ చేపట్టారు. యోగనాథన్ కుమార్తె వినోదిని ఏడాది కిందట ప్రేమవివాహం చేసుకుంది. విషయం తండ్రికి తెలియకుండా మేనేజ్ చేస్తూ వచ్చింది. ఇంట్లో తండ్రికి తన భర్త కనిపించకుండా చూసుకునేది. ఈ విషయం యోగనాథన్‌కు తప్పా మిగతా కుటుంబ సభ్యులకు కూడా తెలుసు. ఇటీవల ప్రేమ వివాహం గురించి యోగనాథన్‌కి తెలియడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో కుటుంబ సభ్యులంతా కలిసి మూకుమ్మడిగా దాడి చేసి చంపేసినట్లు తెలుస్తోంది. తీవ్ర గాయాలతో యోగనాథన్ ఇంట్లో మృతి చెందగా.. కుటుంబ సభ్యులు మాత్రం గుండెపోటుతో మృతి చెందినట్లు బంధువులను నమ్మించారు. విచారణలో యోగనాథన్‌ది హత్య అని తేలడంతో పోలీసులు మృతుడి భార్య విమలా దేవి, కుమారుడు గోవిందరాజ్, స్నేహితులు అశ్వథామన్, శివదాస్, కుమార్తె వినోదినిని గురువారం అరెస్ట్ చేశారు.

గూడ్స్ రైలుకు తప్పిన ప్రమాదం

ప్రమాదానికి గురైన గూడ్స్ రైలు

మందస/వజ్రపుకొత్తూరు రూరల్: శ్రీకాకుళం జిల్లా మందస మండలం మకరజోల సమీపంలో విశాఖపట్నం నుంచి కోల్‌కతా వైపు వెళ్తున్న గూడ్స్ రైలు గురువారం ప్రమాదానికి గురైంది. రైల్వే సిబ్బంది కథనం మేరకు.. గూడ్స్ రైలు గురువారం ఉదయం 7 గంటల సమయంలో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా రైలు వ్యాగన్లకు అనుసంధానంగా ఉన్న ఇంటర్ లింక్ ఊడిపోయింది. దీంతో రైలు నుంచి ఆరు వ్యాగన్లు విడిపోయి 100 మీటర్ల వరకు రైలు ముందుకు కదిలింది. గుర్తించిన లోకో పైలెట్ రైలుని నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విడిపోయిన బోగీల లింక్‌లను సరిచేశారు. దీంతో 45 నిమిషాల తర్వాత రైలు బయలుదేరింది.

తినుబండారాల ఆశ చూపి బాలికలపై లైంగిక వేధింపులు

- నిందితుడికి టీడీపీ పెద్దల అండ
- కేసు నమోదు కాకుండా పోలీసులపై ఒత్తిడి
- చివరికి మహిళా సంఘాల ఆందోళనతో పోక్సో కేసు నమోదు

కావలి: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి ప్రభుత్వ పాఠశాలలో చదివే కొందరు బాలికలపై అదే ప్రాంతానికి చెందిన జ్ఞానప్రసాద్ (60) అనే వ్యక్తి తినుబండారాల ఆశ చూపించి కొన్ని నెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. అతడి వేధింపులు భరించలేక చిన్నారులు తమ తల్లిదండ్రులకు అసలు విషయం చెప్పారు. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే టీడీపీ నేతల ఒత్తిడితో నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేయకుండా తాత్సారం చేశారు. బాలికల తల్లిదండ్రులు, స్థానిక మహిళా సంఘాలతో కలిసి ఆందోళన చేయడంతో ఎట్టకేలకు నిందితుడిపై గురువారం పోక్సో కేసు నమోదు చేసినట్టు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ గిరిబాబు తెలిపారు. అనంతరం బాలికలను వైద్య పరీక్షల నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

స్ట్రెచ్చర్లు లేవు.. సేవలు అందవు

గుంటూరు జీజీహెచ్ ఎమర్జెన్సీ వార్డులో సేవలు మృగ్యం

స్ట్రెచ్చర్లు, వీల్‌చైర్లు లేక రోగుల అవస్థలు

నడవలేని రోగులను బంధువులే మోసుకెళ్తున్న దుస్థితి

గుంటూరు మెడికల్: సుస్థిర పాలన అని డబ్బాలు కొట్టుకుంటున్న చంద్రబాబు సర్కారు.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస వసతులూ కల్పించలేక చతికిలపడుతోంది. ఫలితంగా పేద రోగులు తీవ్ర అవస్థల పాలవుతున్నారు. గుంటూరు జీజీహెచ్ అత్యవసర వైద్యసేవల విభాగంలో దర్శనమిచ్చిన ఈ చిత్రమే సర్కారు ఘోర వైఫల్యానికి నిదర్శనం. ఈ ఆస్పత్రిలో రోగులను వార్డులకు, వైద్యుల వద్దకు తరలించేందుకు వీల్‌చైర్లు, స్ట్రెచ్చర్లు లేవు. ఫలితంగా గురువారం అత్యవసర సేవల కోసం తీసుకువచ్చిన ఓ రోగిని బంధువులే మోసుకెళ్లారు. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు మండిపడుతున్నారు. సర్కారు తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇదిలా ఉంటే వైద్యులూ తమకు కేటాయించిన గదుల్లో అందుబాటులో ఉండడం లేదు. ఫలితంగా వైద్యసేవలు అందక రోగులు, వారి బంధువులు వార్డుల్లోనే పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పేద రోగులు ఎక్కువగా గుంటూరు జీజీహెచ్‌కి తరలివస్తుంటారు. రోజుకు సుమారు నాలుగు వేలకు పైగా ఓపీ ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఈ ఆస్పత్రిలోనే వసతుల కల్పనను ప్రభుత్వం గాలికొదిలేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రివేళల్లో అయితే ఆస్పత్రిలో దుస్థితి మరీ ఘోరంగా ఉంటుందని రోగులు చెబుతున్నారు. డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని చెబుతున్నారు. రాత్రి వేళల్లో ఎమర్జెన్సీ, ఇతర వార్డుల్లో వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాల్సిన సివిల్ సర్జన్ ఆర్ఎంఓ వ్యవస్థ ఈ ఆసుపత్రిలో కానరాకపోవడం గమనార్హం.

గుంటూరు జీజీహెచ్‌లో చేతులపై రోగిని ఎమర్జెన్సీ వార్డుకు మోసుకెళుతున్న బంధువులు

ఉద్యోగులపై క్రమశిక్షణ కేసుల పరిష్కారంలో

ఇంత జాప్యమా?

6 నెలల్లో పరిష్కరించాలన్న నిబంధనలు అమలు కావడం లేదు

- ఇక నిరంతరం ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తాం
- హైకోర్టు స్పష్టీకరణ
- 4 నెలలకు ఒకసారి పురోగతిని తెలపాలని ప్రభుత్వానికి ఆదేశం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల కేసుల విచారణ ప్రక్రియలో జరుగుతున్న అసాధారణ జాప్యంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. మూడు నుంచి ఆరు నెలల్లో ఈ కేసులు పరిష్కారం కావాలన్న ప్రభుత్వ నిబంధనలు అమలు కావడం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ కేసులను ఒక కొలిక్కి తెచ్చేందుకు అసాధారణ నిర్ణయం తీసుకుంది. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న 5,424 కేసులు పరిష్కారం అయ్యే వరకు ఈ వ్యవహారాన్ని నిరంతరం (కంటిన్యూస్ మాండమస్) పర్యవేక్షించాలని నిర్ణయించింది. 2025 డిసెంబర్ 15వ తేదీ నాటికి పెండింగ్‌లో ఉన్న 5,424 క్రమశిక్షణ చర్యల కేసులను మూడు నుంచి ఆరు నెలల వ్యవధిలో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 6 నెలల్లో కేసులు పరిష్కారం కావాలని ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఆ గడువులోపు విచారణను ముగించకుంటే ఏం చేయాలన్న దానిపై స్పష్టతనివ్వకపోవడం వల్ల ఎలాంటి ప్రత్యామ్నాయం లేకుండా పోయిందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇకపై నాలుగు నెలలకొకసారి ఈ కేసుల పురోగతిని తమకు తెలియచేస్తూ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ న్యాపతి విజయ్ ఇటీవల తీర్పు వెలువరించారు. తనపై రెండు అభియోగాలతో చేపట్టిన క్రమశిక్షణ చర్యల ప్రొసీడింగ్స్‌ను వీలైనంత త్వరగా ముగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఈఎస్ఐ ఆసుపత్రిలో స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్‌గా పనిచేస్తున్న జి.రవి కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.

5,424 క్రమశిక్షణ చర్యల కేసులు

క్రమశిక్షణ చర్యల కేసుల్లో విచారణను ఎందుకు సకాలంలో ముగించడం లేదో చెప్పాలని ఈ వ్యాజ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని న్యాయమూర్తి ఆదేశించారు. కొత్త నియామకాలు, బదిలీలు, పదవీ విరమణలు, డేటా లభ్యత లోపం, ఫైళ్లు వివిధ కార్యాలయాల్లో ఉండడం, పదోన్నతుల వల్ల అధికార మార్పులు వంటి కారణాలతో క్రమశిక్షణ చర్యల కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని ప్రధాన కార్యదర్శి రాతపూర్వకంగా హైకోర్టుకు నివేదించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2025 డిసెంబర్ 15వ తేదీ నాటికి మొత్తం 5,75,613 మంది ఉద్యోగులు ఉంటే, 5,70,713 మంది ఉద్యోగుల వివరాలు మ్యాప్ అయ్యాయి. 5,424 క్రమశిక్షణ చర్యల కేసులు పలువురు ఉద్యోగులపై పెండింగ్‌లో ఉన్నాయి. అత్యధికంగా హోం శాఖలో 1,558, రెవెన్యూ శాఖలో 854, రవాణా, రోడ్లు భవనాల శాఖలో 384, పురపాలక శాఖలో 366 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

జీవించే హక్కును హరించడమే: హైకోర్టు కీలక వ్యాఖ్యలు

- ఈ కేసుల విచారణలో జాప్యం రాజ్యాంగం ప్రసాదించిన గౌరవంగా జీవించే హక్కును హరిస్తోంది.
- క్రమశిక్షణ చర్యల కేసులు ఓ కొలిక్కి రాకుండా ఏళ్ల తరబడి పేరుకుపోతుండటంతో న్యాయస్థానాల్లో పెద్ద సంఖ్యలో కేసులు దాఖలవుతున్నాయి.
- ఇవి న్యాయవ్యవస్థపై మోయలేని భారాన్ని మోపడమే కాకుండా, ఉద్యోగులూ మానసిక వేదనకు గురవుతున్నారు.
- ఉద్యోగి పదవీ విరమణ ప్రయోజనాలు చాలా సందర్భాల్లో అతనిపై పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణ చర్యల కేసుతో ముడిపడి ఉంటాయి.
- చార్జ్ మెమోలతో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని, సీనియారిటీ పునరుద్ధరించాలని, జాప్యం ఉన్నందున క్రమశిక్షణ చర్యలను కొట్టేయాలని, పదవీ విరమణ ప్రయోజనాలు ఇప్పించాలని, అలాగే కోర్టు ధిక్కార చర్యలు చేపట్టాలని.. ఇలా పలు అంశాలపై పెద్ద సంఖ్యలో పిటిషన్లు దాఖలవుతున్నాయి.
- క్రమశిక్షణ చర్యల కేసుల్లో విచారణను త్వరగా ముగించడమన్నది కేవలం ఆ ఉద్యోగి హక్కు మాత్రమే కాదు. సంబంధిత శాఖకు సైతం ఆ హక్కు ఉంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్పు చేసిన ఉద్యోగులను శిక్షించి, నిజాయితీపరులైన అధికారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ప్రాతి'పది'కకు పాతర

- టెన్త్ పరీక్షల్లో సీఎస్, డీఓలుగా జూనియర్ల నియామకం
- సీనియర్లను పక్కన పెట్టడంపై విమర్శలు
- ప్రైవేటు టీచర్లకూ పరీక్షల విధులపై విస్మయం
- ఉపాధ్యాయ సంఘాల ఆందోళన

సాక్షి, అమరావతి: నిబంధనల ప్రాతిపదికన, అత్యంత పకడ్బందీగా జరగాల్సిన పదో తరగతి పరీక్షలపై ఆదిలోనే వివాదాలు రేగుతున్నాయి. ఎస్ఎస్‌సీ–2026 విధుల్లో సీనియర్ అధికారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులను మాత్రమే నియమించాల్సి ఉండగా, ఈసారి చంద్రబాబు సర్కారు నిబంధనలను తుంగలో తొక్కింది. పరీక్షల విధుల్లో జూనియర్లు, ప్రైవేటు ఉపాధ్యాయులకు స్థానం కల్పించింది. దీనిపై ఉపాధ్యాయ వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనీసం మూడేళ్ల సర్వీసూ లేని వారిని చీఫ్ సూపరింటెండెంట్(సీఎస్), డిపార్ట్‌మెంటల్ అధికారులు(డీవో)గా నియమించడంపై విస్మయం వ్యక్తమవుతోంది. జిల్లా అధికారుల సూచనలు పట్టించుకోకుండా రాష్ట్ర కార్యాలయంలోని పరీక్షల విభాగం అసంబద్ధంగా పరీక్షల డ్యూటీలు వేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి స్కూల్ అసిస్టెంట్లుగా కనీసం ఐదేళ్ల సర్వీసు ఉన్నవారిని డిపార్ట్‌మెంటల్ అధికారులుగా, డిపార్ట్‌మెంటల్ అధికారులుగా ఐదేళ్ల సర్వీసు ఉన్న హెచ్ఎంలను చీఫ్ ఎగ్జామినర్లుగా నియమిస్తారు. కానీ ఈసారి అందుకు భిన్నంగా అత్యంత జూనియర్లను ఈ పోస్టుల్లో నియమించడం, సర్వీసు ఉన్న సీనియర్లను పూర్తిగా పక్కనబెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

డమ్మీలుగా జిల్లా విద్యాశాఖ అధికారులు

వచ్చే నెల 16వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది దాదాపు 6.38 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఏటా పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సీనియారిటీ ప్రాతిపదికన జిల్లా కార్యాలయాల నుంచి జాబితా తీసుకుని రాష్ట్ర కార్యాలయం నియమిస్తుంది. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమిస్తారు. పరీక్ష నిర్వహణలో వీరిది కీలకపాత్ర. పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లు చేసుకోవడం, పరీక్ష ప్రారంభానికి ముందే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ప్రశ్నపత్రాలను భద్రంగా తేవడం, ఇన్విజిలేటర్లతో, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడం వీరి విధులు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాల బండిళ్లను పార్సిల్ చేసే వరకు వీరు అత్యంత కీలకంగా వ్యవహరిస్తారు. కానీ ఈసారి జిల్లా విద్యాశాఖ అధికారులు ఇచ్చిన సీనియారిటీ జాబితాను పక్కనబెట్టి పరీక్షల విభాగం డైరెక్టరేట్ తోచినట్టు చేస్తోందని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇది పరీక్షల నిర్వహణపై తీవ్ర వ్యతిరేక ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పబ్లిక్ పరీక్షల విధుల్లో ప్రైవేటు స్కూళ్ల ఉపాధ్యాయులూ 25 శాతం మందిని ఇన్విజిలేటర్లుగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వ్యవస్థలను నాశనం చేసేలా పరీక్షల విధులు

సాక్షి, అమరావతి: టెన్త్ పరీక్షల చీఫ్ ఎగ్జామినర్, డిపార్ట్‌మెంటల్, ఇన్విజిలేషన్ విధులను పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ నుంచి విడుదల చేయడం జిల్లా అధికారులు, ఉప విద్యాశాఖ, మండల విద్యాశాఖ అధికారులను డమ్మీలుగా మార్చడమేనని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెక్కల జమాల్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సవ్యంగా సాగుతున్న వ్యవస్థలను నాశనం చేయడమేనని అభిప్రాయపడ్డారు. స్థానిక పరిస్థితులపై డీఈఓ, డీవైఈఓ, ఎంఈఓలకు పట్టు ఉంటుందన్నారు. గతంలో పాటించిన విధానంలో సీనియర్లకు విధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం ఇవ్వండి

పదో తరగతి పరీక్షల నిర్వహణలో సీనియర్లకు చీఫ్ సూపరింటెండెంట్లు, జూనియర్లకు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా విధులు కేటాయించాలని ఏపీ పీఎస్ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అనుభవం ఉన్నవారికి కాకుండా జూనియర్లను నియమిస్తే తప్పులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సొంత పాఠశాల ఉపాధ్యాయులను ఆ పాఠశాల విద్యార్థులు పరీక్ష రాసే కేంద్రాలకు నిర్వహణ సిబ్బందిగా వేయరాదని పేర్కొన్నారు. గ్రేడ్–2 హెడ్ మాస్టర్లను రెగ్యులర్ అభ్యర్థులు రాస్తున్న పరీక్షా కేంద్రాలకు సిబ్బందిగా నియమించాలని డిమాండ్ చేశారు.

సాక్షి SAKSHI.COM
సాక్షి టీవీ ప్రసారాలను నిలిపివేయడం.. చట్టరీత్యా నేరం...
సాక్షి టీవీ ప్రసారాలు మీ హక్కు..
ప్రసారాలను అడ్డుకోవడం చట్టవిరుద్ధం...
ప్రజల కోసమే మా పోరాటం ప్రజా గొంతుకై నినదిస్తాం
వార్తల వెనుక వాస్తవాలు తెలియాలంటే సాక్షి టీవీ చూడండి
సాక్షి టీవీ ప్రసారాల కోసం...
మీ స్థానిక కేబుల్ ఆపరేటర్‌ను వెంటనే సంప్రదించండి.
డీటీహెచ్‌లో సాక్షి ప్రసారాల కోసం: 1456 | 2449 | airtel 907 | SUN 184
ఇంటర్నెట్‌లో సాక్షి ప్రసారాల కోసం: youtube.com/SakshiNews | Jio Fiber | Xstream
సత్యమేవ జయతే

బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు

ఇద్దరు మావోయిస్టుల మృతి

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. అక్కడి ఎస్పీ జితేంద్రకుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం..బీజాపూర్ జిల్లా జంగ్లా పోలీస్‌స్టేషన్ పరిధి నేషనల్‌పార్క్ అటవీ ప్రాంతంలోని ఇంద్రావతి నదీతీరంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో డీఆర్‌జీ, కోబ్రా, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో తారసపడిన మావోయిస్టులు కాల్పులు జరుపుతూ పారిపోతుండగా, వారిని వెంబడిస్తూ బలగాలు సైతం కాల్పులు జరిపారు. దీంతో ఇద్దరు మావోలు మృతి చెందారు. మృతులు బైరాంఘడ్ ఏరియా కమిటీ సభ్యులు మాడ, జామ్లీగా గుర్తించారు. అయితే, పలువురు మావోయిస్టులు తప్పించుకున్నారని భావిస్తూ ఆ ప్రాంతంలో కూంబింగ్ ముమ్మరం చేశారు.

ఏకే 47తో డీవీసీఎం లొంగుబాటు

కాంకేర్ జిల్లాలో డివిజనల్ కమిటీ మెంబర్ మాసే బార్సే ఏకే 47 తుపాకీతో కాంకేర్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎదుట లొంగిపోయింది. ఆమె మధ్యవర్తుల ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి జిల్లాలోని చింద్‌పాదర్ గ్రామానికి చేరుకోగా అక్కడి నుంచి ఎస్పీ కార్యాలయానికి చేర్చారు. ఆయుధాన్ని ఎస్పీకి అప్పగించి లొంగిపోయింది. ఆమె 2003 నుంచి దళంలో పని చేస్తుండగా దండకారణ్యం, అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నట్టు ఎస్పీ వెల్లడించారు.

దేవుడా.. ఏంటీ దుస్థితి!

- కల్తీ పాల బాధిత కుటుంబీకుల ఆందోళన
- బాధితుల ఆరోగ్యం నేటికీ విషమమే
- 8 మందికి వెంటిలేటర్‌పైనే డయాలసిస్
- ల్యాబ్ రిపోర్టులు రాకపోవడంతో నిట్టూరుస్తున్న వైద్యులు
- పాల వ్యాపారి గణేష్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్
- ఈ చర్యలు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూసేందుకేనని ఆరోపణలు

రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య శిబ్బంది

చికిత్స పొందుతున్న బాధితురాలు

సాక్షి, రాజమహేంద్రవరం/కంబాలచెరువు: కల్తీ పాలు తాగి మూత్రపిండాల సమస్యల బారినపడిన వారిలో 8 మంది ఆరోగ్యం ఇప్పటికీ విషమంగానే ఉంది. రాజమహేంద్రవరంలో ఇటీవల జరిగిన కల్తీ పాల ఘటనలో 21 మంది బాధితులను గుర్తించగా.. వీరిలో ఇప్పటికే ఆరుగురు మృతి చెందారు. మరో 15 మంది ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్నారు. కిమ్స్ ఆస్పత్రిలో 8 మంది, రెయిన్‌బో ఆస్పత్రిలో ముగ్గురు, డెల్టా ఆస్పత్రిలో ఇద్దరు, రవిచంద్ర ఆస్పత్రిలో ఒకరు, రవి చైతన్య ఆస్పత్రిలో మరొకరు చికిత్స పొందుతున్నారు. వీరిలో ఒకరిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నట్టు గురువారం విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో వైద్యాధికారులు తెలిపారు. 8 మందిని వెంటిలేటర్‌పై ఉంచి డయాలసిస్ అందిస్తున్నారని, వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వెల్లడించారు. రెయిన్‌బో ఆస్పత్రిలో మూడేళ్లలోపు చిన్నారులు ముగ్గురు చికిత్స పొందుతున్నారు. ఇందులో 5 నెలల చిన్నారికి సైతం డయాలసిస్ చేస్తున్నారు.

కొనసాగుతున్న రక్త నమూనాల సేకరణ

కల్తీ పాల బాధితులను గుర్తించేందుకు వైద్యాధికారులు రక్త నమూనాలు సేకరిస్తున్నారు. 9 వైద్య బృందాలు 110 గృహాలను సందర్శించి 315 రక్త నమూనాలను సేకరించామని కలెక్టర్ కీర్తి సీఎంతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. 14 సర్వైలైన్స్ బృందాల ద్వారా 957 కుటుంబాలను ప్రతిరోజూ స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు.

నివేదికలు ఎప్పుడొస్తాయో

కల్తీ పాల బాధితుల్లో 12 మంది నుంచి రక్తం, ముగ్గురి నుంచి మూత్ర నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం తిరుపతి ఐఐటీకి పంపారు. ఆ నివేదికలు గురువారం సాయంత్రానికి వస్తాయని అధికారులు వెల్లడించారు. ఇప్పటికీ రాకపోవడంతో బాధితుల్లో ఆందోళన నెలకొంది.

ప్రత్యేక ఇంజెక్షన్ల వినియోగం ఎప్పుడో?

ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజ్ సూచనల మేరకు ముంబై నుంచి 50 ప్రత్యేక ఇంజెక్షన్లు తెప్పించారు. వాటిని వినియోగించాలంటే రక్తం, పాల నివేదికలు ల్యాబ్ నుంచి రావాల్సి ఉంది. వీటిని పంపించి ఐదు రోజులు దాటుతున్నా నేటికీ రాలేదు. మరో మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని వైద్యాధికారులు చెబుతున్నారు. ప్రత్యేక ఇంజెక్షన్లను వినియోగించాలంటే ల్యాబ్ రిపోర్టులు తప్పనిసరి. పాలల్లో ఇథలీన్ గ్లైకాల్ కలిసి ఆస్పత్రి పాలైన బాధితులకు మాత్రమే ఈ ఇంజెక్షన్లు ఇస్తారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారిలో క్రియాటినిన్, యూరియా అవశేషాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. వాటిని డయాలసిస్ చేస్తున్న వారికి వినియోగిస్తామని వైద్యులు వెల్లడించడమే తప్ప.. నేటికీ వాడిన దాఖలాలు లేవు.

గణేష్ కస్టడీ కోరుతూ పిటిషన్

పాల వ్యాపారి గణేష్‌ను అరెస్టు చేసిన పోలీసులు జడ్జి ఎదుట హాజరుపరచడంతో న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దీంతో అతడిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. గణేష్‌ను 5 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ జిల్లా పోలీసులు రాజమహేంద్రవరం న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. దీనిపై ఇంకా నిర్ణయం వెలువడలేదు. ఇప్పటికే 2 రోజులపాటు పోలీసుల వద్ద ఉన్న గణేష్‌ను ఏం విచారించారో అంతుచిక్కని రహస్యంగా ఉంది. విచారణలో కల్తీపాల నిజాలు రాబట్టారా?, నిజాలు నిగ్గుతేలి ఉంటే ఎందుకు బహిర్గతం చేయడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ చర్యలు గణేష్‌ను కాపాడేందుకు, ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూసేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగమేనని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.

సర్వే నివేదికలో పేజీల మాయంపై హైకోర్టు అనుమానం

స్వయంగా హాజరై వివరణ ఇవ్వండి

చిత్తూరు డీఎఫ్ఓ, ఫారెస్ట్ రేంజ్ అధికారికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: బోయకొండ రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు వివాదంపై రెవెన్యూ, అటవీ, మైనింగ్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికలో కొన్ని పేజీలు కనిపించకపోవడంపై హైకోర్టు అనుమానం వ్యక్తం చేసింది. మొత్తం 20 పేజీల ఉమ్మడి సర్వే నివేదిక ఉండగా, తమకు సమర్పించిన అఫిడవిట్‌కు కేవలం మొదటి, చివరి రెండు పేజీలను మాత్రమే జత చేసి ఉండడంపై అధికారుల వివరణ కోరింది. చిత్తూరు జిల్లా డీఎఫ్ఓ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల వ్యక్తిగత హాజరుకు ఆదేశాలిచ్చింది. మార్చి 3న స్వయంగా తమ ముందు హాజరై వివరణ ఇవ్వాలని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం చంద్రమాకులపల్లి గ్రామ పరిధిలోని 2.880 హెక్టార్ల విస్తీర్ణంలో మైనింగ్ పనులను నిలిపివేయాలని పలమనేరు మైన్స్ అండ్ జియాలజీ అధికారి ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సూర్య రాక్స్ సంస్థ యజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు డీఎఫ్ఓ కౌంటర్ దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా న్యాయస్థానం డీఎఫ్ఓ దాఖలు చేసిన కౌంటర్‌ను పరిశీలించింది. మొత్తం 20 పేజీల ఉమ్మడి సర్వే నివేదిక ఉండగా, తమకు సమర్పించిన అఫిడవిట్‌కు కేవలం మొదటి, చివరి రెండు పేజీలను మాత్రమే జత చేసి ఉండడంపై అనుమానం వ్యక్తం చేసిన న్యాయస్థానం అధికారుల వివరణ కోరుతూ వారి వ్యక్తిగత హాజరుకు ఆదేశాలు జారీ చేసింది.

ఫొటో కోసం వెళ్లి.. మృత్యుఒడిలోకి

మృతి చెందిన స్వప్నిల్ చౌహాన్

కొమ్మాది: బీచ్‌లో ఫొటో దిగుదామని వెళ్లి ప్రమాదవశాత్తు పర్యాటకుడు మృతి చెందిన ఘటన విశాఖలోని రుషికొండ బీచ్‌లో చోటు చేసుకుంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన నలుగురు స్నేహితులు గురువారం రుషికొండ బీచ్‌కు వచ్చారు. ఇక్కడ కాసేపు సరదాగా గడిపి సమీప బీచ్ (బేపార్క్)కు చేరుకున్నారు. దగ్గరలో ఉన్న రాళ్లపై ఫొటో తీసుకుందామని వెళ్లారు. ఈ క్రమంలో స్వప్నిల్ చౌహాన్(25) రాళ్లపై నిలుచుని ఫొటో దిగుతుండగా కాలుజారి సముద్రంలో పడిపోయాడు. గమనించిన స్నేహితులు లైఫ్‌గార్డ్స్‌కు సమాచారమిచ్చారు. మెరైన్ పోలీసులు చౌహాన్‌ను వెంటనే తీరానికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమించడంతో దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించించారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

30 రోజుల్లోగా రూ.15 లక్షలు చెల్లించండి

పల్లెలకు వెళ్లని మెడికోలకు కర్ణాటక సర్కారు నోటీసులు

శివాజీనగర: కర్ణాటకలో ప్రభుత్వ కోటాలో సీట్లు పొందిన ఎంబీబీఎస్ విద్యార్థులు తప్పనిసరిగా గ్రామీణ సేవలు చేయాలనే నిబంధన ఉంది. దీనిని అతిక్రమించినవారికి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. రూ.15 లక్షల జరిమానా చెల్లించాలంటూ ఏకంగా 208 మంది మెడికోలకు నోటీసులు జారీ చేసింది. వీరు ఏడాది కిందట పట్టా పొంది గ్రామీణ వైద్య సేవలకు ఒక్కరోజు కూడా హాజరు కాలేదని గుర్తించి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటీసులు పంపింది. 30 రోజుల్లోగా జరిమానా చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Jagati Publications Limited, Sakshi Press, Sy.No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. A.P., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

మౌలిక సదుపాయాలతో మెరుగైన సేవలు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

సాక్షి, అమరావతి: మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వీలు కలుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. ఏపీఎస్ఈబీ ఇంజినీర్స్ అతిథి గృహం నిర్మాణానికి విజయవాడలో గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. సమావేశ మందిరం ఏర్పాటు ద్వారా సాంకేతిక చర్చలు, సదస్సులు, చర్చా వేదికలు వంటి కార్యక్రమాలు నిర్వహణకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి త్వరలోనే వినియోగంలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు, ఏపీఎస్ఈబీ అధ్యక్షుడు ఎన్.సామ్యూయెల్, ప్రధాన కార్యదర్శి కె.నాగప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు కె. వెంకటరామారావు, అదనపు ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు పాల్గొన్నారు.

మద్యం అక్రమ కేసులో ముప్పిడి అవినాష్‌రెడ్డికి రిమాండ్

విజయవాడ లీగల్ : అన్యాయంగా ఇరికించిన మద్యం అక్రమ కేసులో ఏ–7 నిందితునిగా వున్న ముప్పిడి అవినాష్ రెడ్డి అలియాస్ సుమిత్‌కు ముందస్తు బెయిల్ రాకపోవడంతో గురువారం అతనే స్వయంగా సిట్ కార్యాలయానికి వచ్చాడు. విచారణ అనంతరం పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయస్థానంలో హాజరు పరిచారు. న్యాయమూర్తి అతనికి ఒక రోజు రిమాండ్ విధిస్తూ.. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు. అనంతరం అవినాష్‌ను గుంటూరు జైలుకు తరలించారు.

నకిలీ మద్యం కేసులో సెంథిల్‌కు కస్టడీ

నకిలీ మద్యం కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న సిపి సెంథిల్‌ను వచ్చే నెల 1, 2 తేదీల్లో రెండు రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తూ ఎక్సైజ్ న్యాయమూర్తి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఇదే కేసులో జోగి రమేష్, జోగి రాముల బెయిల్‌ను రద్దు చేయాలని దాఖలైన పిటీషన్‌పై విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

నేడు ఆయేషామీరా అవశేషాలకు అంత్యక్రియలు

తెనాలిరూరల్: సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్యకేసును సీబీఐ కోర్టు ఇటీవల మూసివేయడంతో ఆమె అవశేషాలకు శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆయేషా మీరా మృతదేహానికి 2019లో రెండోసారి పోస్టుమార్టం నిర్వహించారు.వైద్యుల అభిప్రాయం తీసుకున్న అనంతరం ఆమె అవశేషాలను సీబీఐ కోర్టు ముందు ఉంచారు. ఈ నెల 20న కేసు మూసివేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. కాగా తమ కుమార్తె అవశేషాలను అప్పగించాలని ఆయేషా తల్లిదండ్రులు షంషద్‌బేగం, ఇక్బాల్‌బాషా కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 27న ఉదయం తల్లిదండ్రులు, సీబీఐ దర్యాప్తు అధికారి కోర్టు ముందు హాజరు కావాలని న్యాయమూర్తి ఆదేశించారు.భద్రత నడుమ గౌరవప్రదంగా అంత్యక్రియలు జరిగేలా చూడాలని సూచించారు. ఆమేరకు శుక్రవారం కోర్టులో పంచనామా జరిపిన అనంతరం అవశేషాలను స్వస్థలమైన తెనాలికి తరలించనున్నారు. చెంచుపేటలోని కబరిస్తాన్‌లో అవశేషాలకు అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఇందుకోసం పోలీసులు భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎడారి దేశాల్లో..
మన్యం సుగంధాలు

పచ్చి పసుపు, అల్లంను శుభ్రం చేస్తున్న గిరి మహిళలు

మన్యం నుంచి అరబ్ దేశాలకు ఎగుమతి చేస్తున్న వైఎస్సార్ కడపకు చెందిన వ్యాపారి

గిరి రైతుల నుంచి అల్లం కిలో రూ.35, పచ్చి పసుపు కిలో రూ.20కు కొనుగోలు

విశాఖ మన్యం గిరిజన రైతులు పండించే సేంద్రియ పంటలకు అంతర్జాతీయంగా రెక్కలొస్తున్నాయి. ఇప్పటివరకు కేవలం ఎండిన పసుపు కొమ్ములకే పరిమితమైన మార్కెట్, ఇప్పుడు సరికొత్త పుంతలు తొక్కుతోంది. గిరిజన రైతుల శ్రమను తగ్గిస్తూ, పచ్చి పసుపునే నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు కడపకు చెందిన ఓ యువ వ్యాపారి నడుం బిగించారు. దీంతో అటు రైతులకు లాభసాటి ధర, ఇటు స్థానిక గిరిజనులకు స్థానికంగా ఉపాధి లభిస్తోంది.

- మూడు కిలోల చొప్పున స్థానికంగా ప్యాకింగ్
- ముంబై తరలింపు
- అక్కడ నుంచి కంటైనర్‌లో దుబాయ్‌కు ఎగుమతి
- గిరిజన రైతులకు తగ్గిన శ్రమ

సాక్షి, పాడేరు: అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేసే ఆర్గానిక్ పసుపు, అల్లానికి దుబాయ్‌తో పాటు అరబ్ దేశాల్లో భారీ డిమాండ్ నెలకొంది. సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎండిన పసుపు కొమ్ములు, పసుపు పొడిని ఎక్కువగా వినియోగిస్తారు. అయితే, అరబ్ దేశాల్లో పచ్చి పసుపు వినియోగం అధికంగా ఉండటాన్ని వైఎస్సార్ కడపకు చెందిన ఒక యువ వ్యాపారి గుర్తించారు. దీంతో మన్యం గిరిజనుల నుంచి నేరుగా పచ్చి పసుపు, అల్లాన్ని కొనుగోలు చేస్తూ విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

ధరల వివరాలు..

పచ్చి పసుపు: ప్రస్తుతం గిరిజన రైతుల నుంచి కిలో రూ. 20 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా 8 కిలోల పచ్చి పసుపును ఉడకబెట్టి ఆరబెడితేనే ఒక కిలో ఎండు పసుపు వస్తుంది. సంతల్లో ఎండు పసుపు కిలో రూ. 135 వరకు పలుకుతోంది. పచ్చి పసుపును నేరుగా అమ్మడం వల్ల రైతులకు ఉడకబెట్టే, ఆరబెట్టే శ్రమ తగ్గడమే కాకుండా ఆర్థికంగానూ మంచి లాభం చేకూరుతోంది.

అల్లం: కిలో అల్లం రూ. 35 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దుబాయ్ మార్కెట్‌లో పచ్చి అల్లానికి ఉన్న విపరీతమైన డిమాండ్ గిరిజన రైతులకు వరంగా మారింది.

సాధారణంగా పసుపును ఉడకబెట్టి, ఆరబెట్టి అమ్మడం గిరిజన రైతులకు పెద్ద శ్రమతో కూడుకున్న పని. కానీ, అరబ్ దేశాల్లో పచ్చి పసుపునకు ఉన్న డిమాండ్‌ను గమనించిన యువ వ్యాపారి నేరుగా పొలాల నుంచే పచ్చి పంటను సేకరిస్తున్నారు. హుకుంపేట మండలం కేంద్రంగా జరుగుతున్న ఈ సరికొత్త వాణిజ్యం, మన్యం పసుపు ఘాటును ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోంది.

ఎగుమతి ఇలా..

హుకుంపేట మండలం బర్మన్‌గూడ కేంద్రంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు 15 టన్నుల పచ్చి పసుపు, 15 టన్నుల అల్లాన్ని సేకరించారు. వీటిని శుభ్రం చేసి 3 కిలోల చొప్పున ప్యాక్ చేస్తున్నారు. ఈ 30 టన్నుల నిల్వలను ముంబైలోని కోల్డ్ స్టోరేజీలకు తరలిస్తున్నారు. అక్కడ నుంచి నౌకల ద్వారా దుబాయ్‌కు ఎగుమతి చేస్తారు.

గిరిజనులకు స్థానిక ఉపాధి : ఈ వ్యాపారం వల్ల సుమారు 60 మంది గిరిజన కూలీలకు స్థానికంగానే ఉపాధి లభిస్తోంది. సేకరించిన పంటను మట్టి లేకుండా కడిగి, ప్యాకింగ్ చేసే పనుల కోసం వీరికి రోజుకు రూ. 400 చొప్పున కూలి చెల్లిస్తున్నారు.

ఏజెన్సీ అల్లం, పసుపునకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

పాడేరు ఏజెన్సీలో గిరిజనులు పండించే ఆర్గానిక్ పసుపు, అల్లానికి దుబాయ్‌లో విపరీతమైన క్రేజ్ పెరిగింది. పచ్చి పసుపును నేరుగా సేకరించి ముంబై మీదుగా విదేశాలకు తరలిస్తున్నారు. దీనివల్ల రైతులకు మంచి ధర దక్కడమే కాకుండా, స్థానికంగా చాలా మంది గిరిజనులకు ఉపాధి లభిస్తోంది. గిరిజన రైతుల కష్టానికి అంతర్జాతీయ గుర్తింపు దక్కడం విశేషం.

ఎగుమతికి సిద్ధం చేసిన పచ్చి పసుపు ప్యాకెట్లు

అల్లం, పసుపు ప్యాకింగ్ చేస్తున్న గిరిజన మహిళలు

అరబ్ దేశాల్లో భలే డిమాండ్

పచ్చి పసుపు, అల్లానికి దుబాయ్‌తో పాటు అరబిక్ దేశాల్లో అధిక డిమాండ్ ఉంది. పచ్చి పసుపునే అక్కడ ప్ర జలు వినియోగిస్తారు. ఆర్గానిక్ అల్లానికి డిమాండ్ ఉంది. తొలిసారిగా మన్యంలో పచ్చి పసుపు, అల్లంను గిరిజన రైతులనుంచి గిట్టుబాటుకు కొనుగోలు చేస్తున్నాం. ఇకపై నిరంతరం పసుపు, అల్లం దుబాయ్‌కు ఎగుమతి చేస్తాం.

– టి.రెడ్డి కల్యాణం, ఎండీ, డ్రై మాక్స్ ఆగ్రో ఎంటర్‌ప్రైజెస్, వైఎస్సార్ కడప

చామంతి అందాలు

విరబూసిన చామంతి పూలు

పూలను కోస్తున్న కూలీలు

మార్కెట్‌కు తరలించేందుకు రాసిగా పోసిన పూలు

సంప్రదాయ పంటల సాగుతో నష్టాలు చవి చూసిన అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నాయనపల్లి క్రాస్‌కు చెందిన పలువురు రైతులు చామంతి పూల సాగు చేపట్టారు. ఇందు కోసం ప్రత్యేకంగా విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసుకుని దిగుబడులు పెంచారు. వివిధ రంగుల్లో విరబూసిన పూలు అటుగా వెళుతున్న వారికి కనువిందు చేస్తున్నాయి. పూల దిగుబడిని జిల్లా కేంద్రంతో పాటు బెంగళూరు, హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడ, నరసారావుపేట, గుంటూరు, నెల్లూరు ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు రైతులు తెలిపారు. అయితే మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం

జంతుప్రేమ

అన్నీ తెలిసిన మనిషి అహంకారానికి బానిసగా మారి బంధువులు, బంధాలకు పాతరేస్తున్నాడు. ఎటువంటి జ్ఞానం లేని మూగజీవాలు మాత్రం ప్రేమాభిమానాలు పంచుతున్నాయి. దీనికి ఈ చిత్రమే నిదర్శనం. విజయనగరం జిల్లా రేగిడి లక్ష్మీపురం గ్రామానికి చెందిన రాము మేకలమందలోని ఓ మేక ఇలా తన పిల్లలతో పాటు ఒక కుక్కపిల్లను కూడా సాకుతోంది. రాము తన మేకల మందకు కాపలాగా ఉంటుందని ఒక కుక్కపిల్లను తెచ్చి పెంచుతున్నాడు. ఈ శునకానికి ఒక మేక ఇలా పాలిచ్చి, లాలించి జంతుప్రేమను చాటుతోంది.

– రేగిడి

కనుమరుగై కాదు.. కంటిపాపగా ఉందాం!

మనసులు విరిగితే మాటలు కలపాలి
కోపాలు పెరిగితే కాస్తంత సమయం ఆగాలి

రాయవరం: రెండు మనసులు.. మూడు ముళ్లు.. ఏడడుగులతో ఆరంభమయ్యే దాంపత్య జీవితం కలకాలం పచ్చగా ఉండాలనే అందరూ ఆకాంక్షిస్తారు. పరిస్థితుల ప్రభావం, మనస్పర్థలు వంటివి ఆ పచ్చని సంసారాలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. కొన్ని సందర్భాలలో క్షణికావేశంలో హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతూ నూరేళ్ల జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. తమపై ఆధారపడిన పిల్లలు, తల్లిదండ్రులు ఏమైపోతారో అనే ఆలోచించకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఇటువంటి ఘటనలు ఎక్కువైపోతున్నాయి. భర్తను భార్యో, భార్య భర్తనో చంపడమో లేదా చంపించడమో జరుగుతున్నాయి. మనిషి నైతిక విలువలను మరచి దిగజారిపోతున్నాడు. అలా కాకుండా సమస్యను సానుకూలంగా ఆలోచించి నా మనిషేకదా అనుకుంటే సగం పరిష్కారం అయినట్టే. ఆ తరువాత మనసులు నెమ్మదించి మాటలు కలిసి చిలక పలుకులతో చర్చించుకుంటే మళ్లీ ఆ పాత రోజులు నిత్య నూతనాలవుతాయి.

అనుమానం పెనుభూతమై

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం రంగాపురంలో ఒకడు తన భార్యను ఈ నెల 19న హత్య చేశాడు. దీంతో వారి చిన్నారులు తల్లిలేని వారయ్యారు. అలాగే ఈ నెల 17న ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో మరొకడు అనుమానం పెనుభూతమై భార్యపై కత్తితో దాడి చేశాడు.

సమస్యలు ఎదురైనప్పుడు వీరిని సంప్రదించవచ్చు

గృహ హింస నిరోధక చట్టం (2006): మహిళలను శారీరకంగా హింసించడం, గాయపర్చడం, ప్రాణాలకు హాని తలపెట్టడం, మాటలతో మానసికంగా ఒత్తిడి పెంచడం తదితర ఇబ్బందులకు గురిచేస్తే గృహ హింస అవుతుంది. ఇలాంటి సమయంలో బాధిత మహిళ నేరుగా మేజిస్ట్రేట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఉచితంగా న్యాయసేవలు : కుటుంబాల్లో గొడవలు, వివాదాలను పరిష్కరించుకునేందుకు ఉచిత న్యాయ సేవలు పొందవచ్చు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ సేవలు పొందే అవకాశం కల్పిస్తున్నారు.

వన్‌స్టాప్ సెంటర్ : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల కోసం కాకినాడ, అమలాపురంలో వన్‌స్టాప్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఇక్కడ భార్యభర్తలకు కౌన్సెలింగ్ ఇస్తారు. గృహ హింసకు పాల్పడితే శిక్షలు, చట్టాలు తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు. బాధిత మహిళలకు తాత్కాలికంగా షెల్టర్ ఇస్తారు.

విషాదాంతాలు కాదు.. విరహాంతాలే ముద్దు • లేకుంటే పిల్లల జీవితాలపై ప్రభావం

వన్‌స్టాప్ సెంటర్ నంబరు : 181 | **పోలీస్ హెల్ప్‌లైన్ : 112**

గొడవలకు కారణాలివీ..

- పని ఒత్తిడిలో భాగస్వామితో సమయం కేటాయించకపోవడం. తమను నిర్లక్ష్యం చేస్తున్నారనే భావనతో మొదలైన గొడవలు దంపతుల మధ్య అగాధాన్ని సృష్టిస్తున్నాయి.
- ఎవరికి వారే గొప్ప అనుకునే స్వభావం. చిన్న సమస్యలకు కూడా ఒకరిపై ఒకరు కోపాలు పెంచుకోవడం.
- ఆర్థిక పరిస్థితులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. వ్యాపారాల్లో నష్టాలు, అనుకోని ఘటనలతో అప్పుల పాలవడం, వాటిని తీర్చే మార్గంలేక ఇంట్లో వారిపై కోపం చూపడం.
- సామాజిక మాధ్యమాలు, ఇతర పరిచయాలు వివాహేతర సంబంధాలకు దారితీయడం.
- ఇంట్లో కుటుంబ కలహాలు.. తల్లిదండ్రులు, అత్తామామలను సరిగా చూసుకోక పోవడం.
- సెల్‌ఫోన్‌లో మాట్లాడినా, ఇతరులతో మాట్లాడుతున్నా భార్య లేదా భర్తపై అనుమానాలు పెంచుకోవడం.
- ఇద్దరి మధ్య సమన్వయం లేక పోవడం.

పరిష్కారాలు ఇలా

- సమస్య ఎదురైనపుడు సమన్వయం అవసరం. కోపాలు తగ్గించుకోవాలి. గొడవ సద్దుమణిగేలా ఎవరూ తగ్గక పోవడం..
- ఒకరినొకరిపై ప్రేమభావం కలిగేలా బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం.. ఇద్దరం సమానమనే భావన కలిగి ఉండాలి.
- ఆదాయ, ఖర్చులు ఇద్దరికి తెలిసే ఉండాలే చూసుకోవాలి.
- జీవిత భాగస్వామి ప్రవర్తనకు తగినట్లుగా నడుచుకుంటూ.. ఒకరినొకరు అర్థం చేసుకోవాలి.. వేర్వేరు కాదు.. ఒకటే అనే భావన ఇద్దరిలో కలగాలి.
- పిల్లలతో విహార యాత్రకు వెళ్తే మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఒత్తిడిని దూరం చేసుకోవచ్చు.

బాధితులు ముందుకు రావాలి

క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాలపై ప్రభావం చూపుతున్నాయి. దంపతుల కలహాలు, గృహహింస తదితర బాధితులు ముందుకు వచ్చి, పోలీసుస్టేషన్లను సంప్రదించాలి. కుటుంబ సమస్యలతో వచ్చిన భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. సమస్య పరిష్కారం కాకుంటే కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.

– డి.సురేష్‌బాబు, ఎస్సై, రాయవరం

సానుకూల దృక్పథం అవసరం

జీవన విధానంలో మార్పులు వచ్చాయి. సమస్య చిన్నదే అయినా వ్యతిరేక ఆలోచనలతో ఉంటున్నారు. పరిష్కార మార్గాల వైపు కాకుండా సహనం కోల్పోయి విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నారు. పాజిటివ్ థింకింగ్ అలవర్చుకోవాలి. ఇంటికి వచ్చిన వెంటనే కుటుంబ సభ్యులతో అధిక సమయం గడపాలి.

– డాక్టర్ సౌమ్య పసుపులేటి, సైకియాట్రిస్ట్, ఏరియా ఆస్పత్రి, అమలాపురం

ప్రశాంతంగా ఆలోచించాలి

సమస్యలు ఎదురైనప్పుడు మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి. నేర సంబంధ ఘటనలను పదేపదే చూడటం మానసిక స్థితిపై ప్రభావం చూపుతుంది. మద్యానికి బానిసైన వారిలో మానసిక స్థితి లోపించి భార్యలపై అనుమానాలు వ్యక్తమవుతాయి. ఇదే గొడవలకు, అనర్థాలకు దారి తీస్తాయి.

– డాక్టర్ అఖిలేంద్ర శ్రీనివాస్, సైకియాట్రిస్ట్, డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్, రాజమహేంద్రవరం



మహిళా రైతులకు సౌర శక్తి!

వ్యవసాయంలో గుదిబండగా మారిన పాత పద్ధతులను వదిలించుకొని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే చిన్న సన్నకారు రైతులు, ముందడుగు వెయ్యటం అంత తేలిక కాదు. కానీ, ఒక ఉత్తరప్రదేశ్ గ్రామానికి చెందిన మహిళా రైతులు సాగు నీరు తోడటానికి డీజిల్ ఇంజన్లకు బదులుగా సమష్టిగా సోలార్ పంపు వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. అధికాదాయం వచ్చే పంటలపై దృష్టి సారించటంతో పాటు నీటి పారుదల ఖర్చును సగానికి తగ్గించుకుంటున్నారు.

● ● సాగు నీటి కోసం సౌరశక్తిని వాడుతూ సాధికారత చాటుతున్న మహిళా రైతులు ● ●

డీజిల్ ఇంజన్లతో పంటలకు నీరు పెట్టటం రైతులకు చాలా ఖరీదైన, నిర్వహణ కష్టతరమైన, కాలుష్యకారకమైన పని. ఇది గుర్తించిన ఉత్తరప్రదేశ్ మహిళా రైతులు నీటిపారుదల కోసం డీజిల్ ఇంజన్లకు స్వస్తి చెప్పి సౌరశక్తితో నడిచే పంపు హౌస్‌ను ఏర్పాటు చేసుకున్నారు. పనిలో పనిగా అధిక విలువ కలిగిన పంటలను పండిస్తూ అధికాదాయం పొందుతున్నారు. పనిలో పనిగా నీటిపారుదల ఖర్చును సగానికి సగం తగ్గించుకున్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలోని రాంవాపూర్ గ్రామంలో మహిళా రైతుల బృందం ఎండను ఉపయోగించుకొని సాగు నీటి సమస్యకు పర్యావరణహితమైన మార్గం కనుగొంది. ఉమ్మడి సౌరశక్తి నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సోలార్ పంపు ప్రయోజనాలు చాలా ఉన్నాయి. సాగు నీటిపారుదల ఖర్చు తగ్గటం, వ్యవసాయంలో సౌలభ్యం పెరగటం, వాయు కాలుష్యాన్ని తగ్గించటం వంటి ప్రయోజనాలు సాధించారు.

సౌర విద్యుత్‌తో నడిచే నీటి పంపు వ్యవస్థను ఈ మహిళా రైతుల బృందం కోసం 2023 డిసెంబర్‌లో ఇండస్లాండ్ బ్యాంక్ మద్దతుతో ఆగా ఖాన్ ఫౌండేషన్ ద్వారా ఫ్లాగ్‌షిప్ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కింద ఏర్పాటు చేశారు. మహిళా రైతులు 'గంగా సించాయ్ వికాస్ సమితి' బ్యానర్ కింద దీన్ని నిర్వహిస్తున్నారు. సౌర నీటిపారుదల వ్యవస్థ 20.6 ఎకరాల విస్తీర్ణంలో పంటలకు నిరంతరాయంగా సాగు నీటిని అందిస్తోంది. దీని వల్ల 19 చిన్నకారు రైతుల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి. వారు ఇప్పుడు సాంప్రదాయ మొక్కజొన్న, గోధుమ పంటలతో పాటు పుదీనా, కాకర, అరటి, ముల్లంగి, బెండ వంటి అధిక విలువ కలిగిన కూరగాయ పంటలు పండించగలుగుతున్నారు.

ఈ ప్రాజెక్ట్ నీటిపారుదల ఖర్చులను 50 శాతానికి పైగా తగ్గించింది. సాగు నీటి మీటర్ ఏర్పాటైంది. ప్రతి రైతు తమ పొలానికి ఎంత నీరు వాడుతున్నదీ ఇది నమోదు చేస్తుంది. ఒక యూనిట్ లేదా 1,000 లీటర్ల నీటిని రూ. 2 ఖర్చుతో అందిస్తారు. అక్కడి స్థానిక పరిస్థితుల్లో ఒక ఎకరానికి 2,50,000–3,00,000 లీటర్ల నీరు అవసరం. దీని మొత్తం ఖర్చు రూ. 500–600 అవుతుంది. 'గతంలో, డీజిల్‌తో నడిచే పంపులు నడపడానికి రూ. 1,000–1,250 వరకు ఖర్చయ్యేద'ని ఒక మహిళా రైతు దేవి (60) అన్నారు సంతోషంగా. ఆమె కుటుంబం జీవనోపాధి కోసం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడింది.

గంగా సించాయ్ వికాస్ సమితి కమిటీ అధ్యక్షురాలుగా ప్రేమ్‌నందిని దేవి (45) వ్యవహరిస్తున్నారు. సోలార్ పంపు ఆపరేటర్ గదిలో నిలబడి ఆమె ఇలా వివరించారు: 'మా బృందంలో ఇద్దరు మహిళలు నీటి వినియోగ ఛార్జీలను సేకరించి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఈ నిధులను సోలార్ పంపుసెట్ నిర్వహణ, ఈ వ్యవస్థ ఏర్పాటు చేసిన భూమి అద్దె, అలాగే పంప్ ఆపరేటర్ జీతం కోసం మేం ఉపయోగిస్తాం'. ఈ సోలార్ పంపు నిర్వహణ ఖర్చుల కోసం మహిళా రైతులు ఎవరి సహాయమూ అడగటం లేదు.

ఈ ప్రాజెక్ట్ పనితీరుకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి కమిటీ క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తుంది. వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మార్గాలు, పంట దిగుబడి, నష్టాలు, యూనిట్ నిర్వహణ ఖర్చు అవసరాల గురించి వారు చర్చిస్తారు. కుటుంబాల సంక్షేమం, విద్య, జీవనోపాధి సమస్యలపై కూడా మాట్లాడుకొని ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకుంటారు. వారి కుటుంబాల్లోని పురుషులు ఈ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవట్లేదు. గేటు బయట నిలబడి చూస్తారంతే.

అయితే, ఈ మార్పు అంత సులభం కాదు. సాంప్రదాయ డీజిల్‌తో నడిచే పంపు సెట్లను తొలగించడంలో మహిళలే కీలకపాత్ర వహించారు. డీజిల్ పంపులతో నీరు తోడటానికి కుటుంబంలో కనీసం ఒకరు లేదా ఇద్దరు మగ వాళ్ల పనిచేయటం అవసరం. ఇంజిన్‌ను క్రాంక్ చేయడంతో పాటు డీజిల్‌ను సేకరించడం కూడా పురుషుల బాధ్యత. సాంప్రదాయ పంపు సెట్ల నిర్వహణ ఖర్చులూ ఎక్కువే. 20 ఎకరాలకు నీరు తోడితే దాదాపు 1,372 కిలోల వరకు కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు విడుదలవుతాయి. రాంవాపూర్‌లో ఇప్పుడు మూలనపడి ఉన్న ఆయిల్ ఇంజన్లను చూస్తే.. ఒకప్పుడు ఆ గ్రామంలో స్వాతంత్ర్యం లేక నిద్రాణంగా మిగిలిన మహిళలు గుర్తుకొస్తారు. ఇప్పుడు వారే క్రియాశీలంగా ఉన్నారు.

సౌర నీటిపారుదల పథకం విషయంలో తమ కుటుంబ సభ్యుల నుంచి మొదట్లో వ్యతిరేకత వచ్చిందని, ఇది అయ్యేపనేనా అనే సందేహాలను ఎదుర్కొన్నామని కమిటీ సభ్యులు అంటున్నారు. కొంతమంది పురుషులు ఇది ఎక్కువ కాలం నిలవదని నమ్మారు. మరికొందరు మహిళలతో సమావేశాలు నిర్వహించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 'ఈ ప్రయత్నం విజయవంతమైన తర్వాత, ప్రతి ఒక్కరూ ఇది తాము ఊహించినదేన'ని అంటున్నారని రైతు దేవి (65) అన్నారు. 'ఇప్పుడు మా వ్యవసాయానికి డీజిలే కాదు, పురుషుల సహాయమూ అవసరం లేదు' అన్నారామె.

గంగా సించాయ్ సౌర నీటిపారుదల ప్రాజెక్ట్ సభ్యులైన మహిళా రైతులకు మిగులు ఆదాయం రావటంతో వేరే పనుల్లో పెట్టుబడి పెడుతున్నారు. కుష్మా దేవి (54) సోలార్ పంపు నీటితోనే తన సొంత నర్సరీని ప్రారంభించింది. టమోటా, మిరప, పొట్ల, దోస మొదలైన మొక్కల నారును కొబ్బరిపొట్టులో పెంచుతున్నారు. ఒక్కో మొక్క రూ. 5–10కి ఇతర రైతులకు విక్రయిస్తున్నారు.

'ఏదీ అసాధ్యం కాద'ని ప్రేమ్‌నందిని దేవి అనే మరో రైతు అన్నారు. 'మా సమష్టి యాజమాన్యంలో నడిచే సోలార్ నీటి పంపే దీన్ని నిరూపించింది. 'కమిటీలోని ప్రతి ఒక్క మహిళా రైతు ఆత్మ విశ్వాసంతో ఉన్నారు. సమావేశాల్లో మాట్లాడే ఉత్సాహం ఒకప్పుడు ఉండేది కాదు. ఇప్పుడు మాట్లాడేటప్పుడు తమ భర్త పేర్లను సైతం స్వేచ్ఛగా ప్రస్తావించటం వరకు ఎదిగారు. గంగా సించాయ్ వికాస్ సమితి మహిళలు భవిష్యత్ తరాలకు ఒక ఉదాహరణగా నిలుస్తున్నారు. తమ కుటుంబాల సంక్షేమం తాము ఆధారపడిన సహజ వనరుల రక్షణతో ముడిపడి ఉందని వారు గట్టిగా నమ్ముతున్నారు. ఇదే కదూ.. నిజమైన అర్థంలో సాధికారత అంటే?

● మహిళా రైతులు ఏర్పాటు చేసుకున్న సోలార్ పంపు

- నిర్వహణ: పంతంగి రాంబాబు
సాక్షి సాగుబడి డెస్క్

వర్జిన్ కోకోనట్‌తో వండర్స్!

సాధారణ కొబ్బరి తోటను ఒక అద్భుతమైన 'సూపర్ ఫుడ్' ఉత్పత్తి కేంద్రంగా, వ్యవసాయ పర్యాటక స్థలంగా మార్చవచ్చా? నిస్సందేహంగా అంటున్నాడు గోవాకు చెందిన యువ రైతు పారిశ్రామికవేత్త రోహన్. తన తండ్రి నాటిన తోట అది. కొబ్బరి కాయలను మాత్రమే అమ్మే వారు. కరోనా తర్వాత ఈ ఫామ్‌పై దృష్టి సారించిన రోహన్ ఈ తోట రూపు రేఖలు మార్చేశారు. ఐదేళ్లలో తన కలను సాకారం చేసుకున్నారు. కొబ్బరి కాయలు, బోండాలు అమ్మే చోట.. కొబ్బరి పాల నుంచి ప్రత్యేక పద్ధతిలో 'వర్జిన్ కోకోనట్ ఆయిల్'ను ఉత్పత్తి చేసి విక్రయిస్తున్నారు. చెట్టుకు కాసే కాయ నుంచి వర్జిన్ కొబ్బరి నూనె తయారీ వరకు చేసే పనులను స్వయంగా చూడాలనుకునే వారికి ఫామ్ విజిట్‌కు ఆహ్వానిస్తున్నారు. పనిలో పనిగా సంప్రదాయ గోవా గ్రామీణ వంటకాలను రుచిచూపిస్తున్నారు. ఇటు వ్యవసాయ పర్యాటకం, అటు ఆరోగ్యదాయకమైన నూనె ఉత్పత్తితో మంచి ఆదాయం గడిస్తున్న రోహన్ యువ కొబ్బరి 'రైతు పారిశ్రామిక వేత్త'గా ఆదర్శప్రాయుడయ్యారు.

కొబ్బరైనా మరొకటైనా కేవలం పండించి ముడిసరుకుగా అమ్ముజూపితే రైతుకు దక్కేది మార్కెట్ ధరలో కొంచమే. రూపం మార్చి, కొంచెం వ్యాపార దృష్టిని కలిపి అమ్మటం నేర్చుకుంటేనే రైతుకు ఆర్థిక భద్రత, సుస్థిరత చేకూరుతుంది. రైతులు ఆర్థికంగా నిలబెట్టే మెలకువలు బోధించే నిపుణులు చెబుతుండే ఈ సూత్రాన్ని తు.చ. తప్పకుండా పాటించారు రోహన్. మైక్రోబయాలజిస్ట్‌గా శిక్షణ పొందిన రోహన్ ఎంబీఏ పూర్తిచేసి 2021 వరకు బెంగళూరులో వివిధ సంస్థల్లో దశాబ్దానికి పైగా పని చేశాడు. కరోనా తర్వాత కుటుంబానికి చెందిన సంప్రదాయ కొబ్బరి తోటపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి గుణాత్మకమైన మార్పు సాధించారు.

ఉత్తర గోవాలోని ముల్గావ్ అనే గ్రామంలోని ఒక చిన్న కొబ్బరి తోట వారిది. ఆరోగ్య స్పృహతో కూడిన వర్జిన్ కొబ్బరి నూనె బ్రాండ్‌ను నిర్మించాడు. శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసి వర్జిన్ కొబ్బరి నూనెను ఉత్పత్తి చేస్తున్నారు. స్థానికులకు జీవనోపాధిని కల్పిస్తున్నారు. సాధారణ కొబ్బరి కాయలను ఉత్పత్తి చెయ్యటానికి బదులు సమాజానికి ఔషధ గుణాలు కలిగి ఉండే వర్జిన కొబ్బరి నూనెను గౌరవప్రదంగా ఎలా ఉత్పత్తి చేసి లాభదాయకంగా ఎలా అమ్మొచ్చో తెలియజెబుతున్నారు. 'నిదానంగా తయారు చేసిన నిజమైన ఆహారం' గురించి తెలుసుకోవాలనుకునే వారికి చక్కటి వ్యవసాయాధారిత పరిశ్రమను కళ్ల ముందుంచుతున్నారు.

నూనె ఉత్పత్తికి ఆరు గంటలు..

ఆ తోటలో రోహన్ తండ్రి చాన్నాళ్ల క్రితం నాటిన దాదాపు 200 ఎత్తుగా ఎదిగిన కొబ్బరి చెట్లు ఉన్నాయి. 150కి పైగా లేత మొక్కలు న్నాయి. సాధారణ కొబ్బరి నూనె తలకు రాసుకునే నూనెగా, కొన్నిసార్లు వంట నూనెగా ఉపయోగించడానికి మించి ప్రజలకు మేలైన ఆరోగ్యాన్నందించే సూపర్‌ఫుడ్‌గా అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అతను నమ్మాడు. కొబ్బరి పాలతో తయారు చేసే వర్జిన్ కొబ్బరి నూనె రూపంలోకి మార్చటానికి రోహన్ వ్యక్తిగత శ్రద్ధతో కృషి చేశారు. పచ్చి కొబ్బరి నుంచి పాలు తీసిన తర్వాత, ఆ పాల నుంచి ట్రేడ్‌మార్క్ చేసిన 'హాట్ ఎక్స్‌ట్రాక్షన్ యాంటీఆక్సిడెంట్ లాడెన్' పద్ధతిలో పోషకాలు పోకుండా నెమ్మదిగా నూనెను వెలికి తీస్తారు. ఈ ప్రక్రియకు 6 గంటల సమయం పడుతుంది. ఫలితంగా నూనె సహజంగా యాంటీఆక్సిడెంట్లు, లారిక్ ఆమ్లంతో సమృద్ధిగా ఉంటుంది. తల్లి పాలలో ఉండే ముఖ్యమైన కొవ్వు ఆమ్లం, దాని యాంటీమైక్రోబియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది.

మోస్తరు వేడితో నష్టం లేదు

'ఈ ప్రక్రియలో మోస్తరు వేడిని ఉపయోగించటం వల్ల నష్టమేమీ లేదు. విపరీతమైన వేడిని వాడితే నష్టం. స్వచ్ఛతను, విశిష్టతను కాపాడుతూ సూపర్ ఫుడ్‌ని ఉత్పత్తి చేస్తున్నాం' అని రోహన్ వివరించాడు.

ఈ తోటలో దేన్నీ వృథాగా పారెయ్యటం లేదు. కొబ్బరి పొట్టును చెట్ల కింద ఆచ్ఛాదనగా వేస్తున్నారు. ఈ పంట వ్యర్థం తిరిగి మట్టిలోకి చేరుతోంది. కొబ్బరి పెంకులను యాక్టివేటెడ్ కార్బన్‌గా మార్చి తిరిగి వినియోగిస్తున్నారు. నూనె ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే పిప్పితో వర్మీ కంపోస్టు తయారు చేస్తున్నారు. కొబ్బరిలోని ప్రతి భాగం పర్యావరణ వ్యవస్థలో పాత్ర పోషించేలా చూసుకోవడమే లక్ష్యమని రోహన్ చెప్పారు.

రోజూ ఒక చెంచా..

'వర్జిన్ కొబ్బరి నూనె పొట్ట ఆరోగ్యం, జీవక్రియ, కొలెస్ట్రాల్ నిర్వహణకు తోడ్పడుతుంది. దానిలోని యాంటీఆక్సిడెంట్లు, ప్రయోజనకరమైన మీడియం–చైన్ ఫ్యాటీ యాసిడ్ అయిన లారిక్ యాసిడ్ ఇందుకు ప్రధాన కారణం. అందుకే ప్రతి రోజూ ఒక చెంచా వర్జిన్ కొబ్బరి నూనెను తీసుకుంటే ఆరోగ్యం..' అంటారు రోహన్. 'నేను వర్జిన్ కొబ్బరి నూనె తీసే పని చేస్తాను. కొబ్బరి

కాయల నుంచి కొబ్బరి తీసి ముక్కలు చేసి రుబ్బుతాం. అందులో నుంచి తర్వాత పాలు తీస్తాం. ఇది దాదాపు ఆరు గంటల పాటు నెమ్మదిగా జరిగే ప్రక్రియ' అని ఒక కార్మికుడు చెప్పారు.

వ్యవసాయ పర్యాటకం

విలువలకు నిలబడుతూ శ్రద్ధగా ఆరోగ్యదాయకమైన, పోషకవంతమైన వ్యవసాయోత్పత్తులను ఉత్పత్తి చేసే వ్యవసాయ క్షేత్రం పర్యాటక కేంద్రంగా కూడా పేరుగాంచుతుందనటానికి రోహన్ క్షేత్రమే ఉదాహరణ. ఆసక్తి గల వారు బుక్ చేసుకొని 2.5 గంటల వ్యవసాయ ఆధారిత అనుభవాలను చవిచూస్తున్నారు. అతిథులు కొబ్బరి తోటల గుండా నడుస్తూ విషయాలు తెలుసుకుంటారు. చెట్టు నుంచి కాయలు కోయటం దగ్గరి నుంచి నూనె తయారీ వరకు జరిగే పనులన్నిటినీ చూస్తారు. స్థానిక పదార్థాలను ఉపయోగించి గ్రామీణ మహిళలు వండిన సాంప్రదాయ గోవా భోజనంతో ఈ అనుభవం ముగుస్తుంది.

'ఇది ఎక్కువ మందిని ఆకర్షించే పర్యాటకం కాదు. జీరో వేస్ట్ క్షేత్ర నిర్వహణ, ఆరోగ్యదాయకమైన ఆహారంపై సంభాషించడానికి మేం ఒక బ్యాచ్‌లో కొద్ది మందికి మాత్రమే ఆతిథ్యం ఇస్తామ'ని రోహన్ స్పష్టం చేశారు. త్వరలో కొబ్బరితో చిరుతిండ్లను ఉత్పత్తి చెయ్యనున్నామన్నారు. టోక్యోకి చెందిన అంతర్జాతీయ పర్యాటక సంస్థ స్కాల్ ఇంటర్నేషనల్ నుంచి గుర్తింపు దక్కటం ఆనందదాయకమని ఆయన సంబరపడుతున్నారు.

కొత్తగా లైఫ్ సైకిల్ ఫండ్స్

సొల్యూషన్ ఓరియెంటెడ్ ఫండ్స్‌కు గుడ్‌బై

- ఫండ్స్ వర్గీకరణకు సవరించిన కార్యాచరణ

న్యూఢిల్లీ: సొల్యూషన్స్ ఓరియెంటెడ్ ఫండ్స్ విభాగాన్ని సెబీ నిలిపివేసింది. కొత్తగా లైఫ్ సైకిల్ ఫండ్స్‌ను ప్రవేశపెట్టింది. పేరుకు తగ్గట్టు పెట్టుబడుల విధానం ఉండేలా చూడడం, పథకాల పేరుతో అత్యధిక రాబడుల హామీలను నిరోధించడం తదితర లక్ష్యాలతో సెబీ మ్యూచువల్ ఫండ్స్ వర్గీకరణ విషయంలో కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల పథకాలను ఈక్విటీ, డెట్, హైబ్రిడ్, లైఫ్ సైకిల్, ఇతర పథకాలు (ఫండ్ ఆఫ్ ఫండ్, ఇండెక్స్ ఫండ్స్, ఈటీఎఫ్‌లు) పేరుతో మొత్తం ఐదు విభాగాలుగా వర్గీకరించింది. ''ఇన్వెస్టర్లు సులభంగా అర్థం చేసుకునేందుకు, ఒక విభాగంలో అన్ని మ్యూచువల్ ఫండ్స్ సంస్థల మధ్య పథకాల్లో ఏకరూపత కోసం, పేరుకు తగినట్టుగా పథకాలు ఉండేందుకు, పథకం రాబడులను సూచించే విధంగా పథకాలకు పేర్లు లేకుండా చూసేందుకు చర్యలు తీసుకున్నట్టు సెబీ ప్రకటించింది.

సొల్యూషన్ ఫండ్స్

సొల్యూషన్ ఓరియెంటెడ్ ఫండ్స్‌ను తక్షణమే నిలిపివేస్తున్నట్టు సెబీ ప్రకటించింది. ఈ పథకాలకు సంబంధించి కొత్త చందాలు తీసుకోకూడదని స్పష్టం చేసింది. ఈ విభాగంలో ఉన్న పథకాలను, ఇదే మాదిరి పెట్టుబడులు, రిస్క్ ప్రొఫైల్ కలిగిన పథకాల్లో అనుమతి అనంతరం విలీనం చేయాలని పేర్కొంది. విదేశీ సెక్యూరిటీలను ఇకపై ఎంత మాత్రం ప్రత్యేకమైన అసెట్ క్లాస్‌గా పరిగణించరు.

లైఫ్ సైకిల్ ఫండ్స్

కొత్తగా ఓపెన్ ఎండెడ్ లైఫ్ సైకిల్ ఫండ్స్ విభాగాన్ని సెబీ ప్రవేశపెట్టింది. ముందుగా నిర్ణయించిన కాల వ్యవధిపై.. ఈక్విటీ, డెట్, ఇన్విట్, ఈటీసీడీ, బంగారం/వెండి ఈటీఎఫ్‌ల వారీ లక్ష్యం ఆధారిత పథకాలను ఆఫర్ చేయొచ్చు. కాల వ్యవధి ముగియడానికి ముందు నుంచి క్రమంగా ఈక్విటీ పెట్టుబడులను తగ్గించుకుంటూ, డెట్‌కు పెంచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది.

- ఇండెక్స్ ఫండ్స్, ఈటీఎఫ్‌లు తమ నిర్వహణ ఆస్తుల్లో 95 శాతం మేర సంబంధిత సూచీలోనే ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది.
- అలాగే ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్‌వోఎఫ్) అన్నవి వాటి అంతర్లీన ఫండ్‌లోనే 95 శాతం ఇన్వెస్ట్ చేయాలి.
- ఐదేళ్లలోపు గడువు ముగిసే ఫండ్స్‌లో డెట్ పెట్టుబడులు అన్నవి ఏఏ లేదా అంతకంటే మెరుగైన రేటింగ్ సాధనాల్లోనే ఉండాలి.
- ఇకపై మ్యూచువల్ ఫండ్స్ తమ విభాగాల వారీగా పోర్ట్‌ఫోలియో ఓవర్‌ల్యాప్ ఎంత స్థాయిలో ఉందన్నది వెల్లడించాలి. అంటే వివిధ పథకాలు ఒకే కంపెనీ షేర్లలో ఇన్వెస్ట్ చేస్తుంటే, అది ఎంత మేరో తెలియజేయాలి. ఇలా ఈక్విటీ–ఈక్విటీ.. డెట్–డెట్ పథకాల మధ్య పోర్ట్‌ఫోలియో ఓవర్‌ల్యాప్ వివరాలను వెల్లడించాలి.
- దేశీ, విదేశీ, హైబ్రిడ్, డెట్, ఈక్విటీ, కమోడిటీ, థీమ్యాటిక్ విభాగాల్లో పేర్లకు సంబంధించి ప్రామాణిక విధానాన్ని, పరిమితులను తీసుకొచ్చింది. ప్రస్తుత పథకాలకు ఈ నిబంధనలను అమలు చేయడానికి సెబీ ఆరు నెలల సమయం ఇచ్చింది.
- యాక్టివ్ ఫండ్స్ నిబంధనల మేరకు తమ ప్రాధాన్య కేటాయింపులు పోను, మిగిలిన మొత్తం నుంచి 35 శాతాన్ని బంగారం, వెండి ఈటీఎఫ్‌లు, ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లకు కేటాయించుకోవచ్చు.

సులభతరం..

రిటైల్ ఇన్వెస్టర్లు అర్థం చేసుకోవడంలో సంక్లిష్టతను తొలగించి, సులభతరానికి కొత్త నిబంధనలు వీలు కల్పిస్తాయని చాయిస్ వెల్త్ సీఈవో నికుంజ్ సరాఫ్ పేర్కొన్నారు.

సెడెమాక్ మెకట్రానిక్స్ @రూ. 1,287-1,352

- మార్చి 4–6 మధ్య పబ్లిక్ ఇష్యూ
- రూ. 1,087 కోట్ల సమీకరణకు సై



న్యూఢిల్లీ: ఆటో విడిభాగాల కంపెనీ సెడెమాక్ మెకట్రానిక్స్ పబ్లిక్ ఇష్యూకి రూ. 1,287–1,352 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూ వచ్చే నెల(మార్చి) 4న ప్రారంభమై 6న ముగియనుంది. దీనిలో భాగంగా కంపెనీ ప్రమోటర్లు మనీష్ శర్మ, అశ్వనీ అమిత్ దీక్షిత్‌సహా ప్రస్తుత ఇన్వెస్టర్లు 80,43,300 ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్లకు 2న షేర్లను ఆఫర్ చేయనుంది. వెరసి ఇష్యూ ద్వారా ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు ఉమ్మడిగా రూ. 1,087 కోట్లు సమకూర్చుకోనున్నారు. కంపెనీ ప్రధానంగా పవర్‌ట్రెయిన్ కంట్రోల్స్‌తోపాటు.. ఆటోమోటివ్ విడిభాగాలను తయారు చేస్తోంది. అత్యంత క్లిష్టమైన, కీలకమైన ఈసీయూ తదితర విడిభాగాలను ద్విచక్ర, త్రిచక్ర వాహన తయారీ(ఓఈఎం) దిగ్గజాలకు సరఫరా చేస్తోంది. కంపెనీ కస్టమర్లలో టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో, కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్స్, బ్రిగ్స్ అండ్ స్ట్రాటన్ ఎల్ఎల్‌సీ, డీఈఐఎఫ్ ఇండియా తదితరాలున్నాయి. గతేడాది(2024–25) రూ. 658 కోట్ల ఆదాయం, రూ. 47 కోట్ల నికర లాభం ఆర్జించింది. మార్చి 11న లిస్ట్‌కానున్న కంపెనీ రూ. 6,000 కోట్ల మార్కెట్ విలువను ఆశిస్తోంది.

ట్రేడింగ్‌కు కనీస అర్హత ఉండాలి

ఎఫ్అండ్‌వో విభాగంపై ఎన్ఎస్ఈ సీఈవో

ముంబై: డెరివేటివ్స్(ఎఫ్అండ్‌వో)లో పాలుపంచుకునే ఇన్వెస్టర్లకు కనీస అర్హతా ప్రమాణాలు ఉండాలని స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ ఎండీ, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ పేర్కొన్నారు. తద్వారా ఆర్థికంగా బలహీనవర్గాలు లేదా కనీస అవగాహనలేని ప్రజలు స్పెక్యులేషన్‌తో సొమ్మును వృథా చేసుకోకుండా నివారించవచ్చని అభిప్రాయపడ్డారు. నిజానికి ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్(ఎఫ్అండ్‌వో)లో లావాదేవీలు నిర్వహిస్తున్న ట్రేడర్లలో 90 శాతంమంది సొమ్ము నష్టపోతున్నట్లు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ పదేపదే వెల్లడిస్తున్న నేపథ్యంలో చౌహాన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. అంతంతమాత్రం ఆదాయాలు, అవగాహన ఉండే సామాన్య ప్రజానీకం తమ సొమ్మును, వనరులను, ఎనర్జీని స్పెక్యులేషన్‌పై వృథా చేసేందుకు ఏ వర్ధమాన దేశమూ అనుమతించబోదని చౌహాన్ పేర్కొన్నారు. డెరివేటివ్స్ లావాదేవీలు చేయాలంటే కనీస అర్హత ప్రమాణాలు ఉండేలా నిబంధనలు రూపొందించవలసి ఉన్నట్లు ఇక్కడ జరిగిన ఒక సదస్సులో అభిప్రాయపడ్డారు. యూఎస్, సింగపూర్ తదితర దేశాలలో ఉన్న నియంత్రణలతరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో కనీస అవగాహనలేని సామాన్య ప్రజలు డెరివేటివ్స్‌లో లావాదేవీలు నిర్వహించకుండా అడ్డుకోవచ్చని, తద్వారా వారు నష్టపోకుండా నివారించవచ్చని వివరించారు.

ఏఐతో మరిన్ని అవకాశాలు

- కొత్త టెక్నాలజీతో ఉద్యోగాలకేమీ ముప్పు లేదు
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి

ముంబై: కృత్రిమ మేధ (ఏఐ) రాకతో ఉద్యోగాలు పోతాయనే భయపడనక్కర్లేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. దీనితో ఉద్యోగ విధుల స్వభావం మాత్రమే మారుతుందని ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా చెప్పారు. దేశీయంగా ఉద్యోగాలపై ఏఐ ప్రతికూల ప్రభావం గురించి తనకెలాంటి 'ఆందోళన' లేదని ఆయన చెప్పారు. 2000లో వై2కే సమస్య తలెత్తినప్పుడు భారత్‌కి ఎలాగైతే మంచి అవకాశాలు లభించాయో, అదే విధంగా ఇప్పుడు కూడా కొత్త టెక్నాలజీతో కంపెనీలకు మరిన్ని వ్యాపార అవకాశాలు లభించగలవని మంత్రి తెలిపారు. 60 లక్షల ఉద్యోగాలు, 315 బిలియన్ డాలర్ల భారతీయ ఐటీ పరిశ్రమపై ఏఐ ప్రభావం గురించి ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరింత మెరుగ్గా మారడానికి ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. టెక్నాలజీని వినియోగించే కొద్దీ మానవ నైపుణ్యాలు, ప్రతిభావంతుల అవసరం మరింతగా పెరుగుతుందని, తద్వారా కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి వివరించారు. ఏఐతో లాభాలు, ఎగుమతులు పెరుగుతాయని, 23 లక్షలకు పైగా సైన్స్, ఇంజినీరింగ్, టెక్నాలజీ, మ్యాథ్స్ గ్రాడ్యుయేట్స్ వీటిని అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. ఇటీవల కుదుర్చుకున్న తొమ్మిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కోవలోనే ప్రపంచంతో భారత్ మరింతగా అనుసంధానమయ్యేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.

ఏఐ టెక్నాలజీ మార్కెట్లకు మంచిదే

- పర్యవేక్షణ, పారదర్శకత పెరుగుతాయ్
- సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే

న్యూఢిల్లీ: టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)తో పర్యవేక్షణను పటిష్టపరచడం, రిస్క్ నిర్వహణ, పారదర్శకతతో పాటు.. ఇన్వెస్టర్ అవగాహనను సైతం పెంపొందించేందుకు వీలుంటుందని క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తాజాగా పేర్కొన్నారు. కొటక్ ఇన్వెస్టర్ సదస్సు సందర్భంగా దేశ, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లనుద్దేశించి పాండే ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంటే మార్కెట్ నాణ్యత, పాలనా ప్రమాణాలు, సమాచార వెల్లడి, లిక్విడిటీ, సంస్థల బలిమి ద్వారా తదుపరి వృద్ధి ప్రతిఫలిస్తుందని వివరించారు. సప్లై చైన్‌లో మార్పులు, రాజకీయ, భౌగోళిక ఆందోళనలు, వేగంగా మారుతున్న టెక్నాలజీ సవాళ్ల నేపథ్యంలో ప్రపంచ వాతావరణం సంక్లిష్టంగా మారుతున్నదని పాండే పేర్కొన్నారు. వెరసి వృద్ధి అనేది రిటర్నులపైకాకుండా నిలకడ, నమ్మకం(క్రెడిబిలిటీ), వాస్తవిక అంచనాలు తదితరాలకు సంబంధించిన అంశంగా మారుతుందని పేర్కొన్నారు.

ప్రాజెక్టుల్లో జాప్యంతో ఆర్థిక భారం

- రూ.5.52 లక్షల కోట్లు అధిక వ్యయం
- 1,702 ప్రాజెక్టుల పరిస్థితి

న్యూఢిల్లీ: మౌలిక రంగంలో రూ.150 కోట్లకు మించిన ప్రాజెక్టుల్లో జాప్యం కారణంగా ఆర్థిక భారం గణనీయంగా పెరగనుంది. ఈ ఏడాది జనవరి నాటికి రూ.150 కోట్లకు మించిన 1,702 ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతుండగా.. వీటి వాస్తవ నిర్మాణ వ్యయం రూ.33,71,816 కోట్లు. కానీ నిర్మాణంలో జాప్యం కారణంగా వీటి సవరించిన వ్యయం రూ.39,24,534 కోట్లకు పెరిగినట్టు కేంద్ర గణాంకాలు, ప్రణాళికల అమలు శాఖ తెలిపింది. ఈ వివరాలను బుధవారం విడుదల చేసింది. ఈ 1,702 ప్రాజెక్టుల్లో 645 ప్రాజెక్టుల (38 శాతం) కార్యకలాపాల్లో 80 శాతానికి పైనే పురోగతి ఉండగా, 240 ప్రాజెక్టుల పనులు తాజాగా 80 శాతానికి చేరినట్టు తెలిపింది. రవాణా, లాజిస్టిక్స్ రంగంలో అత్యధికంగా 1,180 ప్రాజెక్టులు కొనసాగుతుండగా, వీటి సవరించిన అంచనా వ్యయం రూ.20.65 లక్షల కోట్లుగా ఉంది. రైల్వే శాఖలో 249 ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతుండగా వీటి అంచనా వ్యయం రూ.8.5 లక్షల కోట్లు. బొగ్గు శాఖ పరిధిలో రూ.2.14 లక్షల కోట్ల అంచనాతో 126 ప్రాజెక్టులు నడుస్తున్నాయి. ఆలస్యంగా నడుస్తున్న వాటిల్లో 695 మెగా ప్రాజెక్టులు ఉన్నాయి. ఒక్కో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.1,000 కోట్లు, అంతకుమించి ఉంది. ఇక 1,702 ప్రాజెక్టులపై జనవరి నాటికి రూ.20.02 లక్షల కోట్ల వ్యయం అయింది. అంటే సవరించిన అంచనాల్లో ఇప్పటి వరకు 51 శాతం ఖర్చు చేసినట్టయింది.

ఐక్యూ 15ఆర్ స్మార్ట్‌ఫోన్

ధర రూ. 40,999 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ కొత్తగా 15ఆర్ ఫోన్‌ని ఆవిష్కరించింది. డిస్కౌంట్లు, ఆఫర్లు పోగా ధర రూ. 40,999 నుంచి ప్రారంభమవుతుంది. మార్చి 3 నుంచి అమెజాన్, ఐక్యూ ఈ–స్టోర్, రిలయన్స్ డిజిటల్ స్టోర్స్ మొదలైన వాటిల్లో సేల్ మొదలవుతుంది. ఇందులో 6.59 అంగుళాల డిస్‌ప్లే, స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 5, 7600 ఎంఏహెచ్ బ్యాటరీ, సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ2, ఆండ్రాయిడ్ 16 ఆధారిత ఆరిజిన్ ఓఎస్ 6.0 తదితర ఫీచర్లు ఉంటాయి. 4 ఏళ్ల పాటు సాఫ్ట్‌వేర్, 6 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ లభిస్తాయి.

యస్ బ్యాంక్ ఫారెక్స్ కార్డులతో రూ. 2.5 కోట్ల ఫ్రాడ్

న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్ తమ మల్టీ–కరెన్సీ ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డుల ద్వారా 2,80,000 డాలర్ల (సుమారు రూ. 2.5 కోట్లు) అనధికారిక లావాదేవీలను గుర్తించినట్లు వెల్లడించింది. బుక్‌మైఫారెక్స్ భాగస్వామ్యంతో జారీ చేసిన 5,000 మంది కస్టమర్లకు చెందిన కార్డుల ద్వారా ఫిబ్రవరి 24 తెల్లవారుఝామున ఓ లాటిన్ అమెరికా దేశంలో మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు పేర్కొంది. అసాధారణ స్థాయిలో లావాదేవీలు తిరస్కరణకు గురవుతుండటంతో సిస్టం దీన్ని గుర్తించినట్లు పేర్కొంది. సదరు కస్టమర్లు నష్టపోకుండా ఆ మొత్తాన్ని వెనక్కి రప్పించేలా కార్డ్ నెట్‌వర్క్‌తో కలిసి పని చేస్తున్నట్లు వివరించింది. పటిష్టమైన నియంత్రణ విధానాల కారణంగా 688 అనధికారిక ప్రయత్నాలను సిస్టం అడ్డుకుందని, దీంతో 1,00,000 డాలర్ల నష్టాన్ని నివారించిందని యస్ బ్యాంక్ తెలిపింది.

వృద్ధిలో భారత్ ఆల్‌రౌండర్

- వేగవంతం, స్థిరత్వం
- సానుకూలంగా స్థూల ఆర్థిక పరిస్థితులు
- ఆర్‌బీఐ డీజీ పూనమ్‌గుప్తా

ముంబై: స్థిరమైన, వేగవంతమైన అధిక వృద్ధి, ఊహించదగిన ఆర్థిక ఫలితాలు.. భారత ఆర్థిక వ్యవస్థ ముఖ్య లక్షణాలాని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ (డీజీ) పూనమ్ గుప్తా పేర్కొన్నారు. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్ (సీడీఎస్) వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. బలమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, విధానపరమైన స్థిరత్వం, డిమాండ్‌లో వైవిధ్యతతో వృద్ధి స్థిరంగా మెరుగుపడుతున్నట్టు చెప్పారు. వీటిల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సానుకూలతలు ఇతర వర్ధమాన, అభివృద్ధి చెందిన దేశాల్లో లేనట్టు పేర్కొన్నారు. భారత వృద్ధి ప్రయాణం నిదానంగానే ఉన్నప్పటికీ.. గత నాలుగున్నర దశాబ్దాల్లో వేగాన్ని అందుకుందని, ఇతర ప్రముఖ వర్ధమాన దేశాల కంటే మెరుగైన పనితీరు చూపిస్తున్నట్టు చెప్పారు. ''1980ల్లో సగటు వృద్ధి 5.7 శాతంగా ఉంటే, తర్వాతి దశాబ్దంలో 5.8 శాతానికి, 2000వ దశాబ్దంలో 6.3 శాతం, 2010వ దశాబ్దంలో 6.6 శాతానికి పుంజుకుంది. గత నాలుగేళ్లలో 7.7 శాతానికి చేరింది. స్థూల ఆర్థిక పరిస్థితుల మెరుగుదలతోనే ఇది సాధ్యపడింది. ద్రవ్యోల్బణం 1990ల్లో 10 శాతంగా ఉంటే, ఇటీవలి సంవత్సరాల్లో 5 శాతంలోపునకు దిగొచ్చింది''అని పూనమ్ గుప్తా వివరించారు. దశాబ్దపు సగటు కరెంటు ఖాతా లోటు (క్యాడ్) మోస్తరు స్థాయిలోనే ఉందన్నారు. ప్రస్తుతం జీడీపీలో 0.75 శాతంగా ఉన్నట్టు చెప్పారు. తలసరి ఆదాయం సైతం జీడీపీకి మించి వృద్ధి చెందిందని, 1981లో 274 డాలర్లుగా ఉంటే, 2024 నాటికి 2,700 డాలర్లకు పెరిగినట్టు డిప్యూటీ గవర్నర్ పూనమ్ గుప్తా వివరించారు. దేశ ఆర్థిక వృద్ధిలో బ్యాంకింగ్ రంగం బలమైన పాత్రనూ ప్రస్తావించారు. స్థూల నిరర్థక ఆస్తులు 2017–18లో ఉన్న 11 శాతం నుంచి 2025 సెప్టెంబర్ నాటికి 2.1 శాతానికి తగ్గినట్టు తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యానికి మద్దతునిచ్చే విధంగా బ్యాంకింగ్ రంగం ఉన్నట్టు చెప్పారు.

కొత్త జీడీపీ సిరీస్‌లో జీఎస్‌టీ, ఈ–వాహన్ డేటా

నేడు క్యూ3 గణాంకాల విడుదల

న్యూఢిల్లీ: 2022–23 బేస్ ఇయర్‌గా ఉండే కొత్త జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి) సిరీస్‌లో ఈ–వాహన్, వస్తు, సేవల పన్నుల (జీఎస్‌టీ) డేటాతో పాటు వంటవాళ్లు, డ్రైవర్లు, పనిమనుషులు అందించే ఇంటి పనులకు సంబంధించిన సేవల గణాంకాలు మొదలైన వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. గణాంకాలు, పథకాల అమలు శాఖ (ఎంవోఎస్‌పీఐ) విడుదల చేసిన వివరణ ప్రకారం, కాలక్రమేణా ఎకానమీలో చోటు చేసుకున్న మార్పులను ప్రతిబింబించేలా బేస్ ఇయర్‌ని ప్రతి ఐదేళ్లకోసారి మారుస్తారు. అయితే కోవిడ్ పరిణామాలు, జీఎస్‌టీ అమలు తదితర అంశాల కారణంగా కొన్నాళ్లుగా మార్చలేదు. ప్రస్తుతం 2011–12గా ఉన్న బేస్ ఇయర్‌ని 2022–23కి మారుస్తున్నారు. కార్మిక శక్తి సర్వే, కంపెనీల చట్టం కింద నమోదు చేసుకోని సంస్థలపై నిర్వహించే అధ్యయనాలను ఈ గణాంకాల్లో పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే, రహదారి రవాణా సర్వీసులకు సంబంధించి ప్రైవేట్ వినియోగ వ్యయాలను అంచనా వేసేందుకు ఈ–వాహన్ పోర్టల్ డేటాను ఉపయోగిస్తారు. జీడీపీలో రాష్ట్రాలవారీగా ప్రైవేట్ కంపెనీల వాటాను అంచనా వేసేందుకు జీఎస్‌టీ డేటాను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబర్–డిసెంబర్ 2025) సంబంధించి కొత్త సిరీస్ ప్రాతిపదికగా ఉండే జీడీపీ డేటాను శుక్రవారం (నేడు) విడుదల చేస్తారు.

బిజినెస్ రీల్

ఐఆర్ఎఫ్‌సీ ఓఎఫ్ఎస్.. వద్దు బాబోయ్!

ఆఫర్ కంటే బిడ్లు తక్కువే

న్యూఢిల్లీ: ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫర్ ఫర్‌సేల్ (ఓఎఫ్ఎస్) ఆశించిన మేర స్పందన రాలేదు. ప్రభుత్వం 2 శాతం వాటాలను (26.13 కోట్ల షేర్లు), ఒక్కోటీ రూ.104 ధరకు విక్రయానికి పెట్టగా, ఇందులో 23.52 కోట్లను సంస్థాగత ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. కానీ, 22.34 కోట్ల షేర్లకే (94.98 శాతం) బిడ్లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లకు 3.79 కోట్ల షేర్లను ఆఫర్ చేయగా, 5.9 లక్షల షేర్లకే బిడ్లు వచ్చాయి. ఐఆర్ఎఫ్‌సీలో ప్రభుత్వానికి ప్రస్తుతం 86.36 శాతం వాటా ఉంది. ఓఎఫ్ఎస్‌కు ఆదరణ లేకపోవడంతో బీఎస్ఈలో కంపెనీ షేరు గురువారం ఒక శాతానికి పైనే నష్టపోయి రూ.103.25 వద్ద ముగిసింది.

152 స్టేషన్లలో స్విగ్గీ ఫుడ్ ఆన్ ట్రైన్ సర్వీసులు

ముంబై: ఐఆర్‌సీటీసీ భాగస్వామ్యంతో వచ్చే 12 నెలల వ్యవధిలో 152 స్టేషన్లకి ఫుడ్ ఆన్ ట్రైన్ సర్వీసులను విస్తరించనున్నట్లు ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ వెల్లడించింది. ఏడాది క్రితం వీటి సంఖ్య 70 స్టేషన్లుగా ఉండేది. ఇటార్సీ (మధ్య ప్రదేశ్), తిరునల్వేలీ (తమిళనాడు), ఖరగ్‌పూర్ (పశ్చిమ బెంగాల్)లాంటి కీలక స్టేషన్లపై మరింతగా దృష్టి పెట్టనున్నట్లు కంపెనీ వివరించింది. హోలీ పండుగ సీజన్ సందర్భంగా ప్రయాణికుల కోసం ఫిబ్రవరి 28 నుంచి మార్చి 8 వరకు స్పెషల్ ఫుడ్ మెనూని ప్రవేశపెడుతున్నట్లు పేర్కొంది.

ఎన్‌పీఎస్ స్వాస్థ్యతో చెల్లింపులకు కేఫిన్‌టెక్ వెసులుబాటు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ పెన్షన్ ఫండ్స్‌కి చెందిన ఎన్‌పీఎస్ స్వాస్థ్య స్కీము కింద వైద్య వ్యయాలకు చెల్లింపులు జరిపే అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు కేఫిన్‌టెక్ వెల్లడించింది. ఇందుకోసం స్వాస్థ్య అకౌంటును అపోలో 24/7 యాప్‌నకు అనుసంధానం చేసి, నిర్దిష్ట వ్యయాలకు తక్షణ చెల్లింపులు చేయొచ్చని వివరించింది. వైద్యం ఖర్చులకు చేసిన పేమెంట్ పోగా మిగిలిన మొత్తం, రిటైర్మెంట్ నిధి ద్వారా పెట్టుబడిగా కొనసాగుతుంది. దీనితో సబ్‌స్క్రయిబర్స్ తమ దీర్ఘకాలిక రిటైర్మెంట్ ప్లానింగ్ దెబ్బతినకుండానే ఆరోగ్య సంరక్షణ వ్యయాలకు కావాల్సిన మొత్తాన్ని వినియోగించుకునేందుకు వీలవుతుందని కేఫిన్‌టెక్ పేర్కొంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

27-2-2026

విశాఖ	485-00
చిత్తూరు	533-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	480-00
విజయవాడ	500-00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	470-00
వరంగల్	472-00
రిటైల్ ధర	5.30

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
LT	3,743.00	2.71
TATAMOTORS	673.95	1.45
ITC	405	1.22
EICHERMOT	7,035.00	0.7
RELIANCE	1,379.00	0.48

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
INDUSINDBK	712	-3.88
M&M	3,400.00	-3.68
TATASTEEL	167.35	-2.92
ETERNAL	322.9	-2.81
BAJFINANCE	985	-2.74

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	10,030
ఎన్ఎస్ఈ	1,08,666
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,44,557
ఎఫ్ఐఐ	- 3,466
డీఐఐ	+ 5,032

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు		క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	66.46	$	65.42
బ్రెంట్	71.92	$	70.69

పశ్చిమ బెంగాల్‌లోని నడియాలో గురువారం రంగు రంగుల వేడుక హోలీని ఉత్సాహంగా జరుపుకుంటున్న యువతులు

శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో గురువారం ఉదయం బోటులో విహరిస్తున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా

తప్పుడు ఫిర్యాదులపై సుప్రీం సీరియస్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

ఆ కేసుల వివరాలు తెలిపాలంటూ ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో రోజు రోజుకు తప్పుడు ఫిర్యాదులు, కట్టుకథల సాక్ష్యాలు నమోదు అవుతున్నాయంటూ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. తప్పుడు కేసులను ఎదుర్కొంటున్న వారిని కాపాడాల్సిన బాధ్యత న్యాయస్థానాలపై ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఉద్ఘాటించారు. కొన్ని సందర్భాల్లో కేసు నమోదు అయిన విషయం ఫిర్యాదు దారుడికి కూడా తెలియడం లేదన్నారు. తప్పుడు ఫిర్యాదులు, కట్టుకథల సాక్ష్యాలు, దురుద్దేశపూర్వకంగా నమోదు చేసే క్రిమినల్ కేసులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలంటూ సీనియర్ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ వేసిన పిల్‌పై గురువారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ పంచోలీల ధర్మాసనం విచారణ చేపట్టింది. తప్పుడు కేసుల వివరాలను తెలపాలంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

నిరపరాధుల జీవితాన్ని రక్షించాలి

ఆర్టికల్ 32 కింద దాఖలైన ఈ పిల్‌లో అంశాలు ఇలా ఉన్నాయి. ‘తప్పుడు కేసులను అరికట్టేందుకు పరిపాలనా భద్రత చర్యలు తీసుకోవాలి. నిరపరాధుల జీవితం, స్వేచ్ఛ, గౌరవాలను రక్షించాలి. నిజమైన కేసుల కంటే తప్పుడు కేసుల వల్లనే న్యాయవ్యవస్థపై భారం పడుతోంది. భూ వివాదాలు వంటి సివిల్ కేసులు కొన్ని సందర్భాల్లో.. ఎస్సీ, ఎస్టీ చట్టాల కింద క్రిమినల్ కేసులవుతున్నాయి. ఫలితంగా గ్రామీణ వాతావరణం ఇబ్బందికరంగా ఉంటోంది’అంటూ సీనియర్ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. రోజూ దేశంలో తప్పుడు కేసులు వందల సంఖ్యలో నమోదు అవుతున్నాయని, వీటిని అరికట్టాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థలపై ఉందని ఆమె పేర్కొన్నారు.

విమర్శలకు భయపడం

నిరపరాధులను రక్షించాల్సిన అవసరం ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ‘కోర్టు ఈ అంశంపై ఆదేశాలు ఇస్తే.. ప్రజల హక్కులను అణచివేస్తున్నారనే ఆరోపణలు రావొచ్చనే విషయాన్ని కూడా మేం గమనించాం’ అని పేర్కొన్నారు. అయినప్పటికీ.. తాము ఎవరో చేసే విమర్శలకు భయపడమని స్పష్టం చేశారు. ‘మమ్మల్ని గ్యాగ్ చేస్తున్నారని అంటున్నారు, అలా చేస్తున్నారని మేం భయంతో ఉండాలా?’అంటూ ప్రశ్నించారు. కొందరు దుర్వినియోగం చేసి మాయవుతామంటే ఎలా అని పేర్కొన్నారు. ‘ఇటువంటి కేసుల విషయంలో సమాజం అవగాహనతో ఉండాలి, పక్కవారి మౌలిక హక్కుల గురించి కూడా తెలుసుకోవాలి, సోదరభావం పెంపొందించాలి’అంటూ సీజేఐ చెప్పారు. విమర్శల కారణంగా న్యాయ వ్యవస్థ దుర్వినియోగాన్ని పట్టించుకోకుండా ఉండబోమని ఈసందర్భంగా స్పష్టం చేశారు.

కేంద్ర, రాష్ట్రాలకు సూచనలు

విచారణ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ‘పోలీసు స్టేషన్‌లు, కోర్టు ప్రాంగణాలు, పంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద తప్పుడు కేసులపై శిక్షలకు సంబంధించిన వివరాలతో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి. ఫిర్యాదు సమయంలో ఆరోపణలు నిజమని అఫడవిట్ లేదా లిఖితపూర్వక హామీ తీసుకోవాలి. తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు సమాచారంపై ఉన్న చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి. బీఎన్ఎస్–2023లోని సంబంధిత నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశాలు ఇవ్వాలి. పిటిషన్ ప్రకారం చట్టాల్లో శిక్షల నిబంధనలు ఉన్నప్పటికీ.. వాటి దుర్వినియోగాన్ని నిరోధించే పరిపాలనా వ్యవస్థ లోపించడం వల్ల సమస్య కొనసాగుతోంది, దీనిని పరిష్కరించేందుకు సిద్ధపడాలి’అంటూ నోటీసుల్లో పేర్కొంది. కేంద్రం, రాష్ట్రాల నుంచి స్పందన వచ్చిన తర్వాత ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది.

ఫిర్యాదుదారుడికే తెలియకుండా కేసు?

కొన్నిసార్లు అసలు ఫిర్యాదు దారుడికి కూడా తెలియకుండా నకిలీ సంతకాలతో కేసులు నమోదవ్వడం అత్యంత దుర్మార్గమని సీజేఐ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ‘పేద వ్యక్తికి తన పేరుతో కేసు నమోదైందన్న విషయం కూడా తెలియదు. డబ్బు, అధికార ప్రభావంతో దుర్వినియోగం జరుగుతోంది’అంటూ మండిపడ్డారు. ‘ఇటీవల ఓ మహిళ స్వయాన కోర్టుకు వచ్చి ఒక రాజకీయ నాయకుడు తమ కేసులో భాగస్వామి కాదు’’అంటూ చెప్పింది. ఇలాంటి వ్యవహారాలు డబ్బు లేదా శక్తి ప్రభావం లేకుండా జరుగుతాయా?’అంటూ సీజేఐ ప్రశ్నలు సంధించారు.

నిందితులకు మూడు రోజుల కస్టడీ

‘చొక్కాలు విప్పేసి నిరసన’ కేసు..

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ సందర్భంగా నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులను ఢిల్లీలోని కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. ముగ్గురి కస్టడీని హిమాచల్ ప్రదేశ్ పోలీసులు అడ్డుకోగా, 24 గంటలపాటు చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల మధ్య వారిని ఢిల్లీ పోలీసులు దేశరాజధానికి తరలించారు. కోర్టు ట్రాన్సిట్ రిమాండ్‌కు అనుమతించినప్పటికీ హిమాచల్ పోలీసులు ఢిల్లీ పోలీసులను దాదాపు ఐదు గంటలపాటు దిగ్బంధించారు. ఎట్టకేలకు నిందితులతో పాటు వారు ఢిల్లీకి చేరుకున్నారు. భారీ బందోబస్తు మధ్య గురువారం పోలీసులు ముగ్గురినీ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మృదుల్ గుప్తా ఎదుట హాజరు పరిచారు. విచారణ కోసం ఐదు రోజుల కస్టడీకి అనుమతించాలని కోరారు. నిందితుల్లో యూపీ వాసులైన సౌరభ్, అర్బాజ్ ఖాన్, మధ్యప్రదేశ్‌కు చెందిన సిద్ధార్థ అవధూత్‌లు అరెస్ట్‌ల నుంచి తప్పించుకునేందుకు హిమాచల్ ప్రదేశ్‌లోని ఓ రిసార్టులో దాక్కున్నారని పోలీసుల తరపు లాయర్ తెలిపారు. బుధవారం ఉదయం 6.40 గంటల వేళ వారిని అదుపులోకి తీసుకుని, అదే రోజు మధ్యాహ్నం 1.40కి సిమ్లాలో మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చి, ట్రాన్సిట్ రిమాండ్‌కు కోరామన్నారు. అనుమతించిన కోర్టు.. వారిని 18 గంటల్లోగా సంబంధిత కోర్టులో హాజరుపర్చాలని షరతు పెట్టిందని వివరించారు. ఇంపాక్ట్ సమిట్ వద్ద నిరసన తెలిపేందుకు వాడిన టీషర్ట్‌ను సిద్ధార్థ్ డిజైన్ చేయగా, సౌరభ్ నిరసనకు పిలుపునిచ్చే వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశాడని, సౌరభ్, అర్బాజ్‌లు నిరసనలో పాల్గొన్నారని లాయర్ పేర్కొన్నారు. నిరసన కోసం లక్షకు పైగా టీషర్టులను ప్రింట్ చేశారని, వీటిని ఎక్కడ ప్రింట్ చేశారు? దీని వెనుక ఎవరెవరున్నారో తెల్సుకునే ప్రయత్నా ల్లో ఉన్నామన్నారు. అయితే, నిరసన తెలిపారనే సాకుతో ఢిల్లీ పోలీసులు వారిని వెంటాడి పట్టుకున్నారని, ఇదంతా రాజకీయ ప్రేరేపితమని నిందితుల తరపు లాయర్ వాదించారు. వాదనలు విన్న మేజిస్ట్రేట్ నిందితుల ను మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తున్నట్లు తెలిపారు. మార్చి ఒకటో తేదీన తిరిగి వారిని తమ ఎదుట హాజరుపర్చాలని కోరారు. వీరితోపాటు ఈ కేసులో అంతకుముందే అరెస్ట్ చేసిన అజయ్ కుమార్, రాజా గుజార్ అనే వారి రిమాండ్ గడువు ముగియడంతో వారిని కూడా పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. దీంతో, వారి రిమాండ్‌ను మరో మూడు రోజులకు పొడిగిస్తున్నట్లు మేజిస్ట్రేట్ తెలిపారు.

నిర్లక్ష్యం, కుట్రకోణంలోనూ దర్యాప్తు

బారామతి విమాన ప్రమాద ఘటనపై మహారాష్ట్ర సీఐడీ వెల్లడి

- మంత్రి రామ్మోహన్ నాయుడు రాజీనామాకు ఎన్సీపీ (ఎస్పీ) డిమాండ్

పుణె/ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రాణాలను బలి తీసుకున్న బారామతి విమాన ప్రమాదం ఘటనలో ప్రధానంగా నిర్లక్ష్యం, కుట్ర కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు రాష్ట్ర నేర పరిశోధన విభాగం(సీఐడీ) గురువారం తెలిపింది. జనవరి 28న జరిగిన విమాన ప్రమాద ఘటనపై విచారణ జరుపుతున్న సీఐడీ అధికారులకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తన వాంగ్మూలమిచ్చారు. ఆ ప్రమాదం జరిగిన పరిస్థితులను ఆయన మొదటి నుంచీ ప్రశ్నిస్తున్నారు. వీఎస్ఆర్ సంస్థ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఇదే అంశం గురువారం రాష్ట్ర శాసన మండలిలోనూ ప్రస్తావనకు వచ్చింది. ప్రమాద ఘటనకు దారి తీసిన అన్ని అంశాలను సభ ముందుంచాలని ప్రభుత్వానికి కౌన్సిల్ చైర్మన్ సూచించారు. ఈ నేపథ్యంలో సీఐడీ అదనపు డీజీపీ సునీల్ రామానంద్ మీడియాతో మాట్లాడారు. బారామతి విషాద ఘటనపై శాస్త్రీయ పద్ధతిలో సవివరమైన దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా లేక నేరపూరిత నిర్లక్ష్యం దాగుందా అనేది తేలుస్తామని చెప్పారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాసిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక అందాక ఆ వివరాలను కూడా చేరుస్తామని వివరించారు. నేర పూరిత కోణం దాగుంటే కేసు నమోదు చేస్తామని కూడా ఆయన అన్నారు. ఇలా ఉండగా, అజిత్ పవార్ అన్న కుమారుడు రోహిత్ పవార్ గురువారం పుణెలో సీఐడీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి అధికారులకు తన వాంగ్మూలం ఇచ్చారు. వీఎస్ఆర్ వెంచర్స్‌పై కేసు నమోదు చేయాలని సీబీఐ అధికారులను కోరినట్లు అనంతరం ఆయన మీడియాకు వెల్లడించారు. వీఎస్ఆర్ వెంచర్స్‌కు చెందిన విమానాలను నిలిపివేయాలంటూ మంగళవారం డీజీసీఏ ఆదేశాలిచ్చిన అంశంపై సీఐడీ మౌనంగా ఉండటంపై అనుమానం వ్యక్తం చేశారు. అజిత్ పవార్ తదితరుల మృతికి కారణమైన లేజర్‌జెట్ 45 విమానం వీఎస్ఆర్ వెంచర్స్ కంపెనీదేనని ఆయన చెప్పారు. ఈ కంపెనీకి ఆంధ్రప్రదేశ్‌లోని అధికార టీడీపీతో సంబంధాలున్నాయని ఆరోపించారు. ప్రమాదానికి బాధ్యత వహిస్తూ టీడీపీకే చెందిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలని రోహిత్ పవార్ డిమాండ్ చేశారు. రోహిత్ పవార్, మరో నేత యోగేంద్ర పవార్‌తో కలిసి వీఎస్ఆర్ వెంచర్స్‌పై బారామతి తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీఎస్ఆర్ వెంచర్స్, ఆ సంస్థ డైరెక్టర్లపై బుధవారం ఆయన ముంబైలోని మెరైన్ డ్రైవ్ పోలీస్‌స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు.

చొరబాటు దారులను తరిమేస్తాం: అమిత్ షా

అరారియా: భారత నేల నుంచి ప్రతి చొరబాటుదారుడిని తరిమేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. వారిని కేవలం ఓటరు జాబితా నుంచే కాక.. భారత నేల నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్‌లోని సీమాంచల్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. బంగ్లాదేశ్–నేపాల్ సరిహద్దు వెంబడి బీహార్‌లోని కిషన్‌గంజ్, అరారియా, పూర్నియా, కతిహార్ జిల్లాలతో కూడిన సీమాంచల్ ప్రాంతంలో షా మూడు రోజుల పర్యటనను ప్రారంభించారు. గురువారం అరారియాలో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. బీహార్‌లో సీమాంచల్ నుంచే చొరబాటుదారుల ఏరివేత ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి చొరబాటుదారుడిని తరిమికొడతామని నొక్కి చెప్పారు. చొరబాటుదారులు జాతీయ భద్రతకు ముప్పుగా ఆయన అభివర్ణించారు. బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచే జనాభాపరమైన చిక్కులు ఎదురవుతున్నాయని, జనాభా సమతుల్యతను, ఆయా ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వీడీ సావర్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన ఘన నివాళులర్పించారు. ‘భారత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి. ఆయన స్వాతంత్య్ర పోరాటంలో యోధుడే కాదు.. నిర్భయమైన దేశ భక్తుడు కూడా. తన సాహిత్యంతో దేశంలో దేశ భక్తిని రగిలించారు. అంటరానితనం నిర్మూలన, జాతీయ దృక్పథం కోసం సావర్కర్ అపారమైన కృషి చేశారు. సావర్కర్‌కు నా నివాళులు’అని అమిత్ షా పేర్కొన్నారు.

అస్సాం సీఎంకు గువాహటి హైకోర్టు నోటీస్

గువాహటి: మైనారిటీ ముస్లింలను లక్ష్యంగా చేసుకుని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని, మతపర వ్యాఖ్యలు చేయకుండా ఆయనను అడ్డుకోవాలంటూ దాఖలైన పలు పిటిషన్లను గురువారం గువాహటి హైకోర్టు విచారించింది. వీటిపై మీ స్పందన తెలపాలంటూ సీఎం హిమంతకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అశుతోష్, జస్టిస్ అరుణ్ దేవ్ చౌదరీల ధర్మాసనం నోటీస్ జారీచేసింది. హిమంతకు వ్యతిరేకంగా దాఖలైన పలు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, చందర్ ఉదయ్‌సింగ్, మీనాక్షి అరోరాలు వాదించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వంతోపాటు డీజీపీకి సైతం హైకోర్టు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 21కి వాయిదావేసింది.

1917 నాటి అప్పు తిరిగి ఇవ్వాల్సిందే

- నాటి బ్రిటన్ పాలకులపై భోపాల్ వ్యాపారి ఆరోపణ
- తాత ఇచ్చిన అప్పు పత్రాలను సాక్ష్యంగా చూపిస్తున్న వ్యాపారి

సీహోర్(ఎంపీ): వారసత్వంగా తమకు దక్కాల్సిన ఆస్తులు, భవనాలు, వజ్రాభరణాలపై వారసులు న్యాయస్థానాల మెట్లెక్కడం మనం చూస్తూనే ఉంటాం. సబార్డినేట్ కోర్టుల మొదలు సుప్రీంకోర్టు దాకా ఇలాంటి కేసులు కోకొల్లలు. అవన్నీ వ్యక్తుల మధ్య నెలకొన్న సివిల్ తగాదాలు. వీటికి పూర్తి భిన్నంగా ఏకంగా ఆనాటి బ్రిటిష్ పాలకులపై మధ్యప్రదేశ్ వ్యాపారి ఒకరు 35,000 రూపాయల పాత బాకీ కట్టాలని ఇప్పుడు న్యాయపోరాటానికి సంసిద్ధమవుతున్నారు. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో భారత్‌లోని సంపన్నుల నుంచి నాటి బ్రిటన్ ప్రభుత్వం కొంత మేర నగదు మొత్తాలను రుణాలరూపంలో సమీకరించింది. వాటిని తిరిగి చెల్లించేలోపే మనకు స్వాతంత్ర్యంఇచ్చేసి వెళ్లిపోయింది. దీంతో తన తాతకు రావాల్సిన రూ.35వేలు అలాగే ఉండిపోయాయని, బ్రిటన్ ఇప్పటికైనా బాకీ తీర్చాల్సిందేనని సేఠ్ జుమ్మా లాల్ రూథియా మనవడు వివేక్ డిమాండ్‌చేస్తున్నారు.

అసలేం జరిగింది?

1914లో మొదలైన మొదటి ప్రపంచయుద్ధ కాలంలో నిధుల కటకట నుంచి గట్టెక్కేందుకు బ్రిటన్ ప్రభుత్వం నాటి మధ్యప్రదేశ్ ప్రాంతంలోని సంపన్నుల నుంచీ రుణాలను తీసుకుంది. అప్పట్లో సీహోర్, భోపాల్ సంస్థానాల్లో సంపన్నులుగా ఖ్యాతి పొందిన రూథియాలు సైతం బ్రిటన్ పాలకులకు రుణాలు ఇచ్చారు. సేఠ్ జుమాలాల్ నుంచి భోపాల్ రాజకీయ ప్రతినిధిగా డబ్ల్యూ ఎస్ డేవిస్ రూ.35 వేలు పుచ్చుకున్నారు. ఆ మేరకు రసీదు రాసి సంతకంచేసి ఇచ్చారు. 1917 జూన్ నాలుగోతేదీన ఈ అప్పు ఇచ్చినట్లు రసీదులో ఉంది. అప్పు ఇచ్చాక రెండు దశాబ్దాల తర్వాత 109 ఏళ్ల వయసులో 1937లో సేఠ్ చనిపోయారు. అప్పు పత్రం మాత్రం భద్రంగా ఉంది. ఇటీవలికాలంలో తమ ఇంట్లో పాత వస్తువులను దులుపుతుండగా ఈ అరుదైన పత్రం ఆయన మనవడు, ప్రస్తుతం భోపాల్‌లో పెద్ద వ్యాపారి వివేక్(65) కంటబడింది. దీంతో ఎలాగైనా తన తాత ఇచ్చిన రుణాన్ని యూకే సర్కార్ నుంచి ముక్కుపిండి వసూలుచేస్తానని ఆయన శపథంచేశారు. ఈ మేరకు తన వద్ద ఉన్న అన్ని అనుబంధ డాక్యుమెంట్లనూ ఆయన మీడియా ముందుపెట్టారు.

తన తాతకు సంబంధించిన డాక్యుమెంట్లను చూపిస్తున్న వివేక్. (పక్కన) అప్పు ఇచ్చిన పత్రం

‘‘ఇండియా వార్ లోన్ కోసం సేఠ్ నుంచి రూ.35వేలు ముట్టాయి. రుణమిచ్చి ఆయన ప్రభుత్వం, రాజ్యం పట్ల తన విధేయతను ప్రకటించుకున్నారు’’అని అప్పుపత్రంలో రాసి ఉంది. ‘‘వలసరాజ్యపాలనా కాలంలో నాటి పాలకులు తీసుకున్న రుణాలను ఏ విధంగా రాబట్టాలో మా లాయర్లతో చర్చిస్తున్నా. త్వరలోనే బ్రిటన్ ప్రభుత్వానికి నోటీస్‌లు పంపిస్తా. అంతర్జాతీయ చట్టాల ప్రకారం చూసినా సార్వభౌమదేశానికి పాత రుణాలను తీర్చే బాధ్యత ఉంటుంది. ఆ లెక్కన మా తాత డబ్బు మాకు తిరిగి ఇవ్వాల్సిందే. అప్పు ఇచ్చి వందేళ్లు దాటింది. అసలుకు చక్రవడ్డీ లేదా కనీసం సాధారణ వడ్డీగా ఐదు శాతం లెక్కేసుకున్నా ఇప్పుడా రుణం కోట్ల రూపాయల్లో ఉంటుంది. నాటి బంగారం రేట్లతో పోల్చుకున్నా సరే ఇప్పుడా మొత్తం 3,000 రెట్లు పెరిగి రూ.10 కోట్లుదాకా రావాల్సిందే’’అని వివేక్ అన్నారు. అయితే వివేక్ వాదన అంతర్జాతీయ చట్టాల్లో ఏ మేరకు చెల్లుబాటు అవుతుందనే సందేహాన్ని న్యాయనిపుణులు వెలిబుచ్చారు. ‘‘నాటి రాజరికం ఇప్పుడు లేదు. పాలకులూ మారిపోయారు. వలసరాజ్యంగా తీసుకున్న ప్రైవేట్ వ్యక్తుల నుంచి తీసుకున్న అప్పును ఇప్పుడు ఏ నిబంధనల ప్రకారం బ్రిటన్ సర్కార్ చెల్లిస్తుంది? స్వాతంత్ర్యం ఇచ్చాక పోతూపోతూ పాత ఒడంబడికలు, ఒప్పందాలు, హామీలతో మాకు సంబంధం లేదు అని బ్రిటిషర్లు చేతులు దులుపుకునే ఉండి ఉంటారు. ఈ లెక్కన నాటి అప్పు నేడు రాబట్టడం కష్టం’’ అని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఒకవేళ అప్పు రాకపోయినా శతాబ్దకాలంనాటి పురాతన పత్రంగాఅయినాఇది ఘన చరిత్రను చాటుతూ శాశ్వతంగా నిలిచి ఉంటుందని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ పత్రం చరిత్రగా ఉండిపోతుందా లేదంటే అప్పు రాబట్టి కొత్త చరిత్ర లిఖిస్తుందా అనేది వివేక్ కొనసాగించే తదుపరి పోరుపై ఆధారపడి ఉంటుంది.

‘కేరళ స్టోరీ-2’ విడుదలపై స్టే

ఏమాత్రం బుర్ర వాడలేదంటూ సెన్సార్ బోర్డుకు హైకోర్టు చురకలు

కొచ్చి: కేరళ స్టోరీ–2 సినిమా విడుదలపై కేరళ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. ఈ సినిమాకు క్లియరెన్స్ ఇచ్చిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్(సీబీఎఫ్‌సీ)కి మొట్టికాయలు వేసింది. సినిమాకు సంబంధించి సెన్సార్ బోర్డు ఏమాత్రం బుర్ర వాడలేదన్న విషయం ప్రాథమికంగా వెల్లడవుతోందంటూ వ్యాఖ్యానించింది. సామాజిక సామరస్యానికి భంగం కలగకుండా సినిమాలు ఉండేలా చూసేందుకు ఉద్దేశించిన మార్గదర్శకాలను సీబీఎఫ్‌సీ అనుసరించలేదని చురకలు అంటించింది. చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టంగా వెల్లడవుతున్నందునే ఈ విషయంలో ఈ కోర్టు జోక్యం అనివార్యమైందని వ్యాఖ్యానించింది. ‘ది కేరళ స్టోరీ 2–గోస్ బియాండ్’సినిమా వాస్తవానికి ఈ నెల 27వ తేదీన విడుదల వ్వాల్సి ఉంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు క్లియరెన్స్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ శ్రీదేవ్ నంబూద్రి తదితరులు పిటిషన్లు వేశారు. సినిమాటోగ్రఫీ చట్టం–1952ను ఉల్లంఘించేలా ఉన్న ఈ సినిమా టైటిల్‌ను కూడా తగు విధంగా మార్చాలని వారు కోరారు. గురువారం విచారణ సందర్భంగా జస్టిస్ బెచు కురియన్ థామస్ పైవిధంగా వ్యాఖ్యానించారు.

దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే దక్షిణ కొరియాపై అణ్వాయుధ దాడి

ఉత్తర కొరియా అధినేత హెచ్చరిక

సియోల్: అమెరికాతో కలిసి తమ దేశ భద్రతకు ముప్పు కలిగిస్తే అణ్వాయుధాలతో దక్షిణ కొరియాకు పూర్తిగా నాశనం చేస్తామని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు. దక్షిణ కొరియాను అత్యంత శత్రుదేశంగా భావిస్తూ, అణ్వాయుధాలతో విరుచుకుపడతామన్నారు. అదే సందర్భంలో అమెరికాతో చర్చలకు తమ తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. పార్టీ కాంగ్రెస్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ అణ్వాయుధ సైన్యాన్ని బలోపేతం చేయడానికి కొత్త ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సముద్రంలోంచి ప్రయోగించగల బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగులు, స్వల్ప–శ్రేణి క్షిపణుల వంటి వ్యూహాత్మక ఆయుధాలను విస్తృతం చేయాలన్నారు. చాలా కాలంగా నిలిచిపోయిన చర్చలను అమెరికా తిరిగి ప్రారంభించాలంటే ఉత్తర కొరియాను శత్రుదేశంగా చూడటం విస్మరించాలని సూచించారు. అమెరికాతో సత్సంబంధాలు కొనసాగించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. అమెరికా–ఉత్తర కొరియా సంబంధాలు పూర్తిగా అమెరికా వైఖరిపై ఆధారపడి ఉంటాయన్నారు. శాంతియుతంగా కలిసి ఉండటానికి లేదా ఘర్షణ కొనసాగింపునకు.. రెండింటికీ తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

పార్టీల ఎన్నికల వ్యయంపై పరిమితి..

కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీస్

న్యూఢిల్లీ: ఎన్నికల సంబంధ ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు చేసే వ్యయంపై పరిమితి విధించే విషయంలో అభిప్రాయం తెలపాల్సిందిగా సుప్రీంకోర్టు గురువారం కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్(ఈసీ)కి నోటీసులు జారీ చేసింది కామన్ కాజ్, సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అనే ఎన్జీవోలు వేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీల ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 77(1) ప్రకారం వ్యక్తిగతంగా అభ్యర్థులపై కఠినమైన వ్యయ పరిమితులు ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలపై ఎలాంటి పరిమితులు లేకపోవడం ఎన్నికల పోటీలో అసమానతలకు దారితీస్తోంది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కల్పించిన సమానత్వం హక్కును ఉల్లంఘిస్తోందని పిటిషనర్లు పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ఏప్రిల్ 27వ తేదీలోగా సమాధానమివ్వాలని కేంద్రం, ఈసీలను ఆదేశించింది.

‘ఆరావళి కమిటీ’కి పేర్లివ్వండి

కేంద్రాన్ని కోరిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఆరావళి పర్వత శ్రేణులను నిర్వచించేందుకు ఏర్పాటయ్యే నిపుణుల కమిటీకి పేర్లు సూచించాలని సుప్రీంకోర్టు గురువారం కేంద్ర పర్యావరణ శాఖను, సంబంధిత విభాగాలను ఆదేశించింది. ఈ ప్రాంతంలో చట్టబద్ధమైన మైనింగ్‌ను మాత్రమే అనుమతించాలంటూ స్పష్టం చేసింది. ఆరావళి పర్వత ప్రాంతాన్ని నిర్వచిస్తూ గతేడాది నవంబర్ 20న జారీ చేసిన ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతో సుప్రీంకోర్టు డిసెంబర్ 29వ తేదీన వాటిని నిలిపివేయడం తెల్సిందే. అయితే, ఈ వివాదం కారణంగా అన్ని అనుమతులు కలిగిన తమ మైనింగ్ కంపెనీ తవ్వకాలను నిలిపివేశారంటూ పిటిషనర్ తరఫున ముకుల్ రొహత్గీ వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీల ధర్మాసనం తాము చట్టబద్ధమైన తవ్వకాలను మాత్రమే అనుమతిస్తామంటూ స్పష్టం చేసింది. పర్వత శ్రేణులపై నిపుణుల కమిటీ నుంచి స్పష్టమైన నిర్వచనం అందాక దీనిపై సవివర ఆదేశాలిస్తామని తెలిపింది. మార్చి 10వ తేదీలోగా నిపుణుల పేర్లను పంపాలని కేంద్రాన్ని ఆదేశించింది.

బాధితులకు చార్జిషీట్ల ప్రతులివ్వండి

న్యూఢిల్లీ: 2023నాటి మణిపూర్ జాతుల హింస కేసుల్లో బాధితులు, వారి కుటుంబాలకు ఛార్జిషీట్ ప్రతులను అందజేయాలని సుప్రీంకోర్టు గురువారం సీబీఐని, మణిపూర్ ప్రత్యేక దర్యాప్తు బృందా(సిట్)లను ఆదేశించింది. మణిపూర్ క్రిమినల్ కేసుల దర్యాప్తు పురోగతిని పర్యవేక్షిస్తున్న మహారాష్ట్ర పోలీస్ మాజీ చీఫ్ దత్తాత్రేయ పడ్సాల్గికర్ తన 12వ స్టేటస్ నివేదిక అందజేశారు. సీబీఐ ఇప్పటి వరకు 20 హింసాత్మక ఘటన కేసులకు సంబంధించిన చార్జిషీట్లను ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిందని, మరో ఆరు కేసుల దర్యాప్తు కొనసాగుతోందని, వీటికి మరో ఆరు నెలల సమయం పడుతుందని అందులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీల ధర్మాసనం పైఆదేశాలిచ్చింది. బాధితులు, వారి కుటుంబాలకు అవసరమైన న్యాయసాయం అందించాలని, అందుకయ్యే ప్రయాణఖర్చులు, ఇతరాలను చెల్లించాలని మణిపూర్, అసోం రాష్ట్రాల న్యాయ సేవా ప్రాధికార సంస్థలకు ఉత్తర్వులిచ్చింది. ప్రత్యేక బాధ్యతలను నిర్వర్తిస్తున్న పడ్సాల్గికర్‌కు రూ.10 లక్షలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇప్పటికే ఈ కేసులన్నిటినీ మణపూర్ నుంచి అసోం బదిలీ చేసింది.

వాంగ్‌చుక్ నిర్బంధంపై విచారణ 10కి వాయిదా

న్యూఢిల్లీ: లద్దాఖ్‌కు చెందిన పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు మార్చి 10వ తేదీకి వాయిదా వేసింది. వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ) కింద అధికారులు అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన భార్య గీతాంజలి వేసిన పిటిషన్‌పై గురువారం జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ పీబీ వరాలేల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నెల 23వ తేదీన విచారణ జరగాల్సి ఉండగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందుబాటులో లేకపోవడంతో వాయిదా పడింది. తుషార్ మెహతా ఇతర కేసుల్లో బిజీగా ఉన్నందున గురువారం కూడా వాయిదా వేయాలని కేంద్రం తరఫు లాయర్ కోరగా గీతాంజలి తరఫు సీనియర్ లాయర్ కపిల్ సిబాల్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో, ధర్మాసనం మధ్యాహ్నం 3.45 గంటల కల్లా మెహతా హాజరు కావాలని ఆదేశించింది. ఆ మేరకు హాజరైన మెహతా ధర్మాసనానికి ఒక సీడీని అందజేశారు. ధర్మాసనం ఆ సీడీని చూసిన తర్వాత తాను వాదనలు వినిపిస్తానన్నారు. దీంతో, ధర్మాసనం 10వ తేదీకి విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అదే రోజు కేసు విచారణను ముగిస్తామని కూడా స్పష్టం చేసింది.

‘బంగారం స్మగ్లింగ్’ చార్జ్‌షీట్‌లో నటి రన్యారావు పేరు

బెంగళూరు: కర్ణాటకలో సంచలనం సృష్టించిన రూ.102కోట్ల విలువైన బంగారం స్మగ్లింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చార్జ్‌షీట్ దాఖలు చేసింది. చార్జ్‌షీట్‌లో కన్నడ నటి రన్యా రావు పేరును చేర్చింది. ఈ సిండికేట్ ఒక సంవత్సరంలో దేశానికి 127 కిలోల బంగారాన్ని అక్రమంగా రవాణా చేసిందని ఈడీ ఆరోపించింది. ఆ బంగారాన్ని హ్యాండ్లర్లు, నగల వ్యాపారుల నెట్‌వర్క్ ద్వారా దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చిందని పేర్కొంది. రన్యా రావుతో పాటు, ఆమె అనుచరుడిగా భావిస్తున్న తరుణ్ కొండూరు, బళ్లారికి చెందిన బంగారం వ్యాపారి సాహిల్ సకారియా జైన్ పేర్లను కూడా చేర్చింది. బెంగళూరులోని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) ప్రత్యేక కోర్టులో ఈ చార్జిషీట్ దాఖలు చేసింది.

ప్రాథమిక హక్కులపై సలహా సంఘం అధ్యక్షుడు ఎవరు?

ప్రభుత్వ గొప్పదనం అనేది అది ప్రజలకు కల్పించే హక్కులపై ఆధారపడి ఉంటుందని ప్రఖ్యాత రాజనీతి శాస్త్రజ్ఞుడు హెచ్.జె. లాస్కీ వ్యాఖ్యానించారు. హక్కు అనేది రాజనీతిశాస్త్ర అధ్యయనంలో ఒక ప్రాథమిక రాజకీయ భావన. ప్రజలు కోరుకునే, ప్రభుత్వం గుర్తించిన అధికారాన్నే హక్కుగా పేర్కొనవచ్చు. హక్కు అంటే అవకాశం, అధికారం కలిగి ఉండటం అని కూడా చెప్పవచ్చు. హక్కులు.. ప్రభుత్వ నిరపేక్ష అధికారాలపై పరిమితులు. ఒక వ్యక్తి తన శక్తి, తెలివితేటల ఆధారంగా ఔన్నత్వం, సంపూర్ణ వికాసం పొందడానికి దోహదపడే పరిస్థితులనే హక్కులుగా అభివర్ణించవచ్చు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
పాలిటీ

ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగంలోని మూడో భాగంలో ప్రకరణలు 12 నుంచి 35 వరకు ప్రాథమిక హక్కుల గురించి తెలుపుతాయి. ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగంలోని అత్యంత ముఖ్యమైన లక్షణంగా పేర్కొంటారు. వీటిని అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం నుంచి గ్రహించారు. అమెరికా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను 'బిల్ ఆఫ్ రైట్స్' రూపంలో పొందుపరిచారు. చట్టబద్ధమైన హక్కులకు రాజ్యాంగంలో స్థానం కల్పించి, ప్రత్యేక ప్రతిపత్తితో గుర్తిస్తే వాటిని 'ప్రాథమిక హక్కులు'గా పేర్కొంటారు. వ్యక్తి వికాసానికి ఇవి కనీస అవసరాలు. దేశ ప్రాథమిక శాసనమైన రాజ్యాంగంలో గుర్తించడం వల్ల వీటిని 'ప్రాథమిక హక్కులు' అని అంటారు.

ప్రాథమిక హక్కుల నేపథ్యం

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సుదీర్ఘ చారిత్రక నేపథ్యం ఉంది. లోకమాన్య బాలగంగాధర తిలక్ 1895లో 'స్వరాజ్య బిల్లు'లో మొదటిసారిగా ఈ హక్కులను ప్రతిపాదించారు. ఆ తర్వాత..

- 1911లో కలకత్తాలో నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో హక్కులపై తీర్మానాన్ని ఆమోదించారు.
- 1922లో మహాత్మా గాంధీ సాధారణ ప్రజల హక్కుల గురించి 'యంగ్ ఇండియా'లో ప్రస్తావించారు.
- 1925లో అనిబీసెంట్.. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లులో, ఐర్లాండ్ రాజ్యాంగంలో ప్రస్తావించిన విధంగానే భారతీయులకూ ప్రాథమిక హక్కులు ఉండాలని ప్రతిపాదించారు.
- 1927లో మద్రాసులో ఎం.ఎ. అన్సారీ అధ్యక్షతన జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో భావి రాజ్యాంగానికి ప్రాథమిక హక్కులు ప్రాతిపదిక కావాలనే తీర్మానాన్ని ఆమోదించారు.
- 1928లో మోతీలాల్ నెహ్రూ కమిటీ వెల్లడించిన నివేదికలో 'ప్రాథమిక హక్కులకు ఆమోదం పొందడం పౌరుల అవసరం'గా పేర్కొన్నారు.
- 1931లో కరాచీలో వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన కొంతమంది ప్రముఖులు ప్రాథమిక హక్కుల గురించి డిమాండ్ చేశారు. మన రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను చేర్చడానికి వీరి నివేదికే ప్రాతిపదిక అయింది.
- 1931లో నిర్వహించిన రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీ భావి భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను చేర్చాలని కోరారు.
- 1945లో తేజ్ బహదూర్ సప్రూ నాయకత్వంలో ఏర్పడిన పార్టీ రహిత మేధావుల సంఘం కూడా ప్రాథమిక హక్కులు కావాలని డిమాండ్ చేసింది.

రాజ్యాంగ పరిషత్తు - ప్రాథమిక హక్కులు

హక్కులను రాజ్యాంగంలో చేర్చి, వాటికి ఒక నిర్దిష్ట స్వరూపాన్ని కల్పించడానికి రాజ్యాంగ పరిషత్తు 1947 జనవరి 24న సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన 54 మంది సభ్యులతో ఒక సలహా సంఘాన్ని నియమించింది. ఈ సలహా సంఘం ప్రాథమిక హక్కుల పరిశీలన కోసం 1947 ఫిబ్రవరి 12న ఆచార్య జె.బి. కృపలాని అధ్యక్షతన ఒక ఉప సంఘాన్ని నియమించింది.

ఉప సంఘం సూచన మేరకు రాజ్యాంగ పరిషత్ సలహాదారు బి.ఎన్. రావు హక్కులపై ఒక ముసాయిదా తయారు చేశారు. ఈ ముసాయిదాలో హక్కులను.. న్యాయ సంరక్షణ ఉన్న హక్కులు, న్యాయ సంరక్షణ లేని హక్కులుగా వర్గీకరించారు.

ప్రాథమిక హక్కులు - లక్షణాలు

- ప్రవేశికలో పేర్కొన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అనే తాత్విక ఆదర్శాలకు వాస్తవికతను చేకూర్చే విధంగా ప్రాథమిక హక్కులను పొందుపరిచారు.
- ప్రాథమిక హక్కులకు న్యాయ సంరక్షణ (Justiciable) ఉంది. ఇది అత్యంత ముఖ్యమైన లక్షణం. వీటి రక్షణ, అమలుకు రాజ్యాంగంలో న్యాయపరమైన ఏర్పాట్లు ఉన్నాయి.
- ప్రాథమిక హక్కులు ప్రభుత్వ నిరపేక్ష అధికారాల (Absolute Authority)పై పరిమితులు. ప్రభుత్వాలు తమ అధికారాలను రాజ్యాంగానికి లోబడి, ప్రజల హక్కులకు భంగం కలిగించకుండా వినియోగించాలి.
- కొన్ని ప్రాథమిక హక్కులు నకారాత్మకమైనవి (Negative). అంటే ఇవి ప్రభుత్వ అధికారితపై పరిమితులు.

ఉదా: నిబంధనలు 14, 15, 16, 20, 21 మొదలైనవి. ఇవి ప్రభుత్వం ఏయే అంశాలను చేయకూడదో సూచిస్తాయి.

- మరికొన్ని హక్కులు సకారాత్మకమైనవి (Positive). ఇవి ప్రభుత్వ బాధ్యతలను సూచిస్తాయి.

ఉదా: నిబంధన 17లోని అస్పృశ్యత నిషేధం, నిబంధన 24లోని బాల కార్మిక వ్యవస్థ నిషేధం.

- ప్రాథమిక హక్కులన్నింటినీ జాతీయ అత్యవసర పరిస్థితుల్లో రద్దు చేయవచ్చు. నిబంధనలు 20, 21 మాత్రం రద్దుకావు.
- ప్రాథమిక హక్కులన్నీ స్వతహాగా అమల్లోకి వస్తాయి. కానీ, నిబంధనలు 17, 23, 24లో ప్రస్తావించిన అంశాలు స్వతహాగా అమల్లోకి రావు (Non self-executory). వీటి అమలు కోసం పార్లమెంటు ప్రత్యేక చట్టాలు చేయాల్సి ఉంటుంది.
- ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు ఉంది. దీని కోసం రాజ్యాంగ సవరణ అవసరం. కానీ, సవరణ పేరుతో వీటి స్ఫూర్తికి భంగం కలిగించకూడదు.
- కొన్ని ప్రాథమిక హక్కులు కొన్ని వర్గాలు, సాయుధ బలగాలు, పోలీసులు, ఖైదీలు, అత్యవసర సర్వీసుల్లో పనిచేస్తున్నవారికి పరిమితంగా వర్తిస్తాయి.
- కొన్ని ప్రాథమిక హక్కులు పౌరుల చర్యలకు వ్యతిరేకంగా కూడా లభిస్తాయి.

ఉదా: ప్రకరణ 17 – అస్పృశ్యత నివారణ, ప్రకరణ 23 – వెట్టిచాకిరి రద్దు, ప్రకరణ 24 – బాలకార్మిక వ్యవస్థ రద్దు.

- కొన్ని హక్కులను అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలు కాపాడి, జాతీయ సమగ్రత నిలపడానికి ఉద్దేశించారు.

ఉదా: మతస్వేచ్ఛ హక్కు, విద్యా సాంస్కృతిక హక్కు.

- ప్రాథమిక హక్కుల్లో పేర్కొన్న నిషేధాలు/ విచక్షలు.. ప్రభుత్వాలు, పౌరులకు సమానంగా వర్తిస్తాయి.

ఉదా: జాతి, మత, కుల, లింగ, జన్మ సంబంధ వివక్షలను ఎవరూ పాటించకూడదు.

ప్రాథమిక హక్కుల వర్గీకరణ



భారత రాజ్యాంగంలో 7 రకాల ప్రాథమిక హక్కుల గురించి తెలిపారు.

1. సమానత్వ హక్కు (Right to Equality): ప్రకరణలు 14–18.
2. వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్య హక్కు (Personal Freedoms): ప్రకరణలు 19–22.
3. పీడనాన్ని నిరోధించే హక్కు (Right against Exploitation): ప్రకరణలు 23, 24.
4. మత స్వాతంత్ర్య హక్కు (Right to Religion): ప్రకరణలు 25–28.
5. సాంస్కృతిక, విద్యా హక్కులు (Cultural & Educational rights): ప్రకరణలు 29, 30.
6. ఆస్తి హక్కు (Right to Property): ప్రకరణ 31.
7. రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies): ప్రకరణ 32.

ప్రత్యేక వివరణ

పైన పేర్కొన్న ప్రాథమిక హక్కుల్లో అత్యంత వివాదాస్పదమైన ఆస్తి హక్కు (ప్రకరణ 31)ను, ఆస్తి సంపాదన విషయంలో వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన 19(1)(f)ను 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. వీటిని 12వ భాగంలోని 300(ఎ)లో చేర్చారు. ప్రస్తుతం ఆస్తి హక్కు రాజ్యాంగబద్ధ హక్కు (Constitutional Right) మాత్రమే. దీన్ని ఒక చట్టబద్ధమైన హక్కుగానూ పరిగణిస్తున్నారు.

ప్రకరణ 12 - రాజ్యం నిర్వచనం

ప్రాథమిక హక్కులను మౌలికంగా రాజ్యం నిరపేక్ష అధికారాలకు వ్యతిరేకంగా పొందుపరిచారు. రాజ్యాంగంలో రాజ్యం అనే పదాన్ని చాలా చోట్ల ప్రయోగించారు. అయితే రాజ్యం నిర్వచనాన్ని మాత్రం ప్రకరణ 12లో పేర్కొన్నారు. రాజ్యం అనే పదానికి విస్తృతమైన నిర్వచనాన్ని ఇచ్చారు. ప్రాథమిక హక్కులను రాజ్యం లేదా ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా గుర్తించారు. కాబట్టి ఏయే సంస్థలు రాజ్య పరిధిలోకి వస్తాయి? అనే అంశాన్ని స్పష్టంగా నిర్వచించకపోతే కొన్ని సంస్థలు ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినా వాటిపై న్యాయస్థానంలో ప్రశ్నించే అవకాశం ఉండదు. అందువల్ల దీనికి విస్తృతమైన నిర్వచనం అవసరం. దీని ప్రకారం రాజ్యం అంటే..

ఎ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు; కేంద్ర, రాష్ట్ర శాసనసభలు
బి. స్థానిక ప్రభుత్వాలు (మున్సిపాలిటీలు, పంచాయతీలు, జిల్లా బోర్డులు, ట్రస్టులు)
సి. ప్రభుత్వ ఆదేశాల ద్వారా ఏర్పాటైన చట్టబద్ధ, చట్టేతర సంస్థలు (ఎల్.ఐ.సి., ఓ.ఎన్.జి.సి., ఎన్.టి.పి.సి. మొదలైనవి)
డి. న్యాయవ్యవస్థ కూడా రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు తన తీర్పుల్లో తెలిపింది. అదేవిధంగా ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న ప్రైవేట్ సంస్థలు కూడా రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తాయని పేర్కొంది.

పైన పేర్కొన్న సంస్థలతో పాటు ఎలాంటి ఇతర సంస్థలు రాజ్య పరిధిలోకి వస్తాయనే అంశాన్ని సుప్రీంకోర్టు వివిధ కేసుల తీర్పుల సందర్భంగా స్పష్టపరిచింది.

అవి:

అజయ్ సహాయ్ వర్సెస్ ఖలీద్ ముజీద్ (1981): సుప్రీంకోర్టు ఈ కేసు తీర్పులో ఒక సంస్థను రాజ్యం అనే నిర్వచనంలోకి చేర్చడానికి కింది ప్రాతిపదికలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది.

- మూలధనంలో ప్రభుత్వ వాటా ఉండాలి.
- ఆ సంస్థ మొత్తం ఖర్చును ప్రభుత్వం భరించాలి.
- ఆ సంస్థపై సంపూర్ణ పరిపాలనా నియంత్రణ ఉండాలి.
- ఆ సంస్థ ఆర్థిక లావాదేవీలు ప్రభుత్వ నియంత్రణలో ఉండాలి.

న్యాయస్థానాలు రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తాయి – సుప్రీంకోర్టు తీర్పులు

ఎ.ఆర్. అంతులే వర్సెస్ ఆర్.ఎస్. నాయక్ కేసు (1988): న్యాయస్థానాల కొన్ని చర్యలు రాజ్య నిర్వచనంలోకి వస్తాయని ఈ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది. దీనికి రాజ్యాంగంలో స్పష్టమైన ఆధారాలున్నాయి.

ప్రకరణ 145, 146 ప్రకారం సుప్రీంకోర్టు సొంత నియమ, నిబంధనలను రూపొందించుకోవచ్చు. అదేవిధంగా తన సిబ్బందిని నియమించుకునే అధికారం కూడా సుప్రీంకోర్టుకు ఉంది. ఈ చర్యలు కార్యనిర్వాహకపరమైనవి. వీటివల్ల పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు వాటిని న్యాయస్థానంలో ప్రశ్నించవచ్చు.

కాబట్టి న్యాయశాఖ కార్యనిర్వాహక విధులను నిర్వర్తిస్తున్నప్పుడు మాత్రమే రాజ్యమనే పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు ప్రకటించింది.

రాజ్యం నిర్వచనం - మినహాయింపులు

సహకార సంఘాలు; బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా; ప్రభుత్వ ధన సహాయం పొందని ప్రైవేట్ విద్యాసంస్థలు; ప్రభుత్వ పరిపాలన, ఆర్థిక నియంత్రణ లేని ఇతర సంస్థలు రాజ్యం నిర్వచనం పరిధిలోకి రావు.

ప్రకరణ 13 – చట్టం నిర్వచనం, ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైన చట్టాలు – న్యాయ సమీక్షాధికారం

ప్రకరణ 13(1) ప్రకారం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వెంటనే అంతవరకు అమల్లో ఉన్న చట్టాలు ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైతే.. అవి చెల్లకుండా పోతాయి.

ప్రకరణ 13(2) ప్రకారం ప్రాథమిక హక్కులను హరించే లేదా పరిమితం చేసే చట్టాలు, ఆదేశాలు చెల్లవు.

ప్రకరణ 13(3)లో పేర్కొన్న చట్టం నిర్వచనం కిందకి వచ్చే అంశాలు:

- కేంద్ర, రాష్ట్ర శాసనసభలు రూపొందించిన శాసనాలు.
- రాష్ట్రపతి, గవర్నర్ జారీ చేసిన ఆదేశాలు, ఆర్డినెన్స్‌లు.
- ప్రభుత్వ రూల్స్, రెగ్యులేషన్స్, నోటిఫికేషన్స్, ప్రకటనలు.
- ప్రభుత్వం గుర్తించిన, చట్టబద్ధత ఉన్న ఆచార వ్యవహారాలు.

ప్రత్యేక వివరణ

1971లో 24వ రాజ్యాంగ సవరణ ద్వారా.. నిబంధన 368 ప్రకారం రాజ్యాంగానికి చేసిన సవరణలను నిబంధన 13లో పేర్కొన్న 'చట్టం' నిర్వచన పరిధి నుంచి మినహాయించారు. ఈ అంశాన్ని గోలక్‌నాథ్ కేసు(1967)లో సుప్రీంకోర్టు తీర్పును అధిగమించడానికి చేర్చారు. కానీ, సుప్రీంకోర్టు 1973లో కేశవానందభారతి కేసులో ఈ సవరణ చెల్లదని తీర్పు చెప్పింది. కాబట్టి రాజ్యాంగ సవరణ కూడా చట్టం నిర్వచన పరిధిలోకి వస్తుంది.

బ్లూ ప్రింట్ తయారీలో దేనికి ప్రాముఖ్యత ఉండదు?

టెట్/డీఎస్సీ - ప్రత్యేకం
సైన్స్ మెథడాలజీ

జీవశాస్త్ర మూల్యాంకనం

1. ఉపాధ్యాయుడు తను బోధనా లక్ష్యాలను ఎంతవరకు సాధించగలుగుతున్నాడో తెలుసుకోవడానికి వాడే ప్రక్రియ?
   1) బోధనా పద్ధతి 2) బోధనా ఉద్దేశం
   3) మూల్యాంకనం 4) ఉన్ముఖీకరణ
2. మూల్యాంకనంలో పరస్పరం ఆధారపడిన అంశాల్లో.. అభ్యసనా అనుభవాలు, మూల్యాంకనం సాధనాలతోపాటు ఉండేది?
   1) లక్ష్యాలు
   2) బోధనోపకరణాలు
   3) బోధనా పద్ధతులు
   4) పరీక్షలు
3. మూల్యాంకనం అనేది ఒక అవిరళ ప్రక్రియ, మొత్తం విద్యావ్యవస్థలో ఒక సమైక్య భాగమై విద్యకు అన్ని లక్ష్యాల తోనూ దగ్గర సంబంధం ఉంటుంది అని తెలిపినవారు?
   1) కొఠారి కమిషన్
   2) మొదలియార్ కమిషన్
   3) తారాదేవి రిపోర్ట్
   4) రాధాకృష్ణన్ కమిషన్
4. ప్రాచీన పరీక్షా విధానం కేవలం ఏ రంగానికి ప్రాముఖ్యత ఇచ్చింది?
   1) మానసిక చలనాత్మక రంగం
   2) భావావేశ రంగం
   3) క్రీడా రంగం
   4) జ్ఞానాత్మక రంగం
5. ఒక విషయాన్ని గురించి లేదా వ్యక్తిని గురించి పరిమాణాత్మకంగా అంచనా కట్టడానికి విద్యాసంబంధమైన వాటిని గురించి మాత్రమే నిర్వహించేది?
   1) మాపనం 2) మూల్యాంకనం
   3) పరీక్ష 4) పైవన్నీ
6. మూల్యాంకనానికి ఒక ఆకారాన్ని ఒక అధికారాన్ని కల్పించి విద్యార్థి వర్తమాన ప్రగతిని అంచనా వేసేది?
   1) పరీక్ష 2) మాపనం
   3) మూల్యాంకనం 4) ఇవేవీకావు
7. నిరంతర ప్రక్రియ విద్యార్థి సమగ్ర మూర్తిమత్వాన్ని తెలియజేస్తూ, భూత, భవిష్యత్, వర్తమాన ప్రగతిని అంచనా వేసేది?
   1) పరీక్ష 2) మాపనం
   3) మూల్యాంకనం 4) స్లిప్‌టెస్ట్
8. బోధనాభ్యసన ప్రక్రియ ప్రారంభించే ముందు విద్యార్థుల సామర్థ్యాలను తెలుసు కోవడానికి ఉపయోగించే మూల్యాంకనం?
   1) సంకలన మూల్యాంకనం
   2) లోపనిర్ధారణ మూల్యాంకనం
   3) నిర్మాణాత్మక, రూపణ మూల్యాంకనం
   4) 1, 2
9. బోధన మధ్యలో విద్యార్థి అభ్యసనాన్ని అంచెలంచెలుగా తెలుసుకొని బోధనా పద్ధతిలో మార్పులు చేసుకునేందుకు ఉపాధ్యాయుడు ఏ మూల్యాంకనం చేస్తాడు?
   1) సంకలన
   2) రూపణ, నిర్మాణాత్మక
   3) సంకలన, రూపణ
   4) లోపనిర్ధారణ
10. సంకలనాత్మక మూల్యాంకనం ఏ విధంగా జరుగుతుంది?
    1) బోధనకు ముందు
    2) బోధన మధ్యలో
    3) బోధన పూర్తైన తర్వాత
    4) బోధనకు ముందు, తర్వాత
11. వార్షిక పరీక్షలను ఏ మూల్యాంకనానికి సాధనాలుగా చెప్పొచ్చు?
    1) నిర్మాణాత్మక 2) సంకలన
    3) లోప నిర్ధారణ 4) పైవన్నీ
12. ఉపాధ్యాయుడు పాఠ్యాంశాన్ని అర్థం చేసుకున్న లక్ష్మీ అనే బాలిక ప్రవర్తనా సరళిని, అదే పాఠ్య విషయాలను అర్థం చేసుకున్న సీతలో ఆశించిన మార్పులకు చేపట్టాల్సిన అభ్యసనానుభవాలను నిర్ణయించే విధానం?
    1) వైషమ్య విధానం
    2) గుర్తింపు విధానం
    3) పరీక్ష విధానం 4) విధానమేకానిది
13. 'కణ విభజనలో క్షయకరణ విభజనకు సంబంధించిన దశలను వివరించండి?'పై ప్రశ్న ఏ రకమైన పరీక్షల్లో వస్తుంది?
    1) పరిపృచ్ఛ 2) మౌఖిక పరీక్ష
    3) లక్ష్యాత్మకపరీక్ష
    4) వ్యాసరూప పరీక్ష
14. ఉపాధ్యాయుడి ఆత్మాశ్రయ భావాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉండటం వల్ల విద్యార్థికి ఏ పరీక్షల్లో న్యాయం జరగకపోవచ్చు?
    1) లక్ష్యాత్మక పరీక్ష
    2) అభిరుచి శోధిక
    3) వ్యాసరూప పరీక్ష
    4) సహజ సామర్థ్య పరీక్ష
15. 'ఆవరణ వ్యవస్థలో వినియోగదారులు--- పై ఆధారపడే ఉంటాయి?' ఇది ఏ రకమైన పరీక్షల్లో వస్తుంది.
    1) వ్యాసరూప 2) లక్ష్యాత్మక
    3) పరిపృచ్ఛ 4) సహజ సామర్థ్య
16. ఏ పరీక్షల్లో విశ్వసనీయత ఎక్కువ?
    1) ప్రశ్నావళి 2) వ్యాసరూప
    3) పరిపృచ్ఛ 4) లక్ష్యాత్మక
17. లక్ష్యాత్మక పరీక్షల్లో దేనికి అవకాశం లేదు?
    1) మాస్ కాపీయింగ్ 2) జ్ఞానం
    3) ఉపాధ్యాయుడి ఆత్మాశ్రయత
    4) విశ్వసనీయత
18. ముద్రణాయంత్రం కనిపెట్టక ముందు నుంచే ఏ పరీక్షలు ఉన్నాయి?
    1) వ్యాసరూప 2) లక్ష్యాత్మక
    3) ప్రశ్నావళి 4) మౌఖిక
19. డీఎస్సీ పరీక్షలు ఏ రకం పరీక్షలకు ఉదాహరణ?
    1) లక్ష్యాత్మక 2) మౌఖిక
    3) వ్యాసరూప 4) అభిరుచి శోధిక
20. విద్యార్థుల మానసిక ప్రవృత్తి, భావవ్యక్తీకరణ పరీక్షించడానికి తోడ్పడే పరీక్షలు?
    1) వ్యాసరూప 2) లక్ష్యాత్మక
    3) మౌఖిక
    4) ప్రామాణీకరణం చేసిన పరీక్షలు
21. శిక్షణ సామర్థ్యం ఉన్న వ్యక్తులను ఆ సామర్థ్యం లేని వ్యక్తుల నుంచి వేరు చేయడానికి ఉపయోగపడేవి?
    1) సమస్యా విధాన పరీక్షలు
    2) సహజ సామర్థ్య పరీక్షలు
    3) ప్రామాణీకరణ పరీక్షలు
    4) లక్ష్యాత్మక పరీక్షలు
22. విద్యార్థికి జీవశాస్త్ర, ప్రయోగశాల్లో అమీబా నమూనాను చూపి గుర్తించమనడం ఏ పరీక్షకు ఉదాహరణ?
    1) లక్ష్యాత్మక 2) సహజ సామర్థ్య
    3) నిష్పాదన 4) ప్రామాణీకరణ
23. పరిస్థితిని బట్టి సందర్భానుసారంగా ప్రశ్నలను ప్రత్యక్షంగా అడగటం?
    1) అనియత పరిపృచ్ఛ
    2) నియత పరిపృచ్ఛ
    3) సామూహిక పరిపృచ్ఛ
    4) ప్రశ్నావళి
24. ఉపాఖ్యాన రికార్డు అని దేన్ని పిలుస్తారు?
    1) అభిరుచి శోధిక
    2) నియత పరిపృచ్ఛ
    3) జీవిత సంఘటన పత్రావళి
    4) ప్రశ్నావళి
25. ఒక విద్యార్థికి చెందిన నాయకత్వ లక్షణాలను అంచనా వేయడానికి ఉపకరించే సాధనం?
    1) అభిరుచి శోధిక
    2) చెక్‌లిస్ట్
    3) జీవిత సంఘటన పత్రావళి
    4) అంచనా మాపని
26. ఈ రకం పరీక్షల్లో ప్రశ్నకు ఎదురుగా అవును, కాదు అనేవి మాత్రమే ఉంటాయి. ఇది మూర్తిమత్వ పరీక్ష?
    1) లక్ష్యాత్మక 2) వ్యాసరూప
    3) చెక్‌లిస్ట్ 4) అభిరుచి శోధిక
27. విద్యార్థి గురించిన పూర్తి చిత్రం సంవత్సరం వారీగా అతని వికాసం తెలుసుకునేది?
    1) జీవిత సంఘటన పత్రావళి
    2) అభిరుచి శోధిక
    3) చెక్‌లిస్ట్
    4) క్రమాభివృద్ధి, సంచిత పత్రావళి
28. తారాదేవి రిపోర్ట్ పరీక్షల సంస్కరణల్లో సూచించిన ప్రకారం, ప్రశ్నపత్రంలో లక్ష్యాత్మక ప్రశ్నలకు ఇవ్వాల్సిన సమయం?
    1) 1 గంట 2) 2 ½ గంటలు
    3) ½ గంట 4) 3 గంటలు
29. ఎవరైతే బోధిస్తారో వారే పరీక్షించడం ఆవశ్యకం అని వివరించిన వారు?
    1) తారాదేవి రిపోర్ట్
    2) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్
    3) కొఠారి కమిషన్
    4) మొదలియార్ కమిషన్
30. విద్యార్థుల ఫలితాలను చూపే యోగ్యతా పత్రాలు వేర్వేరు సబ్జెక్టుల్లో విద్యార్థుల నిష్పాదనాన్ని తెలిపేవిగా ఉండాలి – కానీ మొత్తం పరీక్షలో పాస్, ఫెయిల్ అని నిర్ణయించేవిగా ఉండొద్దు అని సూచించింది?
    1) కొఠారి కమిషన్ 2) తారాదేవి రిపోర్ట్
    3) యూజీసీ 4) మొదలియార్ కమిషన్
31. ఉత్తమ నికషకు ఉండాల్సిన లక్షణం కానిది?
    1) సప్రమాణత 2) లక్ష్యాత్మకత
    3) ఆచరణాత్మకత 4) ఆత్మాశ్రయత
32. లక్ష్యాత్మక అంటే ఒక పరీక్ష పత్రాన్ని వేర్వేరు ఉపాధ్యాయులు దిద్దినప్పుడు?
    1) వేర్వేరు మార్కులు రావాలి
    2) ఒకే మార్కులు రావాలి
    3) మొదటి ఉపాధ్యాయుడి మార్కులు పరిగణించాలి.
    4)చివర దిద్దిన ఉపాధ్యాయుడి మార్కులు పరిగణించాలి
33. కింది వాటిలో ఏ పరీక్షలకు విశ్వసనీయత తక్కువగా ఉంటుంది?
    1) నిష్పాదన పరీక్షలు
    2) లక్ష్యాత్మక పరీక్షలు
    3) వ్యాసరూప పరీక్షలు
    4) పైవన్నీ
34. అన్ని పాఠ్యాంశాల్లోని అన్ని విషయాలను పరీక్షించేటట్లు పరీక్షా పత్రం ఇస్తే దానికి ఏ లక్షణం ఉందని అంటారు?
    1) ఆచరణాత్మకత 2) విశ్వసనీయత
    3) లక్ష్యాత్మకత 4) సమగ్రత
35. పాఠ్య విభాగాన్ని బోధించిన తర్వాత రూపొందించుకున్న బోధనా లక్ష్యాలు నెరవేరింది?
    1) వార్షిక పరీక్ష
    2) త్రైమాసిక పరీక్ష
    3) యూనిట్ పరీక్ష
    4) అర్ధసంవత్సర పరీక్ష
36. యూనిట్ పరీక్షలో నైపుణ్యానికి ఇచ్చే మార్కుల శాతం?
    1) 24 2) 32
    3) 12 4) 18
37. యూనిట్ పరీక్షలో కఠిన స్థాయి ప్రశ్నలకు ఇచ్చే మార్కుల శాతం?
    1) 24 2) 53
    3) 14 4) 100
38. యూనిట్ పరీక్షలో ప్రశ్నపత్రం రూపకల్పనలో కింది వాటిలో దేనికి ఎక్కువ మార్కులు కేటాయించాలి?
    1) కఠిన స్థాయి 2) సాధారణ స్థాయి
    3) తేలిక స్థాయి
    4) అన్నింటికీ సమానంగా
39. ఉపాధ్యాయ నిర్మిత పరీక్షల్లో ప్రశ్నపత్రం సప్రమాణత రూపొందించడానికి తోడ్పడేది?
    1) అమోనియా ప్రింట్
    2) న్యూస్ ప్రింట్
    3) జిరాక్స్ ప్రింట్
    4) బ్లూ ప్రింట్
40. బ్లూ ప్రింట్ తయారీలో దేనికి ప్రాముఖ్యత ఉండదు?
    1) లక్ష్యాలు 2) ఉపప్రమాణం
    3) ఉపాధ్యాయుల అభిరుచి
    4) పరీక్షాంశ రకం

సమాధానాలు

1) 3; 2) 1; 3) 1; 4) 4; 5) 3;
6) 2; 7) 3; 8) 2; 9) 2; 10) 3;
11) 2; 12) 1; 13) 4; 14) 3; 15) 2;
16) 4; 17) 3; 18) 4; 19) 1; 20) 3;
21) 2; 22) 3; 23) 1; 24) 3; 25) 4;
26) 3; 27) 4; 28) 3; 29) 2; 30) 1;
31) 4; 32) 2; 33) 3; 34) 4; 35) 3;
36) 3; 37) 1; 38) 2; 39) 4; 40) 3.

‘రేడియో అన్నయ్య’ అని ఎవరిని పిలిచేవారు?

మాదిరి ప్రశ్నలు

1. ‘తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక’ అని ఎం.ఎన్. రాయ్‌ని ప్రశంసించిందెవరు?
1) స్టాలిన్ 2) లెనిన్
3) మావోట్సేటుంగ్ 4) చౌ-ఎన్-లై

2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
1) గురు తేజ్‌బహదూర్
2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
4) గురు గోవింద్‌సింగ్

3. కింది వాటిలో సరైన జత ఏది?
1) సర్ విలియం స్లీమన్ – థగ్గులను అణిచి వేశాడు
2) కాంప్‌బెల్ – పాలెగాళ్లను అణిచి వేశాడు
3) సర్ థామస్ హిస్లాస్ – పిండారులను అణిచి వేశాడు
4) పైవన్నీ సరైనవే

4. కలకత్తాలో ‘టెలిఫోన్ ఎక్స్ఛేంజ్’ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1881 2) 1882
3) 1883 4) 1884

5. ‘ఆర్కాట్’ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
1) 1752 2) 1754
3) 1756 4) 1757

6. ‘గ్రంథాలయ గాంధీ’ అని ఎవరిని పిలిచేవారు?
1) బసవరాజు అప్పారావు
2) వెలగా వెంకటప్పయ్య
3) రావిచెట్టు రంగారావు
4) చెన్నాప్రగడ భానుమూర్తి

7. **1901**లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
3) సర్ ఆంథోనీ మాక్ డోనాల్డ్ కమిటీ
4) సర్ జాన్ ఉడ్ కమిటీ

8. ‘రేడియో అన్నయ్య’ అని ఎవరిని పిలిచేవారు?
1) మాదాల వీరభద్రరావు
2) చిలుకూరి వీరభద్రరావు
3) న్యాయపతి రాఘవరావు
4) వెన్నెలకంటి రాఘవయ్య

9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1908 2) 1910
3) 1912 4) 1914

10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
1) 1858 2) 1859
3) 1860 4) 1861

11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షత ఎక్కడ నిర్వహించారు?
1) తెనాలి 2) నూజివీడు

3) ప్రొద్దుటూరు 4) నంద్యాల

12. **1929**లో ‘నవజీవన్ ట్రస్ట్’ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
1) అహ్మదాబాద్ 2) చంపారన్
3) ఎరవాడ 4) పోరుబందరు

13. ‘రజనీగంధ’ కవితా సంకలనం రాసిన వారెవరు?
1) కాత్యాయనీ విద్మహే
2) వోల్గా 3) రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి
4) పాపినేని శివశంకర్

14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ‘భిల్లులు’ ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
1) సామ్ బిసాయ్ 2) సేవారాం
3) చిత్తుర్‌సింగ్ 4) కన్హు

15. **1935**లో ‘భారత చరిత్ర కాంగ్రెస్’ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) నాగ్‌పూర్
3) కటక్ 4) వారణాసి

16. **1921** ఫిబ్రవరి **8**న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
3) డ్యూక్ ఆఫ్ కానాట్ 4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్

17. ఖైదీల సౌకర్యాల కోసం **64** రోజులు దీక్ష చేసిన జతిన్ దాస్ ఏ తేదీన మరణించారు?
1) 1928 మార్చి 23
2) 1928 ఏప్రిల్ 16
3) 1929 సెప్టెంబర్ 13
4) 1929 డిసెంబర్ 13

18. ‘సర్వోదయ ఉద్యమం’ నాయకుడెవరు?
1) మినూమసానీ
2) జయప్రకాశ్ నారాయణ్
3) అచ్యుత్ పట్వర్ధన్
4) ఎం.ఎన్. రాయ్

19. **1932**లో ఆంధ్రలో బి.ఎ. ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
3) డొక్క సీతమ్మ
4) న్యాయపతి కామేశ్వరి

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) రాజేంద్ర సింహాజీ – ఆపరేషన్ పోలో
2) బట్లర్ కమిటీ – 1927
3) సూర్యసేన్ – మాస్టర్‌దా

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ

4) పైవన్నీ సరైనవే

21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
1) 1601 2) 1602
3) 1604 4) 1606

22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరవేసిన సిడ్నీకాటన్ ఏ దేశస్తుడు?
1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
3) ఇటలీ 4) పోర్చుగల్

23. ‘రంగేశీరాజా’ అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
1) రెండో అక్బర్ 2) షాఆలం
3) మహమ్మద్‌షా 4) రెండో బహదూర్‌షా

24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్ 4) ఎ.వి. అలెగ్జాండర్

25. ప్లాసీ యుద్ధ (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్

26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
1) 21 2) 23 3) 24 4) 26

27. ఏఐసీసీకు ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) భారతీదేవి రంగా
3) దువ్వూరి సుబ్బమ్మ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్

28. కింది వాటిలో సరైన జత ఏది?
1) లాండ్ హోల్డర్స్ సొసైటీ – కలకత్తా
2) రామకృష్ణ మిషన్ – బేలూరు
3) గేట్‌వే ఆఫ్ ఇండియా – బొంబాయి
4) పైవన్నీ సరైనవే

29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
1) డబ్ల్యు.సి. బెనర్జి
2) మదన్ మోహన్ మాలవ్య
3) విఠల్‌భాయ్ పటేల్
4) మహమ్మద్ ఇక్బాల్

30. ‘నిషాన్-ఎ-పాకిస్తాన్’ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
1) మహాత్మాగాంధీ 2) జె.బి. కృపలానీ
3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్

31. రెగ్యులేటింగ్ చట్టం - **1773** ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
1) 15 2) 20 3) 25 4) 30

32. కింది వాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
2) గోవా విముక్తికి ‘ఆపరేషన్ విజయ్’ నిర్వహణ
3) అల్లూరి సీతారామరాజు మరణం
4) క్రిప్స్ రాయబారం

33. ‘సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ’ స్థాపకుడెవరు?
1) లాలా లజపతిరాయ్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే

34. రవీంద్రనాథ్ ఠాగూర్ ‘గీతాంజలి’ గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
1) 1910 2) 1911
3) 1912 4) 1913

35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
1) ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ 2) జి.డి. బిర్లా
3) పొట్టి శ్రీరాములు 4) జమ్నాలాల్ బజాజ్

36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
1) విఠలాలయం 2) పద్మమహల్
3) ముత్యాలశాల 4) బులందర్వాజా

37. **1914**లో కలకత్తాలో నిర్వహించిన తొలి ‘భారతీయ సైన్స్ కాంగ్రెస్’ సమావేశానికి అధ్యక్షుడెవరు?
1) శాంతిస్వరూప్ భట్నాగర్
2) జమ్నాలాల్ బజాజ్
3) ప్రఫుల్ల చంద్రరాయ్
4) అశుతోష్ ముఖర్జీ

38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
1) నికోలాయ్ మనుక్కి 2) ట్రావెర్నియర్
3) బెర్నియర్ 4) నికోలాకోంటి

39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ **11**ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
1) కుష్టువ్యాధి నిర్మూలనా దినోత్సవం
2) జాతీయ సమైక్యతా దినోత్సవం
3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
4) కిసాన్ దినోత్సవం

40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
1) బాలగంగాధర తిలక్
2) మహాదేవ గోవింద రనడే
3) డబ్ల్యు.సి. బెనర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ

41. ‘భరత ఖండంబు చక్కని పాడియావు..’ అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
1) కాశీనాథుని నాగేశ్వరారావు
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు

42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
1) లీలా శాంసన్ 2) టి. మీనాకుమారి
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) కార్నేలియా సోరాబ్జీ

43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
1) 1946 ఆగస్టు 18
2) 1945 అక్టోబర్ 18
3) 1945 ఆగస్టు 18
4) 1946 నవంబర్ 16

44. తొలి తెలుగు పత్రిక ‘సత్యదూత’ ఎక్కడ ప్రచురించారు?
1) మద్రాస్ 2) బెంగళూరు
3) బళ్లారి 4) కోయంబత్తూరు

45. హైదరాబాద్ రాజ్యంలో ‘కామ్రేడ్స్ అసోసియేషన్’ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1939 2) 1941
3) 1943 4) 1944

46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ జయంతిని డిసెంబర్ **3**న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
1) యోగా దినోత్సవం
2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
3) కార్మిక దినోత్సవం
4) వ్యవసాయవిద్యా దినోత్సవం

47. ‘సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు’ అని అన్నదెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) బాలగంగాధర తిలక్
3) లాలా లజపతిరాయ్
4) అరవింద ఘోష్

48. ‘హైదరాబాద్ కంటింజంట్’ సైన్యాన్ని ఏర్పాటు చేసిన వారెవరు?
1) విలియం పామర్
2) హెన్రీ రస్సెల్
3) హెచ్.సి. బ్రిగ్స్
4) కల్నల్ డేవిడ్సన్

49. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
1) 1946 జూలై 4 2) 1946 ఆగస్టు 14
3) 1946 సెప్టెంబర్ 16
4) 1946 అక్టోబర్ 4

50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్ నగరంలో ‘కరణం’ను ఏమని పిలిచేవారు?
1) బనియా 2) తలవరి
3) దుబాసీ 4) కనకప్పిళ్లై

51. ‘తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు’ రాసిందెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) చంద్ర రాజేశ్వరరావు
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) తరిమెల నాగిరెడ్డి

52. ‘జనగణమన’ జాతీయ గీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
1) 1911 - కలకత్తా 2) 1916 - లక్నో
3) 1917 - కలకత్తా 4) 1920 - నాగ్‌పూర్

53. ‘తెలంగాణ కాలాపానీ’ అని పిలిచే జైలు ఏది?
1) వరంగల్ జైలు 2) మామనూర్ జైలు
3) నిజామాబాద్ జైలు 4) చంచల్‌గూడ జైలు

54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) సికిందర్‌జా
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) అఫ్జల్ ఉద్దౌలా

55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
1) 1901 2) 1902
3) 1903 4) 1904

56. **1534**లో పోర్చుగీసులు బొంబాయి ద్వీపాన్ని ఎవరి నుంచి పొందారు?
1) హుమాయూన్ (మొగల్)
2) బహదూర్ షా (గుజరాత్)
3) శ్రీకృష్ణదేవరాయలు (విజయనగరం)
4) ప్రతాపరుద్ర గజపతి (ఒడిశా)

57. సబర్మతి ఆశ్రమం (ప్రస్తుత నిర్మాణం) రూపశిల్పి ఎవరు?
1) చార్లెస్ ఢఫ్
2) అలెగ్జాండర్ రే
3) చార్లెస్ కొర్రెయ్ 4) గ్రూసెట్

58. భారత్‌లో జాతీయ సైనిక దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు?
1) జనవరి 15 2) జనవరి 25
3) జనవరి 12 4) ఫిబ్రవరి 9

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 2	7) 3	8) 3	9) 4	10) 3
11) 1	12) 1	13) 4	14) 2	15) 1
16) 3	17) 3	18) 2	19) 4	20) 4
21) 3	22) 2	23) 3	24) 2	25) 3
26) 4	27) 1	28) 4	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 1	35) 4
36) 2	37) 4	38) 1	39) 3	40) 4
41) 2	42) 4	43) 3	44) 1	45) 1
46) 4	47) 3	48) 2	49) 1	50) 4
51) 3	52) 1	53) 2	54) 1	55) 4
56) 2	57) 3	58) 1		

The antonym of ameliorate is:

MODEL QUESTIONS

Directions (Q.No. 1-5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. India expresses concern (1)/ regarding the ongoing violence (2)/ in Myanmar's Rakhine province that has triggered (3)/ an exodus of the Rohingya into Bangladesh. (4)/ No error (5)

2. Despite growing pressure (1)/ from family and visible signs of threats, (2)/ the rationalist say he knows (3)/ no other way but to fight till the end. (4)/ No error (5)

3. According to Deloitte India is poised to emerge (1)/ an economic superpower, (2)/ driven in part by its young population, (3)/ while China and the Asian Tigers age rapidly. (4)/ No error (5)

4. The Centre told the Supreme Court (1)/ that the Rohingya Muslims are illegal immigrants in the country (2)/ and there continuous stay posed (3)/ serious national security ramifications. (4)/ No error (5)

5. To improve its efficiency (1)/ all income tax officers (2)/ will be provided (3)/ with laptops by next year. (4) / No error (5)

Directions (Q.No.6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Winds dropped to a quite potent 185 kph by the time Irma made landfall on Marco Island, on the Florida Peninsula, still a major and dangerous hurricane yet not near its 297 kph former self when it set a record on Tuesday for the most powerful storm in the open Atlantic.

B) Irma hit the Sunshine State as a big wide beast, though not quite the monster it once was shaping up to be.

C) And on top of that, Irma avoided what could have been its most destructive paths along the Florida Peninsula over Miami and the heavily developed Atlantic seaboard.

D) Irma's assault so soon after Harvey's deluge of Houston marked the first time the U.S. was hit by two Category 4 storms in the same year.

E) Before crashing into Florida, Hurricane Irma set all sorts of records for brute strength as it flattened Caribbean islands and swamped the Florida Keys.

F) Earlier, it was the most powerful recorded storm in the open Atlantic.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

7. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q. No.11-15): Each question below has a blank/two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

BANK EXAMS
ENGLISH LANGUAGE

11. Prime Minister Narendra Modi on Monday ____ for innovation and ____ skills among the youth and asked them to work for a modern India.
1) batted, promoting
2) tapped, proposing
3) bet, developing
4) proposed, primary
5) enlightened, technical

12. The Centre has ____ funds for the purchase of bullet-proof vehicles for Jammu and Kashmir Police ____.
1) allotted, person
2) located, people
3) allocated, personnel
4) altered, populace
5) owed, body

13. ____ promises by politicians year after year, VIP culture continues to ____ in India
1) Despite, thrive
2) Inspite, strive
3) Further, diminish
4) Although, perish
5) However, flourish

14. Mass education system ____ lot of ____ on teaching and very little on learning.
1) claims, regards
2) teaches, elements
3) absorbs, works 4) lays, stress
5) finds, shortcomings

15. Hardly ____ he reached the jetty ____ the boat sank.
1) did, than 2) as, when
3) had, when 4) when, than
5) does, than

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Despite the latest move by the Army to induct 800 women into its ranks, cold facts show that the Indian military is the last bastion of male dominance in the government. Many women in uniform are hoping that the country's first full-time women Defence Minister will take bold decisions against what they allege are systemic discrimination against women. Though Indian military has only a minuscule number of women in service, a noticeably large number of them are fighting court cases or complaints against discrimination in various forums. Over the past three years, with the government's focus on women's empowerment, the three services have taken some steps for expanding avenues for women, but several issues still remain. However, recruitment numbers of the past few years are almost at the same level with a decline in women joining the Army. While the issue of women in combat roles gets traction often, another aspect mostly neglected is the issue of permanent commission. The Navy is now taking women as pilots and observers on fixed-wing aircraft. This is the Short Service Commission (SSC) because they cannot be promoted as they cannot do sea service. The biggest catch is that women officers are taken under the SSC which is up to 14 years. Due to this, those leaving are left without any pension as pensionable service is 20 years. Commander Edayilliam stated that the ATC officers' course that they had undergone at the Air Force Academy in Dindigul was not recognized at par with the civil course at the Civil Aviation Training College, Allahabad. "So it is extremely difficult to get a second career based on it," she told.

"Navy is a wonderful service. We want more and more qualified people to join it," she added, longing for the uniform she once donned.

This is where there would be great expectations from Ms. Sitharaman to understand the intricacies and open the services. A group of Military Nursing Service members have been fighting the government for over a decade, demanding that they be treated as full officers. The Supreme Court has taken a firm stand, asking the military to ameliorate their condition. They are also hoping that the new defence minister will appreciate their plight. Former Defence Minister Manohar Parrikar had stated that the three services would induct women in combat roles in a phased manner as infrastructure had to be created.

The Indian Air Force has long had women pilots in transport and helicopters streams and last year commissioned three women fighter pilots on an experimental basis. Similarly, the Army gives permanent commission for women only in education, law and medical streams. But given the operational conditions and spread, the Army has been the most reluctant to take women in combat roles.

16. All the sentences are true except one from the following:
1) The bitter fact is Indian Military is predominantly male dominated
2) Women are optimistic about bold decisions against discrimination
3) A large number of women are averse to court cases
4) Inspite of some steps taken by the three services, several issues still trouble
5) Recruitment numbers of the past few years see no change

17. Identify the correct statements from the following:
a) The army has been keen to take women in combat roles
b) The state-of-the-art facilities are available for women in the three services
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of **bastion** is:
1) Citadel 2) Epitaph
3) Cenotaph 4) Monument
5) Antique

19. **Donned** means:
1) Take off 2) Put on
3) Pull out 4) Get in
5) Throw off

20. The antonym of **ameliorate** is:
1) Modernize 2) Mitigate
3) Promote 4) Aggravate
5) Progress

KEY

1) 1	2) 3	3) 2	4) 3	5) 1
6) 5	7) 4	8) 5	9) 1	10) 3
11) 1	12) 3	13) 1	14) 4	15) 3
16) 3	17) 4	18) 1	19) 2	20) 4